కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

## SOCIAL SCIENCE

(పరిష్కృత పాఠ్యపుస్తకం)

©KTBS
Not to be republished

**8**

## ఎనిమిదవ తరగతి

## భాగం - 2

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3వ స్టేజి
బెంగళూరు - 560 085

# విషయ సూచిక


| అధ్యాయం సంఖ్య | అధ్యాయం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 7 | మౌర్యులు – కుషాణులు | 1 |
| 8 | గుప్తులు – వర్ధనులు | 8 |
| 9 | దక్షిణ భారత దేశం – శాతవాహనులు, కదంబులు, గంగలు | 15 |
| 10 | బాదామి చాళుక్యులు – కంచి పల్లవులు | 22 |
| 11 | మాన్యఖేటం రాష్ట్రకూటులు – కల్యాణ చాళుక్యులు | 28 |
| 12 | చోళులు – హొయసలులు | 35 |
| | **రాజనీత శాస్త్రం** | |
| 3 | మానవ హక్కులు | 41 |
| 4 | స్థానిక ప్రభుత్వాలు | 47 |
| | **సమాజ శాస్త్రం** | |
| 3 | సంఘ సంస్థలు | 57 |
| 4 | సమాజంలోని వివిధ రకాలు | 62 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 3 | వాతావరణం | 71 |
| 4 | జలావరణం | 84 |
| 5 | జీవావరణం | 92 |
| | **అర్థ శాస్త్రం** | |
| 3 | జాతీయాదాయం మరియు ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలు | 98 |
| 4 | ప్రభుత్వం మరియు ఆర్థిక వ్యవస్థ | 108 |
| | **వాణిజ్య శాస్త్రం** | |
| 2 | వ్యాపారం మరియు పరిశ్రమలు | 118 |
| 3 | వివిధ వ్యాపార సంస్థలు | 128 |


©KTBS Not to be republished

# అధ్యాయం-7

# మౌర్యులు-కుషాణులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *భారతదేశంలో స్థాపించిన మొదటి సామ్రాజ్యం మౌర్య సామ్రాజ్యం.*
- *మౌర్య సామ్రాజ్య గొప్ప రాజు అశోకుని సాధనలు, పరిపాలన సేవలు.*
- *కుషాణుల చరిత్ర మరియు కనిష్కుని పరిపాలన మరియు వాస్తుశిల్పసేవలు.*
- *మౌర్యుల కాలంలోని అశోకుని సామ్రాజ్య ప్రదేశాన్ని భారతదేశ భూపటంలో గుర్తించడం.*

## మౌర్యసామ్రాజ్యం

భారతదేశంలో స్థాపించిన మొట్టమొదటి సామ్రాజ్యం మౌర్యులది. వారు మగధనుండి రాజ్యాన్ని పరిపాలించారు. చంద్రగుప్త మౌర్యుడు, బిందుసారుడు, మరియు అశోకుడు ఆ వంశ రాజులలో ప్రముఖులు. ఆ రాజ వంశం చంద్రగుప్త మౌర్యుని నుండి స్థాపించబడింది. అతని ప్రఖ్యాతిని గ్రీకుల రాయభారియైన మెగస్తనీస్ **ఇండికా** లో పొందుపరచి విశదీకరించాడు.

**ఆధారాలు**

మౌర్య సామ్రాజ్య చరిత్రను తెలుసుకోవడానికి మనకు లభించిన ఆధారాలు అత్యల్ప మైనప్పటికీ అవి ఇచ్చెడి వివరాలు అమూల్యమైనవి. వాటిని క్రింద గమనించవచ్చు.

**• మెగస్తనీస్ గారి ''ఇండికా''** : మెగస్తనీస్ గ్రీకు రాయభారిగా చంద్రగుప్త మౌర్యుని ఆస్థానానికి వచ్చాడు. అతడు మౌర్యుల రాజధాని **పాటలీపుత్ర**లోని తన అనుభవాలను **ఇండికా** అను గ్రంథంలో నమోదు చేశాడు. ఆ గ్రంథం మనకు ప్రస్తుతం లభించకపోయినప్పటికీ, అందులోని విషయాలను తరువాత వచ్చిన గ్రీకు రచయత అయిన డియోడోరస్, సిక్యులస్, స్ట్రాబో, ప్లిని మరియు అరియన్‌లు తమగ్రంథాలలో నమోదు చేశారు. **ఇండికా** గ్రంథం మౌర్యుల కాలం నాటి నగర పరిపాలన, సామాజిక మరియు ఆర్థిక విషయాలను గురించి తెలుపుతున్నది.

**• అర్థశాస్త్రం** : అర్థశాస్త్రాన్ని చంద్రగుప్త మౌర్యుని గురువు మరియు ప్రధాన మంత్రి అయిన కౌటిల్యుడు రాశాడు. అతనికి చాణుక్యుడు మరియు విష్ణుగుప్తుడు అను పేర్లు కూడా ఉన్నాయి. అర్థశాస్త్ర గ్రంథం సంస్కృత భాషలో రాయబడింది. అది ఒక రాజు తెలుసుకోవలసిన రాజ్యపరిపాలన, విదేశాంగ విధానం, న్యాయదాన విషయాలను వివరంగా తెలుపుతుంది. ఆ గ్రంథం నుండి మౌర్యుల కాలపు రాజకీయ, ఆర్థిక, పరిపాలనాత్మక, సామాజిక మొదలగు విషయాలు తెలుసుకోవచ్చు.

> **అర్థశాస్త్రం** : 1902లో మైసూరులోని ఓరియంటల్ గ్రంథాలయంలో ఆర్. శామశాస్త్రిగారు కౌటిల్యుడు రాసిన అర్థ శాస్త్ర హస్తప్రతిని గుర్తించారు. అది పాశ్చాత్య ప్రపంచం కనుగొన్న అర్థశాస్త్రం కంటే భిన్నంగా ఉంది. కౌటిల్యుని అర్థశాస్త్రంలో రాజ్య పరిపాలనా విధానాలు, రాజు, ప్రధాని ఇంకా ఇతరుల బాధ్యతలు, విదేశాంగ విధానం, ఆర్థిక నిర్వహణను చర్చించబడింది.గూఢాచార శాఖ, సైన్యవ్యవస్థ గురించి ప్రత్యేక ప్రాధాన్యతను అర్థశాస్త్రంలో వివరించబడింది. కౌటిల్యుని అర్థ శాస్త్రం వేలాది సంవత్సరాల తరువాత కూడా తన గొప్పతనం వలన ప్రపంచమంతటా విద్వాంసులను ఆకర్షిస్తున్నది.

©KTBS Not to be republished

• **ముద్రారాక్షసం** : అది విశాఖ దత్తుడు రాసిన ఒక సంస్కృతి నాటకం. అందులో కౌటిల్యుడు చంద్రగుప్త మౌర్యుని అధికారంలోనికి తెచ్చిన కథానకం నిరూపించబడింది.

• **దీపవంశం మరియు మహావంశం** : అవి శ్రీలంకకు చెందిన బౌద్ధ సాహిత్య గ్రంథాలు. వాటిలో అశోకుడు బౌద్ధమతాన్ని శ్రీలంకకు విస్తరించిన దాని గురించిన వివరాలు లభిస్తాయి.

**అశోకుని శాసనాలు** : అశోకుని గురించి అత్యంత అధికారికంగా చెప్పెడి దాఖలాలు అనగా శాసనాలు. ఆ శాసనాలవలన అశోకుని సామ్రాజ్య వైశాల్యం (విస్తరణ), వారి ధర్మ సందేశ ఆలోచనలు, కళింగ యుద్ధ వివరాలు మొదలగు విషయాలు తెలుసుకోవచ్చు.

## చంద్రగుప్త మౌర్యుడు (క్రీ.పూ. 321-298)

మౌర్య సామ్రాజ్యాన్ని చంద్ర గుప్త మౌర్యుడు స్థాపించాడు. చంద్రగుప్త మౌర్యుడు తన గురువైన కౌటిల్యుని మార్గదర్శనంలో నంద వంశపు చివరి రాజును పదవీచ్యుతున్ని చేసి 25వ ఏట అధికారంలోనికి వచ్చాడు. ఆ సమయానికి వాయువ్య భారతదేశంలో పంజాబ్ ప్రాంతం వరకుగల ఈ ప్రదేశాన్ని అలెగ్జాండర్ ఉత్తరాధికారి అయిన సెల్యూకస్ నిక్యాటర్ పరిపాలించేవాడు. క్రీ.పూ. 305లో అతనితో చంద్రగుప్త మౌర్యుడు యుద్ధం ప్రకటించాడు. అంతిమంగా యుద్ధం ఒప్పందంతో అంతమైంది. ఒప్పందం ప్రకారం సెల్యూకస్ ఇప్పటి ఆఫ్ఘనిస్తాన్ మరియు బలూచిస్తాన్‌కు చెందిన ప్రదేశాలు కలుపుకొని, నాలుగు ప్రాంతాలు చంద్రగుప్త మౌర్యునికి వహించాడు. అంతేగాక, తన కూతురిని చంద్రగుప్త మౌర్యునికిచ్చి వివాహం చేశాడు. దానివలన మగద సామ్రాజ్యం వాయువ్య విభాగంలో విస్తారమైన భూ ప్రదేశాలలో తన ఆధిపత్యం స్థాపించింది.

జైన మతం ఒక సంప్రదాయం ప్రకారం చంద్రగుప్త మౌర్యుడు తన అంతిమ కాలంలో జైనమతం స్వీకరించాడు. అతడు సామ్రాజ్యాన్ని తన కుమారుడైన బిందుసారునికి వహించి, జైన గురువు భద్రబాహు మరియు కొంతమంది భిక్షువు (సాధువు) లతో కలిసి కర్నాటకలోని హాసన జిల్లాలోగల శ్రావణ బెళగొళకు వచ్చాడు. ఈ సంప్రదాయం అంతిమంగా సల్లేఖన వ్రతం చేపట్టి అక్కడే మరణించినట్లు చెప్పబడుతోంది.

## అశోక చక్రవర్తి (క్రీ.పూ. 273-232)

భారతదేశ చరిత్రలోనే అశోకుడు ఈ వంశపు అత్యంత ప్రసిద్ధ రాజు. బిందుసారుని కుమారుడైన అశోకుడు తన తండ్రి పాలనా కాలంలో ఉజ్జయిని మరియు తక్షశిల ప్రాంతాల గవర్నర్‌గా పనిచేశాడు. తక్షశిలలో ఏర్పడిన తిరుగుబాటును విజయవంతంగా ఎదుర్కొన్నాడు. తండ్రి బిందుసారుని మరణానంతరం సింహాసనం కొరకు తన 99 మంది సోదరులను చంపి అధికారంలోనికి వచ్చాడని బౌద్ధ ఐతిహ్యాలు చెప్తున్నాయి. బహుశః సోదరులతో, నాలుగు సంవత్సరాల కాలం అంతఃకలహాలు ఏర్పడివుండవచ్చు. క్రీ.పూ. 269లో సింహాసనానికి వచ్చాడని ఊహించబడింది. తన పాలనలోని ఎనిమిదవ సంవత్సరంలో అశోకుడు కళింగ రాజ్యం మీద యుద్ధం ప్రకటించాడు. రాజు అయిన తరువాత అది అశోకుడు జరిపిన ఏకైక యుద్ధం.

## కళింగ యుద్ధం

మౌర్య సామ్రాజ్య ఆధిపత్యాన్ని ఒప్పుకోని కళింగ రాజ్యాన్ని ఆక్రమించుకోవడానికి క్రీ.పూ. 261లో అశోకుడు యుద్ధం ప్రకటించాడు. ఆ యుద్ధం గురించి అశోకుని 13వ శిలాశాసనం

©KTBS Not to be republished

వివరాలిస్తోంది. అశోకుడు అధికారానికి వచ్చిన ఎనిమిదవ సంవత్సరం కళింగ రాజ్యంమీద యుద్ధం చేశాడు. యుద్ధంలో ఒక లక్ష యాభై వేలమంది చెరసాలపాలయ్యారు. ఒక లక్షమంది మరణించారు చాలారెట్ల మంది నిరాశ్రయులయ్యారు. కళింగ రాజ్యాన్ని అశోకుడు గెలిచినప్పటికీ, యుద్ధంలో మరణాలు-బాధలు అతనిని కలిచిలేసింది. అంతేగాక, మరెప్పుడు యుద్ధం చేయకూడదని నిర్ణయించాడు. దిగ్విజయం కంటే మత విజయమే అత్యున్నత విజయమని అశోకుడు భావించాడు. యుద్ధం సృష్టించిన దుఃఖంనుండి పశ్చాత్తాం వైపుకు వెళ్ళాడు బౌద్ధ మతం వైపుకు ప్రేరేపితుడై తన మిగతా జీవితాన్ని శాంతి ప్రతిపాదనకు కేటాయించాడు.




© KTBS
Not to be republished

## బౌద్ధ మతం మరియు అశోకుడు

కళింగ యుద్ధానంతరం అశోకుడు బౌద్ధ మతం స్వీకరించాడు. బౌద్ధ విహారం మరియు బౌద్ధ దేవాలయాలకు దానాలిచ్చాడు. తన సామ్రాజ్యంలో జంతువులు, పక్షుల హత్యలు నిషేదించాడు. అశోకుడు, ప్రజలందరూ తన పిల్లలుగా ప్రకటించాడు. తల్లిదండ్రులకు విధేయంగా వుండాలని గురువులు-పెద్దలను గౌరవించాలని చెప్పాడు. అంతేగాక, దీనులు మరియు బానిసల గురించి దయ చూపాలని చెప్పాడు. తాము కూడా బ్రతకండి. ఇతరులు కుడా బ్రతకడానికి వదలండి అని బోధించాడు. అశోకుడు సామ్రాజ్యంలో మత ప్రచారం చేయడానికి మత (ధర్మ) మహా పాత్రులు అను అధికారులను నియమించాడు. సామ్రాజ్యం పొడవునా మత సందేశం చాటెడి శాసనాలు తీయించాడు. దేశ-విదేశాలకు కూడా మత ప్రచారకులను పంపాడు. బనవాసికి రక్షితః మహిష మండలానికి (మైసూరు) మహాదేవ అను ప్రచారకుల (ప్రబోధకులు) ను పరిపాడు అంతేగాక, సిలోన్‌కు తన కుమారుడైన రాహుల్ మరియు కుమార్తె సంఘమిత్రను పంపించాడు. క్రీ.పూ. 250లలో మూడవ బౌద్ధ సమ్మేళనాన్ని పాటలి పుత్రలో నెరవేర్చాడు.



నాలుగు సింహాల పీఠంలో ఆకర్షణీయ మైన ధర్మ చక్రం.

**అశోకుని శాసనాలు** : అశోకుడు 'శాసనాల పితామహుడు' అని పిలువబడ్డాడు. ఇంతవరకు చదివిన మొట్టమొదటి శాసనాలుగా అశోకుని శాసనాలను గుర్తించబడ్డాయి. 1837లో బ్రిటిష్ అధికారియైన జేమ్స్ ప్రిన్సెస్ అశోకుని శాసనాలను మొట్టమొదటి సారి చదివాడు. 1915 వరకు లభించిన అశోకుని శాసనాలన్నింటిలో అతని పేరుకు బదులు 'దేవనాం ప్రియం' 'ప్రియదర్శి' అను బిరుదులు మాత్రమే ఉండేవి. చార్లెస్ బేడెన్ అను ఒక బ్రిటిష్ ఇంజినీర్ 1915లో కర్నాటకలోని రాయచూరు జిల్లా మస్కిలో అశోకుని శాసనాన్ని గుర్తించాడు. ఈ శాసనంలో మొట్టమొదటి సారి దేవనాం ప్రియం, ప్రియదర్శి అశోకుడు అను సూచన (ఉల్లేఖ) కనబడింది. దానివలన పురాణాలు మరియు బౌద్ధ సాహిత్యాలలో కనబడు అశోకుడు మరియు శాసనాలలో నమోదు చేయబడిన దేవనాం ప్రియం, ప్రియదర్శి ఒకడే అను అభిప్రాయానికి రావడమైంది. ఆ తరువాత ఇంకా కొన్ని శాసనాలలో అశోకుని పేరు కనబడింది.

*కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా బ్రహ్మగిరిలో కూడా అశోకుని శిలాశాసనాలు గుర్తించబడ్డాయి. అశోకుని ఒక సారనాథ్ స్తంభంలో వ్యక్తమైన చిహ్నాన్ని ప్రస్తుతం మనం భారతదేశ చిహ్నం (ముద్ర)గా ఉపయోగించుకున్నాం. అశోకుని శాసనాలు భారత ఉపఖండం మరియు ఆఫ్ఘనిస్తాన్‌లోని 45 స్థళాలలో, 181 ఆవృత్తుల (స్థళాలు) లో లభించాయి. మౌర్య సామ్రాజ్యం లోని చాలా భాగాలలోగల అశోకుని శాసనాలు బ్రాహ్మి లిపి (భాష) మరియు ఖరోష్టి (ప్రాకృత) బాషలలో ఉండగా, ఆఫ్ఘనిస్తాన్‌లో అరమిక్ మరియు గ్రీకు లిపి మరియు భాషలలో ఉండడం విశేషం.*

©KTBS Not to be republished

**మౌర్యుల ఆర్థిక వ్యవస్థ :** మౌర్యుల కాలంలో చెరువుల నీటి పారుదల మరియు కాలువల నీటిపారుదల వ్యవస్థ ఉత్తమంగా ఉన్నాయనడానికి, నిదర్శనాలున్నాయి. చంద్రగుప్త మౌర్యుని గవర్నర్ అయిన పుష్యగుప్తుడు గుజరాత్‌లోని జునాగడ్ సమీపంలో 'సుదర్శన సరోవరం' అను ఆనకట్ట నిర్మించాడు. అశోకుని కాలంలో ఈ ఆనకట్టకు తుషస్ప అను అధికారి కాలువ నిర్మాణం చేయించాడు. నీటి పారుదల కాలువల గురించి మెగస్తనీస్ కూడా నమోదు చేశాడు. వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వమే నిర్వహించేది. యుద్ధ ఖైదీలను, బానిసలను వ్యవసాయ కార్యంలో వినియోగించేవారు. మౌర్యుల రాజధాని పాటలి పుత్ర నుండి ఇతర భాగాలకు ప్రయాణించడానికి రహదారులు ఉండేవి. రాజధానినుండి వైశాలి, చంపారణ్య మార్గం గుండా నేపాల్‌కు వెళ్ళేడి రాజమార్గం ఉండేది. భూ శిస్తు రాజ్యాదాయంలో ప్రముఖ భాగంగా వుండేది. సమాహర్థం మరియు సన్నిధాత అను అధికారులు పన్నులు సేకరణ (వసూలు) మరియు రాజ భండారం (ఖజానా) పాలకులుగా వుండేవారు. కత్తరించిన గుర్తుగల వెండి నాణెములు మౌర్య సామ్రాజ్యం చరిత్రకారులు గుర్తించారు.

**సామాజిక వ్యవస్థ :** మెగస్తనీస్ ఇండికా గ్రంథం మౌర్యుల కాలంలోనున్న ఏడు కులాల గురించి వివరాలనిస్తోంది. కొనసాగుతూ, ఎక్కడ కూడా దాసులు లేదా బానిసలు కనబడలేదని తెలుపుతోంది. బానిసత్వ పద్ధతి మౌర్యుల కాలంలో కూడా ఆచరణలో ఉన్నప్పటికీ, ప్రాచీన గ్రీకు మరియు రోమ్ సమాజ నమూనాలో తీవ్రకాలేదు. చాతుర్వణాలలో చివరివారైన శూద్రులు మౌర్యుల కాలంలో వ్యవసాయ కార్మికులుగా, ఇంటి పనివాళ్ళుగా పనిచేసేవారు.

**పరిపాలనా వ్యవస్థ :** మౌర్య సామ్రాజ్యం కేంద్రీకృత పరిపాలనా వ్యవస్థను కలిగియుండేది. అధికారం రాజుదగ్గర కేంద్రీకరించ బడియుండేది. అందువలన విశాలమైన మౌర్య సామ్రాజ్యాన్ని పాలించడానికి వెనుక ఎప్పుడు కనబడనంత అధికారుల వర్గం ఉనికిలోనికి వచ్చింది. బలమైన గూఢచార వ్యవస్థ ఉనికిలోనికి వచ్చింది. రాజుగారి ఆధీనంలో మంత్రి, పురోహితుడు, సేనాపతి మరియు యువరాజు అత్యున్నత అధికారులుగా ఉండేవారు. సామ్రాజ్యాన్ని ప్రాంత్యాలుగా విభజించ బడింది. ప్రాంత్యాలను యువరాజు లేదా రాజుగారి పరివారానికి సంబంధించిన వారు పరిపాలించేవారు. తక్షశిల, ఉజ్జయిని, దౌలి, సువర్ణగిరి, మరియు గిర్నార్ లు ప్రాంతీయ పరిపాలనా కేంద్రీలు. రజుక (న్యాయాధికారి), యుక్త (వివరాలను నమోదుచేయు అధికారి) మొదలగు అధికారులుండేవారు. రాజధాని పాటలి పుత్ర పాలనను 30 మంది అధికారులతో కూడిన ఆరు సమితులు నిర్వహించేవి.

**కళలు మరియు వాస్తు శిల్పం :** కళలు మరియు వాస్తుశిల్పాలకు మౌర్యులు అపారమైన సేవచేశారు. మెగస్తనీస్ ఇండికా పాటలి పుత్రలో మౌర్యుల వైభవోపేతమైన రాజ భవనం గురించి నమోదు చేయబడింది. రాజభవనం మరియు చుట్టూ ఆవరించిన కొయ్య(చెట్లు) కోట యొక్క కొన్ని అవశేషాలు త్రవ్వకాల సమయంలో లభించాయి. అశోకుని కాలంలో అనేక స్తూపాలు మరియు స్తంభాలు నిర్మాణమయ్యాయి. వాటిలో ఇప్పుడు లభించిన అత్యంత పెద్ద స్తూపం సాంచి స్తూపం. 30 కంటే ఎక్కువ స్తంభాలు లభించాయి. వాటిని చాలా నునుపుగా చెక్క (నయనపరచడం) డమైంది. స్తంభం మీద సింహం లేదా గూళి శిల్పాలు చెక్కబడినవి. మన జాతీయ ముద్ర నాలుగు తలల సింహాన్ని సారనాథ్ లోని అశోక స్తంభం నుండి పొందబడింది. అవి మాత్రమేగాక, అశోకుడు బరాబర్ కొండలో మూడు శిలాచ్ఛేదన గుహలు (Rock cut caves) మరియు అతని కుమారుడు దశరథుడు నాగార్జున కొండలో మూడు శిలాచ్ఛేదనా గుహలు నిర్మించాడు. ఈ గుహలు కూడా మౌర్యుల కాలంనాటి ప్రముఖ నిర్మాణాలు.

©KTBS Not to be republished

# కుషాణులు



*గాంధార శైలిలో బుద్ధ విగ్రహం*

గ్రీకుల తర్వాత భారతదేశ చరిత్ర, గాంధార శైలిలో బుద్ధ విగ్రహం సంస్కృతిపై ప్రభావం చేసినవారు కుషాణులు. బౌద్ధమతానికి విశేష సేవలు అందించారు. మహాయాన మతం వీరి కాలంలో మిక్కిలి ప్రాచుర్యాన్ని పొందింది. గాంధార శిల్పకళను అమితంగా పోషించినవారు కుషాణులు.

మౌర్యుల అనంతరం కనిపించే శది ప్రముఖ రాజవంశం కుషాణులు.మధ్య ఆసియానుండి భారత దేశానికి వలసవచ్చిన దేశదిమ్మరులైన యూచి తెగకు చెందినవారు కుషాణులు. ఇదే సమయంలో శకులు, పార్థియనులు వాయువ్య భాగంలోనికి వచ్చి చేరిన విదేశీ గుంపులు. కుషాణులు శకులను, పార్థియనులను ఓడించి గాంధార ప్రదేశంలో స్థిరపడ్డారు.

కుజులకాడ్ ఫిసస్ ఈ రాజవంశ స్థాపకుడు. వీమాకాడ్ ఫిసస్ మరియు కనిష్కుడు ఈ వంశంలో ప్రసిద్ధ రాజులు. మూలతః ఆటవికజనుల గుంపునకు చెందినవారు. కుజులకాడ్ఫిసస్ నాయకత్వంలో యూచీ గుంపులు ఏకమయ్యాయి. ఇతడు హిందూకుష్ పర్వతాలు దాటి కాబుల్, కాశ్మీరంలోనికి ప్రవేశించాడు. వీమాకాడ్ఫిసస్ కాలంలో బంగారు నాణేలను ప్రవేశపెట్టారు. అప్పటినుండి కుషాణులు బంగారు, రాగి నాణేలను ముద్రించారు.

వీమాకాడ్ఫిసస్ తర్వాత వచ్చినవాడే కనిష్కుడు. ఇతని పాలనలో కుషాణుల గొప్పతనం బాగా విస్తరించింది. ఇతడు క్రీ. శ. 78 లో రాజ్యపరిపాలన ప్రారంభించి నూతన శకారంభం చేశాడని చరిత్రకారుల అభిప్రాయం. దీనిని శకయుగం అని పిలిచారు. భారత దేశంలో కనిష్కుని పరిపాలన దక్షిణాన సాంచీనుంచి తూర్పున బనారసువరకు వ్యాపించింది. మధ్య ఆసియాతోపాటు ఇతని పరిపాలన విశాలమైన సామ్రాజ్యాన్ని కలిగి ఉండేది. కనిష్కుని రాజధాని పురుషపురం (పెషావర్) ఇతని కాలంలో మరొక ముఖ్య నగరం 'మథుర'. కనిష్కుడు బౌద్ధ మతానికిచ్చిన ప్రోత్సాహంవల్ల అది మరింత అభివృద్ధి చెందింది. అశ్వఘోషుడు, వసుమిత్రుడు, సంగరక్షక మొదలైన బౌద్ధ విద్వాంసులు కనిష్కుని ఆస్థానంలో ఉండేవారు. నాల్గవ బౌద్ధ సమావేశాన్ని కాశ్మీరునందు కనిష్కుని నాయకత్వంలో జరుపబడింది. ఇతడు అశోకునివలె బౌద్ధధర్మ ప్రచారానికై మధ్య అసియా, చైనా దేశాలకు బౌద్ధ బిక్షువులను పంపాడు. ఇతని కాలంలో కళ, వాస్తుశిల్పం ఉచ్ఛస్థితికి చేరుకున్నాయి.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I  కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. చాణక్యుడు ____________ గా ప్రఖ్యాతుడయ్యాడు ?
2. మెగస్తానిస్ గ్రంథం ____________ .
3. మౌర్యుల రాజధాని ____________ .
4. కుషాణ రాజవంశ స్థాపకుడు ____________ .
5. కనిష్కుని రాజ్యపరిపాలన కొత్తయుగాన్ని____________ అని పిలుస్తారు.

**II  క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

1. మౌర్యుల చరిత్రను తెలిపే ఆధారాలను పట్టీచేయండి.
2. అశోకుని కాలం నాటి ప్రముఖ నగరాలను పేర్కొనండి.
3. అశోకుడు ఒక గొప్ప వ్యక్తి అని చరిత్రాకారులు వర్ణించారు. విశ్లేషించండి.
4. అశోకుని పరిపాలనా విధానాన్ని గురించి వివరించండి.
5. కుషాణులు ఎవరి సంతతికి చెందినవారు ?
6. కనిష్కుని సామ్రాజ్య విస్తీర్ణం ఎంతవరకు వ్యాపించి ఉండేది ?

**III  కార్యాచరణాలు**

1. గాంధార కళ గురించి వివరంగా తెలుసుకోండి.
2. కనిష్కుని కాలంలో జరిగిన బౌద్ధ సమావేశాన్ని గురించి మీ ఉపాధ్యాయులనుండి ఎక్కువ వివరాలు పొందండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-8

# గుప్తులు- వర్ధనులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *గుప్త వంశంలో ప్రఖ్యాత రాజులు, రాజ్య విస్తరణ, అభివృద్ధిని గురించి తెలుసుకోవటం.*
- *గుప్త సామ్రాజ్య కాలంలో సాహిత్యం, విజ్ఞానం, సేవలను తెలుసుకోవటం.*
- *వర్ధన సామ్రాజ్య విస్తరణ, సాహిత్యం, విద్యారంగానికి చేసిన సేవలను గురించి తెలుసుకోవటం.*
- *గుప్త సామ్రాజ్య విస్తరణను భారతదేశ పటంలో గుర్తించటం.*

మౌర్యులు మరియు కుషాణుల తరువాత అవతరించిన సామ్రాజ్యమే గుప్త సామ్రాజ్యం. మౌర్య సామ్రాజ్యం పతనం తరువాత ఉత్తరంలో కుషాణులు మరియు దక్షిణంలో శాతవాహనులు పరిపాలించారు. ఈ రెండు సామ్రాజ్యాలు క్రీ.శ. 3వ శతాబ్ధం మధ్య భాగంలో అంతమయ్యాయి. గుప్తులు ఉత్తర ప్రదేశ్‌లో కుషాణులు సామంతులైవుండి. వారి పతనం తరువాత మౌర్యులలాగా విశాలమైన సామ్రాజ్య స్థాపనకు పునాది వేశారు. క్రీ.శ. 335 నుండి 455 వరకు ఉత్తర భారత దేశాన్ని ఐకమత్యంగా ఉంచారు.

గుప్తుల సంతతి క్రీ.శ. 275లో అధికారంలోనికి వచ్చింది. శ్రీగుప్తుడు ఈ వంశపు మూల స్థాపకుడు ప్రయాగ నుండి తమ పాలన ప్రారంభించాడు. గుప్తులు పాటలి పుత్రను తమ రాజధానిగా చేసుకున్నారు. పాటలి పుత్ర మరొక పెద్ద సామ్రాజ్య కేంద్రమయింది. గుప్తులు తమ కాలంలో మతం, సాహిత్యం, కళలు, విజ్ఞానానికి ప్రోత్సాహమిచ్చారు.

©KTBS Not to be republished

**ఆధారాలు (మూలం)**

గుప్తుల చరిత్రను తెలుసుకోవడానికి సహాయపడు ఆధారాలు ఏవనగా:

1. అలహాబాద్ స్తంభ శాసనం
2. మెహురూలిలోని స్తంభ శాసనం
3. విశాఖదత్తుని ముద్రారాక్షసం మరియు దేవి చంద్రగుప్తుడు.
4. రాజశేఖరుని కావ్యమీమాంస
5. కాళిదాసుని గ్రంథాలు
6. విజ్జికుని కౌముది మహోత్సవం
7. ఫాహియాన్ మరియు ఇత్సింగ్ గార్ల రచనలు

> **మీకిది తెలిసుండనీ**
>
> చరిత్రకారుడైన వి.ఎ. స్మిత్ గుప్తుల కాలాన్ని సువర్ణయుగంగా పిలిచాడు. అయితే, ఈ అభిప్రాయాన్ని చాలామంది చరిత్రకారులు ఒప్పుకోలేదు.

**రాజకీయ చరిత్ర**

ఒకటవ చంద్రగుప్తున్ని గుప్తుల మొదటి చరిత్ర పురుషునిగా పిలుస్తారు. ఇతడు రిచ్ఛవి రాజకుమారియైన కుమార దేవిని వివాహమాడారు. దీనివలన గుప్తుల బలం మరియు ప్రతిష్ట పెరిగింది. ఒకటవ చంద్రగుప్తుడు క్రీ.శ. 319-20లో సింహాసనానికి వచ్చినప్పుడు గుప్తుల శకం ప్రారంభమయింది.

## సముద్ర గుప్తుడు (క్రీ.శ. 335-380)

చంద్రగుప్తుని తరువాత ఇతని కుమారుడు సముద్రగుప్తుడు సింహాసనాన్ని అధిష్టించాడు. హరిసేనుడు రచించిన 'అలహాబాదు శాసనం'వల్ల అతని సాధనలు, సైనిక విజయాలు తెలుస్తున్నాయి. ఇది శుద్ధమైన సంస్కృత భాషలోవుండి, అశోకుని స్తంభం ఒకదానిమీద చెక్కబడింది. భారతదేశంలోని అనేక భాగాలు ఇతనికాలంనందు గుప్తుల పరిపాలన అధీనంలోనికి వచ్చాయి. ఇతని అశ్వమేధ యాగం మరలా వైదిక విధివిధానాలను జ్ఞప్తికి తెస్తున్నాయి. సముద్రగుప్తనకు కేవలం రాజ్యాలను ఆక్రమించాలని ఆకాంక్ష  ఉండలేదు. ఇతడు మహాకవి, సంగీతప్రియుడు. ఇతనికి సంగీతంలో ప్రావీణ్యం ఉందనడానికి నిదర్శనంగా అతను వీణవాయిస్తున్నట్లు చూపే బంగారునాణేలు లభించాయి.




©KTBS Not to be republished

**మీకిది తెలిసుండనీ**

*ఇది డిల్లీలోని కుతుబ్‌మీనార్ దగ్గర మెహరౌలిలో ఉంది. ఇది 23 అడుగుల ఎత్తు 8 అడుగుల పొడవు, 6000 కిలో గ్రాం బరువు ఉంది. ఇది ఆనాటి తాంత్రికజ్ఞాన అభివృద్ధికి నిదర్శనం. ఆ కాలంలోనే నాణ్యతగల ఇనుము తయారు చేయుటను భారతీయులు నేర్చుకున్నారు. ఇది ఈనాటికి త్రుప్పుపట్టలేదు.*



*డిల్లీలోనిలమెహరౌలి ఉక్కు స్తంభం*

## రెండవ చంద్రగుప్తుడు ( క్రీ.శ. 380-412)

సముద్రగుప్తుని సామ్రాజ్యాన్ని రెండవ చంద్ర గుప్తుడు విస్తరించి దృఢమైన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు శకులను ఓడించి పశ్చిమ భారతదేశాన్ని తన సామ్రాజ్యంలో కలుపుకున్నాడు. భారతదేశంలో అనేకరాజవంశాలతో వివాహసంబంధాల ద్వారా తన పేరు ప్రతిష్ఠను పెంచుకున్నాడు. తనవిజయాలకు సూచనగా విక్రమాదిత్య బిరుదునుపొందాడు. ఇతనికాలంలో యుద్ధాలకన్నా సాహిత్యం, కళలు బాగా అభివృద్ధి చెందాయి. సుప్రసిద్ధ సంస్కృతకవి, నాటకకర్త కాళిదాసు ఈ కాలానికి చెందినవాడు. మేఘధూతం, రఘువంశం, కుమారసంభవం, రుతుసంహారం కాళిదాసుని కావ్యాలు. అభిజ్ఞానశాకుంతలం అతని నాటకాలలో ముఖ్యమైనది. శూద్రకుని మృచ్ఛకటికం, విశాఖదత్తుని ముద్రారాక్షసం మొదలగునవి ఇతరకృతులు.

**మీకిది తెలిసుండనీ**

***మేఘదూతం:*** *ఇది కాళిదాసురచించిన కావ్యం. ఇది అతని సుప్రసిద్ధ రచనలలో ఒకటి. కుబేరరాజు యక్షుని బాధ్యతలోపానికి ఒక సంవత్సరం దేశబహిష్కరణ చేస్తాడు. ఈ సందర్భంలో కైలాస పర్వతప్రాంతంలో ఉన్న తనభార్యకు ప్రేమ సందేశాన్ని అందించుటకు యక్షుడు ఆ దారినపోవుచున్న మేఘానికి ఆమెను కలిసే దారిలో కనిపించు రమణీయ దృశ్యాలను యక్షుడు మేఘదూతంలో వివరించాడు. ఇది ఇప్పటికీ ప్రపంచం అంతటా పేరుగాంచిన కావ్యం. భారతదేశంలో అన్ని భాషల్లోను, ప్రపంచంలో ముఖ్యమైన భాషలలో దీని అనువాదాలు ప్రకటింపబడ్డాయి. మేఘదూతం నాటకాన్ని చూసిన వారందరూ ఇప్పటికీ ఆనందిస్తున్నారు.*

హూణులు పదేపదే దండెత్తి రావడంతో గుప్తుల సామ్రాజ్య రుతనంమైంది. హూణులు దండెత్తినపుడెల్ల దేశమంతటిని నాశనం చేసి తీరనినష్టాన్ని కలిగించారు. అందువల్లనే గుప్తసామ్రాజ్య పతనానికి హూణుల దండయాత్ర ప్రధాన కారణమని చరిత్రకారులు భావిస్తున్నారు. గుప్తులు బలమైన శిక్షణపొందిన సెన్యాన్ని కలిగియుండలేదు. సామంతరాజులు సైన్యాన్ని యుద్ధసమయాల్లో ఇచ్చేవారు. సామంతరాజులు తిరుగుబాటుచేసి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. వీరు అధికారాన్ని ఎక్కువగా చలాయించారు. అధికారవర్గం కుమారులు, అమాత్యులతో కూడి ఉండేది. గుప్తుల పాలన వ్యవస్థ

©KTBS Not to be republished

కేంద్రీకృత వ్యవస్థగా ఉండలేదు. అందువల్ల రాష్ట్రపాలకులు ఎక్కువ అధికారాలను అనుభవించారు. పురోహితులు అనేక దానాలు పొందేవారు. భూదానంగా అనేక పల్లెలను వీరు పొందేవారు. అనేక దేవాలయాలు వీరినుండి అభివృద్ధి చెందాయి. ఇట్టి ప్రదేశాలు అనేక ఆర్థిక, పరిపాలనా వ్యవస్థను కలిగియుండేవి.

### అభిజ్ఞాన శాకుంతలం



శాకుంతలం

*ఇది కాళిదాసుని రచనలలో మిక్కిలి శ్రేష్ఠమైన నాటకం. శాకుంతల కథ మహాభారతంలో ఉంది. ఈ కథలో దుష్యంతమహారాజు వేటకుబయలుదేరి కణ్వాశ్రమానికి వస్తాడు. అక్కడ దుష్యంతుడు శకుంతలను చూసి ఇష్టపడి వారిద్దరు గాంధర్వవివాహం చేసికుంటారు. ఇదంతా కణ్వమహర్షి ఆశ్రమానలేనప్పుడు జరుగుతుంది. కొంతకాలం దుష్యంతుడు శకుంతలను ఆశ్రమంలోనే వదిలి రాజధానికి వెనుదిరుగుతాడు. అథితి సత్కారాలు చేయుట మరచి, శకుంతల దుష్యంతుని ద్యానంలో ఉన్నదానిని చూసి దుర్వాసముని ఎవరి గురించి జ్ఞాపకంతో మైమరచి వున్నావో అతడు నిన్ను మరచిపోగాక అని శపించాడు. తానుచేసినది అపచారమని తెలిసుకున్న శకుంతల దుర్వాసముని కాళ్ళపైపడి మన్నించమంది. దుష్యంతుడు జ్ఞాపకార్థం శకుంతలకు ఇచ్చిన వస్తువును చూచినంతనే మరలా శకుంతల అతనికి జ్ఞప్తికి వచ్చునట్లు ముని శాపవిమోచనాన్ని తెలిపాడు. ఆ వస్తువు దుష్యంతుడు శకుంతలకు ఇచ్చినది ఉంగరం. దుర్వాసుడుశపించినట్లే దుష్యంతుడు శకుంతలను మరచిపోయాడు, కొంతకాలం అయిన తరువాత శకుంతలనిండు గర్భిణిఅయింది. గర్భిణియైన శకుంతలను మరలా దుష్యంతునియొద్దకు చేర్చేందుకు కణ్వమహర్షి శిష్యులు శకుంతలను దుష్యంతుని ఆస్థానానికిగొనిపోతారు. దారియందు శకుంతల దుష్యంతుడు ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంటుంది. ఇట్లు దుష్యంతుడు ఆమెను గుర్తించుటకువీలుకాలేదు. అవమానంతో శకుంతల ఎక్కడికోవెళ్ళిపోతుంది. కొన్ని దినాలైన తరువాత చేపకడుపున ఉంగరం లభించి, అది రాజునకు చేరగా, ఆ ఉంగరం రాజునకు శకుంతలను గాంధర్వవివాహమాడినది జ్ఞప్తికివచ్చునట్లు చేయుటలో సహాయపడింది. దుష్యంతునిలో పశ్చాత్తాపం కలిగింది. ఇది జరిగిన కొన్నిదినాలకు దుష్యంతుడు దారినవచ్చుచుండగా మారీచుని ఆశ్రమాన్ని దర్శించాడు. అక్కడ సింహపు పిల్లలతో ఆడుకొనచున్న బాలునిచూసి, ఆ బాలుని పూర్వోత్తరాలను అనంతరం ఆ బాలుడు తనకుమారుడని, వానిపేరు సర్వదమనుడని తెలిసికొని దుష్యంతుడు సంతషించాడు. ఈ రీతిగా దుష్యంతుడు తనభార్య శకుంతలను, కుమారుని కలిసికున్నాడు. అభిజ్ఞానశాకుంతలం ప్రపంచంలోనే అతి ముఖ్యమైన నాటకాలలో ఒకటి అయినది. ఈ నాటకం ప్రపంచం అంతటా అపారమైన ప్రజల మన్ననలను పొందింది.*

© KTBS Not to be republished

అన్ని వ్యవహారాల్లో స్వతంత్ర ప్రదేశాలయ్యాయి. క్రమంగా ఆ ప్రదేశాల్లో నివసించేవారు, వ్యవసాయదార్లు, చేతివృత్తివాళ్ళు, భూస్వాముల కట్టడికి అధీనులయ్యారు. ఇట్లుసమాజం మిశ్రమంగా ఏర్పడింది. ఈ కాలంలో పాశ్చ్యాత్యులతో గుప్తులకున్న వ్యాపార సంబంధాలు తక్కువయ్యాయి. దీనివల్ల గుప్తుల ఆర్థికవ్యవస్థ కుంటువడింది సామ్రాజ్యంపై మోయలేని నిబంధనలు ఆంతరిక వ్యాపారాన్నికూడ స్థంభింప చేసింది. వ్యాపారం ఇప్పుడు గ్రామాలకు సీమితమయ్యింది. వ్యాపారాల్లో కనుపించు తగ్గుముఖం నగరకేంద్రాల అవనతికి కారణమయ్యింది. ఈ సందర్భంలో పాటలీపుత్రం కేవలం ఒక గ్రామంగా మార్పుచెందింది.

భక్తిని ఆదరించిన వివిధ మతగ్రంథాలు, ధర్మశాస్త్రాలు, పురాణాలు ఈ కాలంలో వెలువడినాయి, వరాహమిహిరుడు, భాస్కరుడు, ఆర్యభట్టు, చరకుడు, శుశ్రుతుడు ఈ కాలంలోని విజ్ఞాన శాస్త్ర జ్ఞులు. వరాహమిహిరుడు, భాస్కరుడు, ఆర్యభట్ట జ్యోతిష్యశాస్త్రం, గణితశాస్త్రం, ఖగోళశాస్త్రాని అధ్యయనానికి మహత్తరమైన కానుకలనిచ్చారు. చరకుడు, శుశ్రుతుడు వైద్యశాస్త్ర అధ్యయనాన్ని చేశారు. చరకుడు చరకసంహితాన్ని శుశ్రుతుడు శస్త్రచికిత్సను గురించి 'శుశ్రుత సంహిత'ను రచించాడు.

**గుప్తుల కాలంనాటి విజ్ఞాన శాస్త్రవేత్తలు**

***1. ధన్వంతరి :-*** *వైద్యశాస్త్ర అధ్యయన రంగంలో ప్రసిద్ధ విద్వాంసుడు ఇతడు ఆయుర్వేద శాస్త్రంలో నిపుణుడు భారతదేశ వైద్యశాస్త్ర పితామహుడు ఆయుర్వేద నిమంటువును వైద్య శాస్త్రానికి కానుకగాయిచ్చాడు.*

***2. చరకుడు :-*** *ఇతడు వైద్యశాస్త్రజ్ఞుడు. "చరకసంహిత" అనుగ్రంథాన్నిరచించి వైద్యరంగానికి మహత్తరమైన కానుకను అందించాడు.*

***3. శుశ్రుతుడు :-*** *ఇతడు వైద్యశాస్త్రాభివృద్ధికి విశేషంగా కృషి చేశాడు. ఇతడు ముఖ్యంగా శస్త్రచికిత్సావైద్యుడు. భారతీయ పరంపరలో శస్త్ర చికిత్సనొసంగుక్రమాన్ని మొట్ట మొదట తెలిపినవాడు శుశ్రుతుడు. ఆనాడు సైనికుల చికిత్సకోసం శుశ్రుతుడు ప్రత్యేక విభాగం ఉండేదని తెలిపాడు. ఆధునిక కాలంలో జరుగు శస్త్రచికిత్సవలె శుశ్రుతుడు శస్త్ర చికిత్స చేయుటలో ప్రావీణ్యతను పొంది వైద్యరంగానికి మహత్తరమైనకానుకను ఇచ్చాడు.*

***4. ఆర్యభట్టు :-*** *ఇతడు ఖగోళ, గణిత శాస్త్రాలలో ప్రఖ్యాత శాస్త్రవేత్త, వరామిహిరుని అనంతరం వచ్చిన ప్రముఖ శాస్త్రజ్ఞుడు. ఇతడు ఖగోళ, గణితరంగాలకు ఇచ్చిన కానుక మహత్తరమైనది. ఈ కారణంచేత ఉత్తమ శాస్త్రజ్ఞులకు భారత ప్రభుత్వం ఆర్యభట్ట ప్రశస్తినియిచ్చి గౌరవిస్తుంది. భారతదేశం ముఖ్యమైన ఉపగ్రహాలకు ఆర్యభట్టపేరు పెడుతుంది. ఇతని సున్న ఉపయోగం, దశాంశభిన్నపద్ధతి పరిణితరూపందాల్చింది. బీజగణిత పద్ధతిని భారతదేశంలో మొదట తెలిపినవాడు ఇతడు. సూర్య, చంద్ర గ్రహణాలగుట రాహువునుండికాదు. భూమి తన కక్ష్యంనందు ప్రతిదినం తిరుగుతూ సూర్యునిచుట్టూ తిరుగుటవల్ల అని తెలియపరచాడు.*

***5. వరాహమిహిరుడు :-*** *ఇతడు ప్రఖ్యాత ఖగోళ శాస్త్రజ్ఞుడు. 'పంచసిద్ధాంతిక'అను ఖగోళశాస్త్ర గ్రంథాన్నిరచించాడు. ఈ గ్రంథాన్ని ఖగోళశాస్త్రం బైబిల్ అనిపిలుస్తారు. బృహత్ సంహిత , బృహత్ జాతకం లఘుజాతకం అనే గ్రంథాలను రచించాడు. ఇతడు ఖగోళ శాస్త్రం, జ్యోతిష్యం, భూగోళం, వాతావరణం, మొదలగురంగాల విద్వాంసుడు.*

©KTBS Not to be republished

## వర్ధనులు

రెండు శతాబ్దాల కాలం సామ్రాజ్యాన్ని పాలించిన గుప్తుల సామ్రాజ్యం సుమారు క్రీ. శ. 6వ శతాబ్దంనాటికి పతనావస్థకు చేరుకుంది. ఈ సందర్భంలో అనేక చిన్నచిన్న స్వతంత్ర రాజ్యాలు వెలిశాయి. అలాంటి రాజ్యాలలో వర్ధనులరాజ్యం ఒకటి. వీరు 6వశతాబ్దంలో స్థానేశ్వరాన్ని రాజధానిగా చేసుకుని స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు. స్థానేశ్వరంనుండీ రాజ్యాన్ని పాలించారు. కొన్ని రాగిరేకుల, శాసనాలు, బాణుడు రచించిన హర్షచరిత, చైనాయాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచించిన సి.యు.కివల్ల ఈ కాలంనాటి విషయాలు వెలుగులోనికివచ్చాయి.

పుష్యభూతి వర్ధనవంశస్థాపకుడు. ప్రభాకరవర్ధనుడు, హర్షవర్ధనుడు ఈ వంశంలో ప్రముఖరాజులు. హర్షవర్ధనుని తండ్రి ప్రభాకరవర్ధనుడు. సోదరుడైన రాజవర్ధనుడు మరణానంతరం హర్షవర్ధనుడు స్థానేశ్వరం రాజు అయ్యాడు ఇతని సోదరి రాజశ్రీని కనోజ్ రాజునకు ఇచ్చి వివాహంచేశారు.

### నలంద విశ్వ విద్యాలయం



నలందావిశ్వవిద్యాలయం

బుద్ధుని పూర్వపరజన్మ మరొకపేరు నలంద అనునది అతని అనుచరుల నమ్మకం. ఇది ఒకప్రాచీన విశ్వవిద్యాలయం అని ప్రసిద్ధి పొందింది. బుద్దుడు నలందను సందర్శించాడు. హర్షవర్ధనుడు 25 మీటర్ల ఎత్తుగల బుద్ధని కంచు ప్రతిమను నలందకు కానుకగా ఇచ్చినట్లు చెప్పబడ్డాది. కుమారగుప్తుడు ఇక్కడ లలిత కళాశాల ఒకదానికి కానుకయిచ్చాడు. ఇచ్చట మాధ్యమిక సూత్రం ప్రతిపాదకుడు నాగార్జునుడు, దిన్నాగుడు, ధర్మపాలుడు, ప్రసిద్ధ విద్వాంసులు బోధనచేశారు. చైనాదేశయాత్రికుడు హ్యూయాన్‌త్సాంగ్ ఇక్కడకువిచ్చేసి, కొంతకాలం ఉండి, ఈ ప్రదేశాన్ని గురించి వివరంగా వర్ణనగావించాడు. ఈ ప్రదేశంలో అనేకస్తూపాలు, చైత్యాలు- విహారలు, వసతిగృహాలు, అక్కడక్కడ కూర్చొని విశ్రాంతి తీసికొనేందుకు మెట్లు, ప్రార్థనా మందిరాలు, బోధనాగదులు, ఇక్కడి వైభవాన్ని చాటే మరికొన్ని కట్టడాలు ఉండేవి. అశోకుడు, గుప్తరాజులు హర్షవర్ధనుడు దీని పోషకులు. అగ్నికి ఆహుతియై నలందాలోని అనేక పుస్తకాలు దహించిపోయాయి.

బెంగాల్ దేశం రాజు శశాంకుడు కనోజ్‌రాజును చంపిన అనంతరం హర్షవర్ధనుడు కనోజ్‌ను వశపరచుకున్నాడు. బెంగాల్ రాజుపై దండయాత్ర చేశాడు. బెంగాల్, మగధ ఇతని పరిపాలనలోనికి వచ్చాయి. ఐతే దక్షిణాన నర్మదానదిని దాటేందుకుసాధ్యంకాలేదు. చాళుక్యుల కన్నడరాజు రెండవ పులకేశి హర్షవర్ధనుని ఆతిక్రమణాన్ని అడ్డగించి వెనుదిరుగునట్ల చేశాడు. ఇతని ఈ సాధనను

©KTBS Not to be Republished

పులకేశి ఆస్థాన కవి రవికీర్తి రచించిన ప్రశస్తి ఒకదాని, వివరణలో ఉంది. పులకేశి హర్షవర్ధనుని ఓడించి హర్షాన్ని లేకుండా చేశాడని అత్యంత రమణియంగా రవి కీర్తి వ్యక్తపరచాడు. రాజు పరిపాలన మంత్రిమండలితోకూడి ఉండేది. మహాసంధి విగ్రాహి (విదేశీవ్యవహారాలు), మహాబలాధికృత (ముఖ్యసేనాపతి). భోగపతి (పన్నులువసూలుసేవాడు). దూత, (రాయబారి). మొదలగు అధికార వర్గం ఉండేది. రాజ్యం అనేక ప్రాంతాలుగా విభజింపబడింది. భూమి శిస్తు రాజ్యాం ముఖ్యమైన ఆదాయం. సామంతరాజులు ఇతనికి కప్పాన్ని ఇచ్చేవారు. రాజు వీరికి భూమిని కానుకగా ఇచ్చి దానికి ప్రతిగా సైన్య సహాయాన్ని పొందేవాడు. రాజు దుర్భలుడైనపుడు సామంతులు స్వతంత్రులైరి.

భూమిని దానంగా ఇతర జనసమూహానికి, మతగురువులకు ఇచ్చేవారు. హర్షవర్ధనుడు బౌద్ధ ధర్మానికి ప్రాశస్త్యాన్నిచ్చాడు. ఈ కాలంలో వ్యాప్తి చెందిన బౌద్ధమతం వివరాలను హ్యూయాన్ త్సాంగ్ రచించిన గ్రంథంవల్ల తెలిసికొనవచ్చు. బౌద్ధుల నలందా విశ్వవిద్యాలయం ఈ కాలంలో అనేక కార్యకలాపాలతో కూడి ఉండేది. దాని అభివృద్ధికి రాజసహాయం ఉండేది.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1 గుప్తులు తమ స్థావరాన్ని ______________ ప్రదేశంనుండి ప్రారంభించారు.

2 మొదటిచంద్ర గుప్తుడు ______________ అనే బిరుదును ధరించాడు.

3 కాళిదాసుని సుప్రసిద్ధనాటకాలలో ______________ ఒకటి.

4 విశాకదత్తుని గ్రంథం ______________

5 శూద్రకుడు రాసిన గ్రంథం ______________

6 వర్ధన వంశస్థాపకుడు ______________

**II కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1 రెండవ చంద్రగుప్తుని గురించి వివరించండి ?

2 గుప్తుల సామ్రాజ్య పతనానికి కారణాలేవి ?

3 గుప్తుల కాలంలో ప్రసిద్ధ శాస్త్ర విజ్ఞానులను పేర్కొనండి.

4 హర్షవర్ధనుని పరిపాలన ఏ విధంగా సాగేది.

**IV కార్యాచరణాలు**

1 కాళిదాసు గ్రంథాలన్నింటిని గురించి వివరంగా తెలుసుకోండి.

2 గుప్తుల కాలంనాటి శాస్త్ర విజ్ఞానులను గురించి వివరంగా తెలుసుకొని, చిత్రాలను సంగ్రహించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం -9

# దక్షిణ భారత దేశం- శాతవాహనలు కదంబులు గంగరాజులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *దక్షిణ భారత దేశంలో శాతవాహనవంశం అభివృద్ధి, గౌతమీ పుత్ర శాతకర్ణి సాధన, పరిపాలన, కళ, వాస్తుశిల్ప రంగాలు.*
- *కర్నాటక రాష్ట్రంలో స్థాపింప బడిన మొదటి రాజవంశం అయిన కదంబులు.*
- *కదంబుల ప్రసిద్ధ రాజు మయూరవర్మ పరిపాలన, కళ, వాస్తుశిల్పం, మతం, మొదలగు రంగాలు.*
- *గంగవంశ స్థాపన, కళ, వాస్తుశల్పం, సాహిత్య రంగాల్లో చేసిన సేవలు.*
- *కదంబ, గంగరాజుల సామ్రాజ్య విస్తరణను భారత దేశ పటంలో గుర్తించడం.*

వింధ్య పర్వతాలు ఉత్తర దక్షిణ భారత దేశాన్ని వేరు చేస్తాయి. వింధ్య పర్వతం దక్షిణ భాగంనుండి కన్యాకుమారివరకు గల ప్రదేశాన్ని దక్షిణ భారతదేశం లేదా దక్కన్ ప్రాంతమని పిలుస్తారు. శాతవాహనులు, కదంబలు, గంగరాజులు, చాళుక్యలు, రాష్ట్రకూటులు, పల్లవులు ఈ ప్రదేశాన్ని పాలించిన వారిలో ప్రముఖులు.

**శాతవాహనులు : [క్రీ.పూ. 230 - క్రీ.శ. 220]**

శాత వాహనులు దక్షిణ భారతదేశంలో మొట్టమొదట పాలించిన రాజవంశం. చంద్రగుప్త మౌర్యుని కాలంలో గోదావరి, కృష్ణా నదుల మధ్యనివసించి, సామంతరాజులుగా కప్పకానుకలను చెల్లిస్తూ క్రీ. పూ. 220 కాలంనాటికి సిముఖుడు స్వతంత్రుడై శ్రీ కాకుళంను రాజధానిగా చేసికున్నాడు.

### గౌతమీ పుత్రశాతకర్ణి

శాతవాహనులలో ముఖ్యమైన రాజుగౌతమీపుత్రశాతకర్ణి. భారతదేశం సరిహద్దు నుంచి శకులను తరిమిగొట్టడానికి సాహసం చేశాడు. ఇతనివల్ల శాలివాహనశకం ఆరంభమైందని నమ్మకం. ఇతనికి త్రిసముద్రతోయ పీతహహన; శాతవాహన కులయశః ప్రతిష్ఠాపనకర అనే బిరుదులు ఉండేవి. కొంకణ, బీరార్, సౌరాష్ట్ర, మాళవ విదర్భలను తనరాజ్యంలో కలుపుకున్నాడు.

ఈవంశంలో చివరిరాజు యజ్ఞశ్రీ శాతకర్ణి, ఇతని కాలంలో శకక్షత్రపురం నిరంతర దాడులవల్ల సామ్రాజ్యం పతనమైంది.

శాతవాహనుల కాలంలో రాజురాజ్యానికి సర్వాధికారి. పరిపాలన సౌకర్యంకో సం రాజ్యాన్ని జనపదా అనేజిల్లాలుగా విభజించి, వాటికి అధికారులను నియమించారు. నగరం, గ్రామాలపాలనను స్థానిక స్వపరిపాలనా సంస్థలు చూసుకొనేవి.

©KTBS Not to be republished

సమాజంలో వర్ణ బేధం ఉండలేదు సమాజంలో స్త్రీకి ఉన్నతమైన స్థానంఉండేది. స్త్రీలుకూడ ఉన్నత అధికార స్థితిగతులను పొంది ఉండిరి. రైతు, గుమాస్తా, వ్యాపారి, కంసాలి, మత్స్యకారులు, వడ్రంగి, సాలె, ఔషధం తయారు చేయువాడు మొదలగు వృత్తులవారు ఉండేవారు. ఉద్యోగస్తులకు వారి వృత్తులలో శ్రేణులు, వాణిజ్య సంఘాలు ఉండేవి. ఇదే తర్వాత వాణిజ్య సంఘాలుగా ఏర్పడి కార్యాన్ని నిర్వహించుటను మీరు ఇప్పుడు చూస్తున్నాం. వ్యాపారం ఉన్నత స్థితిలో ఉండేది. విదేశీ వ్యాపారానికి ప్రోత్సాహానిచ్చుటయేకాక నాసిక్, కల్యాణ్ బ్రోచ్, భట్కల్ మొదలగునవి వ్యాపార కేంద్రాలుగా ఉండేవి.



కార్లెలోనిచైత్యం

వైదిక మతానికి చెందిన శాతవాహనులు ఇతర మతాలైన బౌద్ధ, జైన మతాలను ప్రోత్సాహించారు. పరమతసహనంతో కలిసి జీవించారు.

కళలు, సాహిత్యం, విద్యాభ్యాసానికి ప్రోత్సాహానిచ్చారు. విద్వాంసుల,సామాన్య ప్రజల భాషగానున్న ప్రాకృత భాషలో సాహిత్యం అభివృద్ధి చెందింది. హాలుడురచించన గాధాసప్తశతి దీనికి మంచి ఉదాహరణ.

వీరి, కాలంలోనే అజంతా చిత్రకళ, అమరావతి చిత్రకళా ప్రారంభమయ్యింది. రాజభవనం, దేవాలయం, విహారంచైత్యాలు, కోటలు నిర్మింపబడ్డాయి. మహారాష్ట్రలోని కార్లె వద్ద చైత్యగృహాన్ని భూతల శెట్టి అనే బనవాసి వ్యాపారి దీనిని కట్టించాడు. ఏది ఏమయినప్పటికి శాతవాహనుల కాలంలో కన్నడనాడు అభివృద్ధితో పాటు, సాహసం, సమర్థ పరిపాలనాదక్షులుగా ఉండేవారు. భారత దేశం సంస్కృతికి తమదే అయిన కానుకలు సమర్పించి సిరిసంపదలతో తులతూగునట్లు చేశారు.

### కదంబులు [క్రీ.శ. 325 నుండి క్రీ.శ. 540 వరకు]

కర్నాటకలో స్థాపనగొన్న మొట్ట మెదటి రాజవంశం ఇది. వీరి రాజధాని బనవాసి. శాతవాహనుల తర్వాత కర్నాటక కీర్తిని వెలిగించినవారు కదంబవంశంవారు. వీరి రాజధాని బనవాసి. ఇప్పుడి ది ఉత్తర కన్నడ జిల్లాలోగలదు. మయూరవర్మ ఈ వంశంలో ప్రసిద్ధుడు. పల్లవరాజు శివస్కంద వర్మవల్ల అవమానం పొందినపుడు మయూరమ్మ తన వర్ణాన్ని త్యజించి, క్షత్రియ వర్ణాన్ని స్వీకరించి మయూర వర్మ అయ్యాడు. పల్లవులను ఓడించి కదంబ రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు కన్నడిగుల స్వాభిమానానికి, అత్మగౌరవానికి ప్రతీక.

కర్నాటక, భారతీయ సంస్కృతికి కదంబుల సేవ విశిష్ఠమైంది. కదంబుల పాలనలో దాదాపు మూడు శతాబ్దాల కాలం రాజకీయ ఐక్యత సాధ్యమయింది. పరిపాలనలో మాండలికులు, రాజ పురోహితులు, మంత్రులు, సేనాధిపతులు ప్రముఖ పాత్రవహించారు. పరిపాలన అనుకూలం కొరకు ప్రాంతీయాధికారులను ప్రాంతాన్ని చూసుకోవటానికి నియమించారు.

©KTBS Not to be republished

భూమి శిస్తు ప్రభుత్వానికి ప్రధాన ఆదాయం. వడ్రంగి, కంసాలి, కమ్మరి, సాలె, గానిగ (నూనె తీయువారు) కుమ్మరి మొదలైనవారు ఉండేవారు. ముఖ్య వృత్తుల వ్యవసాయం, వ్యాపారాలకు ఎక్కువ ప్రోత్సాహం ఉండేది. సమాజంలో అనేక మంది వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించేవారు. పితృ ప్రధానమైన కుటుంబం, అవిభక్తకుటుంబాలకు అధిక ప్రాధాన్యతఉండేది.

> *చిత్రదుర్గం జిల్లా చంద్రవళ్ళి శాసనం ప్రకారం మయూర వర్మ చంద్రవళ్ళి చెరువు గట్టును (వడ్డును) ఎత్తు పెంచాడని తెలియు చున్నది.*




©KTBS Not to be republished



*మధుకేశ్వర దేవాలయం, బనవాసి*

కదంబులు వైదికమత అనుచరులైనప్పటికీ జైన, బౌద్ధ మతాలను ప్రోత్సాహించారు. హానగల్, పులిగెరె మొదలగు ప్రదేశాలలో జైన దేవాలయాలకు, విద్వాంసులకు దాన ధర్మాలిచ్చి, కర్నాటకలో జైన సంస్కృతి వ్యాప్తికి ప్రోత్సాహానిచ్చారు.

బౌద్ధ మతం రెండు ముఖ్య కేంద్రాలైన అజంత. బనవాసిలో ఉన్నత స్థితిలో ఉండేది. దేవాలయాలు పండుగ, ఉత్సవాల కేంద్రంగాఉండేవి. ప్రాకృత, సంస్కృత భాషలకు పోత్సాహానిచ్చారు. మొదట ప్రాకృతం తర్వాత సంస్కృతం రాజభాష అయ్యింది. కన్నడం సామాన్య ప్రజాభాషగా ఉండేది. అత్యంత పురాతనమైన హల్మిడి శాసనం, 5 వ శతాబ్దంలో వాడుకలో ఉన్నకన్నడ భాషా స్వరూపాన్ని ఎత్తి చూపుతుంది. ఇదియే కన్నడలోలభించిన మొదటి లిఖిత శాసనం.

**మీకిది తెలిసుండనీ**

*మళవళ్ళి శాసనం ప్రాకృత భాషను పరిచయం చేసింది. తాళగుంద శాసనం కర్నాటకలో దొరికిన మొదటి సంస్కృత శాసనం.*

కర్నాటక వాస్తు శిల్పకళకు కదంబులు పునాది వేశారు. బనవాసియందు అనేక దేవాలయాలను, బసదిలను నిర్మించారు. దేవస్థాన విమానరచన వీరి ప్రత్యేకమైన కానుక. బెళగావి జిల్లాలోనికాదోళియందున్న శంకరదేవుని మందిరాన్ని ఉదాహరణగా పేర్కొనవచ్చు. కదంబులకాలంలో ప్రాథమిక, ఉన్నత విద్య, అభివృద్ధి చెంది విద్యా కేంద్రాలుగా అగ్రహారాలు, బ్రహ్మపురులు, ఘటిక స్థానాలను స్థాపించారు. అగ్రహారాలు గురుకులాలుగా ఉండి వసతి శాలలుగా పనిచేశాయి. ఆకాలం ప్రముఖ అగ్రహారాలు తాళగుంద, బెళ్ళగాంలో ఉండేవి.

## గంగరాజులు [క్రీ.శ 350 - క్రీ. శ 1004]

గంగరాజులవంశం ఉన్నతికి, పతనానికి కర్నాటక చరిత్ర ఆదిభాగంలో ఒక ముఖ్యఅధ్యయనం అయ్యింది. గంగ వంశస్థాపకులు ఇక్ష్వాకువంశానికి చెందినవారని చెప్పబడింది. కువలాల, తలకాడు, మాన్యపురం (ఇప్పటి మణ్ణె, నెలమంగళ బెంగళూరు గ్రామాంతర జిల్లా) లనుండి సామ్రాజ్యాన్ని పాలించారు.

దడిగ నుండి ప్రారంభమైన గంగవాడి రాజ్యం దాదాపు 27 మంది రాజులచే పాలింపబడింది. గంగరాజులలో అగ్రగణ్యుడు దుర్వినీతుడు. ఇతడు గొప్పపరాక్రమవంతుడు, విద్వాంసుడు ఇతడు చాలా కాలం పరిపాలనను సాగించి తనరాజ్యాన్ని బలపరచుకొనేందుకు పున్నాటప్రాంతాన్ని ఆక్రమించాడు. ఇతడు నీటిపారుదల సౌకర్యంకోసం అనేక చెరువులను కట్టించినట్లు నల్లాళ తామ్రపత్రాలవల్ల తెలుస్తుంది. ఇతడు సాహిత్య ప్రేమియే కాకుండా స్వయంగా కన్నడ, సంస్కృతభాషల్లో రచనలుచేసి. సాహిత్యాన్ని ప్రోత్సాహించాడు. గుణాఢ్యుని 'వడ్డకథ' గ్రంథాన్ని ప్రాకృతంనుంచి సంస్కృతానికి అనువాదించాడు.

©KTBS Not to be republished

## గంగరాజుల సేవ

రాజుకు సలహాలివ్వడానికి మంత్రి మండలి ఉండేది. మంత్రులు వివిధ పాలనా శాఖల పర్యవేక్షణ చేసేవారు. గ్రామపరిపాలనా వ్యవస్థ బాగా ఉండేది. గ్రామసభ భూమి శిస్తు, న్యాయ, నైర్మల్య రక్షణలను నిర్వహించేది. వ్యవసాయం ప్రధానవృత్తి. సాలె, కమ్మరి పనులు మొదలగు వృత్తులుండేవి. ఇతర దేశాలతో వ్యాపార సంబంధాన్ని పొంది ఉండేవారు.

గంగరాజులకాలంలో సమాజంకొన్ని తెగలుగా, జాతులుగా విభజింపబడినప్పటికి, పరస్పర సంబంధాన్ని పొంది ఉండేవారు. పితృప్రధాన అవిభక్త కుటుంబ పద్ధతి సామాన్యంగా ఉండేది. సమాజంలో నిజాయితి, ప్రభుభక్తి, శౌర్యం, సహనం, అనుసామాజిక ప్రాథమిక విలువలు ప్రజలను ప్రభావితంచేశాయి..

చైత్యం, దేవాలయం, మఠం, అగ్రహారాలు విద్యాకేంద్రాలుగా ఉండేవి. ఉన్నత చదువులకు బ్రహ్మపురి, ఘటక స్థానాలుండేవి తలకాడు, శ్రవణ బెళగోళ, బంకాపురం, పెరూరులను, జ్ఞానార్జన కేంద్రాలుగా పేర్కొన్నారు.

గంగరాజులు జైన మతాన్ని ఆచరించినందున జైన మతం అభివృద్ధి చెందింది. పూజ్యపాద, వజ్రనంది, అజితసేన, మొదలగు వారివల్ల ఈ మతం పేరుగడించింది. అదియునుగాక శ్రవణ బెళగొళయందు 58 అడుగుల ఏకశిలా గోమటేశ్వరుని విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేసి అత్యంత ప్రసిద్ధి కేంద్రంగా యేర్పాటు చేశారు. 12 సంవత్సరాల కొకసారి మహామస్తకాభిషేకం గోమటేశ్వరునకు జరుగుటను మీరు గమనిస్తున్నారుకదా?

**బాహుబలి-గోమటేశ్వర**



శ్రావణబెళగొళలోని గొమ్మటేశ్వర

*శ్రావణబెళగొళలోని గోమటేశ్వర (బాహుబలి) పరిత్యాగ విరక్తి జీవితానికి చిహ్నం. నాల్గవ రాచమల్లుని మంత్రి చావుండరాయుడు దీనిని నిర్మించాడు. 100 మంది సోదరులలో భరతుడు పెద్దవాడు. బాహుబలి చిన్నవాడు భరతునకు పట్టాభిషేకానంతరం ఒక చక్రరత్నం దొరికింది. అన్ని రాజ్యాలను జయించి ఏక చక్రాధిపతి అయ్యాడు. అంతకు ముందే భరతుని సోదరులు ఆతని ఆధిపత్యాన్ని అంగీకరించారు. ఐతే బాహుబలి అంగీకరించలేదు. యుద్ధానికి సిద్ధమయ్యారు. దృష్టి యుద్ధం, జలయుద్ధం, మల్లయుద్ధంలో భరతుడు ఓడిపోయాడు. మల్లయుద్ధం చివరిలో బాహుబలి భరతుని చక్రంవలె తిప్పి ఇంకేమి విసరివేయాలి అంతలో బాహుబలి మనస్సుకు విరక్తి కలిగింది. అన్నునుకిందకి దింపి నమస్కారంచేసి నిర్యాణానికి పోయి నిలబడే తపస్సు చేశాడు. అయినా మోక్షం కలుగ నందున జ్యోతిష్యలు బాహుబలి తన అన్న సామ్రాజ్యంలో నిలబడి తపస్సు చేయటంవల్ల ఆతనికి నిర్యాణం కాదని తెలిపారు. అప్పుడు భరతుడే వచ్చి సామ్రాజ్యమంతను బాహుబలి దనిదానిని పాలించువాడు నేనని తెలిపినప్పుడు మోక్షం లభిస్తుంది.*

©KTBS
Not to be republished

గంగరాజులు కళ, వాస్తుశిల్ప కళలకు ప్రోత్సాహానిచ్చారు. సుందరమైన దేవాలయాలను, చైత్యాలను కట్టించారు. మణ్ణేలోని కపిలేశ్వర దేవాలయం, తలకాడులోని పాతాళేశ్వర, మరుళేశ్వర, కోలారులోని కోలారమ్మ, బేగూరులోని నాగరేశ్వర శ్రవణబెళగొళ గోమటేశ్వర, మొదలగునవి గంగరాజుల సేవలు. గంగరాజుల విశిష్ట సేవ అంటే ఎత్తయిన మానస్తంభం, బ్రహ్మమానస్తంభాలు.

సాహిత్యాభిమానులైన గంగరాజులు సంస్కృతం, ప్రాకృతం, కన్నడ భాషలకు ప్రోత్సాహాన్నిచ్చినందున అనేక గ్రంథాలు రచింప బడ్డాయి. రెండో మాధవుడు 'దత్తకసూత్ర వృత్తి' అనే గ్రంథానికి సంస్కృతంలో టీక రాసాడు. దుర్వినీతుడు. 'శబ్దావతార' అనే సంస్కృతథ గ్రంథాన్ని రచించాడు. గుణాఢ్యుని 'వడ్డకథ' అనే కావ్యాన్ని సంస్కృతానికి అనువాదం చేశాడు. శ్రీ పురుషుడు 'గజశాస్త్రాన్ని' రెండవ శివమాధవుడు 'గజాష్టక' అనే కన్నడ గ్రంథాన్ని రచించారు. కవి హేమసేనుడు 'రాఘవ - పాండవీయం' వాదీబసింహుడు 'గద్య చింతామణి', 'క్షాత్రచూడామణి' నేమిచంద్రుడు, ''ద్రవ్యసారసంగ్రహ'', చావుండరాయడు ''చావుండపురాణం'' అను గ్రంథాలను రచించి ప్రసిద్ధులయ్యారు.



**తలకాడులోని పాతాళేశ్వర దేవాలయం**

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1 సిముఖుడు ____________ ని రాజధానిగా చేసుకున్నాడు.

2 హాలుడు రచించిన గ్రంథం ____________ .

3 కన్నడంలోలభించిన మొదటిశాసనం ____________ .

© KTBS Not to be republished

4 కదంబుల రాజధాని బనవాసి ఇప్పటి __________ జిల్లాలో ఉంది.

5 గంగరాజులలో ప్రసిద్ధుడు __________ .

6 చావుండరాయడు రచించిన గ్రంథం __________ .

**II కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1 శాతవాహనుల చివరి రాజెవరు ? ఆ వంశం ఎలా పతనమైంది ?

2 శాతవాహనుల శిల్పకళను గూర్చి రాయండి.

3 గంగరాజుల సమాజంలో ఏయే ప్రాథమిక విలువల ప్రభావం ఉండేది?

4 గంగరాజుల కాలంలో గల నాలుగు గ్రంథాలను పేర్కొనండి.

**III కార్యాచరణాలు**

1 శాసనాన్ని చదివేటప్పుడు ఉపాధ్యాయులతో చర్చించండి?

2 మీ దగ్గరలోనున్న ఒక చారిత్రక దేవాలయాన్ని సందర్శించి వివరాలను సేకరించండి. తోటి విద్యార్థులతో పంచుకోండి.

**IV ప్రణాళికలు**

1 శాసనాలను చదివే అభ్యాసాన్ని అలవాటు చేసుకోండి.

2 ఏదేని ఒక శాసనాన్ని చూసి, దాని గురించి ఒక ప్రణాళికను తయారు చేయండి.

3 గంగరాజుల రాజధానులను సందర్శించి, విషయాన్ని సేకరించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం - 10

# బాదామి చాళుక్యులు - కంచి పల్లవులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *బాదామి చాళుక్యుల ప్రారంభం, ప్రసిద్ధరాజు రెండవ పులకేశి కాలంలోని సామ్రాజ్య విస్తరణ.*
- *ఆనాటి మతం, సామాజిక, సైన్యం, న్యాయ వ్యవస్థ.*
- *బాదామి చాళుక్యుల సామ్రాజ్య సరిహద్దును భారతదేశ పటంలో గుర్తించడం.*
- *కంచిపల్లవుల సాహిత్యం, మతం, కళ, వాస్తు శిల్పం, విద్యారంగాలకు చేసిన సేవలు.*

**బాదామి చాళుక్యులు : [క్రీ. శ. 540- క్రీ. శ. 753]**

క్రీ.శ. 6వ శతాబ్దంలో కర్నాటకనందు మహాపరాక్రమవంతులైన రాజులు పరిపాలించారు. వారే బాదామి చాళుక్యులు. కర్నాటకలో తమ సర్వాధికారాన్ని స్థాపించి దాదాపు రెండు శతాబ్దాలకాలం నిర్విరామంగా, ఎంతో వైభవంగా, రాజ్యాన్ని పరిపాలించారు. దక్షిణభారత దేశచరిత్రలో ప్రముఖ పాత్రవహించిన చాళుక్య రాజవంశం భారతదేశాన్ని పరిపాలించిన బలమైన రాజవంశీయులలో ఒకటి.

చాళుక్యుల పరిపాలన 6వ శతాబ్దంనుండి ప్రారంభమై 8వ శతాబ్దం మధ్యభాగంలో అంతమయ్యింది. రాజాజయసింహుడు ఈ వంశ స్థాపకుడు. ఈ రాజవంశంలో అత్యంత బలశాలి, పేరుప్రతిష్టలుగల చక్రవర్తి రెండవపులకేశి. ఇతడు గంగ, కదంబ, అలుప రాజులను జయించి తన చక్రాధిపత్యాన్ని విస్తరించాడు.

దక్షిణ భారతదేశంలో పల్లవుల కాలం మిక్కిలి వైభవంతో ఉండేది. రాజ మహేంద్రవర్మ పులకేశి సర్వాధికారాన్ని తిరస్కరించిన కారణంగా పులకేశిమహేంద్రవర్మను ఓడించాడు. ఉత్తర భారతదేశాన్ని పాలించు హర్షవర్ధనుని నర్మదా నది ఒడ్డున అడ్డగించి, ఓడించి దక్షిణాపథేశ్వర, 'త్రిసాగరాలతో ఆవరించిన ప్రదేశాధిపతి' అను బిరుదాంకితుడయ్యాడు.

రెండవ పులకేశి తన చక్రాధిపత్యం అన్నింటిని ఒకే కేంద్రంనుండి పాలించుటకు పులకేశికి సాధ్యంకాలేదు. అందువల్ల తన తమ్ముడైన కుబ్జ విష్ణువర్ధనుని వేంగీదేశాన్ని పరిపాలించుటకు నియమించాడు. తదనంతర కాలంలో ఇది వేంగీ చాళుక్యులు అనే పేరుతో ప్రసిద్ధిచెంది. సుమారు ఐదు శతాబ్దాల కాలం పరిపాలన చేశారు.

హ్యూయాన్‌త్సాంగ్ చాళుక్య రాజధానిని సందర్శించాడు. రెండవపులకేశిని, చాళుక్య రాజ్యాన్ని గురించి వివరంగా విశదపరచాడు. రాజు న్యాయాదిపతి, దయాశాలిగా ఉండెవాడు. సైన్యం క్రమశిక్షణతో ఉండేది. సైనికులు మరణానికి భయపడక మైమరచి పోరాడే యోధులై ఉండేవారు. ప్రజలు నిజాయితిపరులుగా, సంతోషంగా, ఆత్మాభిమానులుగా, సంపద్భరితులుగా ఉండేవారు. గౌరవంగా, రాజుయెడనిష్ఠ కలవారుగా ఉండేవారు. రాజుకు ప్రజలపై ఎనలేని ప్రేమ ఉండేది అని రాశాడు.

©KTBS Not to be republished




బాదామి చాళుక్య సామ్రాజ్యం

©KTBS Not to be republished

రెండవపులకేశి అకాంక్షియైన చక్రవర్తి. విదేశీరాజులతో కూడా స్నేహసంబంధాలను కలిగి ఉండేవాడు. పర్షియన్ రాజైన రెండవ ఖుస్రుతో రాయబార సంబంధాలను కలిగి ఉండేదని అరబ్ చరిత్రకారులు తెలియపరచారు.

కొన్ని సంవత్సరాల తర్వాత తన తండ్రియైన మహేంద్రవర్మకు సంభవించిన ఓటమికి పల్లవులరాజైన మొదటి నరసింహవర్మ చాళుక్యులపై కక్ష సాధించాడు. చాళుక్యరాజ్యాన్ని ఆక్రమించి వాతాపిని వశపరచుకున్నాడు. చాళుక్యుల చివరిరాజు కీర్తివర్మని కాలంలో రాష్ట్రకూటులు ఈ సామ్రాజ్యాన్ని ఆక్రమించారు.

### చాళుక్యుల సేవ

కన్నడనాడు, భాష, సంస్కృతులనుపెంచిపోషించి, రక్షించి, మతం, సాహిత్యం, కళ, వాస్తుశిల్పాలకు ఎనలేని సేవ చేశారు. ఈ దేశానికి 'కర్నాటక' అను పేరు పెట్టినవారు వీరే. కర్నాటక చరిత్రలో బాదామి

చాళుక్యులపరిపాలన అత్యంత శ్రేష్ఠం ఉన్నతం, వైభవోపేతం అయిన ఒకయుగం. ఈయుగంలో సైనిక రంగంతోపాటు కళ, సాహిత్య రంగాలు కూడా అభివృద్ధి చెందాయి.

దాదాపు 200 సంవత్సరాల కాలం పరిపాలన చేశారు. రాజు ఉత్సాహంగా, పరిపాలనలో పాల్గొనుచుండేవాడు. రాజ్యాన్ని విషయ (జిల్లా) అని విభజించి విషయాధిపతి చూసుకునేవాడు. గ్రామం పాలనా భాగంలో మిక్కిలిచిన్నది. గ్రామముఖ్యులు లెక్కపత్రాల తీరును చూసుకునేవారు.

చాళుక్యులు శైవ, వైష్ణవ, జైన మొదలగు అన్ని సంప్రదాయాలను ప్రోత్సాహించారు. జైన దేవాలయాలనిర్మాణంలో వీరు ప్రోత్సాహాన్ని ఇచ్చారు. బౌద్ధమత విహారాలు కూడ ప్రోత్సహింపబడ్డాయి.

బాదామి చాళుక్యులు సాహిత్యానికి ప్రోత్సాహాన్నిచ్చారు. కన్నడ, సంస్కృత భాషలు బాగా అభివృద్ధి చెందాయి. కన్నడ భాషావారి రాష్ట్రభాషయై ఉండేది. ఈ కాలంనాటి కావ్యంలో త్రిపది శైలి అభివృద్ధి చెందింది. కన్నడంలో రచనలు లేనప్పటికి అనేక శిలాశాసనాలు కన్నడ లిపిలో రాయబడ్డాయి. బాదామి కప్పె అరభట్టుని శాసనంనందు ఒక పద్యం త్రిపదిశైలిలో కనిపిస్తుంది.

ఈ కాలంలో సంస్కృత విద్వాంసులు రవికీర్తి, విజ్జిక, అకళంక. రెండవ పులకేశి కోడలు విజ్జిక అనుకవయిత్రి రాసిన "కౌముదీమహోత్సవ", శివభట్టారకుని "హరపార్వతీయ" ముఖ్యమైన సంస్కృత నాటకాలు.



**విరూపాక్ష దేవాలయం (పట్టదకల్లు)**

©KTBS Not to be republished

బాదామి చాళుక్యులు గొప్ప కట్టడ నిర్మాతలు, కళాప్రేమికులు. బాదామి, ఐహొళె, పట్టదకల్లులందు అందమైన, అత్యున్నతమైన దేవాలయాల్ని నిర్మించారు. వీరు 'చాళుక్యశైలి' అను విశిష్ట శిల్పకళాశైలిని భారతీయుల వాస్తుశిల్పంలో ప్రారంభించారు. బాదామిలోనుండు శిలయందు చెక్కిన గుహాంతర దేవాలయాల్ని వీరు నిర్మించారు. వీరు శిల్పకళాకారులకు ప్రోత్సాహాన్నిచ్చారు.

**కప్పే అరబట్ట శాసనపు త్రిపది పద్యం**



**ಸಾಧುಗೆ ಸಾಧು**
**ಮಾಧುರ್ಯಂಗೆ ಮಾಧುರ್ಯಂ**
**ಬಾಧಿಪ್ಪ ಕಲಿಗೆ**
**ಕಲಿಯುಗ ವಿಪರೀತನ್**
**ಮಾಧವನೀತನ್ ಪೆರನಲ್ಲ ॥**

ಒಳ್ಳೆಯವರಿಗೆ ಒಳ್ಳೆಯವನು. ಮಧುರಗುಣ ಉಳ್ಳವರಿಗೆ ಮಧುರವಾಗಿ ವರ್ತಿಸುವವನು. ತೊಂದರೆಪಡಿಸುವ ದುಷ್ಟರಿಗೆ ದುಷ್ಟರಂತೆ ಕಾಣಿಸುವವನು. ಈತನು ಅಸಾಮಾನ್ಯನಾದ ಮಾಧವನೇ ಆಗಿರುವನು.

చాళుక్య శైలిలోని అత్యుత్తమ దేవాలయాలు ఐహొళె పట్టదకల్లులోగలవు. దేవాలయ నిర్మాణశైలి వాస్తుశిల్పం ఊయలలో ఐహొళె కూడ ఒకటైంది.

దేవాలయ వాస్తుశిల్ప వికాసంలోని ప్రయోగాలను ఇచ్చట మనం చూడవచ్చు. ఈ శైలి పట్టదకల్లులో సంపూర్ణంగా వికాసం పొందింది. అదేవిధంగా అక్కడిలోకేశ్వర (విరూపాక్ష), త్రైలోకేశ్వర (మల్లికార్జున) మొదలగు ప్రసిద్ధ దేవాలయాల్ని చూడవచ్చు. బాదామి గుహాలలోగల విష్ణు, వరాహ, హరిహర, అర్ధనారీశ్వరుల ఎత్తైన విగ్రహాలు చాళుక్యుల కళానైపుణ్య సాధనకు అత్యుత్తమ గుర్తులు. చిత్రలేఖనానికి మంచి ప్రోత్సాహం ఇచ్చారు. వీరికాలంనాటి అజంతా శిల్ప, చిత్రకళ ప్రపంచంలోనే పేరుపొందాయి.

## కంచిపల్లవులు - [ క్రీ.శ. 350-క్రీ.శ. 895]

పల్లవులు తమిళనాడులో మొట్టమొదటి రాజులు. దక్షిణ భారతదేశాన్ని పాలించిన ప్రఖ్యాత రాజవంశాలలో వీరికి ప్రత్యేక స్థానంఉంది. క్రీ.శ. 4వ శతాబ్దం నుండి క్రీ.శ. 9వ శతాబ్దంవరకు పరిపాలించారు. మొదట వీరు శాతవాహనుల అధికారులై ఉండేవారు. శాతవాహనుల సామ్రాజ్యం పతనమైనప్పుడు పల్లవులు తమకు తామే ఆప్రాంతీయరాజులుగా ప్రకటించుకున్నారు.

శివస్కందవర్మ పల్లవుల మొదటిరాజు. పల్లవుల, కదంబుల మధ్య నిరంతరం వైరత్వం ఉండేది. తర్వాత చాళుక్యవంశం రెండవ పులకేశి పల్లవుల మహేంద్రవర్మను ఓడించాడు. తరువాతవచ్చిన మొదటినరసింహవర్మ పల్లవరాజులలో ప్రసిద్ధుడు, పరాక్రమవంతుడు. తనకు చాళుక్యులపై గల పగను తీర్చుకొని రెండవపులకేశిని ఓడించాడు. దీనివల్ల ఇతడు 'మహామల్ల', 'వాతాపికొండ' అనుబిరుదులను పొందాడు. ఇతని పరిపాలనా కాలంలో హ్యూయాన్‌త్సాంగ్ కాంచిపురాన్ని సందర్శించాడు. కంచి సమీపంలో సముద్రతీరాన నరసింహవర్మ ఒక నగరాన్ని నిర్మించి దానికి "మహాబలిపురం" అని పేరుపెట్టాడు. అనేక ఏకశిలా దేవాలయాలు ఇతనివల్ల నిర్మింపబడ్డాయి. అపరాజిత పల్లవుని పరిపాలనా కాలంలో పల్లవుల సామ్రాజ్యం చోళుల రాజైన ఆదిత్యువల్ల అంతమొందింది.

©KTBS Not to be republished

## పల్లవుల సేవలు

తమిళనాడులో పరిపాలనాయందు సుస్థిరతను, తెచ్చారు. సాహిత్యం, మతం, కళ, వాస్తుశిల్పం, చిత్రలేఖనం విద్య మొదలగు వాటిని ప్రోత్సాహించారు. వాతాపియందు చాళుక్యులు, కంచియందు పల్లవులు పాలించుకాలమే దక్షిణానవీరయుగం. వీరి రాజ్యం దృఢంగా, క్రమపద్ధతిగా ఉండి, మంత్రి ప్రాంతీయ అధికారులు ఉండేవారు. రాజ్యాన్ని మండలం, నాడు, గ్రామాలుగా విభజించారు. గ్రామసభ గ్రామ సమస్యలను పరిష్కరించేది. గ్రామభోజక అనే ఉద్యోగి సహాయంతో ఈ సభలే గ్రామవ్యవహారాలను నిర్వహించేవి.

పల్లవులు సంస్కృతం, తమిళ భాషలరెండింటికీ ప్రోత్సహాన్నిచ్చారు. కంచి సంస్కృత సాహిత్య కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. పల్లవుల ఆస్థానంలో ఉన్నకవులు భారవి (కిరాతార్జునీయం) దండి (దశకుమార చరిత్రం) రాజా మహేంద్రవర్మ స్వతః 'మత్తవిలాసప్రహసనం' అనే సామాజిక నాటకాన్ని, 'భగవదుజ్జుకం' అనే గ్రంథాన్ని రచించాడు. పల్లవులు అన్నిమతాలకు ప్రోత్సాహానిచ్చారు. మొదట పల్లవరాజులు బౌద్ధమతాభిమానులు నలందా విశ్వవిద్యాలయ మహావిద్వాంసుడు ధర్మపాలుడు, కంచిలో జన్మించాడు. మహేంద్రవర్మ జైనమతాభిమాని అయినందున రాజ్యంలో అనేక జైనులుండేవారు.

*7వ శతాబ్దంలో శైవ, వైష్ణవ భక్తి ఉద్యమాలు ఆరంభమయ్యాయి. అవి జనులకు ప్రియంగా ఉండేవి. నాయనార్లు 63మంది ముఖ్యులు శైవమతాన్ని ప్రచారంచేశారు. 12 మంది ఆళ్వార్లు వైష్ణవ మతాన్ని ప్రచారంచేశారు.*

ఈయుగంలో భక్తి ఉద్యమాలు ఉదయించాయి. ఇది వైదికమతం పునరుజ్జీవనానికి సహాయపడింది. తమిళంలో శ్లోకాలు రచింపబడ్డాయి. ఇదియే తమిళ సాహిత్యం నిధి అయ్యింది. పల్లవులు కళ, వాస్తుశిల్ప ప్రేమికులె ఉండేవారు. వీరు తమ రాజ్యంలో అనేక దేవాలయాలను నిర్మించారు. ఈ దేవాలయాలలో అత్యుత్తమ కళానైపుణ్యాన్ని చూడవచ్చు. పల్లవులు వాస్తుశిల్పాన్ని రాతిని తొలచిచేసిన దేవాలయాలు, రాతిమీద చెక్కిన శిల్పాల దేవాలయాలు అని విభజించవచ్చు.



**మహాబలిపురం పంచరథాలు**

మహాబలిపురంలో రాతిని తొలచి చేసిన అనేక దేవాలయాలను చూడవచ్చు. ఏకశిలలో అద్భుత విగ్రహాల్ని చెక్కారు. ఇవి మహాభారత, భాగవత కథలను పొంది ఉన్నాయి. ఇక్కడ పంచరథాలు సుప్రసిద్ధ ఏకశిలాదేవాలయాలు. 'అర్జునుని తపస్సు' అనే రాతిలో చెక్కిన దృశ్యం అత్యుత్తమ కళాకృతి.

కంచిలోని కైలాసనాథ, ఏకాంబరనాథ, వైకుంఠపెరమాళ్ళ దేవాలయాలు, మహాబలిపురం సముద్ర తీర దేవాలాయాలు ప్రాచీన భారతదేశ వాస్తుశిల్పానికి అత్యుత్తమ నిదర్శనాలయ్యాయి. విదేశీ కళావిమర్శకుల ప్రశంసలందుకున్నాయి.

©KTBS Not to be republished

దేవాలయాలు మతపరమైన, కళానైపుణ్య కార్యకలాపాలకు కేంద్రాలయ్యాయి. దేవాలయ ప్రాంగణంలో సాయంకాలం గ్రామప్రజలు కలిసి అనేక విషయాల గురించి చర్చను నిర్వహించేవారు. విరామ, సమయాల్లో ప్రజలు ఇక్కడ సభలు ఏర్పాటు చేసేవారు. పురాణపఠనం, లేదా నీతి, భక్తిగీతాలను పాడి ఆనందించేవారు. ఇలా దేవాలయాలు సామాజిక, విద్యాకేంద్రాలయ్యాయి.

పల్లవులు మంచి నౌకాబలాన్ని కలిగిఉండేవారు. వర్తకులు మలయ, ఇండోనేషియా, ఇతర ఆగ్నేయ ఆసియా దేశాల భారతీయ వ్యాపార సంబంధాలను కలిగిఉండేవారు. భారతీయ భాష, మత సంప్రదాయం, సంస్కృతులు ఆయాదేశాలలో ప్రభావం పడుటను చూడవచ్చు.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. పులకేశిని ఓడించిన పల్లవుల రాజు ____________
2. 'కర్నాటక' అను పేరు పెట్టినవారు ____________
3. హరపార్వతీయం అను సంస్కృత నాటకం రచయిత ____________
4. 'వాతాపికొండ' అను బిరుదు పొందిన పల్లవరాజు ____________
5. 'అర్జునుని తపస్సు' అను కళాకృతి ఉండేది ____________

**II కింది ప్రశ్నలకుసంక్షిప్తంగా జవాబులు రాయండి.**

1. రెండవ పులకేశి గురించి రాయండి?
2. చాళుక్యుల పరిపాలనా వ్యవస్థను గూర్చి తెలపండి?
3. చాళుక్యులు సాహిత్య ప్రేమికులు అనుటను ఉదాహరణలతోరాయండి?
4. కంచిని పాలించిన పల్లవ రాజులను పేర్కొనండి?
5. సంస్కృతం, తమిళ భాషలను పల్లవులు ఎలా ప్రోత్సాహించారు?

**III కార్యాచరణాలు**

1. కన్నడ భాషకు చాళుక్యుల సేవను చర్చించండి.
2. త్రిపదిని గురించి ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోండి
3. కాంచిపురం, మహాబలిపురం, ఈ ప్రదేశాలకు ఒక విహారయాత్ర ఏర్పాటు చేయండి.

**IV ప్రణాళికలు:**

1. ఏదేని ఒక ప్రాంతీయ చారిత్రక ప్రదేశానికిపోయి విషయాన్ని సేకరించండి.
2. దేవాలయాల చిత్రాలను గీచి, సేకరించి ఒక ఆల్బం తయారు చేయండి.

Not to be republished ©KTBS

# అధ్యాయం-11

# మాన్యఖేటం రాష్ట్రకూటులు- కల్యాణ చాళుక్యులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *రాష్ట్రకూట వంశ స్థాపన, దంతిదుర్గ ప్రసిద్ధ రాజు అమోఘవర్షుని సాధనలు.*
- *ఆనాటి పరిపాలన, సాహిత్యం, వాస్తుశిల్పం మొదలగు రంగాలకు రాష్ట్రకూటులు చేసిన సేవలు.*
- *కల్యాణ చాళుక్యుల అభివృద్ధి, పరిపాలన, సాహిత్యరంగానికి చేసిన సేవలు.*
- *రాష్ట్రకూటల కాలం నాటి సామ్రాజ్య విస్తరణాన్ని భారతదేశం పటంలో గుర్తించడం.*

## రాష్ట్రకూటులు (క్రీ. శ. 753-973)

రాష్ట్రకూటులు కన్నడిగులు. మొదటవీరు చాళుక్యుల సామంతరాజులు. అనంతరం స్వతంత్రులై దక్షిణ భారత దేశంలో విశాలసామ్రాజ్యాన్ని స్థాపించి పేరుగడించారు. కన్నడ దేశ చరిత్రలో రాష్ట్రకూటుల యుగం ఒక గొప్పయుగ మైంది. కర్నాటక సామ్రాజ్య వైభవాన్ని పరాకాష్టకు తెచ్చిన కీర్తి ప్రతిష్టలు వీరికే చెల్లుతుంది. రాష్ట్రకూటుల సామ్రాజ్యం ఉత్తరాన నర్మదా నదినుంచి దక్షిణాన కావేరి నదిదాకా విస్తరించింది. ఎల్లోరాలోని కైలాసనాథ దేవాలయం, కన్నడ మొదటి గ్రంథం, కవిరాజమార్గం వీరికి కీర్తిని తెచ్చాయి.

దంతిదుర్గుని నుంచి ప్రారంభమైన సామ్రాజ్యం కృష్ణ, రెండోగోవింద, అమోఘవర్ష, ధ్రువ మూడో గోవింద అమోఘవర్ష మొదలగువారివల్ల ముందునకు సాగి ఉన్నత దశకు చేరింది. ప్రారంభంలో అమోఘవర్షుని పాలన అనేక వడుదుడుకులతో కూడి ఉండేది. అయితే యుద్ధాలు అంటే ఇష్టంలేని ఇతడు ప్రశాంత వాతావరణాన్ని కోరుకున్నాడు. గంగరాజులు, పల్లవులతో వైవాహిక సంబంధాలవల్ల వైరత్వాన్ని నివారించాడు. శాంతస్వభావుడై నందున ఉత్తర దేశంలోని కొన్ని సామ్రాజ్యాలను పోగట్టుకున్నాడు. పశ్చిమసముద్ర తీరాన గల ఓడరేవులు ప్రముఖ వాణిజ్య కేంద్రాలైనందున పర్షియా, అరేబియా దేశాలతో వ్యాపార సంబంధాలను కలిగి అపార సంపదను పొందాడు. అనేక యాత్రికులు, వర్తకులు, ఈ సందర్భంలో సామ్రాజ్యాన్ని చక్రవర్తులను సందర్శించారు. వారిలో ముఖ్యుడు అరబ్ యాత్రికుడు సులైమాన్, ఇతడు అమోఘవర్షుని గూర్చి ప్రపంచంలో నల్వురు చక్రవర్తులలో ఒకడై ఉండెను అని అన్నాడు.

అమోఘవర్షుడు శూరుడు, ధీరుడు, పరాక్రమవంతుడు, శాంతిప్రియుడు. అన్ని మతాలకు ప్రోత్సాహనిచ్చాడు. ఇతని అనంతరం వచ్చిన రెండోకృష్ణ, మూడవ ఇంద్ర మూడవ కృష్ణులు పరిపాలన చేశారు. కళ్యాణ చాళుక్యుల రెండవ తైలపవల్ల రాష్ట్రకూట సామ్రాజ్యం రెండవకర్కుని కాలంలో పతనమయ్యింది.

©KTBS Not to be republished

## రాష్ట్రకూటుల సేవలు

రాష్ట్రకూటుల రాచరికం వంశ పపారంపర్యంగా కొనసాగింది. పరిపాలనలో రాజుకు సహాయ పడేందుకు ఒకమంత్రి మండలి ఉండేది మంత్రిమండలిలో విదేశీ వ్యవహారాలను చూసుకోటానికి 'మహాసంధి విగ్రహి' అనే అధికారివుండేవాడు. పరిపాలనా నిoeకర్యంకోసం సామ్రాజ్యాన్ని రాష్ట్ర (మండలం), విషయ, నాడు గ్రామాలుగా విభజించారు.




రాష్ట్రకూటుల సామ్రాజ్యం

గ్రామాధికారిని గ్రామపతి లేదా 'ప్రభుగావుండ' అని పేర్కొన్నారు. గ్రామ సైన్యానికి ఇతడే ముఖ్యుడు. గ్రామ లెక్కాధికారి ఇతని సహాయకుడు. గ్రామసభలుండేవి. నాడులోనాడుగావుండ, అనే అధికారి ఉండేవాడు. ఇదేరీతిగా విషయానికి విషయపతి, రాష్ట్రానికి రాష్ట్రపతి అధికారులు ఉండేవారు. విషయపతి, రాష్ట్రపతి జిల్లాలేదా విషయానికి, రాష్ట్రానికి అధికారులుగా ఉండేవారు.

భూమిశిస్తు, వ్యాపారపన్ను, సరుకుపై సుంకం, ఇల్లు, దుకాణం, నదిని దాటించు వృత్తుల పైన పన్ను, మొదలగునవి రాజ్యానికి ఆదాయం విదేశీ వ్యాపారంవల్ల రాజ్యానికి అపారమైన ధనంపన్ను ద్వారా వచ్చేది.

©KTBS Not to be republished

రాష్ట్రకూటుల కాలంలో కన్నడ, సంస్కృతం భాషల రెండింటికి ప్రోత్సహాన్నిచ్చారు. సంస్కృతంలో మంచి గ్రంథాలు వెలువడ్డాయి. త్రివిక్రముడు 'నలచంపూ' అనే చంపూ కావ్యాన్ని సంస్కృతంలో రచించాడు. ఇది సంస్కృత సాహిత్యంలో ప్రథమ చంపుకావ్యం. హలాయుధుడు. 'కవిరహస్యం'ను రచించాడు. జినసేన, గణితశాస్త్రవేత్త మహావీరాచార్య, వ్యాకరణ శాస్త్రవేత్త శకటాయనుడు, గుణభద్రుడు, వీరసేనుడు, అమోఘవర్షుని ఆస్థానంలో ఉండేవారు. ఆదికవి పంప ఆదిపురాణం, విక్రమార్జున విజయంలను కన్నడంలో రచించాడు. ఉభయకవి చక్రవర్తి పొన్న శాంతిపురాణంను రచించాడు.

అమోఘవర్షుని ఆస్థానంలోనుండు శ్రీవిజయుడు కవిరాజమార్గంను రచించాడు. ఇది కన్నడంలో మేరు కృతి అయ్యింది. దీనిద్వారా కన్నడ సాహిత్యం ప్రాచీనకాలంనుండి అభివృద్ధి చెందినవిధానాన్ని గమనించవచ్చు.

*ఆదికవి పంప పేరుతో ఉన్న హంపి కన్నడ విశ్వవిద్యాలయం 'నాడోజ' అను బహుమతిని కర్నాటకలో ఉత్తమ సాధనకు అందజేస్తూ ఉన్నారు.*

*రాష్ట్రకూటుల కాలంనాటి మరొకగొప్ప గద్య గ్రంథం వడ్డారాధన, శివకొట్టాచార్య దీని రచయిత ఇది జైనమత కథల సంగ్రహం. ఇచ్చట కన్నడ దేశీయ పదాల ఉపయోగానికి ప్రాధాన్యతమివ్వడమయ్యింది. సన్నివేశం, రచన, పాత్రసృష్టి, సంభాషణలతో జీవంపోసుకుంది పంప పూర్వయుగం ఉత్తమ గద్యమై కన్నడసాహిత్య చరిత్రలో చిరకాలంగా నిలిచియుండు కృతి అయ్యింది.*



నాడోజ పంపకవి



కైలాసనాథ దేవాలయం, ఎల్లోరా

©KTBS Not to be republished

అగ్రహారాలు, మఠాలు, అప్పటి విద్యాకేంద్రాలుగా కూడా విరాజిల్లాయి. సంస్కృతం, వేదపఠనం, జ్యోతిష్యశాస్త్రం, తర్కశాస్త్రం, పురాణపఠనంలో శిక్షణ ఉండేది. బిజాపుర జిల్లా ఇండి తాలూకాలోని సాలోటగి వీరికాలంలో ప్రధాన విద్యాకేంద్రాలలో ఒకటిగా ఉండేది.

రాష్ట్రకూట రాజులు శివ, విష్ణు ఆరాధకులుగా ఉండిరి. జైన మతం రాజాశ్రయాన్ని పొంది ప్రబల మతమై ఉండేది. అయినను అన్ని మతాలను ప్రోత్సహించారు. అనేక శివ, విష్ణుదేవాలయాలను నిర్మించారు. రాష్ట్రకూట రాజులు కళాపోషకులు. ఎల్లోరా, ఎలిఫెంటాలలో రాతిని తొలచి చేసిన దేవాలయాలు భారతీయుల శిల్పకళకు వీరు ఇచ్చిన గొప్ప కానుకలు. మొదటి కృష్ణుడు కట్టించిన ఎల్లోరా కైలాసనాథ మందిరం ఏకశిలలతో నిర్మించ బడింది.

ఇది ఒక అద్భుత శిల్పకళాఖండం. ఇది 100 అడుగు ఎత్తు, 276 అడుగుల పొడవు, 154 అడుగు వెడల్పు కలిగిఉంది. పెద్ద రాతిని తొలచి నిర్మించారు. అక్కడనే ప్రసిద్ధమైన దశావతార గుహాలయం ఉంది.కైలాసనాథదేవాలయం, ఎల్లోర ముంబాయి దగ్గర ఎలిఫెంటా గుహాలల్లోని శిల్పకళ రాష్ట్రకూటుల కాలంనాటి శిల్పకళా ప్రతిభకు తార్కాణం. అర్ధనారీశ్వరుడు, మహేశ మూర్తి (త్రిముఖ) విగ్రహాలను చాలా అందంగా చెక్కారు. రాయచూరు జిల్లా శిరివారలో వీరి దేవాలయాలున్నాయి. పట్టదకల్లులో సుందరమైన జైన దేవాలయం ఉంది.

©KTBS Not to be republished

## కల్యాణచాళుక్యులు [క్రీ. శ. 973- క్రీ.శ. 1189]

కళ్యాణ చాళుక్యుల కాలం భారతదేశ చరిత్రలోనే ప్రత్యేక స్థానన్ని పొందింది. వీరు విద్యను, సాహిత్యాన్ని, కళలను మిక్కిలిగా పోషించారు. వీరి కాలంలో కన్నడ, సంస్కృత భాషలు అభివృద్ధి చెందాయి. కన్నడ సంస్కృత భాషలకు ప్రోత్సాహానిచ్చి, అవకాశాల్ని కల్పించారు. ప్రసిద్ధ కన్నడ కవులు దుర్గసింహ, రన్న, నాగచంద్ర మొదలగు వారికి ఆశ్రయాన్ని కల్పించారు. వీరి కాలంలో వచన సాహిత్యం వెలుగులోనికి వచ్చి, అభివృద్ధి చెందింది. కల్యాణమనుకొత్త నగరాన్ని కట్టి, రాజధానిగా చేసిన కీర్తి మొదటి సోమేశ్వరునకు చెందుతుంది.

రాష్ట్ర కూటుల కాలంలో సామాంతరాజుగా ఉండిన రెండవ తైలపుడు రాష్ట్రకూట రాజైన రెండవ కర్కుని ఓడించి మాన్యఖేటాన్ని వశపరచుకుని కల్యాణ చాళుక్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు. దాదాపు 24 సంవత్సరాల కాలం పరిపాలన చేశాడు. ఈవంశం ప్రముఖ రాజులలో మొదటిసోమేశ్వరుడు అగ్రగణ్యుడు. కల్యాణ అను కొత్త నగరాన్ని కట్టించి రాజధానిగా చేసుకున్నాడు. ఇదియే బీదర్ జిల్లాలోని బసవ కల్యాణం. చోళులతో అనేక యుద్ధాలు చేసినప్పటికి తన సామ్రాజ్య విస్తరణను తగ్గకుండా కాపాడుకున్నాడు. చోళుల రాజాధిరాజును కొప్పం దగ్గర ఓడించాడు.

క్రీ.శ. 1076 లో మొదటి సోమేశ్వరుని కుమారుడగు ఆరవ విక్రమాదిత్యుడు గొప్పరాజు, పరాక్రమవీరుడు,మంచి పరిపాలనాదక్షుడు. ఇతడు 1076 నందు 'చాళుక్య విక్రమశకా'న్ని ప్రారంభించాడు. ఇతడు హొయసల విష్ణువర్ధనుని తిరుగు బాటును అణచి వైచాడు. శ్రీలంకా రాజైన విజయబాహుతో మంచి సంబంధాన్ని కల్గి ఉండేవాడు. ఇతని కాలంలో ఉండిన విజ్ఞానేశ్వరుడు (మితాక్షర గ్రంథం రచయిత) ఈ భూమిపైన కళ్యాణం నంతటి నగరం క్రితం ఉండలేదు, భవిష్యత్తులో ఉండదు, విక్రమాధిత్యుడు లాంటి రాజును కనలేదు, వినలేదు అని చెప్పాడు.

6వ విక్రమాదిత్యుడు, మూడవ సోమేశ్వరుని అనంతరం వచ్చిన రాజుల కాలంలో అందునా నాల్గవ సోమేశ్వరుని కాలంలో రాజ్యం క్షీణించింది. కాలచూరి బిజ్జలుడు కళ్యాణనగరాన్ని వశపరచుకుని స్వతంత్రంగా పాలింపదొడగెను. ఈ కాలంలోనే వెలుగులోనికి వచ్చి సామాజిక, మత విప్లవాన్ని కలుగజేసిన శ్రీ జగజ్యోతి బసవేశ్వరుడు. బసవేశ్వరుడు బిజ్జలుని కోశాధికారిగా ఉండేవాడు.

*ఇతడు లింగాయత లేదా వీరశైవ మతాన్ని ప్రారంభిచాడు. ఇతడు వీరశైవ ఉద్యమ నిలువలను సామాన్య ప్రజలకు అందుబాటులోనికి తెచ్చు కార్యంలో నిమగ్నుడయ్యాడు.*

*బసవేశ్వరుడు మృదు మధురమైన ఉపదేశం, కఠినమైన విమర్శ ఉగ్రమైన హెచ్చరిక, అనుమూడు ప్రకారలలో ఉపదేశం చేశారు. శివుని గురించి ఎనలేని భక్తితో శరణవేడుట ఒక్కటే ముక్తికి మార్గం అని బోధించారు. వీరు పనే దేవుడని అని చాటి చెప్పాడు. అనుభవ మంటపాన్ని క్రీ.శ. 1162లో స్థాపించారు. ప్రజలు ప్రతినిత్యం మాట్లాడె వాడుక భాష సరళకన్నడ గద్యం లేదా వచనాలను రచించి, మనస్సులో నాటుకొనునట్లు చేశారు.*



**జగజ్యోతి బసవేశ్వరుడు**

### కళ్యాణ చాళుక్యుల సేవ

కల్యాణ చాళుక్యులు బాదామి చాళుక్యుల వలె ఎనలేని సేవచేశారు. రాచరికం వంశపారంపర్యమైనది. రాజ్యాన్ని ప్రాంతాలుగా (మండలాలుగా), చిన్న ప్రాంతాలుగా (చిన్న మండలాలుగా) (నాడులుగా) విభజించడమయ్యింది. గ్రామాల గుంపును కంపన అనిపిలిచారు. గ్రామపాలనకు ఇవి సహాయంగా ఉండేవి.



**నాణేలు**

భూమిశిస్తు ముఖ్య ఆదాయం. ఇతరమైన వృత్తిపన్ను, అమ్మకపుపన్ను, ప్రవేశపన్నులను వసూలు చేశారు. కడి తవర్గడే అనే అధికారి భూమిశిస్తు రికార్డులను నిర్వహించేవాడు. వ్యాపారం, పరిశ్రమల రక్షణకు వర్తక శ్రేణులు ఉండేవి. చాళుక్యుల కాలంలో సాహిత్యానికి ప్రోత్సాహం లభించింది. జైన విద్వాంసుల సహకారంతో కన్నడ సాహిత్యం అభివృద్ధి పొందింది.

'రన్న' రచించిన 'గధాయుద్ధం' (సాహస భీమ విజయం), దుర్గసింహుని 'పంచతంత్రం' బిల్హణుని విక్రమాంకదేవచరితం నయసేనుని ధర్మామృతం,విజ్ఞానేశ్వరుడు వితాక్షరం, అనే న్యాయశాస్త్ర గ్రంథాన్ని సంస్కృతంలో రచించారు. రాజు మూడవ సోమేశ్వరుడు రచించిన మానసోల్లాసం అనేది సంస్కృత విజ్ఞాన సర్వస్వం.

©KTBS Not to be republished

చాళుకుల కాలంలోని విశిష్ట సేవ వచన సాహిత్యం. బసవేశ్వరుడు, అక్కమహాదేవి, అల్లమప్రభు, మాచయ్య గొప్పవచన సాహిత్య రచయితలు. సాహిత్యాభిమానులైన చాళుక్యులు కళారాధకులు. శిల్పకళాక్షేత్రంలో వీరు చేసిన సేవ అపారమైంది. లక్కుండి కాశీ విశ్వేశ్వర దేవాలయం, ఇటగిలో మహదేవ దేవాలయం,కురువత్తిలోని మల్లికార్జున దేవాలయం, గదగ్‌లోని త్రికూటేశ్వర మొదలగునవి ప్రసిద్ధ దేవాలయాలు వీరిసేవలు. ఈ వంశపు రాజులు అనేక దేవాలయాలు నిర్మించి, కన్నడనాడును శిల్పకళల నిలయంగా చేసి అమూల్యమైన సేవచేశారు.

*గద్యాణ, (అణ) పణ, ద్రమ్మ, ఫ్రొన్, సువర్ణ అను నాణేలను ముద్రించేందుకు లక్కుండి, సూడి అనుచోట్ల టంకశాలలు స్థాపించారు.*

వీరి కాలంలో సంగీత నృత్యాలు అభివృద్ధి చెందాయి. సంగీత-నాట్య కలాపాలకు కళాకారులను నియమించారు. మహారాణి చంద్రలేఖ అనేక సంగీత విద్వాంసులు, నాట్యకత్తెలకు ఆశ్రయాన్ని ఇచ్చారు. ఆనాటి సంగీతం, నృత్యం, కళ, ఆభరణాలు మొదలైన విషయాలను గురించి వివరాలను మానసోల్లాసం, రెండవ జగదేకమల్లుని సంగీత చూడామణి గ్రంథాలలో పొందుపరచారు.



**కాశీ విశ్వేశ్వరుని దేవాలయం, లక్కుండి**

© KTBS Not to be republished

# అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. రాష్ట్రకుటుల ప్రారంభరాజు ______________
2. రాష్ట్రకూటుల అవనతికి కారకుడైన కల్యాణచాళుక్యుల రాజు ______________
3. కవిరహస్యాన్ని రాసినవాడు ______________
4. పొన్న రచించిన ప్రసిద్ధ కావ్యం ______________
5. కళ్యాణ చాళుక్కుల ప్రసిద్ధరాజు ______________
6. సామాజిక ఉద్యమాల హరికారికారుడని పిలవబడువారు ______________

**II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

1. రాష్ట్రకూటుల పాలనా వ్యవస్త ఎట్లుండెను?
2. రాష్ట్రకూటుల విద్యావ్యవస్థను గురించి రాయండి.
3. ఎల్లోరా దేవాలయం గురించి రాయండి.
4. కల్యాణ చాళుక్యులు సాహిత్యానికి ఏరీతిగా ప్రోత్సాహాన్నిచ్చారు.

**III కార్యాచరణాలు**

1. రాష్ట్రకూట కాలంనాటి దేవాలయాలను సందర్శించిన ఎవరయినా విద్యార్థులు ఉపాధ్యాయులతో విషయాన్ని పంచుకోండి.
2. మాన్యఖేట, ఎల్లోరా, ఏదేని కేంద్రానికి ఒకయాత్రను ఏర్పాటు చేయండి.

**IV ప్రణాళికలు**

1. నాలుగు గుంపులుగా ఎల్లోరా గురించి ప్రణాళికను తయారు చేయించండి.
2. మాన్యఖేట చిత్రాలను సంగ్రహించండి.
3. బసవేశ్వరుని జీవన చరిత్ర గురించి ప్రణాళికను తయారు చేయండి.

✦✦✦✦✦

©KTBS Not to be republished

# అధ్యాయం-12

# చోళులు - హొయసలులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *చోళుల సామ్రాజ్య విస్తరణ, వారు వివిధ రంగాలకు చేసిన సేవలు తెలుసుకోవడం.*
- *హోయసలుల సామ్రాజ్య స్థాపన, మతం, సాహిత్యం, కళ, వాస్తు శిల్పం రంగాలకు చేసిన సేవలు.*

## చోళులు- [క్రీ.శ. 850 - క్రీ.శ. 1279]

చోళులు తమిళనాడులో పల్లవ సామ్రాజ్య పతనా నంతరం దక్షిణాన క్రీ. శ. 9వ శతాబ్దంనుంచి 13వ శతాబ్దం వరకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక ప్రాంతాలను పాలించారు. భారతీయసంస్కృతి విదేశాల్లో వ్యాప్తి చెందటానికి కారకులయ్యారు. వీరు అనేక అద్భుతమైన దేవాలయాలను నిర్మించారు. తమిళ సాహిత్యాన్ని పోషించి, ప్రోత్సాహాన్నిచ్చి ప్రసిద్ధులయ్యారు. వీరు నిర్మించిన ఆలయాలన్నింటి లోను తంజావూరి లోని బృహదీశ్వరాలయం అత్యున్నత మైంది.



**బృహదీశ్వర దేవాలయం, తంజావూరు**

©KTBS Not to be republished

చోళులు పల్లవులకు సామంతరాజులుగావుండి, తర్వాత స్వతంత్రులయ్యారు. సంగం సాహిత్యం ప్రకారం కరికాల చోళుడు, చోళ సామ్రాజ్య మూలస్థాపకుడు. విజయాలయచోళుడు రాజ్యాన్ని పునరుజ్జీవనం చేసి తంజావూరును రాజధానిగా చేసుకున్నాడు.

చోళులలో అగ్రగణ్యుడు మొదటి రాజరాజు ,శూరుడు, శ్రేష్ఠ యోధుడు, పరిపాలన దక్షుడు చోళరాజ్య శిల్పిగా దాని పునాదిని భద్రంచేసి తన రాజ్యాన్ని విస్తరించాడు. ఇతడు అనేక ఘనవిజయాలను సాధించి చోళరాజ్యాన్ని మహాసామ్రాజ్యంగా విస్తరింపచేశాడు. చేర, పాండ్య, గంగరాజులను ఓడించాడు. నావిక సైన్యాన్ని కట్టి నౌకాదళంతో శ్రీలంకను వశపరచుకున్నాడు. మలేషియా, సింగపూర్‌లో నేటికీ తమిళుల ప్రాబల్యాన్ని గమనించవచ్చు. అదియునుగాక వారు రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కార్యకలాపాలలో ముందు ఉండటాన్ని మీరు గమనింపవచ్చును. ఈ మూలంగా సాగరోత్తర వాణిజ్య వ్యవహారాలను ప్రారంభించి ఇప్పటికీ కొనసాగుతుంది. ఇతడు నిర్మించిన తంజావూరి బృహదీశ్వర దేవాలయం అత్యంత ప్రసిద్ధమైంది. మూడవ రాజేంద్రుని కాలంలో చోళ సామ్రాజ్యం క్షీణించడంవల్ల పాండ్యులు విజృంభించారు.

### చోళుల సేవలు

చోళులు ఉత్తమ పరిపాలనాదక్షులుగా పేరు తెచ్చుకున్నారు. వారు బలమైన సైన్యాన్ని ఏర్పరచుకున్న సమర్థులైన రాజులు. పరిపాలనా సౌలభ్యంకోసం చోళులు తమ రాజ్యాన్ని మండలం, కొట్టం, నాడు, కుర్రం లేదా గ్రామసముదాయం, తార-కుర్రం అనివిభజించారు. ప్రతి గ్రామంలోను ఉర్ అను గ్రామపెద్దల సభఉండేది.

చోళుల పరపాలన ముఖ్య లక్షణం ఏమనగా గ్రామ స్వపరిపాలన ప్రతి గ్రామం స్వయంసమృద్ధయై, స్వయంపాలనాధికారం ఉన్న గణరాజ్యంగా ఉండేది. తార-కుర్రం, ఒకపల్లి, ప్రతికుర్రంనకు మహాసభ అనెడి గ్రామసభ ఉండేది. దీనిని పెరుంగురి అని దాని సభ్యులను పెరుమక్కళ్ అని పిలిచేవారు. సభ్యులను ఎన్నికల ద్వారా ఎన్నుకొనేవారు. సంస్కృతవిద్వాంసులు, ధనవంతులు మాత్రం ఈ ఎన్నికలకు అర్హులై ఉండిరి.

భూ ఆదాయంలో 1/6 న వంతు భూమి శిస్తు వసూలు చేశారు. నీటిపారుదల, వనరులను కల్పించారు. అనేక చెరువులను తవ్వించారు. బెంగళూరు సమీపంలోని బెళ్ళందూర్ చెరువు నిర్మించిన చెరువున్నింటి లో చాలా ముఖ్యమైంది. గంగైకొండ, చోళపురంలో ఒకవిశాల సరోవరాన్ని నిర్మించారు.

చోళులు శైవులు వీరు అనేక శివాలయలను కట్టించారు. తంజావూర్‌లోని బృహదీశ్వర మందిరం 500 అడుగులు పొడవు, 250 అడుగుల వెడల్పు విశాలమైన ప్రాకారం కలిగిఉంది. దాని శిఖరం 200 అడుగుల ఎత్తు రాజేంద్రుడు కట్టించిన చోళేశ్వర (గంగైకొండ చోళపురం ) చన్న పట్టణం దగ్గర ముఖ్యవై ంది, బెంగళూరు దగ్గర బేగూరు చోళేశ్వర, బిన్న మంగళ ముక్తేశ్వర, కర్ణాటకలోని దేవాలయాలు. దేవాలయాలు ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాలుగా పనిచేశాయి. వీరి కాలంలో శివ, గణపతి విష్ణు దుర్గ కార్తికేయమూర్తులు ప్రసిద్ధమైనవి.

©KTBS Not to be republished

చోళులు విద్యను ప్రోత్సహించేందుకు అనేక అగ్రహారాలను స్థాపించారు. ఉత్తర పెరూరు అగ్రహారం దీనిలో ప్రసిద్ధమైంది. దేవాలయాలు విద్యా కేంద్రాలుగా ఉండేవి. ఇవి మత కార్యకలాపాలకు కేంద్రం. తమిళ సాహిత్యం సర్వతోముఖాభివృద్ధి చెందింది. కంబ రచించిన రామాయణం సెక్కిలర్ రచించిన పెరియపురాణం, తిరుక్కాదేవుని జీవక చింతామణి ముఖ్య మైనవి.

## ద్వారసముద్ర హొయసలులు [క్రీ.శ. -984. క్రీ.శ. 1346]

చాళుక్యుల పతనా నంతరం హొయసలుల చిహ్నం కర్నాటకలో తల ఎత్తినవారు హొయసలులు. సళుడు ఇతడు చిక్కమగళూరు జిల్లా, మూడిగెరె తాలూక సొసెవూరు గ్రామానికి చెందినవాడు. (ఇప్పటి అంగడి). జైనముని సుదత్తుని ఆజ్ఞమేరకు సళుడు పులిని చంపి హొయసళ అనిపించుకొని ఈ వంశం స్థాపకుడయ్యాడు. వీరు సాహిత్యం, విద్య, శిల్పకళ, వాస్తుశిల్పం నీటిపారుదలకు, ఎక్కువ సేవ చేశారు.



**హొయసలుల చిహ్నం**



**రామానుజాచార్యులు**

నృపకాముడు, వినయాదిత్యుడు, ఎరయంగ, బల్లాలుడు, అనంతరం విష్ణువర్ధనుడు అధికారానికి వచ్చారు. విష్ణువర్ధనుడు హొయసలవంశంస్థులలో ఘనుడు. ఇతడు చోళులనుంచి గంగవాడిని జయించి తలకాడుకొండ అనే బిరుదును ధరించాడు. ఈ విజయం జ్ఞాపకార్థం తలకాడులో కీర్తినారాయణ, దేవాలయాన్ని, బేలూరులో చన్నకేశవ (విజయనారాయణ) దేవాలయాలను కట్టించాడు. రాజ్యాన్ని విస్తరించేందుకు ప్రయత్నించి, చాళుక్యుల 6వ విక్రమాధిత్యునితోపోరాడి ఓడిపోయాడు.

రామానుజాచార్యులు తమ విశిష్ఠాద్వైత సిద్ధాంతాన్ని చౌళరాజ్యంలో ప్రచారం చేసేందుకు వీలుకాక బిట్టిదేవుని (విష్ణువర్ధనుని) ఆశ్రయంపొంది, స్థావరం ఏర్పరుచుకుని కర్నాటకం ఆద్యంతం ప్రచారంగావించాడు. మూడవబల్లాలుని కాలంలో ఈ రాజ్యం క్షీణించింది. ఇదే సమయంలో విజయనగర సామ్రాజ్యం అధికారానికి వచ్చింది. హొయసలరాజ్యాన్ని విజయనగర సామ్రాజ్య స్థాపకులు వశపరుచుకున్నారు.

### హొయసలుల సేవలు

హొయసలులు ప్రాంతాలపాలనా వ్యవస్థను అమలు పరచారు. పరిపాలనను యువరాజు, రాణి, రాజకుటుంబంవారు ప్రాంతాలపాలనను చేశారు. నాడు, విషయాల పరిపాలనను అధికారులు నిర్వహించేవారు. పల్లెలలో గౌడ, (రెడ్డి) శానుబోగ (కరణం) తలారి, మొదలైన ప్రభుత్వం అధికారులు ఉండేవారు.

©KTBS Not to be republished

వ్యవసాయాభివృద్ధికి హొయసలులు శాంతిసాగర, బల్లాళరాయసముద్ర, విష్ణుసముద్ర మొదలైన వందలాది చెరువులను నిర్మించారు. పట్టణాల్లో వర్తక, వృత్తిపనివారి శ్రేణులు ఉండేవి. భూమిశిస్తు రాజ్యానికి ముఖ్య ఆదాయం. సమాజ వైశిష్ఠ్యత అనగా రాజునకు గరుడులు అనే అంగరక్షక దళం ఉండేది. రాజు మరణించినచో రక్షకదళం ప్రాణత్యాగం చేసేది.

హొయసలుల కాలంలో జైన, బౌద్ధ, శైవ, వైష్ణవ, వీరశైవ మతాలు ఉండేవి. సర్వమతాల సమన్వయభావన బేలూరు దేవాలయంలో గల ఈ క్రింది పద్యం చాటుచున్నది. అగ్రహారాలు, మఠాలు, దేవాలయాలు, విద్యాకేంద్రాలుగా ఉండేవి. మేలుకోటె, సాలగామే, అరసీకెరె, మొదలగునవి ఆనాటి ముఖ్య విద్యాకేంద్రాలు, ఈ కేంద్రాలలో వేద, వేదశాస్త్రాలు, కన్నడ, సంస్కృత భాషలను అధ్యయనంచేసేవారు.

కన్నడభాష అభివృద్ధిచెందింది. రుద్రభట్టు జగన్నాథవిజయం, కవిచక్రవర్తి జన్న యశోధర చరిత్రను, హరిహరుడు గిరిజాకల్యాణం, అనే చంపూకావ్యాన్ని కన్నడంలో రచించారు. రాఘవాంకుడు హరిశ్చంద్ర కావ్యాన్ని రచించాడు. కేశిరాజు శబ్దమణి దర్పణం అనే కన్నడ వ్యాకరణ గ్రంథాన్ని రచించాడు. వీరికాలంలో సంస్కృతభాష కూడా అభివృద్ధి చెందింది. రామానుజాచార్యులు శ్రీభాష్యం, పరాశరభట్టు శ్రీగుణరత్నకోశం, మధ్వాచార్యుడు అనేకసంస్కృత గ్రంథాలను రచించారు.

హొయసలుల శిల్పకళ ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. మృదువైన బలపరాతితో అనేక దేవాలయాలను నిర్మించారు. ఎత్తైన వేదికపై నిర్మించిన దేవాలయంలో గర్భగృహం నక్షత్రాకారంలో ఉండేది. ఉపపీఠం (జగతి), గోడచిత్రాల అలంకరణ శిఖరం, స్తంభాలు ఐదులక్షణాలను చూడవచ్చు.



**బేలూరు చెన్నకేశవ దేవాలయం**

©KTBS Not to be republished

బేలూరులోని చెన్నకేశవ ఆలయాన్ని విష్ణువర్ధనుడు నిర్మించాడు. దీనిస్తంబాల పీఠంలో సుందరమైన శిలా బాలికల విగ్రహాలున్నాయి. హళేబీడులోని హొయసలేశ్వర దేవాలయాన్ని దండనాయకుడు కేతమల్లుడు నిర్మించాడు. ఈ దేవాలయంనందు రెండు గర్భ గృహాలున్నాయి. సోమనాథపురంలో కేశవ దేవాలయాన్ని సోమదండనాయకుడు కట్టించాడు. అరసికెరె, గోవిందనహళ్ళి, దొడ్డగద్దవళ్ళి, భద్రావతి, మొదలైన ప్రాంతాలలో, అనేక దేవాలయాలు, బసదిలను నిర్మించారు. విటిని మిక్కిలి సున్నితంగాచెక్కారు. వాస్తుశిల్పంలో చెరపరాని ముద్రపడింది. దాసోజ, చావణ, జక్కణ, డంకణ, మొదలగువారు ప్రఖ్యాత శిల్పకారులని పేర్కొనవచ్చు.



శిలాబాలిక

సర్వమతాల సమన్వయభావన బేలూరు దేవాలయంలో గల ఈ క్రింది పద్యం చాటుచున్నది.



ಯಂ ಶೈವಾಸ್ಸಮುಪಾಸತೇ ಶಿವ ಇತಿ ಬ್ರಹ್ಮೇತಿ ವೇದಾಂತಿನೋ
ಬೌದ್ಧಾ ಬುದ್ಧ ಇತಿ ಪ್ರಮಾಣಪಟವಃ ಕರ್ತೇತಿ ನೈಯಾಯಿಕಾಃ
ಅರ್ಹಶ್ಚೇತಿ ಹ ಜೈನಶಾಸನವತಿಃ ಕರ್ಮೇತಿ ಮೀಮಾಂಸಕಾಃ
ಸೋಽಯಂ ವೋ ವಿದಧಾತು ವಾಂಛಿತಫಲಂ ಶ್ರೀ ಕೇಶವೇಶಸ್ಸದಾ ॥

ಶೈವರು ಶಿವನೆಂದು, ವೇದಾಂತಿಗಳು ಬ್ರಹ್ಮವೆಂದು, ಬೌದ್ಧರು ಬುದ್ಧನೆಂದು, ಪ್ರಮಾಣದಲ್ಲಿ ಸಮರ್ಥರಾದ ನೈಯಾಯಿಕರು ಕರ್ತೃವೆಂದು, ಜೈನರು ಅರ್ಹನೆಂದು, ಮೀಮಾಂಸಕರು ಕರ್ಮವೆಂದು ಯಾವನನ್ನು ಉಪಾಸನೆ ಮಾಡುವರೋ ಅವನೇ ಆದ—ಈ ಶ್ರೀ ಕೇಶವನೆಂಬ ಈಶನು ನಿಮಗೆ ಇಷ್ಟಾರ್ಥವನ್ನು ಪಾಲಿಸಲಿ.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1 చోళుల రాజధాని _______________ .

2 చోళుల కాలంలో ఉన్నప్రతి గ్రామాల ప్రజాప్రతినిధుల సభ _______________ అని పిలిచారు.

3 అత్యంత ప్రసిద్ధి చెందిన చోళుల విద్యాకేంద్రం లేదా అగ్రహారం _______________ .

4 చోళులు నిర్మించిన బెంగళూరు దగ్గర ఉన్న బేగూరు దేవాలయం _______________ .

5 హొయసలుల కాలంలోని అంగరక్షకదళం_______________ .

6 రాఘువాంకుడు రచించిన కావ్యం_______________ .

**II క్రింది ప్రశ్నలకు జవాబులురాయండి .**

1 చోళసామ్రాజ శిల్పి ఎవరు?

2 చోళుల పరిపాలనా ప్రముఖ లక్షణాలను తెలపండి.

3 హొయసలులు సాహిత్యాన్ని ఏ రీతిగా ప్రోత్సహానిచ్చారో తెలపండి.

**III కార్యాచరణాలు**

1 మీకు దగ్గరలోనుండు ఏదేని ఒక దేవాలయాన్ని సందర్శించి దానిని గురించి తరగతి గదిలో చర్చించండి.

2 బేలూరు శిలాబాలిక గురించి మీ ఉపాధ్యాయుని సహాయంతో తెలుసుకోండి.

**IV ప్రణాళిక.**

1 బేలూరు - హళేబీడు స్థలాలను సందర్శించి ప్రణాళికను తయారు చేయండి.

2 హొయసలుల కళలను గురించి వివరంగా చదవండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-3
# మానవ హక్కులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *మానవ హక్కుల అర్థం మరియు అభివృద్ధి.*
- *మానవ హక్కుల ప్రకటన.*
- *మానవ హక్కులు మరియు భారత రాజ్యాంగం.*
- *మానవ హక్కుల అమలు మార్గాలు.*

మానవ హక్కుల పరికల్పన నాగరికతల అభివృద్ధితోపాటు పుట్టుక. అది మానవ అభివృద్ధి, శాంతి మరియు సహజీవన నిర్వహణకు అవసరం. హక్కులు ప్రజాప్రభుత్వ రాష్ట్రంలో ఆధార స్తంభాలవుతాయి. గొప్ప రాజకీయ తత్వవేత్త (చింతనాకారుడు) అయిన ప్రొ. హెచ్.జె. లాస్కిగారు ఒక దేశాన్ని అక్కడి మానవ హక్కుల ద్వారా గుర్తించాలని తెలిపారు. మానవ హకుల వలన ప్రతియొక్కరు ఉత్తమ జీవనం గడపడానికి సాధ్యమవుతుంది. దాని వలన ఉత్తమ సమాజం నిర్మాణం కావడానికి సహాయపడుతుంది. అందువలన ప్రపంచ సంస్థ మానవ హక్కులను ప్రకటించి, వాటిని రక్షించడం ప్రతి దేశ పరిపాలనా వ్యవస్థయొక్క బాధ్యత అని స్పష్టం చేసింది.

## మానవ హక్కుల అర్థం మరియు అభివృద్ధి :

ప్రతి మానవుడు గౌరవం మరియు గొప్పగా బ్రతకడానికి మానవ హక్కులు అవసరం- మానవుని సర్వతోముఖ అభివృద్ధికి అవసరమైన అంశాలే మానవ హక్కులు.

మానవ హక్కుల మూలాన్ని ప్రాచీన గ్రీక్ మరియు రోమన్ నగర రాజ్యాలైన అథెన్స్ మరియు స్పార్టాలలో గుర్తించబడింది. సాక్రెటిస్, ప్లేటో మరియి అరిస్టాటిల్ చింతన (తత్వాలు)లలో రాజ్యం మరియు ప్రజల మధ్య సంబంధాల గురించి విశ్లేషించునప్పుడు వ్యక్తి హక్కులను గురించి చర్చించిన దానిని గుర్తించబడింది.

## మ్యాగ్నా కార్టా (క్రీ.శ. 1215)

మ్యాగ్నాకార్టా లేదా హక్కుల పత్రం ఇంగ్లీష్ రాజ్యాంగపరమైన చట్టాల నిర్మాణం మీద ప్రభావం చూపిన చారిత్రాత్మక మహత్వపూర్ణమైన పత్రం. క్రీ.శ. 1215లో ఇంగ్లాండు రాజు జాన్ అనేక ప్రాచీన నియమాలు మరియు సంప్రదాయాలు ఉల్లంఘించాడు. దానివలన ప్రజలు తమ హక్కులు ఇచ్చేటట్లు పోరాటం చేశారు. దాని పరిణామంగా రాజు మ్యాగ్నాకార్టాకు సంతకం చేశాడు. దానివలన చర్చి ప్రభుత్వంలో మధ్య ప్రవేశంతో ముగిసింది. ప్రజలందరు స్వంత మరియు పిత్రార్జిత ఆస్తిపొందు హక్కు పొందారు. చట్టంముందు సమానత్వ తత్వాన్ని ప్రతిపాదించడమైనది. మ్యాగ్నాకార్టా ఆధునిక ప్రజాప్రభుత్వ అభివృద్ధిలో ఒక మహత్వమైన, చట్టపరమైన దాఖలా అయింది.

©KTBS Not to be republished

వ్యక్తి సహజ హక్కుల గురించి జాన్‌లాక్ మొదటిసారి వ్యవస్థితమైన చింతన చేశారు. వారి ప్రకారం వ్యక్తికి హక్కులు ఎవరినుండి ఇవ్వబడవు. ప్రతి వ్యక్తి పుట్టుకతోనే జీవించు మరియు స్వాతంత్ర్య హక్కులు పొంది ఉంటాడు. దానివలన వ్యక్తి హక్కులకు ప్రాముఖ్యత పెరిగింది. దానికి పూరకంగా 1688లో ఇంగ్లాండులో జరిగిన రక్తహీనత విప్లవానికి ప్రతిఫలంగా 1689లో బిల్ ఆఫ్ రైట్స్ జారీ చేయబడింది దానిలో మొదటి సారి శాసన (చట్టం) రూపంలో మానవ హక్కులకు భద్రత ఇవ్వబడింది.

జాన్‌లాక్, రూసో మరియు మాంటెస్కో తత్వవేత్తల చింతనల ప్రభావం, వలన అమెరికా మరియు ఫ్రాన్స్‌లో విప్లవాలు జరిగాయి. ఆ విప్లవాల ఫలితంగా అమెరికా స్వాతంత్ర్యం ప్రకటించబడింది. అమెరికా రాజ్యాంగంలోని మొదటి సవరణతోడాటు 15-12-1791న మానవ హక్కుల పట్టికను అమెరికా రాజ్యాంగం చేర్చబడింది. 1789లో ఫ్రాన్స్ మానవ హక్కుల ప్రకటన మానవ హక్కుల చరిత్రలో ఒక పెద్ద మైలురాయి. దానివలన ఫ్రాన్స్‌లో నిరంకుశ ప్రభుత్వాన్ని తొలగించబడింది. మొదటి ఫ్రెంచి గణతంత్ర దేశ స్థాపన జరిగింది. ఈ ప్రకటన ప్రజలందరూ స్వాతంత్ర్యం, సమానత్వం, ఆస్తులు మరియు భద్రత మొదలగు భరోసానివ్వబడింది.

మానవ హక్కుల అభివృద్ధి ఏదైనా ఒక ప్రదేశానికి పరిమితం కాకుండా ప్రపంచ స్వరూపం పొందింది. మొదటి ప్రపంచ యుద్ధానంతరం స్థాపించబడిన దేశాల సంఘం (లీగ్ ఆఫ్ నేషన్స్) మానవ హక్కుల రక్షణకు పూరకమైన ఒక కార్య సూచిక పొందియుండేది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం మానవ హక్కుల సంరక్షణ ఉద్దేశ్యంతో ప్రపంచ సంస్థ స్థాపించబడింది.

ప్రపంచ సంస్థ ప్రస్తావన (పీఠిక)లో చెప్పినట్లుగా భవిష్యత్ తరాలను రక్షించాలని నిశ్చయించాం. యుద్ధం మన జీవితకాలంలో రెండు సార్లు దుఃఖాన్ని మిగిల్చింది. అందువలన ప్రపంచ సంస్థ స్థాపన మూల ఉద్దేశం ప్రపంచంలోని ఏదైనా ప్రాంతంలో ఏ విధమైన మానవ హక్కుల ఉల్లంఘన కాకుండా అరికట్టడం. ఈ కార్యం కొరకు ప్రపంచ సంస్థ 10-12-41948న ప్రతిదేశం ఖచ్చితంగా అన్ని రకాల మానవ హక్కులను సంరక్షించాలని నిర్దేశించింది.

## మానవ హక్కులు మరియు భారతీయ రాజ్యాంగం

ప్రపంచ సంస్థ ప్రకటించిన మానవ హక్కుల అంశాలను మన రాజ్యాంగ పీఠిక మరియు ప్రాథమికి హక్కులలో తెల్పబడింది. పీఠికలో న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం మరియు భ్రాతృత్వం గురించి తెల్పబడింది. రాజ్యాంగంలోని 3వ భాగంలోని ప్రాథమిక హక్కులలో 12వ విధి నుండి 35వ విధిలో తెలుపబడింది. ప్రాథమిక రాజ్యాంగంలో ఏడు ప్రాథమిక హక్కులు ఇవ్వబడిన. 1978లో రాజ్యాంగంలోని 44వ సవరణ చట్టం ప్రకారం ఆస్తి హక్కులను ప్రాథమిక హక్కుల భాగం నుండి తొలగించి, 300 A విధిలో చట్టబద్ధ హక్కుగా చేర్చబడింది. దానివలన ప్రస్తుతం ఆరు ప్రాథమిక హక్కులున్నాయి.

©KTBS Not to be republished




**మీకిది తెలిసుండనీ :**

రాజ్యాంగంలోని 86వ సవరణ చేసి 21 'ఎ' విధి ప్రకారం 2002లో విద్యను ఒక హక్కుగా పరిగణించబడింది. దాని ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ రాష్ట్రమే ఉచిత మరియు నిర్భంద విద్యనివ్వాలి.

**వాటి వివరాలు వెనుకటి తరగతిలో తెలుసుకున్నారు.**

**మానవ హక్కులు మరియు ప్రాథమిక హక్కుల మధ్య వ్యత్యాసాలు**

మానవహక్కులు వ్యక్తి సర్వతోముఖఅభివృద్ధికి అవసరంగా ఉంటాయి మరియు విశాలంగా ఉంటాయి. ప్రకృతివరమైన మానవునికి లభించినట్లువుంటాయి. అవి మానవుని గొప్పతనం, గౌరవాలను పెంచుతుంది. అవి ఉల్లంఘన అయినప్పుడు న్యాయాలయంలో నిర్దిష్ట రక్షణ వుండదు. ప్రాథమిక హక్కులు వ్యక్తి సర్వతోముఖ అభివృద్ధికి అవసరం, అవి రాజ్యాంగం నుండి రక్షించబడుతాయి. అవి ఉల్లంఘన జరిగినప్పుడు సర్వోన్నత న్యాయాలయం మరియు ఉన్నత న్యాయాలయాలు ఆజ్ఞ(రిట్) విడుదలచేయడం ద్వారా రక్షించబడుతాయి. అవి నిర్ధిష్టమైనవి, రాజ్యాంగంనుండి ఇవ్వబడివుంటాయి.

## మానవ హక్కుల సంరక్షణా సంస్థలు

మానవ హక్కుల రక్షణకు సంబంధించి 1966లో ప్రపంచ సంస్థ సభ్యత్వ దేశాలతో సమావేశమై ప్రతిదేశం మానవ హక్కుల రక్షణకు బద్ధులైవుండాలని నిర్దేశించింది. మానవ హక్కుల సంరక్షణ కొరకు అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం, దానికి పూరకంగా జాతీయ స్థాయిలో జాతీయ మానవ హక్కుల సంఘం, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర మానవ హక్కుల సంఘాలు స్థాపించబడినవి.

**జాతీయ మానవ హక్కుల సంఘం :**

జాతీయ మానవహక్కుల సంఘం చట్టపరమైన సంస్థ. 1993లో పార్లమెంటులో చట్టం ద్వారా నిర్మాణమైంది. అది ఒక అధ్యక్షుడు మరియు నలుగురు సభ్యులతో కూడియుంటుంది. అధ్యక్షుడు సర్వోన్నత న్యాయాలయ నివృత్త న్యాయమూర్తి అయివుండాలి. సభ్యులు సర్వోన్నత న్యాయాలయంలో సేవచేసిన లేదా నివృత్త న్యాయమూర్తి అయివుండాలి. ఉన్నత న్యాయాలయ నివృత్తి లేదా సేవచేసిన న్యాయమూర్తి అయివుండాలి మరియు ఇద్దరు సభ్యులు

©KTBS Not to be republished

మానవ హక్కుల సంరక్షణ ప్రయోగాత్మక లేదా విశేష జ్ఞానం పొందిన వారైవుండాలి. ఈ సంఘం (కమిషన్) నలుగురు పదనిమిత్త (నామినేటెడ్) సభ్యులు కల్గియుంటుంది.

అధ్యక్షుడు మరియు సభ్యులను రాష్ట్రపతి నియమిస్తాడు. వారి అధికారావధి 5 సంవత్సరాలు లేదా 70 సంవత్సరాల వయస్సులోపల వాటిలో పది మందుగా వస్తుందో దానిని పరిగణించబడుతుంది. వారు కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టపరచిన వేతనం, భత్యం, సౌకర్యాలు పొందుతారు. ఈ కమిషన్ (సంఘం) నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా మరియు స్వేచ్ఛగా కార్యం నిర్వహించునట్లు అధికారాలు ఇవ్వబడినవి.

**రాష్ట్ర మానవ హక్కుల సంఘం :** మానవ హక్కుల చట్టం 1993 ప్రకారం రాష్ట్రాలలో రాష్ట్ర మానవహక్కుల సంఘం నిర్మాణమైయుంది. అది మానవ హక్కుల ఉల్లంఘనలను విచారణ చేస్తుంది. ఈ సంఘం ఒక అధ్యక్షుడు మరియు ఇద్దరు సభ్యులతో కూడియుంటుంది. అధ్యక్షుడు ఉన్నత న్యాయాలయంలో నివృత్తి ప్రధాన న్యాయమూర్తి అయివుండాలి. సభ్యులు ఉన్నత న్యాయాలయంలో సేవచేసిన లేదా నివృత్త న్యాయమూర్తి అయివుండాలి. లేదా జిల్లా న్యాయాలయంలో కనీసం 7 సంవత్సరాలు న్యాయమూర్తిగా సేవచేసి వుండాలి వారిని గవర్నర్ నియమిస్తాడు.

**జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్ (మండళి) :**

2003లో భారత రాజ్యాంగంలోని 338 విధిని 89వ సవరణ చట్టం చేయడం ద్వారా షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల జాతీయ కమిషన్ ప్రత్యేకించబడింది. జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్ మరియు జాతీయ షెడ్యూల్డు తెగల కమిషన్‌గా చేయబడింది.

జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్ ఒక అధ్యక్షుడు, ఒక ఉపాధ్యక్షుడు మరియు ముగ్గురు సభ్యులతో కూడియుంటుంది. వారిని రాష్ట్రపతి నియమిస్తారు.

షెడ్యూల్డు కులాల వ్యక్తుల మీద దౌర్జన్యాలు అరికట్టడానికి ముందు జాగ్రత్త విధానాలు చేపట్టడం, వ్యక్తుల మీద మానవ హక్కుల ఉల్లంఘన ప్రకరణలను గుర్తించి. వారికి అవసరవై ఎన సహాయం చేయడం. ఈ కమిషన్ షెడ్యూల్డు కులాల అభివృద్ధి కొరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేయు ప్రణాళికలకు అవసరమైన వివరాలు ఒదిగించడం.

**జాతీయ షెడ్యూల్డు తెగల కమిషన్:** 2003లో భారత రాజ్యాంగంలోని 89వ సవరణ చట్టం ప్రకారం జాతీయ షెడ్యూల్డు తెగల కమిషన్ స్థాపించబడింది. అది ఒక అధ్యక్షుడు ఒక ఉపాధ్యక్షుడు మరియు ముగ్గురు సభ్యులతో కూడియుంటుంది. ఈ కమిషన్ వెనుకబడిన వర్గాల హక్కుల సంరక్షణాబాధ్యత కల్గియుంటుంది.

**జాతీయ మహిళా కమిషన్ :**

మహిళల హక్కులను రక్షించు ఉద్దేశ్యంతో 1990లో జాతీయ మహిళా కమిషన్ చట్టం నిర్మాణంచేయబడింది. అది ఒక అధ్యక్షుడు మరియు ఐదుమంది సభ్యులను కల్గియుంటుంది. రాజ్యాంగ బద్ధంగా మహిళలకు ఇచ్చిన చట్టంలోని రక్షనోపాయాల గురించి మహిళలను చైతన్యపరచడం. మహిళల సామాజిక, ఆర్థిక విద్య మరియు ఆరోగ్య హోదాలను పరిశీలించు కార్యాలు నిర్వహిస్తుంది.

©KTBS Not to be republished

**జాతీయ అల్ప సంఖ్యాకుల కమిషన్ :** అల్ప సంఖ్యాతుల హక్కుల సంరక్షణా ఉద్దేశ్యంతో 1992లో జాతీయ అల్ప సంఖ్యాతుల కమిషన్ చట్టం నిర్మాణం చేయబడింది. అది ఒక అధ్యక్షుడు మరియు ఒక ఉపాధ్యక్షుడు మరియు ఐదుమంది సభ్యులతో కూడియుంటుంది. ఆరు మత (ధార్మిక) సమాజాలైన ముస్లింలు, క్రైస్తవులు, సిఖ్ఖులు, బౌద్ధులు, పార్శీలు మరియు జైనులు అల్ప సంఖ్యాతులుగా పరిగణించబడినది. ఈ సమాజాల అభివృద్ధిని మూల్యాంకనం చేయడం మరియు రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడం మొదలగు కార్యాలు నిర్వహిస్తుంది.

**మీకిది తెలిసుండనీ**

***శోషణను తప్పించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలను అమల్లోకి తెచ్చింది.***

| | |
|---|---|
| కనీస కూలి చట్టం-1948, | అనైతిక వ్యవహార చట్టం-1956 |
| వరకట్న నిషేధ చట్టం-1961, | జీతపద్ధతి నిర్మూలనా చట్టం-1976 |
| సతీసహగమన నిషేధ చట్టం-1987, | మానవ హక్కుల రక్షణా చట్టం-1993 |
| సమాచార హక్కు అధినియమం-2005, | కుటుంబ దౌర్జన్య చట్టం-2005 |

**సమాచార హక్కు :** భారత దేశంలో సమాచార హక్కు చట్టాన్ని 2005లో జారీ చేయబడింది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం - సర్వజన జీవనంలో అవినీతి నిర్మూలన, పరిపాలనలో పారదర్శకత తేవడం మరియు ప్రభుత్వాన్ని ప్రజలకు భాద్యతాయుతంగా ఉండునట్లు చేయడం. సామాన్య ప్రజలు ఒక అర్జీ ద్వారా ప్రభుత్వం నుండి తమకు కావలసిన సమాచారాన్ని పొందుకొను అవకాశం ఈ చట్టం ఒదగిస్తుంది. సంబంధించిన అధికారి సమాచారం కోరుకున్న వారికి వివరాలను (సమాచారం) అర్జీ పెట్టిన ముప్పై రోజుల లోపల పంపాల్సి ఉంటుంది. జీవనం మరియు స్వాతంత్ర్యానికి సంబంధించిన వివరాలు, 48 గంటల లోపల ఇవ్వవలసి ఉంటుంది. అదేవిధంగా వ్యక్తి కోరుకున్న సమాచారం దేశ రక్షణ, భద్రత, ఐక్యతలకు సంబంధించినదైతే ప్రభుత్వం సమాచారమివ్వడాన్ని తిరస్కరించవచ్చు.

## అభ్యాసాలు

**I కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను పూరించండి.**

1 మానవ హక్కుల ప్రకటన ______________ లో చేయబడింది.

2 మ్యాగ్నా కార్టాకు ______________ రాజు సంతకం చేశారు

3 ప్రస్తుతం ______________ ప్రాథమిక హక్కులున్నాయి.

4. ఆస్తి హక్కు ______________ హక్కు అయింది.

5. మానవ హక్కుల కమిషన్ అధ్యక్షున్ని ______________ నియమిస్తారు.

© KTBS Not to be republished

## II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి

1. మానవ హక్కుల అభివృద్ధిని వివరించండి.
2. మానవ హక్కులు మానవుల సర్వతోముఖ అభివృద్ధికి అవసరం వివరించండి.
3. సర్వోన్నత న్యాయాలయం ప్రాథమిక హక్కుల సంరక్షణ అయింది. విమర్శించండి.
4. జాతీయ మానవ హక్కుల కమిషన్ మానవహక్కుల సంరక్షకుడు సమర్థించండి.
5. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ గురించి వివరించండి.

## III కార్యాచరణాలు

1) మానవ హక్కుల సంరక్షణ గురించి చర్చాపోటి ఏర్పరచండి.
2) మానవ హక్కులు మరియు ప్రాథమిక హక్కుల మధ్య వ్యత్యాసాలను పట్టిక తయారు చేయండి.

✦ ✦ ✦ ✦ ✦

©KTBS Not to be republished

# అధ్యాయం-4
# స్థానిక స్వపరిపాలన

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *స్థానిక ప్రభుత్వ నిర్మాణ నేపథ్యం*
- *స్థానిక ప్రభుత్వ ఉద్దేశం, కార్యాలు*
- *వివిధ స్థానిక సంస్థల నిర్మాణం, పరిపాలన, బాధ్యతలు మరియు కర్తవ్యాలు.*

భారతదేశమందు స్థానిక ప్రభుత్వాల పరికల్పన చాలా పురాతనమైనది. అనేక మంది రాజులు స్థానిక స్వయంపరిపాలన రచన వాటి పెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వబడిన విషయాలు చరిత్ర ఆధారంగా తెలియుచున్నది. స్థానిక స్వయం పరిపాలన ప్రభుత్వాల మధ్య సంబంధాలను కల్పించుటతోపాటు స్థానికులు తమ సమస్యలను తామే తెలుపుటకు అవకాశం కల్పిస్తుంది. స్థానిక ప్రభుత్వాలు స్థానిక సమస్యలను ప్రజల సహకారంచే పరిహరించు కొనుటకు సహాయపడుతుంది. పాలనయందు స్థానిక ప్రజలు పాల్గొనుట ప్రజాప్రభుత్వం లాంటి సంస్థలు పునాదులనుంచి భద్రపరచు ప్రజలు స్థానిక పాలన మండళిలో తమ ప్రతినిధులను ఎన్నుకొని అధికారమును కట్టబెట్టు హక్కును పొందిఉంటారు. ఇటి స్థానిక పాలనను అందించు మండలములను స్థానిక స్వపరిపాలను అని పిలుస్తారు. మండలాలు అధికార వికేంద్రీకరణ మూలములైనవి. భారత దేశంలో 1919 మరియు 1935లో బ్రిటిష్ ప్రభుత్వం అమలు పరచిన చట్టాలు స్థానిక స్వపరిపాలనకు ఎక్కువ అధికారాలను కల్పించినవి. భారత దేశాన్ని రామరాజ్యంగాచేయాలని గాంధీజి కలగన్నారు. గాంధీజికన్నా రామరాజ్య కల నెరవేరితే గ్రామ రాజ్యం, గ్రామస్వరాజ్య సృష్టిమూలంగా కావలమును జాతిపిత ఈ కల నెరవేరుటకు భారత దేశంలో స్వతంత్ర్యా నంతర రోజుల్లో చాలా సమితులు, సంఘాలను రచించి కొన్ని చట్టములను అమలు పరచింది.

భారత రాజ్యాంగంలో గ్రామపంచాయతీలను స్థాపించుటడు రాజ్యములకు స్పష్టమైన ఆదేశాలను కల్పించింది. వాటి సక్రియ కార్యనిర్వహణకు సరియైన అధికారం, సిబ్బందిని సమకూర్చునట్లు సూచింపబడింది. రాజ్యాంగం 73, 74 సవరింపు 1993లో అమలులోనికి వచ్చి పంచాయతీ రాజ్ వ్యవస్థ చరిత్రయందే ఒక మైలురాయి అనిపించుకొంది. కర్నాటక రాష్ట్రమందు స్వాతంత్రపు పూర్వమే అనేక స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాలు ఉండేవని తెలుస్తుంది. మనదేశం కొన్ని సమితులను రచించి వాటిసలహాలను పొంది చట్టాలను ఏర్పరచింది 1983 పంచాయతీరాజ్ చట్టమును పరిచయంగావించి 1985నుండి ఆ చట్టాన్ని అమల్లోనికి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం జిల్లా స్థాయియందు జిల్లా పంచాయత్, తాలూకా స్థాయిలో తాలూక పంచాయతీలు గ్రామస్థాయియందు గ్రామ పంచాయితీలు ప్రత్యక్ష ఎన్నికల ద్వార రచింపవలెనని సూచింపబడింది. 1983 చట్టం ఇంకను బలయుతం చేయాలని 1993లో పంచాయితీ చట్టానికి సవరింపు కల్పించ బడింది. ఈ సవరణ గ్రామసభల రచనకు అవకాశం కల్పించి గ్రామాభివృద్ధికి అనుకూల మగునట్లు అనేక సవరణలను కర్నాటక పంచాయితీ రాజ్ చట్టం అమలుపరచింది.

©KTBS Not to be republished

**స్థానిక ప్రభుత్వ ఉద్దేశాలు**

1. స్థానిక సమస్యలను పరిహారించు కొనుటకు స్థానికులను వాడుకోవడం.
2. జన సామాన్యులకు పాలనా జ్ఞానాన్ని అందించడం.
3. అధికార వికేంద్రీకరణ ద్వార పాలనకు ఎక్కువ పరిణామకారియగునట్లు చేయుట.
4. కింది స్థాయినుండి ప్రజలకు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరచి వారికి తరపీదునివ్వడం.

**స్థానిక ప్రభుత్వ బాధ్యతలు :**

స్థానిక స్వయం పరిపాలనలాంటి జిల్లాపంచాయతీలు, తాలూక పంచాయితి, గ్రామపంచాయితీల కార్యక్రమాలు, వేరువేరుగానున్నని అట్టి అనేక కార్యములను వాటియందు ముఖ్య కార్యములనగా :

1. పంచాయతీ ఆస్తులను రక్షించి కాపాడు కోవడం.
2. స్థానిక సంస్థలు వార్షిక ఆయవ్యయ జాబిత తOEూరు చేయడం.
3. ఆరోగ్యం, పరిమిత కుటుంబ ప్రణాళికలు అమలుపరచడం.
4. రోడ్ల నిర్వహణ, విద్యుదీకరణ, గృహ నిర్మాణాలు, త్రాగునీరు సరపరా మొదలైన అభివృద్ధి పనులకు ప్రణాళికలను రూపొందించి అమలుపరచడం.
5. ప్రాథమిక ఉన్నత విద్యాకార్య కార్యములను ప్రోత్సహించడం.
6. చుట్టుపట్ల పరిశుభ్రతను చేబట్టి నైర్మల్యాన్ని కాపడడం.
7. అన్ని రకాల కాలుష్యాలను అరికట్టి మంచి ఆరోగ్యకర సౌకర్యములను యివ్వడం.
8. అవసరమైన వ్యక్తులకు ఆహారధాన్యములు, కిరోసిన్ మొదలైన వాటిని సరఫరాచేయడం.
9. జనన మరణ లెక్కలను ప్రామాణికంగా నమోదుచేయడం.
10. వ్యవసాయం, పశుపాలన, ఖాది, కరకుశల ఉద్యోగాలను ప్రోత్సహించడం.
11. మట్టి, నీరు, అడవుల రక్షణ కార్యాలను చేపట్టడం.
12. రైతులకు సహాయం చేయుటకై వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను ఏర్పరచడం.
13. పరిశిష్ట జాతి పరిశిష్ట వర్గం, దుర్భర మహిళా వర్గం, మహిళలు బాలల సంరక్షణ ప్రణాళికలు రూపొందించి అమలుపరచడం.
14. గ్రంథాలయములు వీధి దీపాలు మార్కెట్ సదుపాయములను సమకూర్చడం.
15. పన్నులను సేకరించడం.
16. ప్రభుత్వ కల్యాణ కార్యములను చేపట్టి, వాటిని అమలు పరచునపుడు యోగ్యులైన వారిని గుర్తించడం.

©KTBS Not to be republished

**ఆదాయాల రాబడి :**

స్థానిక స్వయం (సంస్థలు) అనేక రకములైన ప్రణాళికలను అమలుపరచుటకు ఆదాయం లేదా పెట్టుబడి చాలా అవసరం. ఈ సంస్థల ఆదాయ మూలములు ఏవి అనగా:

1. నీరు ఆరోగ్యం, విద్య, గ్రంథాలయం మొదలగువాటికొసం వసూలు చేయబడు పన్నుల మొత్తం.
2. కట్టడముల నిర్మాణం, ఖాళీస్థలములపై విధించుపన్ను, వాణిజ్య సంస్థలపై విధించుపన్ను మార్కెట్, సినిమా మందిరాలు ప్రకటనల పై విధించు పన్ను అతిథి గృహములనుండి సేకరించు పన్ను.
3. ప్రవాసమందిరములనుండి సేకరించిన పన్ను.
4. పంచాయితీ ఆస్తులనుండి సేకరించు అద్దె మొదలైనవి.
5. కేంద్ర ప్రభుత్వం నుండి లభించిన ధన సహాయం.

**స్థానిక ప్రభుత్వ సంస్థల నిర్మాణం : (Composition of local self governing bodies)**


గ్రామ సభ

**గ్రామసభలు** : గ్రామసభ ఒక గ్రామం లేదాగ్రామమండళి అనిపరిభవింపబడింది. దీని రచనకు ఎన్నికల అవసరంలేదు గ్రామమందు 18 సంవత్సరముల కంటే ఎక్కువ వయస్సుగల స్త్రీ, పురుషులు సభ్యులుగా గ్రామ సభలయందు పాల్గొనవచ్చు. వీరి తోపాటు గ్రామ పంచాయితీ సభ్యులు. గ్రామ పంచాయితీ అధక్షుడు ఈ గ్రామ సభకు అధ్యక్షత వహించి సభనడవడికలను వివిధ ప్రణాళికలను, (రూపొందించాలి). గ్రామసభలు ప్రతి ఆరునెలలకొకసారి సభచేరవలసి ఉంటుంది. సభయందు సభ్యులు తమగ్రామ సమస్యలను గూర్చి చర్చించి, వాటిపరిష్కరణకు ఇంతవరకు అనుసరించిన చర్యలు ఫలితము, తిరిగిముందు ఎట్టి చర్యలు గై కొనవలెనో చర్చించి సలహాలనిచ్చుటకు అవకాశముంది. ప్రభుత్వం విధానాలను అర్హులైన వ్యక్తులను గుర్తించు భాద్యత ఈ సభకు ఉంటుంది.

**గ్రామపంచాయతి:** గ్రామపంచాయతీలు జనాభా ఆధారంపై రచింపబడుతాయి. 5000వేలనుండి 7000వేల జనాభాగల ఒక గ్రామాన్ని లేదా ఒకపల్లెను, లేదా రెండు మూడుగ్రామాలు చేరి గ్రామపంచాయితీ రచన అవుతుంది. ఉత్తరకన్నడ, దక్షిణకన్నడ, తీరప్రాంతములందు కేవలం 2000వేల జనాబగలగ్రామములు గ్రామపంచాయితీని రచించుకొనుటకు అవకాశాన్ని కల్పింపబడింది. గ్రామ పంచాయితి సభ్యులు తమ పరిమితులకు అనుగుణంగా తమప్రాంత మండలి ఓటర్లచే ఎన్నుకోబడుతారు. ప్రతి 400జనాభాకు ఒక ప్రతినిధి చొప్పున ఎన్నుకొ ంటారు.

© KTBS Not to be republished

ఈ గ్రామ పంచాయతీలయందు పరిశిష్ట జాతి, పరిశిష్ట గుంపు, వెనుకబడినవర్గం, మహిళా రిజర్వేషన్ స్థానములు కేటాయించబడుతాయి. గ్రామపంచాయితీ సభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలు. (మొదటి సభ ప్రారంభం నుండి ఐదు సంవత్సరములవరకు ఉంటుంది).

## కర్నాటక రాష్ట్ర పంచాయతీ రాజ్ చిత్రం




గ్రామసభలనుండి ప్రతినిధులైనవారు
(కర్నాటక రాష్ట్రం నుండి 56598 గ్రామపంచాయతీలుగలవు)
5000 నుండి 7000 జనసంఖ్యగల గ్రామాలు.
పక్క పక్కన గల గ్రామాలు గ్రామపంచాయతీ రచనలో చేరుకొనును.
ప్రతి400 పౌరులగల వార్డు ఒక ప్రతినిది (సభ్యుని) ఎన్నిక కాబడును.

©KTBS Not to be republished

*2000 సం పంచాయతీరాజ్ చట్టం రెండవ సవరణ ప్రకారం ప్రతి పంచాయితీ సభ్యులు తప్పనిసరిగా తమ ఇండ్లయందు మరుగుదొడ్డి సదుపాOEూన్ని పొంది ఉండాలి. ఒక వేళ లేనిచో ఎన్నికైన ఒకసంవత్సరంలోపల వాటిని నిర్మించుకొవాలి.*

పంచాయతీలు కనీసం రెండు నెలలకొక సారి సమావేశం కావాలి. సభయందు కనీసం 1/3 సభ్యులు సభలో పాల్గొన్నప్పుడు తీసుకోబడిన నిర్ణయాలకు అనుమతి కావాలి. గ్రామపంచాయితీ సభ్యులందరు ఒకటిగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను 30 నెలల కాలపరిమితికి ఎన్నుకొందురు. అధ్యక్షుడు గ్రామ పంచాయితీ సభ్యలకు అధ్యక్షతవహించి సభ కార్యకలాపములను నడపాలి. అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానములకు రిజర్వేషన్ నియమం అన్వయింపబడిఉండును. గ్రామ పంచాయితీలు మెరుగైన పాలన కొరకు స్థాయిసమితులను ఏర్పరచుకోవచ్చు.

గ్రామ పంచాయితీ కార్యకలాపాలకోసం పూర్ణకాలిక వ్యవది కార్యదర్శి అను అధికారి నియమింపబడి ఉండును. ఇటీవల కర్నాటక లోకసేవ ఆయోగం ద్వారా పంచాయతీ అభివృద్ధి అధికారి (P.D.O) ని మించడానికి అవకాశం ఉంది.

**తాలూకా పంచాయతీలు**

1993 నాటి పంచాయతీరాజ్ చట్టం తాలూకా పంచాయతీలగాను అమలు పరచారు. తాలూక పంచాయితీ అర్హులైన ఓటర్ల చే ప్రత్యక్షంగా ఎన్నికల మూలంగా ఎన్నుకోబడిన సభ్యలను పొంది ఉంటుంది. తాలూక పంచాయతీ సభ్యుల సంఖ్య వారివారి తాలూకా జనాభా పై ఆధారపడి ఉంటుంది. ప్రతి 10000 ఓటర్లకు ఒక వ్యక్తి తాలూకా పంచాయతీ సభ్యునిగా ఎన్నకోబడును. అట్లే సభ్యుల స్థాన పంపకములందు పరిశిష్ట జాతి, పరిశిష్ట వర్గం, వెనుకబడినవర్గం మహిళా రిజర్వేషన్ కూడా అమలుజరుపవలసి ఉండును. దీనితోపాటు తాలుకా వ్యాప్తికి సంబంధించిన గ్రామ పంచాయతీలు 1/5 తాలుకా పంచాయితీ సభ్యలుగా సేవ చేయు అవకాశముంది. వీరిని లాటరీ పద్ధతి ద్వార ఎన్నికచేయబడును నియమిత పరివర్తన ఆధారంగా నియమింపబడుదురు. తాలూకా పంచాయితీ సభ్యుల కాలపరిమితి 5 సంవత్సరములు. అవకాశం వచ్చినపుడు రాజీనామం నొసగులేదా ప్రభుత్వమే వారిని వెనుకకు పిలిపించుటకు అవకాశముంది. విధానసభ విధాన పరిషత్, లోకసభ సభ్యులు తమతమ క్షేత్రములలో తాలూక పంచాయతీ సభలయందు పాల్గొను అవకాశముంది.

తాలూక పంచాయతీ సభలు కనీసపక్షం రెండునెలలకొక సారి సభ చేరవలసి ఉంటుంది. విశేష సందర్భములందు అత్యవసర ముఖ్య సభలను ఏర్పాటు చయాలి. తాలూక పంచాయితీ అధ్యక్షులు అన్ని సభల అధ్యక్షతను వహిస్తారు. వారి గైరుహాజరునందు ఉపాధ్యక్షుడు ఆబాధ్యతలను వహిస్తాడు. తాలూక పంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులను తాలూక పంచాయితీ సభ్యులు 20 నెలలవధికి వారిని ఎన్నుకొందురు. తాలూక పంచాయతీపాలన ఎక్కువ సమర్థ వంతముగుటకోసం స్థాయి సమితులను రచించుకొను అవకాశముంది. ప్రభుత్వం పాలనా భాధ్యతలను సక్రియంగానెరవేర్చుటకు కార్యనిర్వాహకులను నియమించును. తాలూక పంచాయతీలు, స్థానిక సంస్థలు కార్యములతో పాటు కొన్ని కార్య క్రమములను అనుసరించవలసి ఉండును అవి ఏవనగా;

©KTBS Not to be republished

- గ్రామపంచాయతీలు వార్షిక ప్రణాళిక ప్రస్తావనలను సేకరించి జిల్లా పంచాయితీలకు సమర్పించవలసి ఉంటుంది.
- రాష్ట్ర ప్రభుత్వం లేక జిల్లా పంచాయతీల గురించిన అన్ని శ్రేయోదాయకమైన కార్యక్రమాలను లేదా ప్రణాళికలను కార్యరూపానికి తీసికోని రావలసి ఉండును.

**జిల్లా పంచాయతీలు:** జిల్లా పరిపాలన యంత్రాంగాన్ని నిర్వహించుటకు ప్రతి జిల్లా యందు; జిల్లా పంచాయితీని స్థాపింపబడుతాయి. జిల్లా పాలన వెనుక జిల్లా మండలాలు, లేకా సమితులు అనిపిలువబడును. జిల్లాపంచాయతీ సభ్యులు నేరుగా లేక ప్రత్యక్షంగా ఆజిల్లా ప్రజలచే ఎన్నుకోబడుతారు. జనాభలెక్కల ప్రకారం జిల్లాలయందు ప్రతినిధుల సంఖ్యయందు వేరువేరు జిల్లాలకు వేరువేరుగా ఉంటుంది. దక్షిణ కన్నడ జిల్లాయందు 30,000. జనాభకు ఒక ప్రతినిధి (సభ్యుడు) ఉంటే కొడగునందు 18,000 జనాభకు ఒక ప్రతినిధి. ఇతర జిల్లాలకు ప్రతి 40,000 జనాభకు ఒక ప్రతినిధి ఎన్నుకోబడును. అట్లు ఎన్నుకోబడ్డ జిల్లా పంచాయతీ సభ్యులతో పాటు ఆయా జిల్లాల తాలుకాపంచాయతీ అధ్యక్షులు విధానసభ విధానపరిషత్ శాసన సభ్యులు, ఆయా జిల్లా లోకసభ సభ్యులు, వీరందరు జిల్లా పంచాయతీ సభ్యులని పించుకొందురు. వీరందరికి సభలో పాల్గొని ఓటుహక్కు వినియోగించకొను. అవకాశముంది. జిల్లాపంచాయతీలందు నియమానుసారంగా పరిశిష్టజాతి, పరిశిష్టగుంపు (వర్గం) వెనుకబడిన వర్గం, మహిళారిజర్ వేషన్ పద్ధతి అమలులో ఉంటుంది. జిల్లా పంచాయతి సభ్యుల అధికార అవధి ఐదు సంవత్సరాలు.

జిల్లా పంచాయతీ అధ్యక్ష ఉపాధ్యక్షుల అధికార వ్యవధి 30నెలలు కొరకు ఎన్నుకొబడుదురు. అట్లు ఎన్నుకోబడిన సభ్యుని అధ్యక్షుడని. ఉపాధ్యక్షుడని పిలుస్తారు. అన్ని జిల్లా పంచాయతీలు కనీసం రెండునెలలకొకసారి సభలను ఏర్పాటు చెయాలి ఈ సభఅధ్యక్ష బాధ్యతలను అధ్యక్షుడు వహించును. అతని అనుపస్థితియందు ఉపాధ్యక్షుడు, అధ్యక్షబాధ్యతలను చేపడుతాడు. ప్రకృతివికోపాలు సంభవించినపుడు, పరిహారంగా ఒక లక్షరూపాయలను సహాయ ధనంగా విడుదలచేయు అధికారం జిల్లా పంచాయతీ అధ్యక్షునకు ఉంది. జిల్లా పంచాయతీ సమర్తవంతంగా పని చేయుటకు ఐదు సాయిసమితులుగా రచింపబడియుంటుంది. జిల్లాధికారితో సరిసమానమైన వోదాగల వ్యక్తిని జిల్లా పంచాయతీ ముఖ్యకార్యదర్శిగా CEO నియమింపబడి ఉండును. ఈ అధికారి జిల్లా పంచాయతీ సభలయందు పాల్గొని పరిపాలన బాధ్యతలను గమనించి చర్చల ద్వార మంచి పరిపాలనను నిర్వహించును. ఇతనికి ఓటు హక్కు వినియోగించు అధికారముండదు.

జిల్లా పంచాయతి అనగా జిల్లా పాలనా వ్యవస్థ అని అర్థము. అభివృద్ధికి సంబంధిత కార్యములు, జనపరమైన ప్రణాళికలు కార్యరూపమునకు తెచ్చుటకు అవసరమైన అధికారములు ఈ జిల్లా పంచాయతీల ద్వారజరుగును. వీటితోపాటు జిల్లా పంచాయతీ క్రింది కార్యములను నిర్వహించును.

- ప్రభుత్వ ప్రణాళికలు కార్యాలను విజయవంతంగా నెరవేర్చుటకు జిల్లా పంచాయతీ, తాలూక పంచాయతీ, సహకార భవన వాతావరణాన్ని సృష్టించడం.
- ప్రణాళికల, అభివృద్ధి కార్యాలు సక్రమంగా నెరవేరుటకు జిల్లాయందుగల అన్ని విభాగాలతో జతగా సహకరించి సమన్వయంగా ఉండటం చాలా అవసరం.
- జిల్లా యందు సహకార సంఘాలు, సహకారబ్యాంకులు ఇతర సహకార సంస్థలను స్థాపించి వాటిని సక్రమంగా పని చేయునట్లు ప్రోత్సా హిస్తు వాటికి నైతిక బలాన్ని అందివ్వాలి.



©KTBS Not to be republished

- రాష్ట్ర ప్రభుత్వపు మార్గదర్శనమందుగైకొన్న పనులను కార్య రూపమునకు తీసికొనిరావడం.

*1993 పంచాయతీరాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికలు నడపడం, రాష్ట్ర స్థాయియందు ప్రత్యేక ఎన్నికల కమీషన్ స్థాపించడమైనది. ఇట్లు స్థాపించబడిన ఎన్నికల కమీషన్ కర్నాటక రాష్ట్రంలో జిల్లా పంచాయతీ, తాలూక పంచాయతీ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నడిపింది.*

**నగరస్థానిక సంస్థలు:** రాష్ట్రంలో చాలానగరాలు, పట్టణాలుగలవు. వీటిని నగర ప్రాంతాలని గుర్తింపబడింది. ఈ నగర ప్రాంతములందు ప్రజలు విద్య, ఆరోగ్యం, ప్రయాణ సంకర్యం, త్రాగునీటి వసతి, నైర్మల్లీకరణ, వేడుకలు, వినోదాలు మొదలైన మంచి వసతులను పొందియుండుటతోపాటు అనేక సమస్యలను ఇచట సంరులు ఉంటారు. ఈ నగర నివాసుల ఎదుర్కొనుచు.

**నగర స్థానిక సంస్థలు మూడు విధములు అవి ఏవనగా:**

1. నగరపాలిక- ప్రముఖనగరములు.
2. నగర సభలు లేదా పురపాలక సంఘములు లేదా నగర, పట్టణములు.
3. దండు ప్రదేశ భాగాలు.

జనాభా, ఆదాయం, సామాజిక స్థితిగతులు, ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతములను నగర, పట్టణములని, నిర్ధరించు అధికా రమును పొందినది. నగర స్థానిక స్వపరిపాలన సంస్థల కార్యములు చాలా రకాలుగానున్నవి. వాటి లో ముఖ్యమైనవి ఈ క్రిందివి.

- ఆదాయం, ఖర్చులకు సంబంధించిన పట్టికలను తయారుచేయడం. అది మండళి ఆమోదాన్ని పొందాలి.
- నగరం, పట్టణం సంపూర్ణ పాలనా బాధ్యతను చేపట్టవలసింది.
- నగర కార్యక్రమాలను తయారు చేసి వాటిని కార్య రూపమునకు తీసికొని రావడం.
- మంచి రహదారివ్యవస్త, రోడ్లు, నీటి సరపరా, విద్య, విద్యుశ్చక్తి, మార్కెట్ వ్యవస్థ, ఆరోగ్యం, ఇతర సంకర్యములను చక్కగా తీర్చిదిద్దవలసి ఉంటుంది.
- నగరములందు మురుగునీటి కాలువ వ్యవస్థ, పారవేయు వస్తువుల విషయమందు తగుజాగ్రత్తలు కల్పించి పరిశుభ్రతను కాపాడవలసి ఉంటుంది.
- భవనములు, కట్టడములకు అనుమతినిచ్చి నగర సభలు కట్టడములు ఆస్థిని కాపాడుకోవలసి ఉండును.
- జనన మరణ లెక్కలను తయారు చేయడం.
- ఆటమైదానములు, ఉద్యానవనములను నిర్మించి వాటిని కాపాడుకోవడం.
- నగరంలో మురికినీటి ప్రాంతములందు నివసిస్తున్న ప్రజలకు తగిన వసతులు కల్పించి వారి జీవన స్థాయిని మెరుగుపరిచే ప్రయత్నమును చేయడం.
- బాలులకేంద్రములను, బాల్యాపరాద గృహములు, భిక్షుకుల ప్రాంతములు, అనాథాశ్రమములు మొదలైనవాటికి తగిన సహాయ కేంద్రములను స్థాపించడం.

Not ©KTBS to be republished

- ఈతకొలనులు, ఆటల మైదానం, సంగ్రహాలయములు బస్‌స్టాండ్ గ్రంథాలయము, పశువైద్యశాల, సినిమా మందిరాలు, మార్కెట్ ప్రాంతములు, శయ్యాగారం, ఇలాంటి కట్టడములను నిర్మించు కార్యములను చేయవలసి ఉండును.
- వర్షపు నీటి దాటికి భూమి కోతకు గురికాకుండా కార్యములను ఏర్పరచుకోవడం.
- సాంస్కృతిక కార్యక్రమములను ప్రోత్సాహించడం.
- నగరములందు వెనుకబడిన వర్గం, దుర్భల వర్గం, వారిని పైకి తెచ్చుటకు ప్రయత్నించడం.
- నగరం, పట్టణపు స్వచ్చత, సౌందర్యం, సస్యశ్యామలంగా ఉంచుటకు తగిన చర్యలు తీసికోవడం.

**ఆదాయ మూలములు** : నగర ప్రాంతముల అభివృద్ధి వారి ప్రగతి, వివిధ ప్రణాళికల కార్యరూపమునకు తీసికొనివచ్చుటకు ఆదాయముల మూలం రాబడి ఎంతైన అవసరం ఉంది. నగరసభల ఆదాయ మూలములు ముఖ్యంగా కట్టడనిర్మాణల పన్ను ఖాళీ ప్రదేశములపై విధించుపన్ను, నివేశన మూల, వ్యాపారస్తులు, నీటిపన్ను మొదలైనవాటిలోపాటునగర సభల ఆదీనంలోగల కట్టడ నిర్మాణముల అద్దె మార్కెట్‌నందుగల భవనముల బాడుగ, కొన్ని ఆపీసులనుండి వచ్చు బాడుగ నీటిపన్ను అమ్మకపుపన్ను, మొదలైనవి, రాష్ట్రప్రభుత్వం అందించు సహాయధనంచే నగర సభలు అనేక ప్రజాపరమైన కార్యములను చేపట్టును.

## నగర స్థానిక సంస్థల నిర్మాణం : (పురపాలక సంఘాలు)

**పురపాలక సంఘాలు** : నగర ప్రాంతం జనాభా ఆధారంగా పట్టణ నగర ప్రాంతములని వర్గీకరింపబడింది. 20 వేలనుండి, 50వేల జనసంఖ్యలో పలగల ప్రాంతములను పట్టణమని, పరిగణింపబడును. 50 వేలనుండి 3 లక్షలలోపుగల ప్రదేశములను నగరములని వర్గీకరింపబడింది. పట్ట ణములందు పాలన నడపు సభలకు పట్టణ సభలు (పురపాలక సంఘాలు) అని నగరప్రాంతమండలములను నగర సభలని పిలువబడును. పట్టణ, నగర సభల ప్రతినిధుల (సభ్యులు) ప్రత్యక్ష ఎన్నికలద్వార ఎన్నుకో బడి కౌన్సిలర్లు అని పిలువ బడుదురు. ఈ సభ్యుల (ప్రతినిధుల) సంఖ్య వేరు వేరు నగరములకు వేరువేరుగానుండి, పురసభలందు సామాన్యంగా 23నుండి 27 ప్రతినిధులుందురు. నగర సభలకు 31 నుండి 37 ప్రతినిధులుందురు. వీరితోపాటు ప్రభుత్వం ఐదుమంది సభ్యులను (ప్రతినిధులను) పురసభ నగరసభలకు నామనిదర్శకులుగా (Nominated) నియమింపబడుదురు. వీరికి సభల చర్చయందు పాల్గొనవచ్చునేగాని ఎన్నికలయందు ఓటు హక్కు వినియోగించుటకు వీలులేదు. స్థానిక విధానసభ, విధాన పరిషత్ సభ్యులు మరియు లోకసభ సభ్యులు సభలయందు పాల్గొనుటతో పాటు ఓటు హక్కును కూడా వినియోగించుకొనవచ్చు. పట్టణ స్థానిక సంస్థలందు (పురపాలక సంఘము) కూడ నియమానుసారంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుక బడిన వర్గం, మహిళావర్గపు రిజర్వేషన్ గలదు. స్థానిక సంస్థల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆ సంస్థల ప్రముఖులు వీరిని ఆ సంస్థల ప్రతినిధులు, ఎన్నుకొందురు. అధ్యక్షుడు సభల అధ్యక్ష బాధ్యతలను చేపట్టును. అధ్యక్షుడు గైరు హాజరైన ఉపాధ్యక్షుడే అధ్యక్ష బాధ్యతలను చేపట్టును. ఈ స్థానిక సంపూర్ణ అధికార అతనది. ఐదుసంవత్సరములు కొన్ని విశేష సందర్భములలో అధికార అవధిని పొడగించు హక్కు రాష్ట్ర ప్రభుత్వమునకు గలదు. స్థానిక సంస్థల సమర్థ పాలన నిర్వహణకొ రకు నాల్గు సాయి సమితులను రచింపబడినవి.

©KTBS Not to be republished

రాష్ట్ర ప్రభుత్వంనుండి నియమింపబడిన అధికారి ముఖ్యఅధికారి లేక పరిపాలనాధికారి అని పిలువబడును. స్థానిక సంస్థల అన్ని కార్య ప్రణాళికలు నిర్వహించుకొనవలసి ఉండును.

## మహానగర పాలికెలు

1976 కర్నాటక నగర సభ చట్టవ్యయం మహానగర పాలికెలను స్థాపింపబడింది. 2 లక్షలకంటే అధిక జనాభా ఒకకొటి కంటే ఎక్కువ ఆదాయంగల నగర సభలను మహానగరపాలికెలని రచింపబడినవి. నగరపాలక సభ్యులు ఎన్నికలమూలంగా ఎన్నుకోబడుదురు. నగరపాలిక సభ్యులను పాలికె సభ్యులు (Corporators) అని పిలుస్థారు. ఈ పాలిక సభ్యుల సంఖ్య జనాభా ఆధారం పై సాధరణంగా 30నుండి 100వరకు సభ్యులుందురు. ఈ సభ్యుల సంఖ్యను ప్రభుత్వమే నిర్ణయించును.

*కర్నాటక రాష్ట్రమందు 7నగర పాలికెలు గలవు. అవి ఏవనగా*

*1. మైసూరు, 2. హుబ్లి-ధారవాడ 3. బళ్ళారి, 4. బెళగాం, 5. గుల్బర్గ, 6. దావణగెర, 7. బెంగళూరు నగరం. బెంగళూరు నగర పాలికెను బెంగళూరు మహానగర పాలికె. B.B. M.P. అని పిలుస్తారు. B. B. M. P యందు మొత్తము 198మంది పాలక సభ్యులున్నారు.*

నగరాన్ని చిన్న చిన్న ఎన్నికల విభాగాలుగా విభజింపబడి వీధి లేదా వార్డు అని పిలువబడుచున్నవి. ప్రతి వార్డు నుండి ఒక సభ్యుడు నగర పాలికకు ఎన్నుకోబడును. ఈ సభ్యులు ప్రత్యక్షంగా ఎన్నికల మూలంగా ఎన్నుకోబడుదురు. మహానగరపాలికెయందు కూడా నియమానుసారంగా పరిశిష్టజాతి, పరిశిష్ట వర్గం, వెనుక బడిన వర్గం, మహిళా రిజర్వేషన్ పద్ధతిని అనుసరింపబడును. ఎన్నుకోబడ్డ సభ్యులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, నగర యోజన, విద్య, ఆరోగ్యం, స్థానిక పాలనకొరకు ఐదుమందిని యోగ్యతల ఆధారంగా పాలిక సభ్యులుగా ప్రభుత్వంచే నియమింపబడుదురు. ప్రభుత్వంచే నేమితులైన సభ్యులకు ఓటుహక్కు వినియోగించు అధికారముండదు. అయితే సభలలో, కార్య కలాపములలో పాల్గొనవచ్చును. ఆ పాలిక వ్యాప్తికి సంబంధించిన శాసన సభ్యులు, లోకసభా సభ్యులకు సభలో పాల్గొని మరి ఓటు హక్కును వినియోగించుటకు హక్కుగలదు. ఈ పాలికల అధికార అవది ఐదు సంవత్సరాలు. విశేష సందర్భములందు రాష్ట్ర ప్రభుత్వం గరిష్టంగా ఒక సంవత్సరం పాటు అవధిని పొడగింపవచ్చు.

మేయర్, ఉపమేయర్ నగరపాలికె నాయకులని పిలిపించుకోబడుదురు. వీరు పాలికె సభ్యులచే ఎన్నుకోబడుతారు. వీరి అధికార అవధి ఒక సంవత్సరం. మేయరు పాలిక సభల అధ్యక్షతను వహించి సభ గైకొన్న తీర్మానములను కార్యరూపమునకు తెచ్చుటకు అనేక చర్యలను అనుసరించును. ఈ మేయర్ పాలిక కార్య నిర్వహణమును నియత్రించుచు సమర్థ పాలనను అందించుటకొరకు సాయిసమితులను రచించును.

*2011లో కర్మాటక నగర పాలికె చట్టం సవరణను తెచ్చి అమలు పరచడమైనది. ఈ సవరణ చట్టం బెంగళూరు నగర పాలికెతోపాటు కర్నాటక రాష్ట్రపు 7 నగర పాలికెకు అన్వయమగును. ఈ చట్టపు కార్యకలాపాంయందు సముదాయములు కూడా పాల్గొను అవకాశమును కల్పింపబడింది. ఈ చట్టం ప్రకారం ప్రతినగర పాలికె కూడా అధికక్షేత్రంగా, లేక ప్రాంత సభ వలయుసమితుల (Ward committe) అనే రెండు మండళ్ళను కలిగియుండును. ఇట్టి మండలములు పాలికె అభివృద్ధి కార్యకలాపములను చేపట్టును.*

© KTBS Not to be republished

నగర పాలికె కార్యనిర్వహణను నగరపాలికె కమీషనర్ చూచుకొనును. సామాన్యంగా I.A.S. అధికారి ఈ బాధ్యతను వహిస్తాడు. ఇతని అధికార పరిమితి 3 సంవత్సరాలు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. నగరపాలికె కమీషనర్ అన్ని కార్యకలాపుములందు పాల్గొని అవసరమైన వర్తమానన్ని నొసగును. కమీషనర్ మేయరుకు సహకరించి నగరపాలిక నిర్ణయాలను కార్య రూపందాల్చుటకు సంపూర్ణంగా సహకరిస్తాడు.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను పూరించండి.**

1. గ్రామ సభ అధ్యక్షతను ___________ వహిస్తారు.
2. గ్రామపంచాయతి అధ్యక్షుల అధికారావధి ___________ సంవత్సరాలు.
3. గ్రామ పంచాయతిలో ___________ జనాభాకు ఒక సభ్యున్ని ఎన్నుకోబడుతుంది.
4. బెంగళూరు నగర జిల్లాలో ___________ జనాభాకు ఒక సభ్యున్ని ఎన్నుకుంటారు.
5. కర్నాటకలో మొత్తం ___________ మహానగర పాలికెలున్నాయి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1. స్థానిక స్వపరిపాలన, ప్రభుత్వాల కార్యాలేవి?
2. గ్రామ పంచాయతి నిర్మాణం గురించి రాయండి.
3. స్థానిక మండలి ఆదాయం మూలాలు ఏవి?
4. నగర స్థానిక సంస్థల కార్యాల గురించి టిప్పణి రాయండి.
5. మహానగర పాలికె గురించి రాయండి.

**III. కార్యాచరణాలు.**

1. నీవు స్థానిక సంస్థ సభ్యుడైతే అచటి సమస్యల పరిష్కారినికి నీవుగైకొను కార్యక్రమాలను పట్టీచేయండి.
2. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఒదిగించిన దానిని గురించి వివరాలు సేకరించండి.

✧ ✧ ✧ ✧ ✧

© KTBS Not to be republished

# అధ్యాయం-3

# సంఘ సంస్థలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *సంఘ సంస్థల అర్థం, స్వరూపం, మరియు మహత్వం.*
- *మానవులు మరియు సంఘ సంస్థల సంబంధాలు.*
- *సంఘ సంస్థల పాత్ర మరియు కార్యాలు (కుటుంబం, వివాహం, మతం).*

**సంఘ సంస్థల అర్థం :**

సమాజాన్ని అర్థం చేసుకోవడానికి మనకు సంఘ సంస్థలు అవసరం మన జీవనంలో ప్రాథమిక అవసరాలను నెరవేర్చుకోవడంలో సంఘ సంస్థలు అవిభాజ్య అంగాలు. సామాజిక అవసరాల చుట్టూ రూపించబడిన నైతిక నియమాలు, విలువలు, అంతస్తులు వహించు పాత్ర సుభద్రమైన సమిష్టిని సంస్థ అనవచ్చు. దానిలో నిర్వహించబడిన పద్ధతులు, విధానాలు, క్రియలు, నమ్మకాలు ఉంటాయి.

సాధారణంగా సమూహంలో ప్రజలు తమ ఆసక్తులు, అపేక్షలను నెరవేర్చుకోవడానికి ఒకటిగా కలిసినప్పుడు అది సంస్థ అవుతుంది. దానికి చాలా నియమాలు మరియు కార్య విధానాల అవసరం ఉంది. సామాజిక నియమాలు, ఆచరణలు నియమితంగా, నిరంతరంగా కార్యాచరణలో గల పరిణామ క్రమంగా సంస్థలు పుట్టుకొస్తాయి. సమ్మర్ మరియు కెల్లర్ అనువారు జీవుల శరీరంలో జీవకణం మరియు అవయవాలున్నట్లు సమాజానికి లోకోక్తులు మరియు సంస్థలు ఉంటాయన్నారు.

మన ఆశలు- ఆకాంక్షలు నెరవేర్చుకోవడానికి స్థిరంగా స్థాపించిఉండటాన్ని సంస్థ అని సమ్మర్ చెప్పాడు. సమాజంలో గల రూఢి చట్టం, కుటుంబ వ్యవస్థ, వివాహ పద్ధతి, రాష్ట్ర వ్యవస్థ మొదలగునవి సంఘ సంస్థలు.

మ్యాకైవర్ మరియు పేజ్ గారి ప్రకారం సంఘ సంస్థలు ఒక సమూహంలోని కార్యాచరణాలుగా తయారు కాబడిన ఒక వ్యవస్థ. సంఘ సంస్థలు సమాజంలోని అవసరాలకు అనుగుణంగా సృష్టించబడి సమాజంనుండే గుర్తింపు పొందినవిగా ఉంటాయి.

ముందుగా సంఘ సంస్థల లక్షణాలు తెలుసుకుందాం తరువాత వివిధ సామాజిక సంస్థలు, వాటి కార్యాలను చర్చిద్దాం.

**సంఘ సంస్థల లక్షణాలు**

**1) సార్వత్రికత** : సంఘ సంస్థలు అన్ని సమాజాలలో కూడా కనబడుతాయి. సంఘ సంస్థలు మానవ వికాసమంత చరిత్ర కల్గియున్నాయి. అనగా, మానవ సమాజం ప్రారంభం నుండి కూడా ఏదో ఒక స్థళం లేదా కాలానికి పరిమితం కాకుండా, అన్ని కాలాలో కూడా సంఘ సంస్థలు ఉండాయని తెలుస్తున్నది. ఉదాహరణకు కుటుంబం, పాఠశాల, వివాహం మొదలగునవి. సంఘ సంస్థలు స్థిరంగా ఉండకుండా తమ కార్యాలలో రూపాంతరం చెందుతూ ఉంటాయి.

©KTBS Not to be republished

**2) సంఘ సంస్థలలో నియమాలుంటాయి :** సంఘ సంస్థల నియమాలు తమ సంస్థలోని సభ్యుల నడవడిక మీద నియంత్రణ తెచ్చే బలమైన వ్యవస్థలు ఏదైనా వ్యక్తి సంఘ సంస్థల నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, వాటిని సంఘ సంస్థలు నిర్భంధిస్తాయి. సంఘ నియమాలను సభ్యులందరు కట్టుదిట్టంగా పాటించునట్లు సంఘ సంస్థల నియమాలు సంస్థలోని సభ్యులను నిర్దేశిస్తాయి. ఉదాహరణకు కుటుంబంలో పెద్దలు ఏ పని చేయాలి, పిల్లలు ఏపని చేయాలో, కుటుంబాలే రూపించుకున్న నియమాలవుతాయి.

**3) ప్రాథమిక అవసరాలను పూరిస్తాయి :** సంఘ సంస్థలు మన ప్రాథమిక అవసరాలైన వసతి, లైంగిక కోరిక, సంతానాభివృద్ధి, వ్యక్తిత్వ అభివృద్ధి మొదలగు అవసరాలు తీర్చుకోవడానికి కుటుంబం సమన్వయం ద్వారా పనిచేస్తుంటుంది. అదేవిధంగా అనేక సంఘ సంస్థలు ఉనికిలో ఉంటాయి.

**4) లిఖిత మరియు మౌఖిక నీతి -నియమాలు :** సంఘ సంస్థలు లిఖిత మరియు మౌఖిక రూపంలో సంప్రదాయాలు కల్గియుంటాయి. ప్రాచీనం కాలంనుండి వచ్చిన పరంపరలు, లోకోక్తులు నైతిక -నియమాలు, కట్టు బాట్లు మౌఖిక రూపంలో ఉంటాయి. న్యాయాలయం, చట్టం, ప్రభుత్వం, రాజ్యాంగం, పాఠశాల, మొదలగు ఆధునిక సంఘ సంస్థల నియమాలను లిఖిత రూపంలో చూడవచ్చు.

**5) పరస్పరం ఆంతరిక సంబంధాలు:** ఒక సమాజంలో గల అన్ని సంఘ సంస్థలు పరస్పరం సహ సంబంధాలు కలిగి యుంటాయి. ఉదాహరణకు కుటుంబ పిల్లల పాలన-పోషణను సంప్రదాయ బద్ధంగా చేసినచో, పాఠశాలలు క్రొత్త క్రొత్త అభ్యసనాన్ని పిల్లలకు చెప్పిస్తాయి. పాఠశాలలో పిల్లలు వేర్వేరు కుటుంబ, సామాజిక భాషిక నేపథ్యం నుండి వచ్చిన పిల్లల జతలో కలిసిపోయి పెరుగుతారు. తమ కుటుంబ పరిసరాలను మీరి సామాజికీకరణ చెందుతారు. సంఘ సంస్థలు వేర్వేరుగా ఉన్నప్పటి కీ ప్రతి సంస్థ కూడా పరస్పరం ఒకదాని కొకటి సంబంధం కల్గియుంటాయి. కుటుంబం మరియు పాఠశాల అను సంస్థలు పిల్లల ద్వారా సంబంధాలు కల్పిస్తాయి.

## సంఘ సంస్థల మహత్వం

**1) సంస్కృతికి వాహకం అవుతుంది:** సంఘ సంస్థల స్థానిక జ్ఞానం, కళలు, నడత, నుడి, రూఢి, సంప్రదాయం, నైతిక నియమాలు, విలువలతో పాటు సంస్కృతిలోని అంశాలను ఒక తరం నుండి మరొక తరానికి బదిలీచేస్తుంటాయి. దానివలన సంఘ సంస్థలు సాంఘిక జ్ఞానానికి మహత్వం పొందాయి.

**2) సభ్యుల అవసరాలు నెరవేర్చుతాయి :** మానవుల మానసిక, శారీరక, సామాజిక, ఆర్థిక మరియు భౌతిక అవసరాలను నెరవేర్చడంతోపాటు, తమ సభ్యులు సాంఘిక జీవనంలో ఎలా కార్యోన్ముఖులు కావాలో తెలుపుతుంటాయి.

**3) సభ్యుల సామాజిక వర్తనలను రూపిస్తాయి మరియు నియంత్రిస్తాయి :** సమాజంలోగల సంఘ సంస్థలు ఏవో? చెప్పుతాయి. ఉదాహరణకు ప్రముఖ సంఘ సంస్థలయిన మన పాఠశాలలు మన నిత్య నడవడికలను అనగా, బట్టలు ధరించడం నుండి అభ్యసనం వరకు అన్ని విషయాలు చెప్పించడం ద్వారా మన ప్రవర్తనలను తిద్దుతుంటాయి. అదే సమయంలో మన సామాజిక వర్తనలు, సమాజానికి వ్యతిరేకంగా ఉన్నచో సమాజంలో నియమాలను చెడిపితే, శిక్ష, నిందనం, బహిష్కారం,

©KTBS Not to be republished

జరిమానాల ద్వారా మంచి లేదా సన్మార్గంలో నడుచుకోవడానికి నిర్దేశిస్తాయి. దండించడం ద్వారా మత ప్రవర్తన సామాజిక వర్తనలను రూపించడంలో మరియు నియంత్రించడంలో చాలా మహత్తర స్థానం పొందాయి.

**4) సంఘ సంస్థలు వ్యక్తులకు పాత్ర నిస్తాయి :** సంఘ సంస్థలు తమలో భాగమైన సభ్యులను వారి వయస్సుకు అనుగుణంగా తమదే అయిన అంతస్తు మరియు పాత్రలు ఇస్తుంటాయి. ఉదాహరణకు కుటుంబం తమ సభ్యులకు పెద్దరికానికనుగుణంగా బంధుత్వపాత్రలు ఇస్తాయి. అదే విధంగా సంఘ సంస్థలు సామాజిక వ్యవస్థలో సంబంధాలను నిర్దేశించడం ద్వారా అందరికీ పాత్రలు ఇస్తుంటాయి.

### సంఘ సంస్థల పాత్ర మరియు కార్యాలు

ప్రతి సంఘ సంస్థ కూడా తనదే కార్యాలను నిర్వహిస్తుంటుంది. ముందుగా కుటుంబ కార్యాలు తెలుసుకుందాం. కుటుంబం సమాజంలోని మూల అంశం. అది ప్రపంచంలోని సమాజాలన్నింటికి కావలసిన అన్ని కార్యాలు నిర్వహిస్తుంటుంది. కుటుంబంలోని ప్రముఖ కార్యాలు కిందివిధంగా ఉంటాయి.

### కుటుంబ కార్యాలు

**1) సభ్యుల పోషణ :** కుటుంబం తమ సభ్యులకు వేర్వేరు బంధుత్వ స్థానాలనిస్తుంది. దానికి అనుగుణంగా వారు కుటుంబంలో వేర్వేరు పాత్రలు నిర్వహిస్తారు. కుటుంబం తమ సభ్యులందరి పోషణ యొక్క ప్రముఖ స్థళం. కుటుంబం మనం పుట్టిన రోజునుండి మన పాలన, పోషణ చేస్తుంటుంది. కుటుంబంలో గల అవ్వ- తాతలు, అమ్మా-నాన్నలు మనల్ని ప్రతిక్షణం కూడా జాగ్రత్తగా చూసుకొని, మనం చిన్న పిల్లలనుండి పెద్ద వారమ్యేవరకు మన అవసరాలన్ని తీర్చి పోషిస్తుంటారు. కేవలం చిన్న వారిని మాత్రమే కుటుంబం పోషించదు. తమ సభ్యుందరికి వారి అవసరాలకనుగుణంగా పోషిస్తుంది. ఉదాహరణకు కుటుంబ సభ్యులలో ఎవరైనా అనారోగ్యానికి లోనైనప్పుడు, పెద్దలు ముసలి వయస్సులో నిశ్యక్తులైనప్పుడు కుటుంబం వారి ఆలన-పాలన చేస్తుంది.

**2) భద్రత మరియు సామాజీకరణం :** కుటుంబంలో సభ్యులు పిల్లలను సమాజంలో ఎలా వ్యవహరించాలి, ఎలా నడుచుకోవాలి మొదలగువాటిని సామాజీకరణం ద్వారా కుటుంబం నేర్పుతుంది. దానితోపాటు తమసభ్యులందరికి అన్ని రకాల సామాజిక భద్రతనిస్తుంది. అనగా పిల్లలకు విద్య, అనారోగ్య సమయంలో ఉపశమనం, ఉద్యోగం పొందడానికి మరియు చేయడానికి కావలసిన మద్దతులు మరియు నైపుణ్యం మరియు కావలసిన భద్రతలన్నింటిని ఇస్తుంది.

### వివాహ కార్యాలు

**1) సంఘ (సామాజిక) అనుమతి :** వివాహం ఒక ప్రముఖ సంఘ సంస్థ వివాహం స్త్రీ-పురుషులు జతగా జీవించడానికి సామాజిక అనుమతి పొందు ప్రక్రియ. వివాహం స్త్రీ-పురుషుడు జంట కావడానికి సామాజిక ఆమోదం ఇస్తుంది. వివాహం స్త్రీ-పురుషులకు కుటుంబ జీవనానికి ప్రవేశం ఇస్తుంది. వివాహం వైవాహిక సంబంధం ద్వారా స్త్రీ-పురుషుడు ఒక నిర్ణీత పండితుని ద్వారా చాలా గట్టిగా స్థిరంగా నిలబడి ధార్మిక, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక జీవనం నడపడానికి అవకాశం

©KTBS Not to be republished

కల్పిస్తుంది. మానవుని నాగరికత అంతటి ప్రాచీనమైన వివాహ సంస్థ అక్కడి నుండి నిరంతరంగా అభివృద్ధి చెంది వచ్చింది అదే విధంగా ఆ సంస్థ అనేక మార్పులకు లోబడింది.

**2) కుటుంబ స్థాపనకు పునాది** : వివాహం కుటుంబ వ్యవస్థ స్థాపనకు ప్రోత్సాహమిస్తుంది. ప్రత్యుత్పత్తి, పిల్లలు పెంచడం, సామాజికీకరణ ప్రక్రియలు కుటుంబ సహాయంతో జరుగుతాయి. పిల్లలు పుట్టిన తరువాత కూడా వివాహ సంబంధం కొనసాగుతుంది. కుటుంబంలో కనబడు అన్ని రకాల సంబంధాలను నిర్దేశించు అధికారం వివాహానికి ఉంది. వివాహ సంబంధాల పరిణామంగా అనేక సందర్భాలలో ఐకమత్యానికి సహాయపడుతుంది. వివాహం విభిన్న సమూహాల ప్రజలను ఒకటిగా కలవడం ద్వారా, వారిలో మనమంతా ఆత్మీయ బంధువులు అను భావన కల్గించి, ఐక్యతకు సహాయపడుతుంది.

**3) సంబంధాలలో చట్ట బద్ధత** : వివాహం కేవలం భార్యా-భర్తల మధ్య సంబంధం మాత్రమేగాక వారితోపాటు ఇంట్లోని ఇతర సభ్యుల సంబంధాలు ఏర్పరుస్తుంది. అక్కడ పుట్టిన పిల్లలు తమ తల్లిదండ్రుల కుటుంబ ఆస్తులకు ఉత్తరాధికారం కల్గియుంటుంది. సమాజ నిరంతరతకు కుటుంబం ద్వారా, వివాహ పరిధిలో ఉత్తరాధికారం మొదలగు విషయాలకు చట్ట ఆమోదం కూడా ఉంటుంది.

**మత కార్యాలు**

సమాజాలన్నింటిలో కనబడు మరొక ప్రముఖ సంఘ సంస్థ అనగా మతం. మానవుని నాగరికతతోపాటు మతం పుట్టింది. అది సమాజంలో అవిభాజ్య అవయవాల మతంలోని కొన్ని కార్యాలు కింది విధంగా ఉంటాయి.

**1. సామాజికీకరణ కార్యం** : మతం సామాజికీకరణం చాలా ముఖ్య వాహకం. సంప్రదాయాలు, ధార్మిక (మత) విధులు మరియు ఆచరణలు జరపడం ద్వారా సత్య సంధత, సహకారం, నిరుపేక్షత, సహనం, త్యాగం, శాంతి మొదలగు విలువల ప్రసారంలో మతం సహాయపడుతుంది.

**2. సామాజిక ఐక్యత** : మతం సామాజిక పొందికకు మూలం సత్యం, అహింస, నిజాయితీ మొదలగు ధార్మిక విలువలు ఉంటాయి. ఈ విలువలు సామాజిక ఐక్యతను కాపాడుకోవడంలోగల వైవిధ్యత, ఏకరూపత మరియు సంకేతాలు వినియోగం మొదలగునవి ప్రజలలో ఐక్యతను కల్గిస్తాయి. అవి మతాల ఆశయం వాటి లాగా నడుచుకున్నచో ధార్మిక సౌహార్దం ఉంటుంది.

**3. విలువల సంరక్షణ** : నిజాయితి, న్యాయం, సమానత్వం, అహింస మొదలైన సామాజిక విలువలను కాపాడుకొనిరావడానికి మతం పరిణామక్రమ సాధనం. అవి అన్ని మతాలు ఎత్తి చూపు సామాన్య విలువలు అవుతాయి. మతాలు మానవుని బ్రతుకులో విలువలను ఉపదేశిస్తాయి.

**4. సామాజిక నియంత్రణ** : మతం సామాజిక నియంత్రలో చాలా ముఖ్య సాధనం. అది దేవుడు మరియు ఆధ్యాత్మిక విషయాలు సృష్టించడం ద్వారా మానవుల కార్యాచరణాలను నియమితం చేస్తుంది. మనం నైతికంగా ఉండటానికి క్రమిశిక్షణగా ఉండటానికి మరియు సమాజంలోని సామాజీకృత ప్రజలుగా ఉండటానికి మతం మనకు సహాయపడుతుంది. మతాల ఈ ఆదర్శాలను అర్థం చేసుకుని, పరస్పరం ద్వేషించడాన్ని వదలవలసిన అవసరం ఉంది.

©KTBS Not to be republished

# అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1. సంఘ సంస్థలు _______________ అవసరాలను నెరవేరుస్తాయి.
2. కుటుంబం ఒక_______________ సంస్థ.
3. వివాహం ఒక _______________ సంస్థ.
4. మానవుడు తన _______________ నెరువేర్చు కోవడానికి తయారు చేసుకున్న వ్యవస్థే సంఘ సంస్థ

**II కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1. సంఘ సంస్థ అనగానేమి?
2. కుటుంబ కార్యాలను తెల్పండి.
3. సంఘ సంస్థల లక్షణాలు ఏవి?
4. సంఘ సంస్థల రకాలు ఏవి?

**III కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. సంఘ సంస్థలకు సమాజానికి గల సంబంధాలు వివరించండి.
2. సంఘ సంస్థయైన మతం ఆదర్శాలను తెల్పండి.
3. సంఘ సంస్థయైన కుటుంబ సభ్యుడై మీ పాత్రలను పట్టీ చేయండి.
4. సంఘ సంస్థయైన వివాహం గురించి టిప్పణి రాయండి.

**IV కార్యాచరణాలు.**

1. సంఘ సంస్థలను చిత్ర సహితంగా పిల్లల చేతితో పట్టీ చేయించడం.
2. సంఘ సంస్థల కార్యాలను గురించి పిల్లలు గుంపులో చర్చించడం

**V కార్య యోజనం**

1. బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలను గురించి చైతన్యం కల్గించడానికి కార్యక్రమాలు నిర్వహించాలి.

✦✦✦✦✦

©KTBS Not to be republished

# అధ్యాయం-4

# సమాజంలోని వివిధ రకాలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *సమాజం అర్థం.*
- *వేటాడుట, ఆహార-సేకరణా సమాజం.*
- *పశుపాలనా సమాజం.*
- *గ్రామీణ సమాజం.*
- *పారిశ్రామిక సమాజం.*
- *సమాజంలోని వివిధ రకాలు.*
- *వ్యవసాయ సమాజం.*
- *నగర సమాజం.*
- *సమాచార సమాజం.*

## సమాజం అర్థం

సమాజశాస్త్ర అధ్యయనంలో సమాజం ప్రధాన అధ్యయన వస్తువు. మానవ సమాజాన్ని వైజ్ఞానికంగా అధ్యయనం చేయడానికి రూపించబడ్డ శాస్త్రమే సమాజశాస్త్రం. వ్యక్తి మరియు సమాజం ఒకే నాణ్యానికి రెండు ముఖాలున్నట్లు. మానవుడు ఒంటిగా-ఏకాకిగా జీవించలేడు. మానవులు ఎల్లప్పుడూ సాంఘికంగా సమాజంలో జీవిస్తారు. సమాజం మానవులు అభివృద్ధి చెంది సర్వతోముఖ వ్యక్తిత్వం రూపుగొనడానికి సహాయపడుతుంది.

సమాజంలో జనజీవనం, సంస్కృతి, ఆచారం, విచారం, ఉద్యోగం(వృత్తి) మొదలగు అంశాలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వేర్వేరుగా ఉంటాయి. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు వందలాది గొర్రెలు, పశువులు మరియు ఇతర జంతువులు కంటికి కనబడుతాయి. అదేవిధంగా పైర్లు- పొలాలు, గుంపు-గుంపులుగానున్న ఇండ్లు మరియు నాగలిపట్టి పొలంలో వ్యవసాయం చేస్తున్న రైతులను చూడవచ్చు. బెంగళూరు, ముంబై, డిల్లీ లాంటి నగరాలలో రోడ్లనిండా వాహనాలు, దట్టమైన జన సందడి, విశాలమైన వీధులు మరియు మురికవాడలు, కర్మాగారాలు, ఎత్తైన భవనాలు, పెద్ద-పెద్ద సంస్థలు, ప్రభుత్వకార్యాలయాయి. ఆసుపత్రులు మొదలగు ఆధునిక సంస్థలను మనం చూడవచ్చు.

**సమాజం అర్థం :** సమాజం అను పదం ఆంగ్ల భాషలోని సొసైటి అను పదపు అనువాదం-సొసైటి అను పదం ల్యాటిన్ భాషలోని సోషియన్ నుండి వచ్చింది. అనగా పోరాడుతనం, మిత్రుత్వం, అని అర్థం. అనగా పరుగుల పోరాటనుండి ఒకటిగా కలిసిన వ్యవస్థే సమాజం అనవచ్చు.

## సమాజపు నిర్వచనాలు

**మెకైవర్ మరియు పేజ్‌గారి ప్రకారం :** 'సామాజిక సంబంధాల బలమే సమాజం'. ఒక సమాజంలోని సంస్థలు, సంఘాలు, సంకేతమైన వ్యవస్థే సమాజం.

©KTBS Not to be republished

## స్వరూపం

**1) సమాజం సమూహాల సమూహం :** చాలామంది ఒకటిగా కలిసి సమూహం అవుతుంది. అలాంటి చాలా సమూహాలు కలిసి సమాజం అవుతుంది. ప్రతి సమాజం కుటుంబం, ఇరుగుపొరుగు, గ్రామం, నగరం, కార్మిక సంఘాలు, ధార్మిక సమూహాలు, రాజకీయ పక్షాలు మొదలగు సమూహాలను కల్గియుంటాయి. అందువలన హెచ్. యం, జ్యాన్సన్‌గారు 'సమూహాల సమూహమే సమాజం' అన్నారు.

**2) సమాజం సామాజిక సంబంధాల వల (జాలం):** సమాజం అనగా అది కేవలం ప్రజా సేకరణ కాదు. అది ప్రజల నిరంతర అంతర్ క్రియలో పాల్గొను ప్రజాసమూహం. దాని సామాజిక సంబంధాల వ్యాప్తి విశాలమైనది. ఉదాహరణకు గురుశిష్యులు,తల్లిదండ్రులు-పిల్లలు, రోగులు-వైద్యులు, భార్యా-భర్త మొదలగు వాటిలో ఇలాంటి సంబంధాలను చూస్తుంటాం. దాని వలననే మెకైవర్ మరియు పేజ్ 'సామాజిక సంబంధాల జాలమే సమాజం అన్నారు.'

**3) పోలిక మరియు సారూప్యం :** సమాజ నిర్మాణంలో పోలిక ప్రముఖ పాత్ర వహిస్తుంది. వ్యక్తులలోగల శారీరక, మానసిక పోలికల అంశాలే, సమాజానికి ఆధారంగా ఉంటాయి. ప్రజల ఆకాంక్షలు, పనులు, ధ్యేయాలు, ఆదర్శాలు, విలువలలో పోలికలు కల్గియుంటారు. దానివలన ప్రజలలో పరస్పరం తిరుగాట, సహకారం, ప్రేమ, విశ్వాసం, అనుకంపం, త్యాగం, మనమందరం ఒకటే అను భావనలు విస్తారంగా అభివృద్ధి చెంది, కలసి జీవించునట్లు ప్రేరేపిస్తుంది.

**4) సహకారం మరియు శ్రమ విభజన :** సహకారం అనగా సమాన ఉద్దేశాలు నెరవేర్చుకోవడానికి కలిసి పనిచేయడం. సహకార మనోభావం ఉండటం వల్లనే సమాజంలో ఒకరికొకరు సుఖ-దుఃఖాలలో పాలుపంచుకుంటారు. దాని ఆధారంగానే శ్రమ విభజన సాధారణ అభిరుచి, సామర్థ్యం, లింగం మరియు వయస్సు మొదలగు వాటి ఆధారంగా పంపకమవుతాయి. అందువలన సహకారం మరియు శ్రమ విభజన రెండు పరస్పరం పూరకంగా ఉంటాయి.

**5) సామాజిక (సంఘ) నియంత్రణ :** సమాజం తనదే అయిన నీతి- నియమాలను అభివృద్ధి చేసుకునివుంటుంది. ఆధునిక సంకీర్ణం సమాజం న్యాయం, చట్టాలు, రాజ్యాంగాలను కలిగి ప్రజల వర్తనలను ఔపచారిక మాధ్యమాల ద్వారా లేదా అనౌపచారిక మాధ్యమాలైన పద్ధతి, నైతిక నియమాలు, లోకాచారాల ద్వారా నియంత్రించడం.

## సమాజ మహత్వం / ప్రాముఖ్యత

**1) సర్వ వ్యాపక మైనది :** మానవ జీవనం మరియు సమాజం ఎల్లప్పుడూ ఒకటిగా సాగుతాయి. మన జీవనాన్ని సులభంగా సాగునట్లు చేయునదే సమాజం. ఏదైనా ఒక వ్యక్తి దృష్టిలో చెప్పాలంటే, సమాజం పుట్టడానికి కంటే ముందునుండి మరణానంతరం బ్రతకడం. అందువలన సమాజం నిరంతరం మరియు సర్వసమగ్రం.

©KTBS Not to be republished

**2) రక్షణ మరియు సంపోషణకు అవసరం** : ప్రజాసమూహపు పోలిక -వ్యత్యాసం పరస్పర సహాయం, సహకారం శ్రమవిభజన, పరస్పరాధారపడటం సామాజిక నియంత్రణ, సామాజిక పరివర్తన అధికారం- స్వాతంత్ర్యం, సంస్కృతి- సామరస్యం వీటన్నంటి సమ్మిశ్రమం చెందిన సంకీర్ణ వ్యవస్థే 'సమాజం.'

**3) వ్యక్తిత్వ నిర్మాణంలో సమాజంపాత్ర ఉన్నతమైనది** : సమాజం మన జీవన దిక్కు-దిశలను, తెలిసిన-ధ్యేయాలని నిర్ణయిస్తుంది. మానవుని సహజ లక్షణాలను అభివృద్ధి చేసుకునేది కూడా సమాజంలోనే. సమాజం మన ప్రతిభ ప్రకటనకు సరైన అవకాశాలను కల్పించడం. వాటితోపాటు మన మానవ సహజ బలహీనతలు, దోషాలను, అదేవిధంగా ఇష్టాలు, ఆకాంక్షలను నియంత్రణలో ఉంచు సాధనంగా కూడా పనిచేస్తుంది. మన భౌతిక పెరుగుదలకు, అవసరాలు నేరవేర్చుకోవడం, భౌతిక అవసరాల తీర్చుకోవడం, మొదలగువాటినన్నింటిని సమాజాన్ని మినహాయించి కల్పించుకోవడం చాలాకష్టం.

**4) బ్రతుకును భద్రపరుస్తుంది** : సమాజం అను విశాలమైన వ్యవస్థ మన జీవనాన్ని సంపూర్ణంగా ఆవరించింది. అది మనల్ని కేవలం బయటినుండి ఆవరించడం మాత్రమేకాదు. అది మన మనస్సులోతును భేదించడం. వ్యక్తి మరియు సమాజం మధ్య సంబంధం సులభమైనది కాదు. వ్యక్తి అనన్యతను, చింతన, మరియు మనోభావాలను చూపించడం. వాటి ద్వారా మన సామాజిక బ్రతుకును భద్రపరచునదే సమాజం.

**సమాజంలోని వివిధ రకాలు**

సమాజం ఒకే రకంగా లేదు. విభిన్న రకాల సమాజాలున్నాయి. అందువలన మనం సమాజాన్ని ఉద్యోగం మరియు పనిచేయు కార్యాచరణాల ఆధారంగా వివిధ రకాలలో వర్గీకరిస్తుంటాం. అవి: 1)వేటాడుట మరియు ఆహారసేకరణా సమాజం, 2)పశుపాలనా సమాజం, 3)వ్యవసాయ సమాజం, 4)గ్రామీణ సమాజం, 5)నగర సమాజం, 6)పారిశ్రామిక సమాజం, 7)సమాచార సమాజం.

**1) వేటాడుట మరియు ఆహార సేకరణా సమాజం** : మానవ సమాజ వికాసంలో మొదటి దశ వేటాడుట మరియు ఆహార సేకరణ. సమాజంలో చాలా ప్రాచీన మరియు సులభ దశ. ఈ సమాజం బిన్న సమాజమైయుండి, వేటాడటం, చేపలు పట్టడం, తేనె మరియు దుంపలు- గెణుసులను సేకరించడం ప్రముఖ కార్యం. అక్కడ వయస్సు మరియు లింగాధారంగా హోదా నిర్ణయించబడి యుంటుంది. సంపదను సంపాదించు ఆశ ఇక్కడ లేదు. పంచుకొని బ్రతకడం ఈ సమాజ లక్షణం వేటాడు సమాజంలో ప్రజలు తమ ఆహారం కొరకు జంతువులను రాళ్ళు ఆయుధాలతో వేటాడేవారు.

**2) పశుపాలనా సమాజం** : మానవ సమాజ వికాసంలో పశుపాలన రెండవ దశ అని చెప్పబడుతోంది. ప్రజలు తమ జీవనాధారం కొరకు పశువులను (ఎద్దు, గేదె, ఆవు, గొర్రె, మేక మొదలగునవి) మంద-మందలుగాపెంచే సమాజాన్ని పశుపాలన సమాజం అని పిలువబడుతుంది. ఈ సమాజంలో సుమారు వంద నుండి వేయి వరకు ప్రజలుంటారు. పశుపాలన ఈ సమాజంలోని ప్రముఖ పని. ఈ సమాజం ఒక నాయకుని నియంత్రణకు లోబడి యుండేది. ఈ ప్రజలు జీవనోపాధి అవసరాలు తట్టుకోవడానికి పశుపాలన, వేటాడటం, ఆహారం సేకరించు పనులలో నిమగ్నమైయుంటారు.

©KTBS Not to be republished

**3) సంచార మరియు సెమి సంచార తెగల సమాజం :** మానవ శాస్త్రజ్ఞులు ప్రారంభంలో పశుపాలన నేపథ్యంగల వారిని మాత్రమే సంచార సమాజంగా గుర్తించారు. ఎన్సైక్లోపీడియా బ్రిటానికా ప్రకారం సంచార తనం ఒక జీవనాధారం. వేటాడటం మరియు ఆహార సేకరణ, పశుపాలన లేదా వ్యాపారం కొరకు మానవులు ఒకచోట స్థిరపడుకుండా, దిక్కు-దిశలేకుండా కాలానుక్రమంగా ఒక చోటనుండి మరొక చోటకు సంచరించడాన్ని సంచారతనం అనబడింది. అది వలస ప్రక్రియకు కూడా భిన్నమైనది. పశుపాలన లేదా ఇతర వృత్తుల నేపథ్యంగల సమాజాలు అక్కడక్కడ స్థిర పడినప్పటికే పశుపాలనకొరకు లేదా ఇతర వృత్తుల నిర్వహణ కొరకు సంచారతనం తప్పనిసరిగా కొనసాగించేవారు. ఇలాంటి సమాజాలను సెమి (పార్శ్వ) సంచార సమాజం (semi nomadic tribes) అని పిలువబడుతోంది. సమాజాలకు గల సామాజిక, విద్య, ఆర్థిక మరియు రాజకీయ భద్రత ఆధారంగా సంచార మరియు సెమి సంచార స్థితిని నిర్ణయించబడుతుంది.

### వ్యవసాయ సమాజం

సమాజ వికాసపు ఈ దశలో మానవులు సంచార బ్రతుకును వదిలి ఒకే స్థళంలో స్థిరపడి నివసించడం. ఈ సమాజం వ్యవసాయంపై ఆధారపడిన గ్రామ వాసుల సమూహం. ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవించు సమాజాన్నే 'వ్యవసాయ సమాజం' అంటారు. వ్యవసాయం ద్వారా ఆహార ఉత్పాదన వ్యవసాయ సమాజపు మరొక లక్షణం వ్యవసాయాన్ని సేద్యం అని వ్యవసాయదారులను రైతులు లేదా కర్షకులు అని పిలుస్తారు. వ్యవసాయానికి ఎక్కువగా జంతువులు మరియు నాగళ్ళు వినియోగిస్తారు.

భారతదేశం అనగా 'గ్రామాల ప్రాంతం కర్షకుల నిలయం'అని చెప్పబడుతోంది. భారతీయ ప్రాచీన సాహిత్యంలో గ్రామాల సంస్థ మరియు వాటి పరిపాలనా విషయంగా కొన్ని వివరాలు ఉండుట చూడవచ్చు. ఋగ్వేదం గ్రామ ముఖ్యస్థునికి "గ్రామస్థుడు " అని వర్ణించబడింది. చాలా గ్రామాల కూటమిని ప్రజలు, దేశం అను పాలనా విభజన ఉండేది. మహాభారతంలో గ్రామ ముఖ్యస్థున్ని 'గ్రామణి' అని పిలువడమైంది. దశముఖి శతముఖి మరియు అధిపతి అని గ్రామ కూటముల ముఖ్యస్థున్ని పిలిచేవారు.

మానవ సమాజం గ్రామం అను ఊయలలోనే వికాసం చెందిందని బోగార్డస్ అభిప్రయాపడ్డారు. గ్రామం అనునది చాలా ప్రాచీన ఆశ్రయం అయినప్పటికీ కూడా దానిని అర్థపూర్ణంగా వ్యాఖ్యానించడానికి సాధ్యంకాలేదు. బోగార్స్ అను శాస్త్రజ్ఞుడి ప్రకారం 'తక్కువ జనసాంద్రతగల, సులభ మరియు మిత్యవ్యయ మైన జీవనం సాగించు, ప్రాథమిక సంబంధాలతో కూడిన కుటుంబాల కూటమే గ్రామసమాజం అవుతుంది. ఎస్.సి. దుబెగారి ప్రకారం 'ఒకే స్థళంలో నివసిస్తున్న కుటుంబాల సమూహమే గ్రామం' ఈ సామాజిక వ్యవస్థలో సామాజకీకరణం మరియు సంఘ నియంత్రణలు సమర్థవంతంగా పనిచేస్తుంటాయి.

సుమారుగా క్రీ.పూ. 3000 నాగలి పరిశోధనతోపాటు 'వ్యవసాయ విప్లవం' ప్రారంభమైందని చెప్పవచ్చు. గ్రామాలు ఈ దేశ జీవనాడులున్నట్లే భారతదేశంలో సుమారుగా ఆరు లక్షల వ్యవసాయ గ్రామాలు భారతీయ సంస్కృతి మరియు పరంపరను రక్షించాయి. దేశంలోని బహుసంఖ్యాక ప్రజలు ఇప్పటికీ గ్రామాలలోనే నివసిస్తున్నారు. వ్యవసాయ క్షేత్రంలో తమ జీవనోపాధిని కనుగొంటుంటారు. గ్రామీణ ప్రదేశంలో 59 శాతం పరుషులు మరియు 75శాతం మహిళలు జీవనోపాధికి నేరుగా వ్యవసాయం మీద ఆధారపడ్డారు.

©KTBS Not to be republished

4. గ్రామీణ సమాజం

**1) గ్రామం పరిమాణంలో చిన్నది :** మ్యాక్స్ వేబర్ చెప్పినట్లుగా బహుసంఖ్యలో భారతీయులు గ్రామ నివాసులే. దాని ప్రభావాన్ని ప్రజలు సామాజిక జీవనం మీద చూడవచ్చు. గ్రామం సాధారణంగా చిన్న పరిమాణం కలిగి యుంటుంది. జన సాంద్రత దట్టంగా (రద్ది) ఉండదు.

**2) ప్రాథమిక మరియు కుటుంబ సంబంధాల ప్రభావం :** గ్రామీణ సమాజంలో ప్రాథమిక సంబంధాలు నేరుగా ఉంటాయి. అనగా, అక్కడ వ్యక్తుల మధ్య స్నేహాలు, ప్రేమ, బంధుత్వం మొదలగునవి చూడవచ్చు. కుటుంబతోపాటు అనేక రకాలలో సంఘ జీవనం మీద ప్రభావం చూపుతుంది. ఉమ్మడి విశాల కుటుంబం భారతీయ గ్రామాల ఒక ముఖ్య లక్షణం.

**3) సరళ ఆర్థిక జీవనం :** భారతీయుల వ్యవసాయం విశేషంగా ప్రకృతి మీదనే ఆధారపడింది. గ్రామీణ జీవనం ఎక్కువ సరళమైనది. మితవ్యయమైనది. నిశ్చిత ఆదాయం లేనందున, తక్కువ ఆదాయం ఉన్నందున గ్రామీణ ప్రజలు మితవ్యయంతో నిరాడంబర జీవనాన్నే సాగించవలసి ఉంటుంది. నాగరికత ఎంతే అభివృద్ధి చెందినప్పటికీ, వారు తమ ప్రాచీన సంప్రదాయాలను వదిలి పెట్టలేదు. వారి అవసరాలు పరిమితంగా ఉంటాయి. దానికి సంప్రదాయం మరియు వ్యవసాయ వృత్తియే కారణం.

**4) ఇరుగు పొరుగు :** ఇరుగుపొరుగు గ్రామీణ సమాజంలో ఒక విశిష్ట లక్షణం. సార్వజనిక కార్యాలలో, పుట్టుక-మరణాలలో, పండుగ-ఉత్సవాలలో, ఇరుగుపొరుగు విశిష్ట రీతిలో కార్యం నిర్వహిస్తుంది. కర్నాటకలో వాటికి 'కేరి' (ఓణి) అంటారు. మహారాష్ట్రలో 'వాడ్' అని పిలుస్తారు.

**వ్యవసాయ సమాజ సంఘ నిర్మాణం :** వ్యవసాయ సమాజంలో జరుగు ప్రముఖ ఆర్థిక కార్యాచరణంలో , అందులోను భూసాగుబడి, భూమితో ఉన్న సంబంధం మరియు వ్యవసాయ కార్యాచరణ ఆధారంగా వ్యవసాయ సమాజ నిర్మాణాన్ని గుర్తించవచ్చు.

**జాజ్‌మాని (పనివారు) పద్ధతి :** వాస్తవంగా కుల పద్ధతి మరియు జాజ్‌మాని పద్ధతి రెండు కూడా ఒకటిగానే పనిచేస్తాయి. ఆ కాలంలో జాజ్ మాని వ్యవస్థ సమాజ ఆర్థిక వ్యవస్థ ఒక అవిభాజ్య అంగం. పద్ధతిలో ఒక కులం మరొక కులం మీద ఆధారపడునట్లు మరియు సహకారంతో బ్రతుకునట్లు ప్రేరణ ఇచ్చేది. జాజ్ మాని (పనివారు) వ్యవస్థలో రెండు ప్రముఖ వర్గాలుండేవి. ఒక వర్గం మరొక వర్గానికి సేవ మరియు వ్యవసాయ కార్యాచరణాలకు పూరకమైన చాలా వస్తువులను సరఫరా చేసేవి. దానికి బదులుగా తమ వస్తువులు మరియు సేవను పొందిన వర్గంనుండి ప్రతిఫలంగా ధాన్యాలు పొందేవి.

**జమీన్దారి పద్ధతి :** జమీన్దార్ అను అర్థం పర్షియన్ పదం. పొలం (జమీను) పొందిన వాడు అని అర్థం ఇస్తుంది. జమీన్దారి పద్ధతి పుట్టుకను డిల్లీ సుల్తానుల కాలంలో చూడవచ్చు. పద్నాల్గవ శతాబ్దంలో జమీన్దార్ అనుపథం ఒక ముఖ్యస్థుడు అను అర్థంలో వినియోగించబడేది. రాజ పుత్రులు కల్గియున్న రాయ్ మరియు రాణా అను బిరుదులు జమీన్దారి వర్గంవారి లక్షణాలు. అని తెలుసుకోవచ్చు. మొగలుల పాలన ప్రారంభంలో జమీన్దారులు ఒక ప్రబల వర్గంగా పుట్టుకొచ్చారు. జమీన్దారి అను పదం వినియోగం, సర్వ సామాన్యంగా మొగలుల కాలంలో రూఢీలోనికివచ్చింది. అయితే, అక్బరు కాలంలో రైతుల వృత్తిలో నేరుగా భాగస్వామి అయిన ఏదైనా విధమైన వంశ పారంపర్య హక్కు పొందిన

©KTBS Not to be republished

వ్యక్తికి ఈ పదాన్ని అధికారికంగా ఉపయోగించడం ప్రారంభించారు. ఈ అర్థం నుండే 17వ శతాబ్దంలో జమిన్దారి పదం బలంగా ప్రచారంలోనికి వచ్చింది.

**రైతువారి పద్ధతి** : బ్రిటిష్ ప్రభుత్వం బహుసంఖ్యాత రైతు వర్గాల మీద శిస్తు విధించి, వసూలు చేయడానికి క్రొత్త క్రొత్త ప్రయోగాలు చేపట్టింది. అందువలన బ్రిటీష్ ప్రభుత్వం భారతీయ రైతుల మీద శిస్తు (పన్ను) వసూలు చేయడానికి అమల్లోకి తెచ్చిన జమిన్దారి పద్ధతి రైతులను శోషించడం ప్రారంభించింది. దాని వలన భారతదేశ బహు సంఖ్యాత రైతులను ఈ జమిన్దారి పద్ధతి శోషణ నుండి విముక్తి చేసి రైతులకు ఆస్తి హక్కు రక్షణనివ్వడానికి కోర్ట్ ఆఫ్ డైరెక్టర్ 1817 లో రైతువారి పద్ధతిని జారీచేయమని ఆదేశించింది.

**మహల్ వారి పద్ధతి** : జమిన్దారి పద్ధతి మరియు రైతు వారి పద్ధతులు పరిపాలనా వర్గానికి నిరీక్షించిన స్థాయిలో చేరనందున మూడవ క్రొత్త పద్ధతి అయిన మహల్వారి పద్ధతిని అమల్లోకి తెచ్చారు. ఈ పద్ధతిలో మహల్ లేదా ఎస్టేట్‌ల ఉత్పాదన ఆధారంగా ప్రభుత్వం శిస్తును అనేక మహల్ యాజమాన్య గుంపుకు విధించేది. మహల్‌ల యాజమాన్యంలోనే కొందరిని ఎంపిక చేసి మహల్‌ల పర్యవీక్షణ మరియు శిస్తు వసూలి పనికి నియమించేవారు.

**గుత్త పద్ధతి** : భూయజమానుల నుండి సాగుబడి కొరకు భూమిని పొందువారికి గుత్తదారులు అని పేరు. గుత్తలో శాశ్వత హక్కుగల గుత్తదారులు మరియు తాత్కాలిక గుత్తిదారులు అను రెండు విధాలు ఉండేవి. శాశ్వత హక్కు గుత్తదారులు తాము దున్ను భూమిమీద కొంత హక్కు పొందియుంటారు. అయితే, తాత్కాలిక హక్కు గుత్తదారులు తాము దున్నే భూమి మీద ఎటువంటి హక్కు పొంది యుండరు. అందువలన భూ-యజమానులు భూమిని, లాక్కొని వేరేవారికి ఇచ్చేవారు. దాని అనానుకూలాలను సరిచేయడానికి ప్రభుత్వాలు గుత్త నియంత్రణా చట్టాలు అమల్లోకి తెచ్చాయి. గుత్త దారులకు సాగుబడి భద్రతను మరియు భూయాజమాన్య హక్కును చట్టరూపంలో జారీ చేశాయి. దానిని భూసంస్కరణ అని పిలువబడింది. భూ సాగుబడిమీద గరిష్ట పరిమితి విధించింది.

**5) నగర సమాజం** : నగర సమాజం మాదరి అనిపించడంతోపాటు అంతే సంకీర్ణం అనిపించింది. నగర జీవనం తీవ్రజనాభా వలన వివిధ సాంస్కృతిక, పారిశ్రామిక, నిర్మాణాత్మక, భిన్నత్వాలు మరియు లక్షణాలతో రూఢీచేసుకోవడం సహజం అనిపించినప్పటికీ, నగర సమాజం పరిమాణం పెరిగేకొద్దీ, అక్కడి వైపరీత్య అభివృద్ధులు జీవనాన్ని ఒకవిధమైన సమస్యల అంచులోకి దొబ్బుతాయి. వాటి మధ్య నగర జీవనం ఎప్పుడూ స్వాగతార్హంగా ఉండటం చరిత్ర పుటల నుండి మరియు ప్రస్తుత ప్రక్రియల వలన కనబడుతున్నది. ఇటీవల నగర సమాజాల పెరుగుదల నగర సమాజ అభివృద్ధి కార్యాచరణాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఆధునిక సమాజం నగర సమాజంగా, నవీకరణం చెందిన సమాజం.

భారతదేశంలో నగర జీవనం నేడు, నిన్నటిదికాదు. ప్రపంచంలోనే చాలా పురాతన నాగరికత కల్గిన మరియు నగర జీవనం రూపించుకున్న సమాజం అది. మెసపటోమియా మరియు ఈజిప్టు నాగరికత తరువాత సింధూనది గుహలలో బయటికి చిమ్మిన అత్యున్నత నాగరికత. మరియు నగర జీవిన అభివృద్ధి చేసిన కీర్తి భారతదేశానిది. హరప్పా, మొహెంజొదారొ, లోతల్, కాలిబంగన్ ఇలా అనేక పెద్ద-

©KTBS Not to be republished

చిన్న పరిమాణంలో నగర సమాజాలను పుట్టించిన కీర్తి మనది. నాగరికత, నగరజీవనం ఒకదానికొకటి పరస్పరం పూరకమైనవి. అనగా, నాగరికత పెరుగుదలలో నగర జీవనం బయటికి చిమ్ముతుంది. ఉనికిలోనికి వస్తుంది.

**6) పారిశ్రామిక సమాజం :** పారిశ్రామికీకరణంతోపాటు ఇలాంటి సమాజం పుట్టుకొచ్చింది. వైజ్ఞానిక విధానాలను ఉత్పాదనలో వినియోగించడం మరియు శక్తి మూలాలను వెతకడం ఈ సమాజ లక్షణాలు. హాంగ్‌కాంగ్, దక్షిణకొరియా, సింగపూర్, బ్రెజిల్ మరియు మెక్సికో ఈ పట్టికలో చేరాయి. పరిమిత సంఖ్యలో ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడగా, ఎక్కువ మంది నగర పట్టణాలలో పరిశ్రమల మీద ఆధారపడ్డాయి.

పారిశ్రామిక సమాజంలో ఉత్పాదన మానవశ్రమతో జరగకుండా యంత్రాలతో నడుచు సాంకేతికతో జరుగుతుంటుంది. ఇక్కడ ఉత్పాదన అగాధ(భారీ) ప్రమాణంలో ఉంటుంది. అధికశ్రమ విభజనను ఎక్కువ ఆధారపడి యుంటుంది. పారిశ్రామిక విప్లవం ఫలితంగా (క్రీ.శ.1760) సమాజంలో ఉత్పాదనా ప్రక్రియలు స్థిత్యంతరానికి లోబడియుంటాయి. దాని ఫలితంగా మానవ శ్రమ ఆధారిత చేతులతో ఉత్పాదనా విధానం యాంత్రికతకు లోబడుతుంది. ప్రారంభ దశలో ఆవిరి ఆధారిత యంత్రాల ద్వారా ఉత్పాదన ప్రారంభమై తరువాతి దశలో విద్యుత్ చాలనా యంత్రాలు పారిశ్రామిక వ్యవస్థను భారీ ప్రమాణంలో రూపించబడ్డాయి. టెక్స్‌టైల్స్‌ల యాంత్రికత, ప్రత్తి (నూలు) తయారి మరియు బట్టల తయారీని విస్తరించడం ద్వారా ప్రారంభమై, ప్రస్తుతం నేలబొగ్గు ద్వారా, పెద్దమొత్తంలో బాయ్లర్‌ల ద్వారా ఇనుమును కరిగించు (దేనిని కావాలన్నే కరిగించు) దశకు పరిశ్రమ వచ్చి నిలబడింది. పారిశ్రామిక సమాజ లక్షణాలను కింది విధంగా వివరించవచ్చు.

**పారిశ్రామిక సమాజ లక్షణాలు**

**1. పరిశ్రమలాధారిత ఆర్థికత :** ఈ ఆర్థికతలో సమాజం చాలా వర్గాలుగా విభజించబడుతుంది. పెట్టుబడిదారి వర్గం, కార్మికులు మరియు చిన్న వ్యాపారులుగా విభాగాలవుతాయి. అక్కడ జరుగు చాలామటుకు ఆర్థిక కార్యాచరణాలు పరిశ్రమలకు సంబంధించినవే అయివుంటాయి.

**2. సంపాదనలో వృతిపరత :**ఈ సమాజంలో సంపాదన వృత్తి పరత సాంకేతిక పనులు మరియు దానికి కావలసిన నైపుణ్యం, జ్ఞానం మరియు తర్ఫీదు మొదలగునవి చాలా అవసరం.

**3. రవాణా మరియు సంపర్కం :** పారిశ్రామిక సమాజంలో చాలా విస్తృతమైన రవాణా మరియు సంపర్క మాధ్యమాల విస్తరణ అవుతున్నది. ఉత్పాదనకు కావలసిన ముడి పదార్థాలను కర్మాగారాలకు తేవడానికి మరియు ఉత్పత్తిచేసిన సరుకులను మార్కెట్‌కు సాగించడానికి విస్తృతమైన రవాణా సంపర్కం ఈ సమాజంలో ఉంటుంది.

**4. వలసల పెరుగుదల :** పారిశ్రామిక విప్లవం తరువాత వలసలు మన గ్రామీణ ప్రదేశంలోని వ్యవసాయ ఆర్థికత్వాన్నే అల్లాడించింది. అది గ్రామీణ సమాజంలో సంస్థాగత వ్యవస్థలోపల అనేక భిన్నాభిప్రయాలు తయారు చేస్తుంది. దాని పరిణామంగా ఉమ్మడి కుటుంబంలో ఉనికి పోగోట్టుకుని చిన్న కుటుంబాలుగా రూపు చెందడానికి ప్రేరేపిస్తున్నాయి. అంతకే నిలబడకుండా పారిశ్రామిక సమాజం వృతిపరతద్వారా వ్యక్తి కేంద్రితమైన వ్యక్తిగతకీకరణాన్ని పుట్టిస్తుంది.

©KTBS Not to be republished

**7) సమాచార సమాజం :** సమాచార సమాజం అనునది అన్ని వర్గాల వారికి అవసరమైననందున ఎక్కువ ప్రాముఖ్యత పొందింది. ఈ సమాజంలో ప్రజలు ఏమైనా సౌకర్యాలు, లోపదోషాలు నెరవేర్చుకోవడానికి సమాచార సమాజం వైపు మొరపెట్టుకోవడం సహజం. భవిష్యత్ జీవనానికి అవసరమున్న విద్య, వాణిజ్యం, పరిశ్రమలు, మొదలగు అంశాలకు సంబంధించి సమాచార సమాజం సహాయపడుతుంది. సమాచార సమాజం గురించిన అధ్యయనాలు, సిద్ధాంతాలు ఆర్థికతమీద జ్ఞానపట్టును, గురించి ముఖ్యంగారెండు రకాల చర్చలు జరుపుతుంది. ఒకటి సమాజో-ఆర్థిక జీవనంలో సమాచార సాంకేతిక జ్ఞాన ప్రాముఖ్యత పెరుగుదల మరియు వాటి ప్రభావాలను గురించినది కాగా, మరొకటి సమాచార స్వరూపమే మార్కెట్ సరుకులైన వాటి గురించి విశ్లేషణ చేస్తుంది. అందువలన జ్ఞానం అనునది సమకాలీన ప్రపంచ స్వతంత్ర సమాజంలో కేవలం ఒకవ్యక్తి లేదా సంస్థ సొత్తు లేదా ఆస్తి కాకుండా, క్రొత్త, క్రొత్త ఉత్పాదనా సాంకేతిక ముఖ్య పై చేయి అవుతుంది. అనగా క్రొత్త సాంకేతిక జ్ఞాన పరికరాలలో (కంప్యూటర్ మొదలగునవి) జ్ఞానం వినిమయం చెందుతుంది. కంప్యూటర్లు సమాచార కణజాలాలవుతాయి.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1. వేటాడు సమాజంలోని సభ్యులు వేటాడటానికి ______________ ఆయుధాలు ఉపయోగిస్తారు.
2. వ్యవసాయ సమాజంలో దున్నడానికి ______________ ఉపయోగిస్తారు.
3. నైపుణ్యంగల పని పంచడాన్ని______________ అని అంటారు.
4. పారిశ్రామిక సమాజంలో రవాణా మరియు______________ పెరుగుదల
5. యాంత్రిక ఉత్పాదన ఉండు సమాజం______________

**II కింది ప్రశ్నలకు జవాబులివ్వండి**

1. సమాజ రకాలు ఏవి?
2. పశుపాలనా సమాజం అనగానేమి?
3. వ్యవసాయం సమాజంలో ఎలా ప్రాముఖ్యత పొందింది?
4. పారిశ్రామిక సమాజం అనగానేమి?
5. సమాచార సమాజం ప్రస్తుతం చాలా వేగంగా అభివృద్ధి చెందుతుండటాన్ని వివరించండి.

©KTBS Not to be republished

**III. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులివ్వండి**

1. వేటాడు మరియు ఆహారం సేకరించు సమాజంలోని జీవనశైలిని వివరించండి.
2. పశుపాలన సమాజ లక్షణాలు తెల్పండి.
3. భూమికి వ్యవసాయానికి ఉన్న సంబంధాలు వివరించండి.
4. ప్రారిశ్రామిక సమాజ లక్షణాలను పట్టీ చేయండి
5. సమాచార సమాజం గురించి టిప్పణి రాయండి.

**IV కార్యాచరణాలు**

1. విద్యార్థులు నగర జీవనం మరియు గ్రామీణ జీవనం గురించి ఉపాధ్యాయులతో చర్చించి, పోల్చండి.
2. విద్యార్థులు ఆదర్శ సమాజ పరికల్పన గురించి గుంపులో చర్చించండి.

**V కార్య యోజనం:**

1. మీ గ్రామంలోని సమాజాలను పట్టీచేసి, ఒక రైతును కలిసి వ్యవసాయ సమాజంలోని సమస్యలను పట్టీ చేయండి.

©KTBS
Not to be republished

# అధ్యాయం-3

# వాతావరణం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *వాతావరణల అర్థం, నిర్మాణం, సంయోజనం ప్రాముఖ్యత.*
- *వాతావరణం అంశాలైన ఉష్ణోగ్రత పీడనం, పవనాలు, ఆర్ద్రత, మేఘాలు, వర్షం, వీటి కార్యం, రకాలు మరియు పరిణామాలు.*
- *వాతావరణం శీతోష్ణ స్థితి మధ్య గల తేడాల విశ్లేషణ.*

*భూమి చుట్టూ ఆవరించి ఉన్న గాలిచే మనం ఎలా రక్షింపబడుచున్నామో మరియు ఎలా సహాయం పొందుచున్నామో మీకు తెలుసా?*

**వాతావరణం - అర్థం - ప్రాముఖ్యత :** భూమి చుట్టూ వాతావరణ స్వరూపం ఆవరించియున్న వాయువులు, ధూళికణాలు, నీటి ఆవిరితో కూడిన పలుచని పొరను 'వాతావరణం' అంటారు. ఈ పొర జీవావరణాన్ని బాహ్యాకాశంనుండి వేరుచేసి రక్షిస్తుంది. వాతావరణం భూమినుండి సుమారు 1000 కి.మీ. ఎత్తువరకు వ్యాపించింది. భూమిమీద నివసించే అన్ని ప్రాణులకు వాతావరణం అవసరం. వాతావరణంలోని కొన్ని వాయువులు మానవుల, ఇతర ప్రాణుల శ్వాసక్రియకు అవసరం. వృక్షజాతులు వాతావరణంలోని వాయువుల సహకారంతో ఆహారాన్ని ఉత్పత్తిచేస్తాయి. ఇది సూర్యుని వేడిమిని గ్రహించి భూమిని వెచ్చగా, ప్రాణుల ఉనికికి అనుకూలమైన గ్రహంగా ఉంచింది.




**వాతావరణ పొరలు**

**వాతావరణం సంయోజనం :** వాతావరణం వివిధ రకాల వాయువులు, ధూళికణాలు, నీటి ఆవిరిల మిశ్రమం దీనిలోని ముఖ్య వాయువులేవనగా నైట్రోజన్ 78.08%, ఆక్సిజన్ 20.94%, ఆర్గాన్ 0.93%, కార్బన్ డై ఆక్సైడ్ 0.03% ఓజోన్ 0.000005%, వాయుమండలంలో ధూళికణాలు

©KTBS Not to be republished

కూడా ఉన్నాయి. ఇవి వాతావరణంలోని నీటి ఆవిరి ఘనీభవనానికి మేఘాల నిర్మాణానికి, వర్షపాతానికి సహాయపడుతున్నాయి. అంతేగాక వాతావరణంలోని వేడిమిని, శక్తిని గ్రహించి ఒక ప్రదేశపు వాతావరణంపై ప్రభావం చూపిస్తున్నాయి.

**వాతావరణ పొరలు:** వాతావరణం అనేక లక్షణాలను బట్టి నాలుగు ఐదు పొరలుగా విభజించబడింది. అవి ట్రోపోస్ఫియర్, స్ట్రాటోస్పియర్, మెసోస్పియర్, అయానోస్పియర్, ఎక్సోస్పియర్.

**ట్రోపోస్ఫియర్ (Troposphere) :** ఇది వాతావరణం అత్యంత క్రింది పొర. ఇది భూమధ్యరేఖవద్ద 18 కి.మీ. ఎత్తు, ధృవాలవద్ద 8 కి.మీ. ఎత్తువరకు వ్యాపించి ఉంది. ఈ వలయంలోనే వాతావరణ ఉష్ణోగ్రత, ఒత్తిడి, పవనాలు, మేఘాలు, వర్షం మొదలైనవన్నీ కనబడతాయి. దీనిలో మాత్రమే వాతావరణ మార్పులన్నీ కనబడతాయి. ఈ వలయంలో పైకి వెళ్ళిన కొద్దీ ఉష్ణోగ్రత, ఒత్తిడి ప్రభావం తగ్గుతుంది.

**స్ట్రాటోస్పియర్ (Stratosphere) :** ఇది వాతావరణంలోని రెండవ వలయం. ఇది 50 కి.మీ. వరకు ట్రోపోస్ఫియర్ పైన ఉంటుంది. ఈ వలయంలో ఓజోన్ వాయువు అతిముఖ్యమైనది. ఈ వాయువు సూర్యుడినుంచి వచ్చే నీలలోహిత (అల్ట్రావైలెట్) కిరణాలను అడ్డుకొని భూమిమీద ఉన్న అన్ని జీవరాశులను రక్షిస్తుంది. ఈ వలయంలో మేఘాలు, ఇతర వాతావరణ అంశాలు లేవు. అందువల్ల ఈ వలయం జెట్ విమానాల ప్రయాణానికి అనుకూలంగా ఉంది.

**మెసోస్పియర్ (Mesosphere) :** ఇది స్ట్రాటోస్పియర్ పైన 80 కి.మి. ఎత్తువరకు వ్యాపించి ఉంది. ఈ వలయంలో పైకి వెళ్ళిన కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది.

**అయానోస్పియర్ (Thermosphere) :** మెసోస్పియర్ తరువాత అయానోస్పియర్ ఉంది. వలయంలో పైకి వెళ్ళినకొద్దీ ఉష్ణోగ్రత అతి ఎక్కువగా పెరుగుతుంది. అందువల్ల దీనిని 'ఉష్ణావరణరె (Thermosphere) అంటారు. అత్యధిక ఉష్ణోగ్రతవల్ల ఇక్కడ వాయువుల అణువులు అయానులుగా పరివర్తన చెందుతాయి. అందువల్ల దీనిని 'అయానుల ఆవరణరెఅంటారు. ఈ అయానులు భూమినుంచి ప్రసారమయ్యే రేడియో తరంగాలను తిరిగి భూమివైపుకు పరావర్తిస్తాయి.

**ఎక్సోస్పియయర్ (Exosphere) :** ఇది వాతావరణంలో అత్యంత పైపొర. ఈ వలయంలో వాతావరణంలోని అంశాలు పలుచగా ఉంటాయి. పీడనం చాలా తక్కువగా ఉంటుంది.

**వాయుస్థితిలోని అంశాలు (Elements of Weather) :-** వాయుస్థితి అనేక అంశాలచే ప్రభావితం అవుతుంది. వీటిలో ముఖ్యమైనవి ఏవనగా ఉష్ణోగ్రత, పీడనం, పవనాలు, గాలిలో తేమ, మేఘాలు మరియు వర్షం మొదలైనవి.

*ఇవి ఒక ప్రదేశపు వాయుస్థితి యొక్క మార్పుపై ప్రభావం చూపిస్తాయి. ఒక ప్రదేశంలో నియమిత సమయంలో కనబడే వాతావరణ స్థితిని వాయుస్థితి అంటారు. ఒక ప్రదేశంలో దీర్ఘావధి వాతావరణ స్థితిని శీతోష్ణస్థితి అంటారు.*

©KTBS Not to be republished

**ఉష్ణోగ్రత (Temperature)** :

భూమికి లభించే అన్ని శక్తులకు సూర్యుడే మూలకారణం. ఇలా సూర్యుడినుండి భూమిపొందే శక్తిని సౌరశక్తి అంటారు. దీనిని ఆంగ్లంలో `Insolation అంటారు. ఈ పదానికి 'సూర్యుడినుండి వచ్చే వికిరణం అని అర్థం. వాతావరణంలోని ఉష్ణోగ్రతను 'ఉష్ణమాపకం(Thermometer) తో కొలుస్తారు. సెంటీగ్రేడ్, లేదా ఫారిన్‌హీట్ ఉష్ణమాపకాలను ఇందుకు వినియోగిస్తారు. అక్షాంశం, ఒక దేశం ఎత్తు సముద్రం నుండి దూరం, పవనాలు, సముద్రప్రవాహాలు, మేఘాలు, వర్షం మొదలైనవి వాతావరణం ఉష్ణోగ్రతపై ప్రభావం చూపిస్తాయి.

**ఉష్ణోగ్రత యొక్క సామాన్య ఊర్ధ్వక్షీణతాక్రమం (Normal Lapserate)**: భూమినుండి పైకి వెళ్ళిన కొద్ది ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఇదే సామాన్య ఉర్ధ్వక్షీణతాక్రమం. ప్రతి 1000 మీటర్ల ఎత్తుకు (1కి.మీ) 6.4°c ఉష్ణోగ్రత తగ్గుతుంది.

**ఉష్ణోగ్రత మండలాలు ఉష్ణోగ్రతా విలోమనం (Inversion of Temperature)**: కొన్ని విశేష సందర్భాలలో వాతావరణంలో ఎత్తుకు వెళ్ళిన కొద్ది ఉష్ణోగ్రత తగ్గటానికి బదులు పెరుగుతూ ఉంటుంది. దీనినే 'ఉష్ణోగ్రత విలోమనం అంటారు. ఇది కొన్ని అపరూపమైన సందర్భాలలో మాత్రమే కనబడుతుంది. అవి ఏవనగా చలికాలపు దీర్ఘరాత్రులు, మేఘాలు లేని నిర్మలమైన ఆకాశం, గాలులు లేని మంచుతో కప్పబడిన పర్వత పైభాగం, పొడి వాయుస్థితి.



**ఉష్ణోగ్రత మండలాలు**

**ఉష్ణోగ్రత మండలాలు (Temperature Zones)**: భూమిమీద అన్ని ప్రాంతాలలోను ఉష్ణోగ్రత సమంగాలేదు. ఆయాప్రాంతాల ఉష్ణోగ్రతను బట్టి భూమిని మూడు ఉష్ణమండలాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా :

**i) ఉష్ణమండలం (Torrid zone)**:ఇది అతి ఎక్కువ ఉష్ణోగ్రత ఉండే మండలం. ఇక్కడ సూర్యుని వేడిమి ఎక్కువ. ఇది 0o అక్షాంశం అంటే భూమధ్యరేఖనుండి($23½^0$ ) ఉత్తర అక్షాంశం అంటే కర్కాటక సంక్రాంతి రేఖవరకు మరియు($23½^0$ ) దక్షిణ అక్షాంశం అంటే మకరసంక్రాంతి రేఖవరకు ($23½^0$ ) విస్తరించి ఉంది. ఈ మండలంలో మాత్రమే సూర్యకిరణాలు సంవత్సరమంతా నిట్టనిలువుగా పడతాయి.

**ii) సమశీతోష్ణ మండలం (Temperate zone)**: ఈ మండలంలో ఉష్ణోగ్రత అతి వేడిగాకాని, అతిచల్లగా కాని ఉండక సమతలనంగా ఉంటుంది. ఉత్తరార్ధగోళంలో $23½^0$ ఉత్తర అక్షాంశంనుండి $66½^0$ ఉత్తర అక్షాంశంవరకు అంటే కర్కాటక సంక్రాంతి రేఖనుండి ఆర్కిటిక్ వలయంవరకు మరి యు దక్షిణార్ధగోళంలో $23½^0$ దక్షిణ అక్షాంశంనుండి $66½^0$ దక్షిణ అక్షాంశంవరకు అంటే మకర సంక్రాంతి రేఖనుండి అంటార్కిటిక వలయంవరకు వ్యాపించింది.

©KTBS Not to be republished

**iii) శీతల మండలం (Frigid zone):** ఇది అత్యంత చలి ప్రదేశం 66½° ఉత్తర అక్షాంశంనుండి 90° ఉత్తర అక్షాంశంవరకు అంటే ఆర్కిటిక వలయం నుండి ఉత్తర ధృవంవరకు మరియు 66½° దక్షిణ అక్షాంశంనుండి 90° దక్షిణ అక్షాంశంవరకు అంటే అంటార్కిటిక్ వలయంనుండి దక్షిణధృవంవరకు ఇది వ్యాపించింది. ఈ మండలంలో సూర్యకిరణాలు అత్యంత ఏటవాలుగా పడతాయి. అందువల్ల ఇక్కడ ఉష్ణోగ్రత చాలా తక్కువ. వేసవిలో ఉష్ణోగ్రత కొద్దిగా పెరుగుతుంది. చలికాలంలో తక్కువ ఉంటుంది.

**సమోష్ణరేఖలు (Isotherm):** ప్రపంచంలో ఒకే మోతాదులో ఉష్ణోగ్రతగల ప్రదేశాలను సూచించుచూ భూపటంపైనగాని, గ్లోబుపైనగాని గీయబడిన రేఖలను 'సమోష్ణరేఖలె అంటారు.

***మీకు తెలుసా?***

***అతి ఎక్కువ, అతి తక్కువ ఉష్ణోగ్రతగల ప్రదేశాలు :-***

1. *ఆఫ్రికా ఖండపు లిబియాలోని ఆల్ అజీజియ ప్రపంచంలో అతి ఎక్కువ ఉష్ణగ్రతను నమోదు చేసింది. (సరాసరి +580 సె). రష్యాలోని సైబీరియా ప్రాంతపు వర్ఖోయిన్‌స్క్ జన నివాస ప్రాంతంలో అతి తక్కువ ఉష్ణోగ్రతగా నమోదయ్యింది.(సరాసరి -240 సె).*
2. *భారతదేశ రాజస్థాన్‌లోని 'గంగానగర్'లో వేసవి కాలపు అతి ఎక్కువ ఉష్ణోగ్రత నమోదయ్యింది. (సరాసరి +540 సె). జమ్ముకాశ్మీర్‌లోని 'లే' **(leh)** వద్ద చలికాలపు అతితక్కువ ఉష్ణోగ్రత నమోదయ్యింది (సరాసరి -100 సె).*
3. *అంటార్కిటికాలోని వాస్టోక్ **(Vastok)** అనే ప్రదేశం ప్రపంచంలో అతి శీతల ప్రదేశంగా పరిగణించ బడుతోంది( సరాసరి.-890 సె).*

**వాతావరణ పీడనం :**

గాలికి కూడా బరువు ఉంటుంది అది భూమి మీద ఒత్తిడిని కలిగిస్తుంది. దానిని వాతావరణ పీడనం అంటారు. వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరాన్ని భారమితి (Barometer). అంటారు. పీడనాన్ని మిల్లీబార్‌లలో(mb) కొలుస్తారు. సముద్రమట్టంవద్ద సరాసరి వాతావరణ పీడనం 1013.25 మిల్లీబార్‌లు ఉంటుంది. వాతావరణ పీడనం పై ఉష్ణోగ్రత, భూ భ్రమణం, సముద్ర మట్టంనుండి ఎత్తు, నీటి ఆవిరి మొదలైనవి ప్రభావం చూపిస్తాయి. వీటిలో ఉష్ణోగ్రత అతి ముఖ్యమైనది. ఉష్ణోగ్రత ఎక్కువ ఉన్న ప్రదేశాలలో పీడనం తక్కువ ఉంటుంది. ఎందువలన అనగా ఎక్కువ ఉష్ణోగ్రతవల్ల గాలి వ్యాకోచించి పీడనం తగ్గుతుంది. దీనికి వ్యతిరేకంగా ఉష్ణోగ్రత తక్కువ ఉన్న ప్రదేశాలలో పీడనం ఎక్కువ ఉంటుంది. ఎందువలనంటే తక్కువ ఉష్ణోగ్రతవల్ల గాలి సంకోచించి పీడనం ఎక్కువ అవుతుంది. ఇలా ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం పరస్పర వ్యతిరేక సంబంధం కలిగి ఉన్నాయి. వాతావరణ పీడనం భూమినుండి ఎత్తుకు వెళ్ళిన కొద్దీ తగ్గుతుంది. ఈ తగ్గుదల ప్రమాణం ప్రతి 300 మీటర్ల ఎత్తుకు 34 మిల్లీబార్‌లు ఉంటుంది.

©KTBS Not to be republished

## భూమియొక్క ప్రముఖ వాతావరణ పీడన ప్రదేశాలు:

వాతావరణ పీడనం భూమి ఉపరితలం పై మేకల రూపంలో గుర్తించ బడింది. వీటిని పీడన మేఖలు (Pressure belts) అంటారు. భూ ఉపరి తలంపై ఇటువంటివి ఏడు ఒత్తిడి మేఖలు ఉన్నాయి. అవి ఏవనగా

1. భూమధ్యరేఖ ప్రదేశం తక్కువ పీడన మేఖల.
2. ఉత్తర ఉప ఉష్ణవలయం అధిక పీడన మేఖల.
3. దక్షిణ ఉప ఉష్ణవలయం అధిక పీడన మేఖల.
4. ఉత్తర ఉప ధ్రువ తక్కువ పీడన మేఖల.
5. దక్షిణ ఉప ధ్రువ తక్కువ పీడన మేఖల.
6. ఉత్తర ధ్రువ అధిక పీడన మేఖల.
7. దక్షిణ ధ్రువ అధిక పీడన మేఖల.

## భూమధ్యరేఖ తక్కువ పీడన ప్రదేశాలు:

ఇది అధిక ఉష్ణగ్రతవలయం అగుటవల్ల తక్కువ పీడనం ఉంటుంది. ఇది భూమధ్యరేఖకు రెండు వైపులా అనగా ఉత్తర మరియు దక్షిణానికి 50 అక్షాంశాల వరకు ఉంటుంది. ఈ భాగంలో సంవత్సరమంతా సూర్యకిరణాలు నిట్ట నిలవుగా పడతాయి. అందువల్ల గాలిలో ఉష్ణోగ్రత ఎక్కువ. కాని వేగం తక్కువ. కావున ఈ ప్రదేశం ప్రశాంతంగా (calm) ఉంటుంది. అందువలనే ఈ వలయాన్ని శాంతవలయం (Doldrum) నిశ్చలవాత ప్రాంతం) అని పిలుస్తారు. ఈ ప్రదేశాన్ని ''అంతర ఉష్ణవలయ సందె (Inter tropical convergence zone –IT CZ) అని కూడా పిలుస్తారు. ఎందుకంటే రెండు వైపులా ఉష్ణవలయాలనుంచి వీచే పవనాలు ఈ వలయంలో ఒక దానితో ఒకటి కలుస్తాయి.

## ఉప ఉష్ణవలయం అధిక పీడన ప్రదేశాలు:

ఇవి ఉత్తర, దక్షిణార్ధ గోళాలలో 300 అక్షాంశంనుండి 350 ల అక్షాంశంవరకు వ్యాపించి ఉన్నాయి. వీటిని **ఉత్తర ఉపఉష్ణవలయ అధిక పీడన ప్రదేశం** (300 ఉ అక్షాంశంనుండి 350 ఉ అక్షాంశంవరకు) **దక్షిణ ఉప ఉష్ణవలయపు అధిక పీడన ప్రదేశం** (300 ద. 350 దక్షిణ అక్షాంశంవరకు) అని అంటారు. వీటిని 'అశ్వ అక్షాంశాలు (Horse latitudes) అని కూడా పిలవడం వాడుకలో ఉంది.

## ఉపధృవీయ అల్పపీడన ప్రదేశాలు:

ప్రపంచ పీడన మేఖలలు ఇవి 600 నుండి 650 ఉత్తర దక్షిణ అక్షాంశాల మధ్య వ్యాపించి ఉన్నాయి. భూమిమీద రెండు ఉపధృవీయ అల్పపీడన పట్టీలు ఉన్నాయి. అవి ఏవనగా **అ) ఉత్తర ఉపధృవీయ అల్పపీడన ప్రదేశం** (600 ఉత్తర అక్షాంశంనుండి 650 ఉత్తర అక్షాంశంవరకు) **ఆ) దక్షిణ ఉపధృవీయ అల్పపీడన ప్రదేశం** (600 ద. అక్షాంశంనుండి 650 ద. అక్షాంశంవరకు) ఈ ప్రదేశంలో చలికాలంలో తుఫానులు సంభవిస్తాయి.

©KTBS Not to be republished



ప్రపంచ పీడన మేఖలలు

**ధృవీయ అధిక పీడన మేఖల :** ఈ వలయం రెండు గోళార్ధాలలోను 800 నుండి 900 అక్షాంశాలవరకు వ్యాపించి ఉంది. ఇది అతి శీతల ప్రదేశమైనందువల్ల ఇక్కడ సంవత్సరమంతా అధిక పీడనముంటుంది.

**సమపీడన రేఖలు (Isobars) :** భూపటంమీద వాతావరన పీడనాన్ని గుర్తించడానికి ఈ రేఖలను వాడతారు. ఒకే పరిమాణపు పీడనం కలిగి ఉన్న ప్రదేశాలను కలుపుతూ గీయబడిన రేఖలను ‘సమపీడన రేఖలు’ అంటారు.

## పవనాలు

భూ ఉపరితలం మీద సమాంతరంగా వేచేగాలులను ‘పవనాలు’ అంటారు. ఇవి భూమి భ్రమణం, వాతావరణ పీడనంలోని వ్యత్యాసాలవల్ల ఏర్పడతాయి.

పవన దిక్సూచి(Wind Vane) పవన వేగమాపకం (Wind Anemometer) గాలి ఏ దిక్కునుండి వీస్తుందో తెలుసుకోవడానికి ‘పవనదిక్సూచి(Wind Vane) లేక ‘గాలికోడి(wind cock) అనే పరికరాన్ని వాడతారు. అలాగే గాలి యొక్క వేగాన్ని కొలవడానికి పవనవేగ మాపకం (Wind Anemometer) అనే పరికరాన్ని ఉపయోగిస్తారు.



**పవన దిక్సూచి**


**పవన వేగమాపకం**

**పవనాలలో రకాలు :** 1. ప్రపంచ పవనాలు (Planetary winds) 2. రుతుపవనాలు ( Seasonal winds) 3. స్థానిక పవనాలు (Local winds ) 4. చక్రవాత, ప్రతి చక్రవాత పవనాలు (Cyclone and Anticyclones)

©KTBS Not to be republished

**1. నిరంతర పవనాలు :** వీటిని ప్రపంచ పవనాలు నిత్యపవనాలు అని కూడా అంటారు. ఇవి సంవత్సరమంతా చాలావరకు ఒకే దిక్కునుంచి వీస్తాయి. ఈ పవనాలు వాతావరణ మార్పు, ఎడారుల నిర్మాణం, నౌకాయాన మార్గం మొదలైన వాటిపై ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. ప్రపంచపవనాలలో మూడు రకాలు ఉన్నాయి. అవి ఏవనగా a) వ్యాపార పవనాలు b) ప్రతి వ్యాపార పవనాలు c) ధృవీయ పవనాలు.

**• వ్యాపార పవనాలు (Trade winds) :** ఇవి ఉప ఉష్ణవలయపు అధిక పీడన పట్టీనుండి భూమధ్యరేఖ అల్పపీడన మేకలవైపుకు వీస్తాయి. ఉత్తరార్ధగోళంలో ఇవి ఈశాన్యంనుండి నైరుతీ దిక్కుకు, దక్షిణార్ధగోళంలో ఆగ్నేయంనుండి వాయువ్య దిక్కుకు వీస్తాయి. వీటిని ఈశాన్య వ్యాపార పవనాలు, ఆగ్నేయ వ్యాపార పవనాలు అంటారు.

**• ప్రతి వ్యాపార పవనాలు: (Anti trade winds) :** వీటిని పశ్చిమ పవనాలు అనికూడా అంటారు. ఇవి ఉప ఉష్ణవలయపు అధిక పీడన మేకలనుండి ఉపధృవీయ అల్పపీడన మేకలవైపుకు వీస్తాయి. ఇవి ఉత్తరార్ధగోళంలో నైరుతినుండి ఈశాన్యం దిక్కుకు వీస్తాయి. దక్షిణార్ధగోళంలో వాయువ్యంనుండి ఆగ్నేయం వైపుకు వీస్తాయి. ఈ పవనాలు దక్షిణార్ధగోళపు మహాసముద్రాలపై అతి ప్రభలంగా వీస్తాయి. అందువల్ల వీటిని 400 దక్షిణ అక్షాంశాల వద్ద గర్జించే నలభైలు (Roaring forties) అని, 500 దక్షిణ అక్షాంశాల వద్ద అత్యుగ్ర యాభైలు (Furious fifties) అని, 600 దక్షిణ అక్షాంశాల వద్ద అరిచే అరవైలు (Shrieking Sixties) అని అంటారు.



**నిరంతర పవనాలు**

**• ధృవీయ పవనాలు (Polar winds):** ఇవి ధృవీయ అధిక పీడన మేకల నుండి ఉపధృవీయ అల్పపీడన మేకల వైపుకు వీస్తాయి. ఇవి ఉత్తరార్ధగోళంలో ఈశాన్యం నుండి నైరుతీవైపుకు వీస్తాయి. దక్షిణార్ధ గోళంలో ఆగ్నేయం నుండి వాయువ్యం వైపుకు వీస్తాయి. ఇవి దృవాల మంచు శిఖరాల నుండి లేచే చల్లని పొడిగాలులు.

**2. రుతు పవనాలు (Seasonal Winds) :** వీటిని నియతకాలపు పవనాలు (Periodic Winds) అనికూడా అంటారు. ఇవి వేర్వేరు రుతువుల్లో వ్యతిరేక దిక్కులలో వీస్తాయి. భారతదేశపు రుతుపవనాలు వీటికి మంచి ఉదాహరణ ఇది వేసవిలో జూన్ నుండి సెప్టెంబరు వరకు నైరుతినుండి ఈశాన్యం వైపుకు వీస్తాయి. (నైరుతీ రుతుపవనాలు) సెప్టెంబరు నుండి డిసెంబరు మధ్యవరకు ఈశాన్యం నుండి నైరుతీ దిక్కుకు వీస్తాయి.(ఈశాన్య రుతుపవనాలు)

**3. స్థానిక పవనాలు (Local Winds):** ఇవి చిన్న భూ ప్రదేశాలలో తక్కువ సమయం వీచే పవనాలు. స్థానిక ఉష్ణోగ్రత, వాయుపీడన పరిస్థితులవల్ల అల్పావధిలో వేర్వేరు దిక్కులనుండి

©KTBS Not to be republished

వీస్తాయి.వీటిలో ముఖ్యమైనవి ఏవనగా 1) భూపవనాలు 2) సముద్రపవనాలు 3) పర్వత పవనాలు 4) లోయపవనాలు ఇవేగాక ప్రపంచంలో వివిధ ప్రదేశాలలో అనేక స్థానిక పవనాలు వీస్తున్నాయి. వీటిలో భారతదేశపు వాయువ్య భాగంలో వీచే లూ(l00) గాలి (వేడిగాలి), అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని రాకీ పర్వతాల 'బినోక్ గాలి (అంటే హిమభక్షక గాలి) యూరోఫ్‌లోని అల్ప్స్ పర్వతాల ఫోహ్న్(Fohn) గాలి, ఫ్రాన్స్‌లోని మిస్ట్రల్ గాలి, ఆఫ్రికాలోని సహారా ఎడారి 'సిరోక్కో' గాలి, ఆస్ట్రేలియాలోని బ్రిక్ ఫీల్డర్ గాలి, శీతల వలయం అంటార్కిటికాలోని 'బ్లిజర్డ్' గాలి మొదలైనవి ముఖ్యమైనవి.

**4. చక్రవాత, ప్రతి చక్రవాత పవనాలు (Cyclones and Anticyclones):** ఇవి చాలా అనిశ్చితంగా వీస్తాయి. సామాన్యంగా వాయుపీడనంలోని అతి ఎక్కువ వ్యత్యాసంవల్ల ఇవి వీచడం అరంభిస్తాయి. ఇవి తక్కువ సమయం మాత్రమే వీచినా కూడా ఒక్కోక్కసారి అతి అపాయకరంగాను, వినాశకరంగాను ఉంటాయి.

**ఎ) చక్రవాత పవనాలు** : వీటిని సామాన్యంగా 'వాయుగుండాలు' అనికూడా అంటారు. కొన్ని సందర్భాలలో అత్యల్ప పీడన కేంద్రం చుట్టూ అధిక పీడన పరిస్థితి ఉంటుంది. అందువల్ల అధిక పీడన వలయంనుండి పవనాలు అల్ప పీడన కేంద్రం వైపుకు వృత్తాకారంగా వీస్తాయి. ఇవే చక్రవాత పవనాలు. ఉత్తరార్ధగోళంలో చక్రవాత పవనాలు అల్పపీడన కేంద్రం చుట్టూ అప్రదక్షిణ క్రమంలో (Anti clockwize) అంటే కుడినుండి ఎడమ వైపుకు వీస్తాయి. దీనికి వ్యతిరేకంగా దక్షిణార్ధగోళంలో ఇవి ప్రదక్షిణ క్రమంలో (Clock Wise) అంటే ఎడమనుండి కుడివైపుకు వీస్తాయి. చక్రవాత పవనాలు రెండురకాలు. అవి ఏవనగా :

- **ఉష్ణవలయపు చక్రవాత పవనాలు** : ఇవి ఉష్ణవలయంలో మాత్రమే కనబడతాయి. ఇవి అతి ప్రభలంగా ఉండి విధ్వంసం సృష్టిస్తాయి.

- **సమశీతోష్ణవలయపు చక్రవాత పవనాలు** : ఇవి సమశీతోష్ణవలయంలో ఏర్పడతాయి. ఉష్ణవలయపు చక్రవాత పవనాలలో పోలిస్తే ఇవి అంత ప్రభలమైనవి కావు. దీనివల్ల జరిగే హాని కూడ తక్కువ.

*చక్రవాత పవనాలను వివిధ ప్రదేశాలలో వివిధ పేర్లతో పిలుస్తారు ఉదా: చైనా, జపాన్‌లలో టైపూన్, అమెరికా, మెక్సికోలలో హరికేన్ ఆస్ట్రేలియాలో విల్లి విల్లీస్, భారతదేశంలో సైక్లోన్, రష్యాలో విర్ల్‌పూల్ అని అంటారు. ఇటీవల కొన్ని సంవత్సరాల కాలంలో భారతదేశం కొన్ని ప్రభలమైన చక్రవాత పవనాలను నమోదు చేసింది. బిజలి, లైలా, నర్గిస్, నిశా, ఐలా, జల్, థేన్, మొదలైనవి వీటిలో ముఖ్యమైనవి.*




చక్ర వాతం ప్రతి చక్రవాతం

©KTBS Not to be republished

**బి) ప్రతి చక్రవాత పవనాలు** : వీటి పరిస్థితి చక్రవాత పవనాలకు విరుద్ధంగా ఉంటుంది. ప్రతి చక్రవాత పవనాలు తమ అధిక కేంద్రంనుండి అల్పపీడన ప్రదేశం వైపుకు వీస్తాయి. అందువల్ల దీనిచుట్టు ప్రక్కలకు నిదానంగా గాలులు వీస్తాయి. ఉత్తరార్ధగోళంలో ప్రతి చక్రవాత పవనాలు ప్రదక్షిణ క్రమంలో వీస్తాయి. దక్షిణార్ధగోళంలో అప్రదక్షిణ క్రమంలో వీస్తాయి. చక్ర వాతం ప్రతి చక్రవాతం

**ఆర్ద్రత (Humidity):**

గాలిలోని నీటి ఆవిరి లేక తేమ యొక్క ప్రమాణాన్ని ఆర్ద్రత అంటారు. దీనిని కొలవడానికి 'ఆర్ద్రతామాపకరె. (Hygrometer or Psychrometer) ను ఉపయోగిస్తారు.

**ఆర్ద్రతలోని రకాలు:** వాతావరణంలో ఆర్ద్రత ప్రమాణాన్ని వివిధ రీతులలో తెలుపుతారు. సమగ్ర ఆర్ద్రత, సాపేక్ష ఆర్ద్రత, నిర్ధిష్ట ఆర్ద్రత అనేవి వీటిలో ముఖ్యమైనవి.

- **సమగ్ర ఆర్ద్రత (Absolute humidity):** ఒక నిర్ధిష్ట ప్రమాణపు గాలిలోని మొత్తం నీటి ఆవిరి లేదా తేమను 'సమగ్ర ఆర్ద్రత అంటారు. ఈ రకపు ఆర్ద్రత కొలత అంత ఉపయోగకరం కాదు ఎందుకంటే దీనిలో ఉష్ణోగ్రతను పరిగణించరు.

- **సాపేక్ష ఆర్ద్రత: (Relative humidity)** : ఇది గాలిలోని తేమ మరియు ఆ నిర్ధిష్ట ఉష్ణోగ్రతలో గాలి పట్ట గలిగిన గరిష్ట ప్రమాణపు తేమ యొక్క నిష్పత్తి. ఇది శాతంలో ఈ విధంగా తెలుపబడుతుంది.

$$\text{సాపేక్ష ఆర్ద్రత} = \frac{\text{గాలిలోని వాస్తవ తేమ}}{\text{ఆ ఉష్ణోగ్రతలో గాలి పట్టగలిగిన గరిష్టతేమ}} \times 100$$

- **నిర్ధిష్ట ఆర్ద్రత** : ఒక కిలోగ్రాం గాలిలోని తేమ ప్రమాణాన్ని గ్రాములలో తెలిపేదే నిర్ధిష్ట ఆర్ద్రత.

## మేఘాలు (Clouds)

వాతావరణంలో ఉష్ణోగ్రత తగ్గినపుడు, దానిలోని తేమ ఘనీభవనం చెంది నిర్మితమయ్యే సూక్ష్మమైన నీటిబొట్లు, మంచుకణాల రాశిని ' మేఘరె అంటారు. మేఘాల రకాలు : మేఘాలను వాటి ఆకారం, ఎత్తు, ఇతర లక్షణాలను బట్టి మూడు రకాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా :

- **పొరమేఘాలు (stratus clouds):** ఇవి వాతావరణంలో అత్యంత క్రింది మట్టంలో ఉంటాయి. ఇవి భూమి ఉపరి తలంనుండి రెండు కిలోమీటర్ల ఎత్తువరకు ఇవి కనబడతాయి. ఇవి తెలుపు లేదా నలుపు వర్ణంలో ఉంటాయి. ఎందువలన అనగా వీటిలో తేమశాతం తక్కువ. వీటి ఘనీకరణం ముగిసిన తర్వాత పొరమేఘాలుగా (Nimbo stratus) మారి వర్షాన్ని కురిపిస్తాయి.

©KTBS Not to be republished

• **రాశి మేఘాలు (cumulus clouds):** ఇవి వర్షాన్నిచ్చే మేఘలుగా ఉన్నాయి. ఇవి సామాన్యంగా దీర్ఘఅర్ధచంద్రాకారంలో ఉండి ఉన్నిరాశులుగా కనబడతాయి. తెలుపునుండి నలుపువరకు అనేక వర్ణాలల్లో ఉంటాయి, పూర్తి సంతృప్తదశకు వచ్చిన తరువాత వర్షాన్ని ఇస్తాయి.

• **హిమకణ మేఘాలు (Cirrus clouds) :** ఇవి వాతావరణంలోని అతి ఎత్తులో అంటే 6 కి.మీ కన్నా ఎక్కువ ఎత్తులో ఉంటాయి. ఇవి పలుచని హిమ కణాలతో కూడిన మేఘాలు. ఈ మేఘలలో సూర్యుడు అత్యంత ప్రకాశమతంగా ఉంటాడు. ఇవి వాతావరణంలోని అత్యంత పొడి మేఘాలు.

• **రాశివృష్టి మేఘాలు (Nimbus) :** ఇవి వర్షాన్నిచ్చే మేఘాలు. తక్కువ ఎత్తులో ఉంటాయి. ఇవి పొర మేఘాలు. రాశి మేఘాల ఆకారంలో ఉంటాయి. ఇవి అధిక వర్షాన్ని, మంచును కురిపిస్తాయి.



మేఘాల రకాలు

**వర్షపాతం (Rainfall) :** వాతావరణంలోని జలాంశం(తేమ) ఘనీభవించి భూమిని చేరే నీటి బొట్లును 'వర్షరె అంటారు వర్షప్రమాణాన్ని 'వర్షమాపకరెతో (Rainguage) కొలుస్తారు. దీనిని మిల్లీమీటర్లు,( సెం.మీ.) లేదా అంగుళాలలో తెలుపుతారు.

**వర్షపాతంలోని రకాలు :** వర్షం మూడు రకాలుగా కురుస్తుంది. అవి ఏవంటే సంవహన వర్షపాతం, పర్వతీయ వర్షపాతం మరియు చక్రవాత వర్షపాతం. సంవహన వర్షపాతం సంవహన

**వర్షపాతం (Convectional rainfall) :** గాలి ఊర్ధ్వముఖంగా ప్రవాహ రూపంలో పైకి వెళ్ళటంవల్ల కురిసే వర్షాన్ని 'సంవహన వర్షపాతరె అంటారు. భూమిపై ఉష్ణోగ్రత ఎక్కువ ఉన్న సందర్భాలలో గాలి వేడెక్కి ఊర్ధ్వముఖంగా చలిస్తుంది. తగినంత ఎత్తుకు చేరిన తరువాత దానిలోని జలాంశం ఘనీభవించి వర్షం కురుస్తుంది. దీనినే 'సంవహన వర్షపాతరె అంటారు. ఈ రకమైన వర్షపాతం భూమధ్య

©KTBS Not to be republished



సంవహన వర్షపాతం

రేఖామండలం వద్ద, ఉష్ణవలయపు భూభాగాలలో వేసవిలో కురుస్తుంది. భూ మధ్య రేఖా ప్రదేశంలో ఈ వర్షపాతాన్ని ‘సాయంత్రవర్షపాతం’ లేదా ‘టీటైం వర్షపాతం’ లేదా ‘సాయంత్రం 4 గంటల వర్షపాతం’ అంటారు.

**పర్వతీయ వర్షపాతం (Orographic rainfall):** దీనిని ఆరోహణ వర్షపాతం, భూస్వరూప వర్షపాతం అనికూడా అంటారు. తేమతో కూడిన గాలి అడ్డుగా ఉన్న పర్వతాలచే ఆపబడినపుడు అది పైకి వీస్తుంది. ఎత్తుకు వెళ్ళిన కొద్ది గాలి చల్లబడి దానిలోని తేమ ఘనీభవించి వర్షం కురుస్తుంది. ఇలా పర్వతాలవల్ల కురిసే వర్షాన్నే పర్వతీయ వర్షపాతం లేదా ఆరోహణవర్షపాతం అంటారు. గాలికి ఎదురుగా ఉన్న పర్వతభాగం ఎక్కువ వర్షపాతం పొందగా, గాలికి చాటుగా ఉన్న పర్వతపు వెనుక భాగంలో గాలి క్రిందకు దిగినందువల్ల ఈ భాగంలో వర్షాపాతం తక్కువ ఉంటుంది. ఈ భాగాన్ని వర్షచ్ఛాయప్రాంతం (Rainshadow Region) విముఖ తీమరహితమైయుండి, అధిక వర్షం కురుస్తుంది. అని అంటారు.



పర్వతీయ వర్షపాతం

ఉదా: మంగళూరు - గాలికి ఎదురుగా ఉన్నభాగం (పవనాభిముఖభాగం) హాసన్ - గాలికి చాటుగా ఉన్నభాగం(వర్షాచ్ఛాయా ప్రాంతం)

**చక్రవాత వర్షపాతం (Cyclonic rainfall)** : ఉష్ణవలయపు చక్రవాత పవనాలలో గాలి వృత్తాకారంగా పైకివెళ్తుంది. అందువల్ల గాలిలోని తేమ ఘనీభవించి ధారాపాతంగా వర్షం కురుస్తుంది. దీనికి వ్యతిరేకంగా సమశీతోష్ణ వలయపు చక్రవాత పవనాలలో తేలికైన వేడిగాలి, బరువైన చల్లని గాలి మీదకు వెళ్తుంది. ఈ వేడిగాలి తగినంత ఎత్తుకు వెళ్ళిన తరువాత దానిలోని తేమ ఘనీభవించి వర్షం పడుతుంది. వేడి, చల్లనిగాలుల మధ్య ప్రదేశాన్ని “వాయుముఖం” (front) అంటారు. ఈ ప్రదేశంలోనే ఎక్కువ వర్షపాతం ఉంటుంది. అందువల్ల సమశీతోష్ణవలయపు చక్రపాత వర్షపాతాన్ని ‘వాయుముఖ వర్షపాతం’ అనికూడా అంటారు.

**వర్షపాతం విస్తరణ** : భూమి మీద వర్షపాత విస్తరణ ఆ ప్రదేశం పరిమాణం శీతోష్ణ స్థితిపై ఆధార పడుతుంది. ప్రపంచంలో అధిక వర్షాన్ని పొందే ముఖ్య ప్రదేశాలు ఏవనగా భూమధ్యరేఖా ప్రాతం, ఉపఉష్ణవలయ పూర్వ అంచు, పశ్చిమ భాగం 400 -600 ఉత్తర దక్షణ అక్షాంశాల మధ్యప్రదేశాలు.

© KTBS Not to be republished

తక్కువ వర్ష పాతం పొందే ప్రదేశాలు ఏవనగా ధ్రువ ప్రాంతాలు, ఉపఉష్ణ వలయ పశ్చిమ భాగం, సమశీతోష్ణ వలయం, ఎడారి ప్రదేశాలు, మొదలుగునవి.

**మీకు తెలుసా?**

*1. భారతదేశపు మేఘాలయ రాష్ట్రంలోని 'మాసిన్‌రామ్ లో 1,140సెం.మీ. వర్షపాతం నమోదయ్యింది. ఇది భూమిపై అతి ఎక్కువ వర్షపాతం పొందుప్రాంతం.*

*2. రాజస్థాన్ లోని 'రూయ్లి సంవత్సరానికి 8 సెంమీ. వర్షపాతం మాత్రమే పొందుతుంది.*

*3. గడచిన 200 సంవత్సరాలలో భూమిపై అసలు వర్షపాతం లేని ప్రదేశం ఏదనగా చిలీలోని 'అటకామా ఎడారి*

*4. కర్నాటక రాష్ట్రంలోని ఆగుంబెను దక్షిణ భారతదేశం మాసినరాం అని పిలుస్తారు.*

*5. చిత్రదుర్గ జిల్లాలోని నాయకనహట్టిలో అతి అల్ప వర్షం పాతం నమోదు అవుతుంది.*

**వాయుస్థితి మరియు శీతోష్ణస్థితి (Weather and climate) :** ఒక ప్రదేశం చాల తక్కువ కాల పరిమితికి సంబంధించిన వాతావరణస్థితిని వాయుస్థితి అంటారు. ఇది అతి వేగంగా మార్పుచెందుతుంది ఇది ప్రతిక్షణం, గంట, రోజు లేక వారానికి మారుతూ ఉంటుంది. ఉదాహరణకు ఉదయం ఎండ, మధ్యాహ్నం వర్షం, సాయింత్రం నిర్మలమైన ఆకాశం ఉండవచ్చు. వాయుస్థితిని అధ్యయనం చేయు శాస్త్రాన్ని వాతావరణ శాస్త్రం(Meteorology) అంటారు.

ఒక ప్రదేశం దీర్ఘావధి వాతావరణస్థితిని శీతోష్ణస్థితి అంటారు. ఉదా: భూమధ్యరేఖా శీతోష్ణస్థితి, టంద్రా శీతోష్ణస్థితి, ఎడారి శీతోష్ణస్థితి, మధ్యధరా శీతోష్ణస్థితి మొదలైనవి. ఒక ప్రదేశపు శీతోష్ణస్థితిపై ప్రభావం చూపు అంశాలేవనగా అక్షాంశం, సముద్రమట్టంనుండి ఎత్తు, సముద్రంనుండి దూరం, గాలి భూభాగం జలరాశుల పరిమాణం, సాగర ప్రవాహాలు మొదలైనవి. శీతోష్ణస్థితిని అధ్యయనం చేయు శాస్త్రాన్ని 'శీతోష్ణస్థితి శాస్త్రరె (Climatology) అంటారు.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1 వాతావరణంలోని రెండు ముఖ్య వాయువులు ______________, ______________

2 వాతావరణం క్రింది పొర ______________.

3 సముద్ర మట్టంలో వాతావరణం సరాసరి పీడనం ______________ అగును.

4 పశ్చిమ పవనాలను______________ అని కూడా పిలుస్తారు.

5 వాతావరణం గురించి వైజ్ఞానికంగా అధ్యయనం చేయుశాస్త్రం ______________ .

**II కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. వాతావరణం అనగానేమి ?

2. వాతావరణం లోని వివిధ పొరలను పేర్కొనండి.

© KTBS Not to be republished

3. ఓజోన్ పొర మహత్వం ఏమిటి?

4. శాంతవలయం (Doldrum) అనగానేమి? అది ఎక్కడ ఉంది?

5. నిరంతర పవనాల రకాలను తెల్పండి?

6. స్థానిక పవనాలు అనగానేమి? ఏవేనిరెండు ఉదాహరణ ఇవ్వండి.

7. మేఘాలలోని రకాలను పేర్కొనండి.

8. వాయుస్థితి, శీతోష్ణస్థితి మధ్యగల వ్యత్యాసాలేవి?

**III కింది వానిని నిర్వచించండి.**

1. అయినో స్ఫియర్

2. సామాన్య ఊరద్వక్షీణతాక్రమం

3. ఉష్ణ మండలం

4. అశ్వ అక్షాంశం

5. పర్వతీయ వర్షపాతం

6. ఆవర్తనం.

**IV గుర్తుంచుకోవలసిన విషయాలు**

1. సూర్యవికిరణం

2. ఉష్ణోగ్రత విలోమనం

3. పవన వేగమాపకం

4. గర్జించేనలభైలు

5. అతి కృష్టి మేఘాలు

6. వాతావరణశాస్త్రం

**V కార్యాచరణాలు**

1. అక్షాంశాల ఆధారంగ వివిధ ఉష్ణోగ్రత మండలాల గీయండి.

2. ప్రపంచపవనాలను గుర్తించండి.

✧ ✧ ✧ ✧ ✧

©KTBS Not to be republished

# అధ్యాయం-4

# జలావరణం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *వివిధ జల రాశుల పరిచయం.*
- *భారత దేశం పటంలో మహా సముద్రాలు, సింధుశాఖ సముద్రాలు, అఖాతం, జలసంధి వీటిని గుర్తించడం.*
- *సముద్ర గర్భ భూస్వరూపాలు.*
- *సముద్ర ప్రవాహాలు, రకాలు, సముద్రాల సంరక్షణ.*

| **నీరు** : *జరలరాశుల, తీరప్రాంతాల వాతావరణం* |
|---|

**జలరాశుల పంపకం :**

భూగోళాన్ని సామాన్యంగా 'నీలిగ్రహం' మరియు 'జలావృతగ్రహం' అని పిలుస్తారు. ఎందువలననగా భూమి 70.78% శాతం అనగా 361 మి.చ.కి.మీ భాగం జలావృతమై ఉంది. పెసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, హిందూమహాసముద్రం, ఆర్కిటిక్ మహాసముద్రాలు ప్రపంచంలోని ముఖ్య జలరాశులు.హిందూ మహాసముద్రం

**మహాసముద్రాలు (Ocean)** : ఇవి భూఖండాలను ఆవరించి, విస్తరించినలోతైన, విశాలవై ౦న లవణయుక్త జలరాశులు. ఉదా: ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియాల మధ్య విస్తరించిన హిందూ మహాసముద్రం. ఉత్తర అమెరికా, యూరోప్ మధ్యనున్న అట్లాంటిక్ మహాసముద్రం మొదలగునవి.

**సముద్రం (Sea)** : ఇవి భూఖండాలలోనికి చొచ్చుకొని వచ్చిన మహాసముద్ర భాగాలు మహాసముద్రాలతో పోలిస్తే వీటి విస్తీర్ణం తక్కువ. ఉదా: అరేబియాసముద్రం ఎర్రసముద్రం మొదలైనవి.

**సింధుశాఖ (Gulf)** : భూభాగంలోనికి చొచ్చుకొని వచ్చిన మహాసముద్రం లేదా సముద్రభాగాన్ని 'సింధుశాఖ అంటారు. వీటి ఆకారం విస్తీర్ణం, లోతు మొదలైనవి రకరకాలుగా ఉంటాయి ఉదా: మన్నార్ సింధుశాఖ, పర్షియన్ సింధుశాఖ, మొదలగునవి.



హిందూ మహాసముద్రం

**అఖాతం (Bay)** : పాక్షికంగా భూభాగంచే ఆవరింపబడి అర్ధ వృత్తాకారంలో ఉన్న చిన్న జలరాశిని అఖాతం అంటారు. వీటి లోతు, విస్తీర్ణం, ఆకారం వేరు వేరుగా ఉంటాయి. ఉదా: బంగాళాఖాతం, బిస్కే

©KTBS Not to be republished

(Biscay) అఖాతం, ఫండి (Fundy) అఖాతం హడ్సన్ అఖాతం మొదలైనవి.

**జలసంధి (Strait)** : రెండు విశాలమైన సముద్రాలను కలుపుతూ రెండు భాగాలమధ్య ఇరుకైన జలభాగాన్ని జలసంధి అంటారు. ఉదా: పాక్ జలసంధి, జిబ్రాల్టర్ జలసంధి, బేరింగ్ జలసంధి.

**భూసంధి (Isthmus):** దీనిని 'భూ కంఠం' అని కూడా అంటారు. రెండు విశాలమైన భూభాగాలను కలిపే చిన్న ఇరుకైన భూ భాగాన్ని 'భూసంధి' అంటారు. భూసంధులు సముద్ర కాలువలను నిరిర్మించుటకు అతి ముఖ్యమైన ప్రదేశాలుగా ఉన్నాయి. ఉదా: 1) ఆఫ్రికా, ఆసియా ఖండాలను కలిపే సూయజ్ భూసంధి. 2) దక్షిణ అమెరికా, ఉత్తర అమెరికా ఖండాలను కలిపే పనామా భూసంధి.

**సముద్ర గర్భ భూస్వరూపాలు (Relief of the ocean floor)** : భూ భాగంపై ఉన్నట్లే సముద్రం అడగునకూడా అనేకరకాల భూస్వరూపాలు ఉన్నాయి. వాటి లక్షణాలను బట్టి సముద్ర గర్భ భూస్వరూపాలను నాలుగు రకాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా : ఖండతీరపు అంచు, ఖండతీరపువాలు, అగాధ సముద్ర మైదానలు, మహాసముద్ర అగాధాలు.




**సముద్ర గర్భ ఉపరితల లక్షణాలు**

**1) ఖండ తీరపు అంచు (Continental shelf)** : మహాసముద్రం లేదా సముద్రపు అంచున గల ఎక్కువ లోతులేని భాగాన్ని 'ఖండతీరపు అంచు' అంటారు. దీనికి ఒక ప్రక్కన సముద్రతీరం ఉంటే, ఇంకొక ప్రక్కన ఖండతీరపువాలు ఉంటుంది. దీని సరాసరి లోతు 100 ప్యాధంలు **(Fathoms)** (1ప్యాధం = 6 అడుగులు) అనగా 600 అడుగులు. ఇక్కడ తీరంనుంచి సముద్రం వైపుకు వెళ్ళిన కొద్ది లోతు పెరుగుతుంది. ఖండ తీరపు ప్రదేశం చేపలవేట, చేపల పెంపకం, నౌకాయానం, ముడిచమురు ఉత్పత్తికి ప్రాముఖ్యత వహించింది. సముద్ర గర్భ భూస్వరూపం

**2) ఖండతీరపువాలు (Continental slope)** : ఖండతీరపు అంచునుండి నిటారుగా ఉన్న ప్రాంతాన్ని ఖండ తీరపువాలు అంటారు. ఇది ఖండ తీరపు అంచు, అగాధ మైదానాల మధ్య వ్యాపించింది ఇందులో జలాంతర్గత అగాధ ధరులు **(Submarine canyons)** ఉన్నాయి.

©KTBS Not to be republished

**3) అగాధ సముద్ర మైదానం (Deep sea plain) :** సముద్రం అడుగున ఉన్న విస్తారమైన వైశాల్యాన ప్రాంతాన్ని అగాధమైదానం అంటారు. దీనిని అబిసల్ మైదానం అనికూడా అంటారు. సాగర భూస్వరూపాలలో ఇదే అతి విశాలమైనది. ఇక్కడే సముద్ర పర్వతాలు (Seamounts) పర్వతాకారంలో ఉన్న గుయాట్స్ (guyots) ఉంటాయి.

**4) మహా సముద్రం అగాధాలు (Ocean deeps and trenches):** ఇవి మహాసముద్రంలోని అతిలోతైన భాగాలు పిలిప్పైన్స్ ద్వీపాల దగ్గర ఉన్న 'చాలెంజర్ అగాధం' 11,033 మీ.లోతు ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత లోతైన అగాధం. పెసిఫిక్ మహాసముద్రపు టోంగ కందకం, క్యూరైల్ కందకం.

**సముద్ర జలాల ఉష్ణోగ్రత - లవణీయత (Temperature and Salinity of ocean water)**

**ఉష్ణోగ్రత :** సముద్రం లేక మహాసముద్ర జలాల ఉష్ణోగ్రత వివిధ అక్షంశాల వద్ద, వివిధ లోతులలో వేర్వేరుగా ఉంటుంది. ఉష్ణవలయం సముద్ర జలం, శీతలవలయం సముద్రజలం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉంటుంది. అలాగే సముద్రం లోతుకు వెళ్ళిన కొద్దీ నీటి ఉష్ణోగ్రత తగ్గుతుంది. సూర్య కిరణాలు సముద్ర జలాలలో 200 మీటర్ల లోతువరకు మాత్రమే వెళ్ళగలగటం దీనికి కారణం. ఈ ప్రదేశంలోనే అనేక రకాల జీవజాలం ఉంటుంది.

**లవణీయత :** సముద్రం లేదా మహాసముద్రపు జలాలలో కరిగిఉన్న లవణాంశాల ప్రమాణాన్ని 'లవణీయత' అంటారు. నీటిలో లవణాంశం ఎక్కువ ఉన్నందు వల్లనే సముద్రాలు, మహాసముద్రాల జలాలు ఉప్పుగా ఉంటాయి.

మహాసముద్రం నీటి లవణీయత 35/$^{000}$ (అంటే 1000 భాగాలలో 35 భాగాలు అని అర్థం). సముద్రం నీరు ఆవిరైపోయి నీటిలోని లవణాలు అక్కడే మిగిలిపోవడం వల్ల సముద్రం నీరు ఉప్పుగా ఉంటుంది. లవణీయత ఉష్ణవలయ ప్రాంతంలో ఎక్కువగా ఉండి, ధృవ ప్రదేశాలలో తక్కువ ఉంటుంది. భూమధ్యరేఖా ప్రాంతంలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంవల్ల అధిక భాష్పీకరణం, అధిక వర్షంవల్ల లవణీయత తక్కువ ప్రమాణంలో ఉంటుంది.

*మీకిది తెలిసుండని*

***సముద్రం నీరు ఎందుకు ఉప్పుగా ఉంటుంది ?***

*భూభాగాం నుంచి ప్రవహించి సముద్రం లేదా మహాసముద్రంలో కలిసే నీరు అనేకరకాల లవణాలను కరిగించి తనతోపాటు తీసుకువస్తుంది. సముద్రం లేదా మహాసముద్రంలోని నీరు ఉష్ణోగ్రతవల్ల ఆవిరై వాతావరణంలోకి చేరుతుంది. కాని నీటిలోని లవణాలు మాత్రం సముద్రంలోనే మిగిలిపోతాయి. ఈ ప్రక్రియ కోట్ల సంవత్సరాలనుంచి జరుగుతూ ఉంది. అందువల్ల సముద్రాలలో లవణాలు సంగ్రహించ బడుటంవల్ల సముద్రం నీరు ఉప్పుగా ఉంటుంది.*

**ప్రపంచంలో ఎక్కువ లవణీయత గల కొన్ని జలభాగాలు.**

1. టర్కీలోని వ్యాన్ సరోవరం-330/$^{000}$
2. పశ్చిమాసియాలోని మృత సముద్రం (జోర్డాన్)-300/$^{000}$
3. భారతదేశంలోని సాంబార్ సరోవరం-265/$^{000}$
4. ఆసియా, ఆఫ్రికాలలోని ఎర్రసముద్రం-240/$^{000}$

©KTBS Not to be republished

**సముద్ర ప్రవాహాలు (Ocean currents)** : సముద్రం నీరు మూడు ముఖ్యరకాల చలనాలను కలిగి ఉంది. అవి ఏవనగా సమతలమైన చలనానికి అలలు, ప్రవాహాలు, ఆటు పోటులు. నిశ్చితమైన దిక్కుకు నిరంతరంగా ప్రవహించే సముద్రపు నీటిని సముద్ర ప్రవాహం అంటారు. నీటిలో రెండు రకాలు ఉన్నాయి. 1) ఉష్ణప్రవాహాలు 2) శీతల ప్రవాహాలు.

**ఉష్ణప్రవాహాలు (Warm Currents)** : ఇవి భూమధ్యరేఖ ధృవ ప్రాంతాలవైపు ప్రవహిస్తాయి.

**శీతల ప్రవాహాలు (Cold Currents):** ఇవి శీతల వలయంనుండి భూమధ్య రేఖా వలయం వైపుకు ప్రవహిస్తాయి.

సాగర ప్రవాహాలపై ప్రభావం చూపే అంశాలేవనగా భూభ్రమణం ఉష్ణోగ్రత, పవనాలు, లవణీయత, భూభాగాల ఆకారం మొదలైనవి.

## 1. పెసిఫిక్ మహాసముద్ర ప్రవాహాలు

పెసిఫిక్ మహాసముద్ర ప్రవాహాలను రెండు రకాలుగా విభజించవచ్చు.

**ఉత్తర పెసిఫిక్ మహాసముద్ర ప్రవాహాలు**

**ఉష్ణ ప్రవాహాలు**
ఉత్తర భూమధ్యరేఖా ప్రవాహం
క్యురాషివో ప్రవాహం

**శీతల ప్రవాహాలు**
ఒయాశివో ప్రవాహం
క్యాలిఫోర్నియా ప్రవాహం

**దక్షిణ పెసిఫిక్ మహాసముద్ర ప్రవాహాలు**

**ఉష్ణ ప్రవాహాలు**
దక్షిణ భూమధ్యరేఖా ప్రవాహం
తూర్పు ఆస్ట్రేలియన్ ప్రవాహం

**శీతల ప్రవాహాలు**
హంబోల్ట్ లేదా పెరూప్రవాహం
పశ్చిమ పవనల ప్రవాహం

## 2. అట్లాంటిక్ మహాసముద్ర ప్రవాహాలు :

**ఉత్తర అట్లాంటిక్ మహాసముద్ర ప్రవాహాలు**

**ఉష్ణ ప్రవాహాలు**
ఉత్తర భూమధ్యరేఖా ప్రవాహం
గల్ఫ్‌స్ట్రీం ప్రవాహం
ఉత్తర అట్లాంటిక్ ప్రవాహం

**శీతల ప్రవాహాలు**
లాబ్రడార్ ప్రవాహం
నార్వేజియన్ ప్రవాహం
క్యానరి ప్రవాహం

©KTBS Not to be republished

## దక్షిణ అట్లాంటిక్ మహాసముద్ర ప్రవాహాలు.

| ఉష్ణ ప్రవాహాలు | శీతల ప్రవాహాలు |
|---|---|
| దక్షిణ భూమధ్యరేఖా ప్రవాహం | బెంగ్వాలా ప్రవాహం |
| బ్రెజిల్ ప్రవాహం | ఫాక్ ల్యాండ్ ప్రవాహం |



ప్రపంచ ప్రముఖ మహాసముద్ర ప్రవాహాలు

**హిందూ మహాసముద్ర ప్రవాహాలు** : ఉత్తర హిందూ మహాసముద్ర ప్రవాహాలు రుతువులకు అనుగుణంగా తమ దిక్కును మార్చుకుంటాయి. ఈ మార్పు రుతుపవనాల దిక్కును అనుసరించి ఉంటుంది. వేసవిలో ఈ ప్రవాహాలు నైరుతినుండి ఈశాన్యం వైపుకు, చలికాలంలో ఈశాన్యంనుండి నైరుతివైపుకు ప్రవహిస్తాయి.

**హిందూ మహాసముద్ర ముఖ్య ప్రవాహాలేవనగా:**

| ఉష్ణ ప్రవాహాలు | శీతల ప్రవాహాలు |
|---|---|
| అగులాస్ ప్రవాహం | పశ్చిమ ఆస్ట్రేలియన్ ప్రవాహం |
| మొజాంబిక్ ప్రవాహం | |
| మదగాస్కర్ ప్రవాహం | |

©KTBS Not to be republished

**మీకు తెలుసా?**

*ప్రపంచ ప్రముఖ చేపల వేట ప్రదేశాలు:*

1. *హోన్షు, హోక్కైడొ ప్రదేశం - క్యురొశివొ ఉష్ణ ప్రవాహం, ఒయాశివొ శీతల ప్రవాహం కలిసే ప్రదేశం. (జపాను)*
2. *గ్రాండ్ బ్యాంక్ (న్యూఫౌండ్‌లాండ్) గల్ఫ్‌స్ట్రీం ఉష్ణప్రవాహం లాబ్రడార్ శీతల ప్రవాహం కలిసే ప్రదేశం.*
3. *డాగర్ బ్యాంక్ - అట్లాంటిక్ మహాసముద్రం (యూరోప్)*

**సముద్రపు పోటుపాటులు (Tides):** సముద్ర జలమట్టం నిరంతర మరియు నియమిత కాలావధిలో పెరుగుటను, తగ్గుటను సముద్రపు పోటు పాటు అంటారు. దీనికి చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి, సూర్యుని గురుత్వాకర్షణ శక్తి, భూభ్రమణం భూమియొక్క అపకేంద్రబలం ముఖ్య కారణాలు.

**పోటుపాటుల రకాలు :** సముద్రపు పోటు పాటులలో రెండు రకాలున్నాయి.

**అ) అతిపోటుపాటు (High tide)** సముద్రం నీరు ఒక సారి పొంగటంవల్ల సంభవిస్తుంది. **ఆ) అల్పపోటుపాటు** ఒకసారి పొంగిన నీరు అదే ప్రమాణంలో క్రిందికి దిగుటను అల్పపాటుపాటు అంటారు. **(low tide)** భూమిపైన జలరాశులలో సాధారణంగా నాలుగు పోటు పాటులు ఉంటాయి. అందులో రెండు అతిపోటుపాటులు, రెండు అల్ప పోటుపాటులు ఉంటాయి.

**పోటు (High tide) :** ఒక అతిపాటుపాటు అల్పపాటుపాటుల మధ్య 6గంటల 13నిమిషల వ్యవధి ఉంటుంది. ఒక అతి పాటుపాటునుండి మరొక అతి పాటుపాటు మధ్య 12 గంటల 26 నిమిషాల వ్యవధి ఉంటుంది. 24 గంటల 52 నిమిషాల వ్యవధిలో 2 అతి పాటు పాటులు, 2 అల్ప పాటుపాటలు సంభవిస్తాయి.

అత్యధిక (గరిష్ట) మరియు అత్యల్ప (కనిష్ట) పోటు పాటులు **(Spring and Neap tides) :** ఇవి మామూలు పోటు పాటులకన్నా ఎక్కువ తీవ్రమైనవి. ఇవి సూర్యచంద్రుల స్థాన ప్రభావంవల్ల ఏర్పడతాయి.

**గరిష్టపోటు (పర్వవేలా తరంగం -Spring tide) :** ఈ రకపు గరిష్ట ప్రమాణపు సముద్రపోటు భూమి, చంద్రుడు, సూర్యుడు ఒకే సరళరేఖలో ఉన్న అమావాస్య, పౌర్ణమి సూర్యగ్రహణం, చంద్రగ్రహణం రోజులలో ఏర్పడుతుంది. సూర్యచంద్రుల మొత్తం గురుత్వాకర్షణశక్తివల్ల గరిష్ట ప్రమాణపు పోటు ఏర్పడినట్లే గరిష్ట ప్రమాణపు పాటు కూడా ఏర్పడుతుంది.

**కనిష్టపోటు (లఘువేలా తరంగం - Neap tide):** గరిష్టపోటుకు 15 రోజులు లేక రెండు వారాల తర్వాత సూర్యచంద్రులు పరస్పరం లంబకోణంలో ఉంటారు. అందువల్ల గురుత్వాకర్షణ శక్తి సమతౌల్యము చెంది పోటు ప్రమాణం అతి తక్కువగా ఉంటుంది. దీనినే కనిష్ట పోటు అంటారు. పాటు ప్రమాణం కూడా తక్కువగా ఉంటుంది.

©KTBS Not to be republished




గరిష్ట, కనిష్ట ఆటుపోటులు

**గరిష్ట, కనిష్ట ఆటుపోటులు ఉపయోగాలు :** సముద్రపు పోటు పాటులు మానవులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగ కరంగా ఉన్నాయి. అవి ఏవనగా:

1. ఇవి నౌకాయానానికి ఉపయోగకరమైనవి.
2. పోటుపాటుల వల్ల సముద్రం నీరు ఓడరేవుల తీరాన్ని నిరంతరం శుభ్రపరుస్తుంది.
3. ఓడరేవులు, నౌకాశ్రయాల నిర్మాణానికి సహాయపడ్తాయి.
4. పోటు సమయంలో పల్లపు ప్రదేశాలకు నీటిని ప్రవహింపజేసి ఉప్పు తయారు జేస్తారు.
5. పోటు శక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయటం సాధ్యమవుతుంది. మత్స్యపరిశ్రమకు అనుకూలంగా ఉంటుంది.

**మహాసముద్రాల పరిరక్షణ :** మహాసముద్రాల సంరక్షణ ఇటీవలి కాలంలో ప్రాముఖ్యత వహించింది. మహాసముద్రాలు మానవులకు అనేక రకాలుగా ఉపయోగపడటమేగాక వీటిలో అసంఖ్యాకమైన ప్రాణులు జీవిస్తున్నాయి. కాని ఇప్పుడు మహాసముద్రాలు కూడా కాలుష్యానికి గురి అవుతున్నాయి. ఇలాగే కొనసాగితే మహాసముద్రాలు ఇప్పటి స్థితిలో ఉండటం సాధ్యంకాదు. అందువల్ల మహాసముద్రాలను సంరక్షించడం అత్యవసరం దానికి అనుసరించాల్సిన విధానాలేవనగా :

1. ముడి చమురును ఓడలద్వారా రవాణా చేయుటకు బదులు పైపులైనుల ద్వారా రవాణా చేయుట.
2. అణు ఇంధన వ్యర్థాలను మహాసముద్రాలలో పారవేయకుండా నియంత్రించుట.
3. సముద్ర తీర ప్రాంతాలలోని పెట్రో-రసాయన పరిశ్రమలు కాలుష్యం కలుగజేయకుండా నియంత్రించుట.
4. ఓడరేవులు, నౌకాశ్రయ ప్రదేశాలలో ఏరకమైనటువంటి వ్యర్థ పదార్థాలను పారవేయకుండా నియంత్రించుట.
5. సముద్రతీరాలలో ఖనిజాల సంగ్రహణ, గనుల త్రవ్వకం మొదలైన వాటిని నియంత్రించుట.
6. సముద్ర తీరపు ఇసుక ఒడ్డును (బీచ్) అనేకరకాలుగా పాడుజేస్తున్నారు. దానిని సంరక్షించుట అవసరం.

©KTBS Not to be republished

# అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1 ఖండ తీరపు అంచు సరాసరిలోతు ______________

2 ఒక పాదం ______________ అడుగులకు సమానం

3 పెసిఫిక్ మహాసముద్రంలో లోతైన ప్రదేశం ______________ .

4 మహాసముద్ర జలాల సరాసరి లవణీయత ప్రమాణం ______________

5 పౌర్ణమినాడు ఏర్పడే పోటు ______________

**II ఈ కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1 జలావరణం అనగానేమి ?

2 సముద్ర గర్భ భూస్వరుపాలలోని నాలుగు ముఖ్య రకాలను పేర్కొనండి.

3 సముద్ర ప్రవాహాలకు, పోటుపాటులకు మధ్యగల వ్యత్యాసాలను తెల్పండి.

4 గరిష్ట, కనిష్ట పోటుల మధ్య వ్యాత్యాసాలను తెల్పండి.

5 మహాసముద్రాలను మనం ఎలా సంరక్షించుకోవాలి?

**III జతపరచండి.**

| | A | | B |
|---|---|---|---|
| 1 | ఫాధం | a) | పసిఫిక్ మహాసముద్రం |
| 2 | ఓయోశివొ | b) | అమెరికా తూర్పు తీరం |
| 3 | గల్ఫ్‌స్ట్రీం | c) | శీతల ప్రవాహం |
| 4 | క్యూరెల్ ప్రవాహం | d) | హిందూమహా సముద్ర ప్రవాహం |
| 5 | అగులాస్ ప్రవాహం | e) | సముద్రంలోతు |

**IV ఈ క్రింది వానిని నిర్వచించండి.**

1. ఖండతీరపువాలు
2. లవణీయత
3. ఉష్ణ, శీతల ప్రవాహాలు
4. గరిష్ట, కనిష్ట పోటు
5. బెంగ్వెల ప్రవాహం
6. పోటుపాటలు

**V గుర్తుంచుకోవాల్సిన అంశాలు**

1. గల్ఫ్ స్ట్రీం
2. జలసంధి
3. లోతైన్న మహా సముద్రాలు
4. క్యురోషియో ప్రవాహం
5. ప్రవాహ పోటుపాటు
6. అలలశక్తి

**VI కార్యాచరణం**

1. అట్లాంటిక్ సముద్రంలోని ఉష్ణ శీతల ప్రవాహాల జాబితాను తయారు చేయండి.

✧ ✧ ✧ ✧ ✧

©KTBS Not to be republished

# అధ్యాయం-5
# జీవావరణం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *జీవావరణం అర్థం ప్రాముఖ్యత.*
- *పర్యావరణం అర్థం, పర్యావరణ కాలుష్యం రకాలు, పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టు విధానాలు*

*పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టు విధానాలను గురించి తెలుసుకోవటం. భూమి మనకు ఏమి ఇచ్చింది? దానికి బదులుగా మనం ఏమి ఇస్తున్నాం? మీకు తెలుసా?*

**అర్థం:** మనకు తెలినంతవరకు అనేకరకాల జీవులను పొందిన ఒకే ఒక గ్రహం మన భూమి మాత్రమే. జీవావరణం భూమి నాల్గవ మండలం ఇది అన్నిరకాల జీవులను కలిగి ఉంది.

**జీవావరణ శాస్త్రం (Ecology)** : జీవావరణ శాస్త్రం జీవుల మరియు వాటి భౌతిక, రసాయనికి మరియు జైవిక పరిసరముల మధ్యగల సంబంధాన్ని వివరించేశాస్త్రం. జీవులు, ప్రాకృతిక పరిసరములు మరియు అనేక రకాల ప్రాణుల మధ్య సహజంగా సంహార్దముతమైన సమతౌలన ముంటుంది. దీనినే జీవ పరిసర సమతౌలన మంటారు.

ప్రాణివర్గం, సస్యవర్గములకు తమచుట్టు ఉన్న సజీవ, నిర్జీవ భాగాలకు మధ్యగల పరస్పర సంబంధాన్నే జీవ పరిసర వ్యవస్థ అంటారు. అంటే జీవ పరిసర వ్యవస్థ అన్ని విభాగాలు పరస్పరం సర్దుకొని కలిసి ఉండుటను వివరిస్తుంది.

జీవావరణంలో జీవ పరిసర వ్యవస్థ లేదా జీవ పరిసరసమలోలనము లేకుంటే సస్యములు, ప్రాణులు మరియు సూక్ష్మజీవుల అస్థిత్వం అసాధ్యం. ప్రతి జీవి ప్రకృతికి అనుగుణంగా జీవిస్తుంది.

**పర్యావరణం (Environment)** : అన్నిరకాల ప్రాణులు, సూక్ష్మజీవులు నివసించు ప్రదేశానికి చుట్టుప్రక్కల గల దానిని పరిసరం అంటారు. జీవుల అస్థిత్వం, పెరుగుదలకు అనుకూలమైన పరిస్థితిని పరిసరం రూపొందిస్తుంది. పరిసరంలో రెండు రకాలున్నాయి. అవి ప్రాకృతిక లేదా భౌగోళిక పరిసరం మరియు సాంస్కృతిక లేదా మానవ నిర్మిత పరిసరం.

**పర్యావరణ కాలుష్యం:** మన చుట్టూ జరుగుతున్న అనపేక్షణీయమైన మార్పే పరిసర కాలుష్యం. ఇది మానవులతో పాటు అన్ని ప్రాణులపై హానికారకమైన పరిణామాన్ని కలుగజేస్తుంది. ఇది ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవావరణ భాగాలను మార్పు చెందిస్తుంది.

ప్రస్తుతం పర్యావరణ కాలష్యం అనేది జీవపరిసరం ఎదిరిస్తున్న తీవ్ర సమస్యలలో ఒకటి. అధిక జనాభా, పారిశ్రామికీ కరణం, నగరీకరణం, సహజవనరుల దుర్వినియోగం, వాహనాల అతివినియోగం మొదలైనవి దీనికి కారణాలు. ఇది సస్యవర్గం, ప్రాణి వర్గం మరియు మానవుల జీవన క్రమంలోని మార్పులపై ప్రభావం చూపిస్తోంది.

©KTBS Not to be republished

కాలుష్యాన్ని కలిగించే వస్తువులను కాలుష్య కారకాలంటారు. వాటిలో స్వాభావిక, మానవ నిర్మిత కాలుష్య కారకాలని రెండు రకాలు. స్వాభావిక కాలుష్య కారకాలకన్నా మానవ నిర్మిత కాలుష్యకారకాలు ఎక్కువ అపాయకరమైనవి. పొగ, విషవాయువు, ధూళి, మురుగునీరు, చెత్త మొదలైనవి కనిపించే కాలుష్యకారకాలు. అగోచర కాలుష్యకారకాలంటే అహారం, మట్టి, నీటిలో కలిసినవిషంతోకూడిన రసాయానిక వస్తువులు, బాక్టీరియాలు.

**కాలుష్యరకాలు** : పర్యావరణ కాలుష్యం అనేక రకాలు. అవి ఏవనగా వాయుకాలుష్యం, జలకాలుష్యం, మట్టి కాలుష్యం మరియు శబ్ద కాలుష్యం.

**1. వాయుకాలుష్యం:** వాయు కాలుష్యాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) "మానవుల వివిధ కార్యకలాపాల వల్ల సాంద్రీకరన చెందిన పదార్థాలు గాలిలో కలిసి మానవుల ఆరోగ్యం, వనస్పతులు మరియు ఆస్థిపాస్థులపై ప్రభావం చూపించి హాని కలిగించుటమే వాయుకాలుష్యం". అని వాఖ్యానించించి వాయుకాలుష్యానికి ప్రముఖ కారణాలేవనగా. a) ప్రాకృతికారణాలు: అగ్ని పర్వతాలు, కార్చిచ్చు, బాహ్యాకాశపు ధూళి మొదలైనావి. b) మానవ నిర్మిత కారణాలు: పరిశ్రమలు, గృహోపయెయోగవస్తువులు, వాహనాలు, గనులత్రవ్యకం, అణుశక్తి కర్మాగారాలు, అణువిస్పోటనం మొదలైన వాటినుండి వెలువడే వాయువల ద్వారా వాయుకాలుష్యం ఏర్పడుతుంది.

**అతిముఖ్యమైన వాయుకాలుష్య కారకాలేవనగా** : కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మొనాక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, క్లోరోఫ్లోరో కార్బన్లు (CFC) మరియు హైడ్రోకార్బన్లు. వీటివల్ల జరిగే ముఖ్యవై ఎన పరిణామా లేవనగా వాతావరణం మరియు శీతోష్ణస్థిలలో మార్పు, ఓజోన్ పొర క్షణించుట, హరిత గృహ పరిణామం, విశ్వ ఉష్ణోగ్రత పెరుగుదల మానవుల ఆరోగ్యంపై ప్రభావం, శ్వాస సంబంధమైన సమస్యలు, వృక్షాలు, మరియు ప్రాణుల జీవనంపై ప్రభావం మొదలైనావి.

వాయుకాలుష్యాన్ని అదుపు చేసేక్రమాలేవనగా:-వాయుకాలుష్య కారకాలైన వాయువులను నియంత్రించుట, వాహనాలనుండి వచ్చే పొగను నియంత్రించుట, ఎక్కువ వృక్షాలను పెంచుట, అసంప్రదాయక శక్తి సంపన్మూల ములను వినియోగించుట, ప్రజలను చైతన్యపరచు కార్యక్రమాలను ఏర్పాటు చేయుట, చట్టాల ద్వారా నియంత్రించుట, అక్షరాస్యతను పెంచుట అనేవి.

**2. జలకాలుష్యం** : జలకాలుష్యం అనగా మానవుల మరియు జలచరముల జీవనంపై చెడు ప్రభావం చూపగలిగినంత స్థాయిలో జరిగే నిటియొక్క భౌతిక, రసాయనిక మరియు జైవిక లక్షణాలమార్పు.

**జలకాలుష్యం ముఖ్య కారకాలేవనగా** : ప్రాకృతిక కారణాలలో మట్టికోత, భూమి కృంగటం, అగ్ని పర్వతాల ప్రేలుడు, వృక్షాల, ప్రాణుల అవశేషాలు కుళ్ళుట మొదలైనవి ముఖ్యమైనవి. మానవ నిరి మ్రితకారణాలలో పరిశ్రమల వ్యర్థ పదార్థాలు, నగరాల వ్యర్థ పదార్థాలు, గృహవ్యర్థ పదార్థాలు, వ్యవసాయ వ్యర్థ పదార్థాలు, నూనె కారటం, అణువ్యర్థాలు, సముద్రాలలో నూనె బావులత్రవ్యకం, ఉష్ణ విద్యుచ్ఛక్తి

©KTBS Not to be republished

కేంద్రాల వ్యర్థాలు జలకాలుష్యాన్ని కలిగిస్తాయి. జల కాలుష్యంలో అనేకకాలున్నాయి. అవి ఏవనగా సముద్ర, మహాసముద్ర కాలుష్యం, అంతర్జల కాలుష్యం, నదీజల కాలుష్యం, సరోవర జలకాలుష్యం అని గుర్తించవచ్చు.

**జలకాలుష్యం పరిణామాలు** : జల కాలుష్యంవల్ల నీటివల్ల వచ్చే వ్యాధులు, అంటువ్యాధులైన కాలర, టైఫాయిడ్, క్షయ, కామెర్లు, అతిసారవ్యాధి మొదలైనవి వస్తాయి. జలకాలుష్యం జలచరాల చావుకు కారణమవుతుంది. కలుషితమైన నీటిని వ్యవసాయానికి వినియోగిస్తే పంటలకు హాని కలిగిస్తుంది.

**జలకాలుష్య నియంత్రణక్రమాలు** : పరిశ్రమల వ్యర్థాలను సంస్కరించుట త్రాగునీటి మూలములను శుభ్రపరచుట, మురుగుకాల్వ నీటిని శుద్ధీచేయుట, ప్రజలు వ్యర్థ పదార్థాలను జలరాశిలో వేయుటను నిలుపుట మొదలైనవి.

**3. మట్టి కాలుష్యం** : సహజమైన, మానవ నిర్మితమైన కారణాలవల్ల భూసారం మరియు భూనాణ్యతలు చెడిపోవుటను మట్టి కాలుష్యం అంటారు. తీవ్రమైన మట్టికోత, వృక్షజాతులకు అవసరమైన ఆహారం క్షీణించుట, భూమిలోని సూక్ష్మజీవులు తగ్గిపోవుట మొదలైనవి సహజవై ౦న కారణాలు పరిశ్రమల మరియు గనుల వ్యర్థపదార్థాలు, గృహ మరియు నగర వ్యర్థ పదార్థలు, వ్యవసాయ వ్యర్థ పదార్థాలు, అణువ్యర్థ పదార్థాలు మొదలైనవి మానవ నిర్మితకారణాలు.

**మట్టికాలుష్య పరిణామాలు** : భూసారం క్షీణించుట, సారవంతమైన భూమి నిస్సారమగుట, మట్టిలోని సూక్ష్మజీవులు నాశన మగుట మొదలైనవి.

**మట్టి కాలుష్యం నియంత్రణ క్రమాలు** : రసాయనిక ఎరువులు, క్రిమినాశకాలు కలుపు నివారణ మందులు మొదలైనవాని వినియోగమును నియంత్రించుట, పరిశ్రమలు మరియు నగరాల వ్యర్థాలను శుద్ధీకరించిన తర్వాత వ్యవసాయానికి వినియోగించుట, భూమిని సరియైన పద్ధతిలో వినియోగించుట, మరియు సరియైన పంటల క్రమాన్ని అనుసరించుట, మట్టికోతను నియంత్రించుట, చెట్లను పెంచుట మరియు భూకాలష్యాన్ని గురించి ప్రజలను చైతన్యపరచు కార్యక్రమాలను ఏర్పాటుచేయుట మొదలైనవి.

**శబ్దకాలుష్యం** : ప్రతికూ ప్రభావం చూపించే అనవసర శబ్దం వాతావరణంలో వ్యాపించి ఆరోగ్యానికి హానిచేయుటను శబ్ద కాలుష్యం అంటారు.

**శబ్ద కాలుష్య కారణాలేవనగా** : సహజకారణాలు - ఉరుములు, మెరుపులు, పిడుగులు, జడి వాన, వడగళ్ళవాన, జలపాతములు, సముద్రపు అలలు మానవ నిర్మిత కారణాలు - పరిశ్రమలు ధ్వనులు, వాహనాల శబ్దం విమానాల శబ్దం, గనుల త్రవ్వకం నగర ప్రదేశాల ధ్వనులు.

**శబ్దకాలుష్య పరిణామాలేవనగా** : తాత్కాలికంగా లేదా శాశ్వతంగా చెవులు వినిపించక పోవుట, తలనొప్పి, ఆయాసం, గుండె సంబంధ వ్యాధులు మానసిక అస్వస్థత, దైహిక మార్పులు, నిద్రలేమి మొదలైనవి.

©KTBS
Not to be republished

**శబ్దకాలుష్యాన్ని నియంత్రించు క్రమాలు :** నివాస స్థలముల నుండి దూర ప్రదేశాలలో పరిశ్రమలను స్థాపించుట, పరిశ్రమలలో శబ్ద నిరోదక గోడలను నిర్మించుట, సైరన్, హార్న్ మొదలైన శబ్దకారక ఉపకరణాలను అనవసరంగా వాడుటను నిలిపి చేయుట, విమానాశ్రయాలను నగరాలకు దూరంగా నిర్మించుట, పరిశ్రమలలో పనిచేయు కార్మికులకు శబ్ద నియంత్రక పరికరాలను అందజేయుట, శబ్దకాలుష్యం కలుగజేయు వాహనములను పరిశీలించి వాటి పై చర్యలు తీసుకొనుట అనునవి.

**విశ్వ ఉష్ణోగ్రత పెరుగుదల (Global warming) :** రోజులు గడిచిన కొద్ది భూమి ఉష్ణోగ్రత నిధానంగా పెరుగుతోంది. ఇటీవల కొన్ని సంవత్సారలనుండి వాతావరణ ఉష్ణోగ్రత కొద్ది ప్రమాణంలో పెరిగింది. దీనినే 'విశ్వ ఉష్ణోగ్రత పెరుగుదల (భూతాపం) అంటారు. ఈ పెరుగుదలకు గ్రీన్ హౌస్ పరిణామమే కారణం. దీనివల్ల వాతావరణ పొరలు మార్పులు చెందుచున్నాయి. హిమనదులు కరుగుటవల్ల సముద్ర నీటి మట్టం పెరుగుతోంది. ఉదా: హిమాలయాలు, అంటార్కిటికాలోని హిమరాశులు ఇప్పటికే కరుగుచున్నాయి.

**హరిత గృహ పరిణామం (Green house effect) :** భూమి సూర్యుని నుండి శక్తిని వికిరణ రూపంలో పొందుతుంది అలాగే భూమినుండి కూడా శక్తి బయటకు ప్రసరిస్తుంది. ఈ చర్యల వల్లనే భూమి పొందుతున్న శక్తి, బయటకు పంపుతున్న శక్తుల మధ్య సమతౌల్యం ఉంటుంది. ఇటీవల జైవిక ఇంధనాల వాడకం పెరిగి గ్రీన్‌హౌస్ వాయువుల విడుదల ఎక్కువైంది. కార్బన్ డై ఆక్సైడ్, ఇతర గ్రీన్‌హౌస్ వాయువులు భూమినుండి విడుదల అవుతున్న ఉష్ణోగ్రతను పీల్చుకొని సేకరించుటవలన వాతావరణ ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీనినే 'గ్రీన్‌హౌస్ పరిణామం' అంటారు.

**ఓజోన్ పొర క్షీణత (Ozone depletion) :** వాతావరణంలోని స్ట్రాటోస్ఫియర్‌లో పలుచని ఓజోన్ వాయు పొర ఉంది. ఇది సూర్యుడి నుండి వచ్చే అతి అపాయకరమైన నీలలోహిత (అల్ట్రావయలెట్ -UV) కిరణాలను పీల్చుకొని భూమిమీద అన్నిరకాల జీవరాశులను రక్షిస్తోంది. ఇటీవలి కాలంలో ఏర్‌కండిషనర్, రిఫ్రిజిరేటర్, స్ప్రేయర్, డియోడ్రెంట్ మొదలైన వాటిని విపరీతంగా వాడుటవల్ల క్లోరోఫ్లోరోకార్బన్ (CFC) వాయువులు వెలువడి వాతావరణంలోని ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి. ఇప్పటికే అంటార్కిటికా దగ్గర వాతావరణంలో ఓజోన్ పొర నాశనం అవటాన్ని గమనించారు. ముందు తరాలవారు భూమిమీద నిర్భయంగా బ్రతకటానికి ఇలా ఓజోన్ పొర నాశనం అవకుండా ఆపటం అత్యవసరం.

**ఆమ్లవర్షం (Acid rain) :** వర్షం నీటిలో సల్ఫ్యూరిక్ ఆమ్లం, కార్బన్ మొనాక్సైడ్ మొదలైన ఆమ్లలు ఎక్కువగా ఉండుటను 'ఆమ్లవర్షం' అంటారు. ఇలాంటి వర్షం అతి విషపూరితంగా ఉండి జలచరాల నాశనానికి కారణమవుతుంది అంతేగాక ఆమ్లవర్షంవల్ల అడవులు, వ్యవసాయ పంటలు, భవనాలు, స్మారక భవనాలు మొదలైనవి నాశనమవుతాయి. ఆమ్ల వర్షాన్ని లేక్ కిల్లర్ అని కూడ అంటారు. పోలాండ్, చెక్ గణరాజ్యం, ఆగ్నేయ జర్మనీలు ఆమ్లవర్షం వల్ల చెడు ప్రభావానికి గురి అయిన ప్రదేశాలు. కావున వీటినినల్ల త్రికోణం అంటారు.

©KTBS Not to be republished

**జీవ వైవిధ్యం :** ఒక భూభాగంలో కనబడే అన్ని రకాల వృక్షజాతులు, జీవజాతులను అక్కడి 'జీవవైవిధ్యత' అంటారు. జీవ జాతుల సంఖ్య అక్కడి జీవవైవిధ్యతను ప్రతిబింబిస్తుంది. జీవ వైవిధ్యత అతి ప్రముఖమైనది. ఇది పర్యావరణ నాణ్యతను కాపాడటమేగాక మానవుని ఉనికికి కూడా అవసరం. అపరూపమైన వృక్షజాతులు, జీవజాతులను కాపాడుటకు జీవవైవిధ్యత సంరక్షణ అవసరం. ఒక జీవికి అవసరమైన మంచి పర్యావరణాన్ని లభింప జేయుటమే దాని సంరక్షణ ముఖ్య విధానం. భూమి సౌరవ్యూహంలో జీవులను కలిగిఉన్న ఏకైక గ్రహం. మానవుని వివిధ కార్యకలాపాలవల్ల భూమిపై అనేకరకాల మార్పులు జరుగుతాయి. అవి కష్టాలకు అపాయ కరమైన అంశాలకు దారితీయటంవల్ల భూమి భవిష్యత్తు డోలాయమానంగా ఉంది.

మన భూమిని రక్షించి, మాతృ గ్రహాన్ని కాపాడుకొనుటకు ప్రజలకు పర్యావరణం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, సహజవనరులను సరిగా వినియోగించడం, కాలుష్య నియంత్రణ గురించి అవగాహన కల్పించుట, ఉపన్యాసలు, వాక్ పోటిలు, చలన చిత్రాల ప్రదర్శనల ద్వారా చైతన్యాన్ని కల్పించి మన మాతృభూమిని పరిక్షించడం అత్యావసరం.



**''భూమిని కాపాడండి'' మాతృ గ్రహాన్ని రక్షించండి.**

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1 జీవావరణం అనగానేమి?

2 జీవపర్యావరణ శాస్త్రాని నిర్వచించండి ?

3 పర్యావరణ కాలుష్య రకాలను తెల్పండి

4 జల కాలుష్యాన్ని అరికట్టడానికి తీసుకున్న చర్యలేవి?

5 జీవివైవిధ్యత అనగానేమి?

## II కింది వానిని నిర్వచించండి.

1. జీవావరణం.
2. పర్యావరణ అసమతౌల్యం.
3. భూతాపం (Globel warmina)
4. గ్రీన్ హౌస్ పరిణామం.
5. ఓజోన్ పొర క్షీణత.
6. ఆమ్ల వర్షం

## III గుర్తుంచుకోవలసిన అంశాలు:-

1. కాలుష్యం
2. పర్యావరణ దినం
3. శీతోష్ణస్థితిమార్పు
4. క్లోరోఫ్లోరోకార్బన్స్ (CFC)
5. భూ దినోత్సవం
6. భూమిని రక్షించండి

## IV కార్యాచరణం

1. భూతాపం గురించి సమాచారాన్ని సేకరించండి. అలాగే భూతాపాన్ని అరికట్టు మార్గాలను పట్టికచేయండి.

✦✦✦✦✦

©KTBS Not to be republished

## అధ్యాయం-3

# జాతీయాదాయం మరియు ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *జాతీయాదాయం మరియు తలసరి ఆదాయాల పరికల్పనలు.*
- *వివిధ రంగాలనుండి భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతి వివరణ.*
- *భారతదేశంలో చిన్న తరహా పరిశ్రమల ప్రాముఖ్యత.*
- *వ్యవసాయ సంక్షోభానికి కారణాలు మరియు వాటికి పరిహారాత్మక విధానాలు.*

### జాతీయ మరియు తలసరి ఆదాయం

మనమందరం ఆదాయం పొందడానికి పని చేస్తాం. మనం సంపాదించు ఆదాయం మనం సంపన్నులు లేదా పేదలు అనుటను సూచిస్తుంది. అది మొత్తం దేశానికి అన్వయిస్తుంది. దేశ ఆదాయం అధికంగా వున్నచో, దేశం సమృద్ధితో వుండి, దేశ ఆదాయం తక్కువ ఉన్నచో, అది పేదరికంతో కూడి యుంటుంది. కొన్ని దేశాలు పేదరికంతో ఎందుకు నలుగుతున్నాయి (ఉదా: కీన్యా) కొన్ని దేశాలు ఎందుకు సంపన్నంగా ఉన్నాయి? (ఉదా: అమెరికా) అని మీరు ఆలోచించివుండవచ్చు. అదేవిధంగా కొన్ని దేశాలు త్వరగా అభివృద్ధి చెందుతున్నాయి. (ఉదా : చైనా) మరికొన్ని దేశాలు నిధానంగా అభివృద్ధి చెందుతున్నాయి (ఉదా: ఆఫ్రికా దేశాలు) ఆఫ్రికా దేశాలు విపులంగా సహజ వనరులు కల్గియున్నప్పటికీ, అవి తక్కువగా అభివృద్ధి చెందాయి. అందువలన అభివృద్ధిస్థాయి కేవలం సహజ వనరుల మీద ఆధారపడకుండా, వాటినుండి ఉపయోగకర సరుకులు, సేవలు ఉత్పత్తిచేసి, ఆదాయం మరియు సంపద ఎలా సృష్టించబడుతుందో అనునది ప్రముఖంగా నిర్ధారకమవుతుంది.

జాతీయాదాయం ఒక దేశంలో ఉత్పత్తి చేసిన సరుకులు మరియు సేవల మొత్తం విలువను సూచిస్తుంది. సైమన్ కుజనెట్స్ వ్యాఖ్యానించినట్లుగా జాతీయాదాయం ఒక ఏడాది కాలంలో దేశ ఉత్పాదనా వ్యవస్థనుండి వినియోగదారుల చేతికి ప్రవహించు అంతిమ సరుకులు మరియు సేవల నిఖర ఉత్పత్తి అంతిమంగా వినియోగదారులు ఆదాయం పొందేవారయినందున ఒక ఏడాదిలో ఆర్థిక కార్యాచరణాలనుండి పొందిన మొత్తం ఆదాయాన్ని జాతీయాదాయం అంటారు. అది వ్యక్తులందరికి ఇచ్చిన కూలి, వడ్డీ, గుత్త, లాభం చెల్లింపులు సహజంగా 'జాతీయాదాయం' దేశ ఉత్పాదనా వ్యవస్థలోని పరిమాణం, వినియోగపరిమాణం, పొదుపు మరియు వివిధ రంగాలలో చేసిన పెట్టుబడులేగాక ఇతర దేశాలతో వ్యాపార-వ్యవహారాలను సూచిస్తుంది. అదేవిధంగా, జాతీయాదాయ మాపనం వ్యక్తి ఆదాయ మాపనంలా కాకుండా చాలా కష్టంగా ఉంటుంది. సంకీర్ణ విధానాన్ని కలిగియుంటుంది. జాతీయ ఆదాయ ప్రమాణం మరియు దరల పెరుగుదల రేటును మాపనం చేయడం వలన కింది వాటిని అవలోకించవచ్చు.

©KTBS Not to be republished

i) ఆర్థికాభివృద్ధి రేటు.

ii) జీవన స్థాయిలో మార్పులు.

iii) ఆదాయ పంపకాలలో మార్పులు.

**తలసరి ఆదాయం**

ఒక దేశంలోని ప్రజల ఒక ఏడాది కాలంలోని సరాసరి ఆదాయం ఆ ఏడాది తలసరి ఆదాయం అవుతుంది. ఉదాహరణకు, 2011లో తలసరి ఆదాయాన్ని కనుగొనునప్పుడు, మొత్తం జాతీయాదాయాన్ని దేశంలోని ఆ ఏడాది మొత్తం జనాభాతో భాగించబడుతుంది.

**2011 తలసరి ఆదాయం = (2011 నాటి జాతీయాదాయం)÷2011 నాటి జనాభా**

తలసరి ఆదాయం ప్రజల సరాసరి ఆదాయం మరియు జీవన స్థాయిని తెలుసుకోవడానికి సహాయపడుతుంది. అయితే, ప్రతిదేశంలో జాతీయాదాయాల పంపకం అసమానంగా ఉండి, ఎక్కువ భాగం సంపన్న వర్గాలు కలిగియుండి, సామాన్య వ్యక్తి పొందు ఆదాయం మొత్తానికి తలసరి ఆదాయం కంటే తక్కువ వుంటుంది.

**భారతదేశంలో జాతీయ మరియు తలసరి ఆదాయం**

భారతదేశంలో, కేంద్రీయ గణాంకాల (లెక్కల) సంస్థ (cso) జాతీయాదాయ మొత్తాన్ని అందాజువేసి ప్రకటిస్తుంది. భారతదేశంలోని జాతీయ మరియు తలసరి ఆదాయాల్లోని వివరాలను కింది పట్టికలో చూపబడింది.

**పట్టిక 1 : భారతదేశంలో 1950-51 నుండి 2014-15 జాతీయ మరియు తలసరి ఆదాయాలు**

| సంవత్సరం | జాతీయాదాయం (కోట్ల రూపాయలలో) | | తలసరి ఆదాయం (రూపాయిలలో) | |
|---|---|---|---|---|
| | నడుస్తున్న విలువలు | స్థిర విలువలు | నడుస్తున్న విలువలు | స్థిర విలువలు |
| 1950-51 | 9829 | 269724 | 274 | 7513 |
| 1960-61 | 17062 | 411519 | 394 | 9482 |
| 1970-71 | 44550 | 596470 | 823 | 11025 |
| 1980-81 | 138565 | 795193 | 2041 | 11711 |
| 1990-91 | 526017 | 1342031 | 6270 | 15996 |
| 2000-01 | 1947788 | 2291795 | 19115 | 22491 |
| 2001-11 | 6942089 | 4657438 | 58534 | 39270 |
| 2014-15 | 11217079 | 9400266 | 88533 | 74193 |

* **మూలం :** ఆర్థిక సమీక్ష 2014-15

©KTBS Not to be republished

భారతదేశ జాతీయాదాయం 1950-51లో 2,69,724 కోట్ల రుపాయలనుండి 2014-15 నాటికి 94,00,266 కోట్ల రుపాయలకు (2011-12 స్థిర విలువలలో) పెరిగింది. అనగా, 60 సంవత్సరాల కాలంలో 34 రెట్లు పెరిగిన దానిని అది చూపుతోంది. అయితే, ఈ అవధి (కాలం)లోని పెరుగుదల ఏకరూపంలో లేదా నిరంతరంగా లేదు తలసరి ఆదాయం కూడా అదే కాలంలో 7513 రూపాయలనుండి 74,193 రూపాయలకు సుమారు 10 రెట్లు పెరిగింది.

**భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించిన ప్రపంచ బ్యాంకు మూల్యాంకనం**

i) భారతదేశ జాతీయాదాయం 2014లో $2 ట్రిలియన్ సరిహద్దు దాటింది. మొదటి ట్రిలియన్ ప్రమాణం చేరడానికి 60 సంవత్సరాలు తీసుకున్న భారతదేశం, రెండవ ట్రిలియన్ ఆదాయాన్ని కేవలం ఏడు సంవత్సరాలలోచేరింది. $2.06 ట్రిలియన్లంత గల భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఈ శతాబ్ధ ప్రారంభ కాలం నుండి నాలుగు రెట్లు పెరుగుదల సాధించింది.

ii) ప్రపంచ బ్యాంకు గణాంకాలు చూపినట్లుగా 2014లో భారతదేశ తలసరి ఆదాయం $1.610కు (సుమారు 1 లక్ష) పెరిగింది. భారతదేశం తన కింది మధ్యమ ఆదాయం స్థాయికి పెరగడానికి ఒక దశాబ్ధం కంటే ఎక్కువ కాలం తీసుకుంది.

iii) 2014లో అభివృద్ధి రేటు 7.4 శాతం ఉన్న భారతదేశం చైనా అంతే వేగంగా అభివృద్ధిచెందుతున్న ప్రముఖ ఆర్థిక వ్యవస్థ అవుతుంది.

## భారతదేశంలో రంగాల వారిగా ఆదాయాభివృద్ధి మరియు వాటి పాలు (భాగం)

ఏదైనా ఆర్థిక వ్యవస్థలో వినియోగం కొరకు ప్రజలకు వివిధ సరుకులు మరియు సేవల అవసరం ఉన్నందున, అది చాలా కార్యాచరణాలను కల్గియుంటుంది. ఈ కార్యాచరణాలను ఉపయోగించు ముడి పదార్థాలు, ఉత్పాదనా ఉద్దేశ్యాల ఆధారంగా విభజించవచ్చు. ఆహార పదార్థాలు, ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాలు, చేపలు మొదలగునవి ప్రముఖంగా సహజ వనరులను ఉపయోగించి, ఉత్పత్తిచేయబడుతుంది. వాటిని నేరుగా ఉపయోగించబడుతుంది. ఆ సరుకులు పరిమాణంలో పెద్దవిగావుండి, వాటిని సులభంగా సేకరించి ఉంచడానికి కాదు.

ఇతర చాలా సరుకులను ఉత్పాదించబడుతుంది, అయితే, ముడి పదార్థాలు ఎక్కువ ఉపయోగపడు మరియు సేకరించదగు రీతిలో మార్చబడుతుంది. అనగా, ప్రత్తిని బట్టలుగా, ఇనుప ఖనిజాన్ని ఉక్కుగా, కట్టెలను (కొయ్యలు) పీఠోపకరణాలుగా, సున్నాన్ని సిమెంటుగా మొదలగునవి. ఇలాంటి ఉత్పాదించిన వస్తువులను ధీర్ఘకాలం వరకు సేకరించి ఉంచడంతోపాటు సులభంగా సాగించవచ్చు.

అదేవిధంగా, వివిధ రకాల ప్రజలు చేయు సేవలు కూడా మనకు అవసరం. సేవలను సేకరించడానికి అవకాశం లేనందున, వాటిని ఒదిగిస్తున్న సందర్భంలోనే వాటి వినియోగం చేయాల్సివుంటుంది. ఆ కారణంగా అవి ఎక్కువ విలువైనవయ్యాయి. ఉపాధ్యాయులనుండి తర్ఫీదు, వైద్యులనుండి ఉపచారం, చోదకునినుండి రవాణా, బ్యాంకర్ల నుండి డబ్బు, మొబైల్ సేవ చేయడం మన సంపర్కం మొదలగునవి. అవి సృష్టి అయ్యే సమయంలోనే వినియోగించబడుతాయి. సేవల నాణ్యత వ్యవసాయం మరియు ఉత్పాదనా కార్యాచరణాలలో ఉన్నట్లు ముడి పదార్థాల మీద ఆధారపడినచో ఒదిగించువారి సామర్థ్యాన్ని ఆధారపడివుంటుంది.

©KTBS Not to be republished

పైన తెలిపిన వివిధ కార్యాచరణాలను మూడు రంగాలలో అనగా, ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలలో విభజించడం రూఢీ అయింది. వాటిని సంక్షిప్తంగా కింది విధంగా చర్చిద్దాం.

**ప్రాథమిక రంగం :** ప్రాథమిక రంగం ప్రకృతి ఆధారిత కార్యచారణాలు అనగా వ్యవసాయం, మల్బరీ వ్యవసాయం, తోటల పెంపకం, పాడిపరిశ్రమ, కోళ్ళ పెంపకం, మత్స్య పరిశ్రమ, పూలు పండించడం మొదలగు వ్యవసాయానికి పూరకంగా గల కార్యాచరణాలతో కూడియుంది.

**మహత్వం :** ప్రాథమిక రంగంలో వ్యవసాయం ప్రధాన కార్యచరణయైవుండి జాతీయాదాయంలో ఎక్కువ భాగం(పాలు) పొందింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం పాత్ర మరియు మహత్వం గురించి దృష్టి సారిద్దాం. ఇప్పటికీ కూడా వ్యవసాయం మన దేశ వెన్నెముకగా పరిగణించబడింది. అది అత్యధిక ప్రజలకు ఉద్యోగాలు కల్పించడమేగాక, నిరంతరం పెరుగుతున్న జనాభాకు ఆహారం ఒదిగించింది. చాలా పరిశ్రమలకు ముడి పదార్థాలు సమకూర్చుతుంది. సేవల అభివృద్ధికి చాలా ముఖ్యమైన సేవచేసింది.

**ద్వితీయ రంగం :** పారిశ్రామిక రంగ మహత్వం స్వాతంత్ర్యానంతర కాలంలో అధికమైంది. అది జాతీయాదాయానికి మూడింట ఒక భాగం సేవ చేస్తుంది. ప్రాథమిక సౌకర్యాలయిన రవాణా ఇంధనం మరియు సంపర్కాలను బలంచేసింది. మనం నిత్యం వినియోగించు చాలా సరుకులను తగినంత ప్రమాణంలో పరిశ్రమలు ఉత్పత్తిచేస్తాయి.

**తృతీయ రంగం :** తృతీయ రంగాన్ని సేవారంగం అనికూడా పిలుస్తారు. ఈ రంగం భారతదేశంతో కలిపి, ప్రపంచమంతటా తీవ్రంగా అభివృద్ధి చెందుతోంది. మీ చుట్టుప్రక్కల గల వివిధ అంగళ్ళు, దూరవాణి సేవలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, హోటళ్ళు, రెస్టారెంట్‌లు, ఆర్థిక మరియు బ్యాంక్ సంస్థలు, తర్ఫీదు మరియు సలహా కార్యాచరణాలు అలాగే సామాజిక సేవా సంస్థలను చూసి, మీకు ఆశ్చర్యం కలుగవచ్చు. ఈ సేవలన్నింటిని మీ జీవనాన్ని ఎక్కువ విశ్రాంతదాయక మరియు విలువయుతంగా ఉంచడానికి ప్రయత్నిస్తాయి.

భారతదేశ జాతీయాదాయానికి అత్యధిక సేవలను సేవారంగం (59%) చేయడమేగాక, 28% ఉద్యోగాలిస్తుంది. ఈ రంగం విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో మరియు ఎగుమతులు పొందడంలో ముందంజలో ఉంది. భారతదేశం సుమారు 5 లక్షల కోట్ల రూపాయలంత ఎగుమతి ఆదాయం పొందింది.

## జాతీయాదాయంలో వివిధ రంగాల భాగం (పాలు) మరియు అభివృద్ధి రేట్లు

కాలాంతరంలో వివిధ ఆర్థిక రంగాల భాగంలో గమనించదగిన మార్పులు చెందింది. 1951 నుండి 2013లో మన జాతీయాదాయంలో వివిధ రంగాల సేవలను కింది చిత్రం చూపుతోంది.

©KTBS Not to be republished

**భారతదేశ సమగ్ర ఆంతరిక ఉత్పత్తులలో రంగాల వారిగా భాగాల మార్పులు, 1951 నుండి 2013 (%)**




చిత్రంలో ప్రాథమిక రంగ మహత్వం తగ్గి తృతీయ రంగ మహత్వం పెరిగియుండుట స్పష్టంగా చూపుతోంది. పారిశ్రామిక కార్యాచరణ కూడా విస్తరించబడింది. రంగాల ఆదాయాభివృద్ధి రేట్లను కింది పట్టికలో ఇవ్వబడింది.

**పట్టిక** : రంగాలవారిగా జాతీయాదాయ సరాసరి అభివృద్ధి రేటు (%)

| కాలం /అవధి | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు | జాతీయ ఆదాయం |
|---|---|---|---|---|
| 1951-1965 | 3.13 | 6.61 | 4.58 | 4.09 |
| 1966-1980 | 2.15 | 3.90 | 4.33 | 3.41 |
| 1981-1995 | 4.21 | 5.44 | 6.37 | 5.26 |
| 1996-2013 | 3.23 | 7.10 | 8.61 | 7.01 |
| 1951-2013 | 3.00 | 5.14 | 6.13 | 4.97 |

* **మూలం** : ప్రణాళికా సంఘం గణాంకాలనుండి లెక్కించబడింది.

సేవా రంగం అభివృద్ధి గరిష్ఠంగా ఉండగా, వ్యవసాయాభివృద్ధి రేటు చాలా తక్కువవుంది విశేషంగా 1990 తరువాత సేవారంగ అభివృద్ధి వేగవంతమై ఆర్థికాభివృద్ధి ముఖ్య కారణమై బయటికి విడుదలైంది. పారిశ్రామికాభివృద్ధి చాలా కారణాలవలన హెచ్చుతగ్గులు ఏర్పడింది. వ్యవసాయ భాగం తగ్గుముఖం పట్టి దాని అభివృద్ధి రేటు తక్కువైనందు మన భారతదేశంలో గ్రామీణ పేదరిక సమస్య ఎక్కువైంది.

©KTBS Not to be republished

## చిన్న తరహా పరిశ్రమలు - మహత్వం మరియు సమస్యలు

పారిశ్రామికాభివృద్ధి ఆర్థికాభివృద్ధిలో త్వరితగతిలో అభివృద్ధికి చాలా అవసరం. ఏ స్థళంలోనైనా సులభ సాంకేతికతతోపాటు తక్కువగా ప్రజలను ఉద్యోగాలకు తీసుకుని స్థానిక మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని ఉత్పాదనలో నిమగ్నమగు చిన్న తరహా పరిశ్రమలు మొత్తానికి పారిశ్రామికాభివృద్ధిలో చాలా ప్రముఖమైనవయ్యాయి. చిన్న మరియు మధ్యమ పరిశ్రమలను అవి యంత్రోపకరణంలో పెట్టిన పెట్టుబడుల ప్రమాణాన్ని వ్యాఖ్యానించబడింది. 2006లో చాలా చిన్న, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి (MS MED) చట్టం ఇచ్చిన వ్యాఖ్యానం కింది విధంగా ఉంది.

| పరిశ్రమ | ఉత్పాదనా రంగం | సేవా రంగం |
|---|---|---|
| | యంత్రోపకరణాలలో పెట్టుబడి | ఉపకరణాలలో పెట్టుబడి |
| చాలా చిన్న పరిశ్రమ | రూ.25 లక్షల వరకు | రూ. 10 లక్షలవరకు |
| చిన్నతరహా పరిశ్రమ | రూ.25 లక్షల నుండి రూ. 5 కోట్లు | రూ. 10 లక్షల నుండి రూ.2 కోట్లు |
| మధ్యమతరహా పరిశ్రమ | రూ.5 కోట్ల నుండి రూ. 10 కోట్లు | రూ. 2 కోట్ల నుండి రూ. 5 కోట్లు |

### చిన్న తరహా పరిశ్రమల మహత్వం:

చిన్న తరహా పరిశ్రమల కార్యాచరణాలను పెంచడం ఆర్థిక ప్రగతికి మరియు దేశాభివృద్ధికి అవసరమని కింది అంశాల ద్వారా తెలుసుకోవచ్చు.

i. **ఉద్యోగ సృష్టి :** చిన్న తరహా పరిశ్రమలు స్వరూపంలో శ్రమ ఆధారితమై యుండి, పెద్దమొత్తంలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.

ii. **వనరులు మరియు పరిశ్రమల నైపుణ్యాల క్రోఢీకరణం:** చిన్న తరహా పరిశ్రమలు గ్రామీణ మరియు చిన్న నగర ప్రదేశాలనుండి పెద్ద మొత్తంలో పొదుపులు మరియు పరిశ్రమశీల నైపుణ్యాలను వినియోగించడంలో విజయవంతమయ్యాయి చిన్న పారిశ్రామిక వేత్తలు సుప్త మరియు విశేష ప్రతిభకు చోదన నిచ్చేవారు.

iii. **ఆదాయం సమాన పంపకం :** చిన్న తరహా పరిశ్రమలు సంపద, ఆదాయం మరియు రాజకీయ శక్తికి ఎక్కువ సమాన పునర్ పంపకాలకు కారణమవుతాయి.

iv. **పరిశ్రమల ప్రాదేశిక విస్తరణ :** కొన్ని నగరాలలో మాత్రమే పరిశ్రమల కేంద్రీకరణం వలన అతిగా ప్రజల రద్దీ, కాలుష్యం, మురికివాడల పుట్టుక, మొదలగువాటికి కారణమవుతుంది. దేశంలోని అన్ని ప్రదేశాలలో ప్రబల సామర్థ్యంగల చిన్న తరహా పరిశ్రమలు ఈ సమస్యలను కొద్దిస్థాయిలో సరిచేసి ప్రాదేశిక (ప్రాంతీయ) అభివృద్ధికి ఉత్తేజనమిస్తాయి.

v. **సాంకేతిక జ్ఞాన అభివృద్ధి :** చిన్న పరిశ్రమలు ఆవిష్కరణలను సృష్టించి, వాటిని అలవరచుకొను ఎక్కువ సామర్థ్యం కల్గియున్నాయి. చిన్న తరహా పారిశ్రామిక వేత్తలు క్రొత్త ఆవిష్కారాలు మరియు వస్తువులను వాణిజ్యకరణం చేయడంలో ప్రముఖ పాత్ర పొందియుంటారు. సాంకేతిక జ్ఞాన మార్పిడికి కూడా అవి చాలా సరైనవి.

Not to be republished ©KTBS

vi. **ఎగుమతుల ఉత్తేజనం** : ఎగుమతుల పెరుగుదలకు మరియు అధిక విదేశీ వినిమయం పొందడానికి చిన్న తరహా పరిశ్రమలు గణనీయమైన సేవలు చేస్తున్నాయి. భారతదేశ ఎగుమతులలో వాటి భాగం 40 శాతం ఉంది.

## భారతదేశంలో చిన్న తరహా పరిశ్రమలు

చాలా చిన్న చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (MSME) విభాగపు వార్షిక నివేదిక ప్రకారం, 2013-14లో భారతదేశంలో 488.46 లక్షల పరిశ్రమలు పనిచేస్తున్నాయి. అవి 13,63,700 కోట్ల రూపాయల మొత్తం పెట్టుబడులతో 11.14 కోట్లమందికి ఉద్యోగాలు ఒదిగించాయి. అదే సంవత్సరంలో జాతీయాదాయంలో 7.8 శాతం భాగం కల్గియుడేవి. అవి పారిశ్రామిక రంగంలోని మొత్తం ఉత్పత్తుల విలువ 35% మొత్తం పారిశ్రామిక ఉద్యోగాలలో 80% మరియు దేశ మొత్తం ఎగుమతులలో 40% కల్గియున్నాయి.

## చిన్న తరహా పరిశ్రమల సమస్యలు :

దేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా పరిశ్రమల ప్రాముఖ్యత గణనీయమైనప్పటికీ, అవి చాలా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వాటిలో కొన్ని కింది విధంగా ఉన్నాయి.

1. **ముడి పదార్థాల కొరత** : భారతదేశంలో చిన్న చిన్న పరిశ్రమలు ముడి పదార్థాల అవసరం, విడి-భాగాలు మరియు ఉపకరణాల కొరత వలన నలుగుతున్నాయి.
2. **ఆర్థిక సమస్య** : చిన్న పరిశ్రమలు సమర్థవంతమైన ప్రమాణంలో స్వంత పెట్టుబడులు కల్గియుండవు. అవి ఋణాలు పొందు సామర్థ్యం కూడా తక్కువ.
3. **సాంకేతిక నైపుణ్యం తక్కువ** : ఈ పరిశ్రమల సాంకేతికనైపుణ్యం మరియు నిర్వహణాత్మక సామర్థ్యం అసమర్థవంతంగా ఉంది. సంస్కరించిన సాంకేతిక జ్ఞానాన్ని కొనెడి మరియు అలవరచుకొను వారి సామర్థ్యం చాలా తక్కువ.
4. **మార్కెట్ సమస్యలు:** చిరు ఉత్పాదకులకు పెద్ద ఉత్పాదకులలాగా నిర్వహణా అమ్మకాలు మరియు ఆక్రమణకార ప్రకటనలలో పొందుకోవడానికి కాదు. వారు తమ అమ్మకాలను ఉత్తేజపరచడానికి మార్కెట్ పరిశోధనను చేపట్టు స్థితిలో కూడా ఉండదు. దానివలన అవి అమ్మకాల సమస్య ఎదుర్కొంటున్నాయి.
5. **భారీ పరిశ్రమలనుండి పైపోటి** : చాలా సన్నివేశాలలో భారీ పరిశ్రమలు చిన్న పరిశ్రమలకు హాని కల్గించు విధానంలో ఆక్రమణకారి అమ్మకం మరియు ముడిపదార్థాల ఖరీదులో చిన్న పరిశ్రమలను నిస్సహాయకం చేస్తున్నాయి.

అదేవిధంగా, భారత ప్రభుత్వం చాలా రకాల చర్యలైన స్టార్ట్ అప్ ఇండియా, స్ట్యాండప్ ఇండియా, ముద్రాబ్యాంక్ మొదలగు వాటినుండి చిన్న పరిశ్రమలకు సహాయపడుతున్నాయి

## వ్యవసాయ సంక్షోభం : కారణాలు మరియు పరిహార విధానాలు

మనం ఇదివరకే భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ మహత్వాన్ని గమనించాం. జీవనోపాధికొరకు పెద్దమొత్తంలో ప్రజలు దానిని ఆధారపడటం ఈ రంగంలోని ఉత్తమ సాధన అవసరాన్ని ప్రతిబింబిస్తున్నది. అయితే, వ్యవసాయం తీవ్రసంక్షోభం ఎదుర్కొంటోంది. గ్రామీణ ప్రజల వలసలు మరియు పెరుగుతున్న ఆత్మహత్యలు ఈ సమస్యకు భయంకర ముఖాలయ్యాయి. వ్యవసాయంలోని ఈ సంక్షోభానికి కారణాలు మరియు పరిహారాలను ఇప్పుడు సంక్షిప్తంగా అధ్యయనం చేద్దాం.

©KTBS Not to be republished

**వ్యవసాయ సంక్షోభానికి కారణాలు :** చాలా అంశాలు ఈ వ్యవసాయ సమస్యలను తీవ్రం చేశాయి. వాటిలో ముఖ్యమైనవి కింది విధంగా ఉన్నాయి.

1. **చిన్న పరిమాణంలో సాగుబడులు :** సాగుబడి అనగా ఒక కుటుంబం సాగు చేస్తున్న భూ పరిమాణం. వ్యవసాయం మీద ఆధారపడిన జనాభా పెరిగినందున, దిగుబడులు చిన్న చిన్న ముక్కలుగా విభజించబడ్డాయి. 2011-12 వ్యవసాయ గణన ప్రకారం చిన్న (1 నుండి 2 హెక్టార్లు) మరియు అంచు (1 హెక్టార్ కంటే తక్కువ) సాగుబడులు మొత్తం సాగుబడుల 85 శాతం. ఆ విధంగా 2011-12లో సాగుబడుల సరాసరి ప్రమాణం కేవలం 1.16 హెక్టార్లు ఉండేది. అంత చిన్న పరిమాణంలోని భూమిలో ఏదైనా అభివృద్ధి కార్యాలు చేపట్టడానికి కాదు. ఆధునిక ఉత్పాదనా పద్ధతులను అలవరచుకోవడానికి సాధ్యం దాదు. తత్పరిణామంగా ఉత్పాదకత తక్కువగావుండి రైతులు పేదలవుతున్నారు.

2. **అధిక జనాభా ఒత్తిడి :** చాలా ఎక్కువ శ్రామికులు చిన్న భూమిలో పని చేస్తున్నందున ప్రతి వ్యక్తియొక్క ఉత్పాదన మరియు ఆదాయం చాలా తక్కువ చాలా చిన్న మరియు సన్న కారు రైతులు వ్యవసాయ కార్మికులుగా చాలా తక్కువ కూలికి శ్రమిస్తున్నారు.

3. **వర్షాధారిత వ్యవసాయం మరియు వరుసగా వస్తున్న కరువు :** భారతదేశ వ్యవసాయం వర్షం మీద ఆధారపడియుంది అది అనిశ్చిత, అనియమిత మరియు అసమర్థకంగా ఉండి వ్యవసాయ భూమి 30 శాతం (143 దశలక్షల హెక్టార్లు సాగుబడి భూమిలో 43 దశలక్షల హెక్టార్లు) మాత్రమే నీటి పారుదల సౌకర్యం కలిగియుంది. మిగిలిన భూమి వర్షం మీద ఆధారపడింది. భారతదేశ వ్యవసాయం మాన్సూన్‌లతో పాటు దాగుడు మూతలాట ఆడుతుంది అని చెప్పబడింది. నీటి పారుదల కొరత మరియు అప్పుడప్పుడే ఏర్పడుతున్న కరువువలన కర్షకుల జీవనం నికృష్టమైనది.

4. **హరిత విప్లవం భాగశః ప్రభావం:** హరిత విప్లవ నీటిపారుదల సౌకర్యం కల్గియున్న ప్రదేశాలలో మరి మరియు గోధుమ పండించేవారికి మాత్రమే ప్రయోజనం కల్గించి, శుష్క (మెట్ట) ప్రదేశాల వ్యవసాయానికి అది అంతగా ప్రయోజనం కల్గలేదు. హరిత విప్లవం సాంకేతిక జ్ఞానం ఖర్చుతో కూడుకున్నందున సన్నకారు మరియు చాలా సన్నకారు రైతులకు దానిని అలవరచడానికి సాధ్యం కాలేదు. ఆవిధంగా చాలా మంది రైతులు పేదలుగా మరియు వెనుకబడినవారుగానున్నారు.

5. **నీటి పారుదల మరియు ఇతర ప్రాథమిక సౌకర్యాలలో సర్వజన పెట్టుబడులు తగ్గుదల:** వ్యవసాయంలో సర్వజన (ప్రభుత్వ) పెట్టు బడులు తగ్గుముఖం పట్టినందున వ్యవసాయాభివృద్ధి క్రమేణా తగ్గింది ప్రత్యేకంగా నీటి పారుదలలో తగ్గుతున్న పెట్టుబడి వ్యవసాయాభివృద్ధిని బలహీన పరచింది.

6. **సంస్థాగత మూలాలనుండి అసమర్థక ఋణాలు :** బ్యాంకులు మరియు సహకార సంఘాలులాంటి ఔపచారిక మూలాల నుండి వ్యవసాయ రంగానికి ఋణాలు ఒదిగించడం అసమర్థవంతంగా ఉండటం వలన రైతులు అనౌపచారిక మూలాలనుండి ఋణాల కొరకు మొరపెట్టుకుని అక్కడ అధిక వడ్డి దర ఇస్తున్నారు దానివలన వ్యవసాయ లాబాలు మరింత తగ్గాయి.

© KTBS Not to be republished

7. **లాభదాయక దరలు పొందడానికి అసమర్థత** : వ్యవసాయ సరుకుల అమ్మకం చాలా సమస్యలతో బాధించబడింది. వ్యవసాయ సరుకులకు ఉత్తమ దరలు లభించడం లేదు. దరల చెల్లింపులు సరైన సమయంలో కావడం లేదు. నిర్దష్ట (స్థిర) దరల చెల్లిపులలో చాలా కోతలు ఉన్నందున కర్షకులకు లభించు ప్రతిఫలం చాలా తక్కువ ఉంది. ప్రభుత్వమద్ధతు ధరల పద్ధతి (నీతి) సరిగ్గా పనిచేయడం లేదు.

ఈ విధంగా వ్యవసాయంలో ఆదాయం, దిగుబడి, దరలు, సాంకేతిక జ్ఞానం మరియు ఋణాలకు సంబంధించిన చాలా రకాల సమస్యలు ఉండటం వలన వ్యవసాయ ఆకర్షణ తక్కువై దానిని అందరూ వదులుకుంటున్నారు.

**వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారాలు :**

వ్యవసాయ సంక్షోభానికి కారణాలే పరిష్కారాలు సూచిస్తాయి. వాటిలో ముఖ్యమైనవి.

1. **ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం** : కరువును అరికట్టడానికి నీటిపారుదల, సంకరజాతి విత్తనాల పరిశోధన, తక్కువ నీటిని ఉపయోగించు సాగుబడి పద్ధతులు మరియు భూసార సంరక్షణ, సమర్థవంతమైన పంటల ఉత్పాదనా పద్ధతుల గురించి కర్షకులకు తర్ఫీదు, విస్తరణా కార్యాలలో ప్రభుత్వం అధిక పెట్టుబడులు చాలా అవసరం.

2. **ఋణ సౌకర్యాల విస్తరణ** : సన్నకారు మరియు చాలా సన్నకారు రైతులు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలనుండి సమర్థవంతంగా ఋణాలిచ్చు వ్యవస్థ కావాలి, ఋణాలిచ్చు విధానాలు సులభ మరియు రైతు మిత్రులు అయివుండాలి.

3. **మార్కెట్ సంస్కరణలు (ఆధునీకరణ)** : రైతుల ఉత్పత్తులకు లాభదాయక దరల భరోసా ఉండాలి. ఆ ఉద్దేశ్యం కొరకు మార్కెట్‌లు మరియు అమ్మక సౌకర్యాలను మెరుగుపరచవలసిన అవసరం ఉంది.

4. **పంటల భీమా** : అన్ని రకాల గండాంతరాల నుండి రైతులకు ఏర్పడు నష్టాన్ని భరించు మరియు సరితూగించు భీమా పద్ధతి అవసరం ఉంది. అదేవిధంగా భీమా ఖర్చుతోపాటు అనుసరించు కార్య విధానాలు మరియు విధివిధానాలు కనీసం ఉండవలసిన అవసరం ఉంది.

5. **సలహాలు మరియు నైతిక మద్ధతు** : నష్టపోయిన రైతులకు నైతిక మద్దతు నివ్వడానికి గ్రామీణ ప్రదేశాలలో సలహా కేంద్రాలు స్థాపించవలసిన అవసరం ఉంది. వాటి ద్వారా రైతుల ఆత్మహత్యలను అరికట్టవచ్చు.

6. **ప్రైవేట్ వ్యవహారస్థుల నియంత్రణ** : పైవి అన్నీగాక, ఋణాలు పొందిన పేద రైతులను పీడించకుండా వ్యవహారస్తుల కార్యాచరణాలను నియంత్రించవలసిన అవసరం ఉంది.

©KTBS Not to be republished

# అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1. తలసరి ఆదాయం = జాతీయాదాయాన్ని ____________ నుండి భాగించాలి.
2. భారత దేశంలో జాతీయాదాయ అందాజు వేయు బాధ్యత కల్గిన సంస్థ ____________
3. ప్రస్తుతం భారతదేశ జాతీయాదాయంలో చాలా ఎక్కువ భాగం__________ రంగం కల్గియుంది.
4. చిన్న తరహా పరిశ్రమలు ____________ లలో వ్యాఖ్యానించ బడుతుంది.
5. భారతదేశ వ్యవసాయాన్ని ____________ తో దాగుడు మూతలాడుతోందని.
6. భారతదేశంలో నీటి పారుదల వ్యవసాయ భూప్రమాణం సాగుబడి క్షేత్రంలో __________ శాతం ఉంది.

**II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

1. జాతీయాదాయాన్ని వ్యాఖ్యానించండి?
2. 2015లో 5 మంది సభ్యులుగల కుటుంబ ఆదాయం రూ. 567890 ఉన్నచో, కుటుంబ సభ్యుల తలసరి ఆదాయాన్ని లెక్కించండి.
3. భారతదేశంలాంటి దేశంలో చిన్న తరహా పరిశ్రమలు ఎలా సహాయపడ్డాయో తెల్పండి.
4. భారతదేశంలో వ్యవసాయ సాగుబడుల పరమాణం తగ్గడానికి గల కారణాలేవి?
5. భారతదేశంలో వ్యవసాయ సంక్షోభానికి కారణాలు పరిశీలించండి.
6. భారతదేశంలో వ్యవసాయ సంక్షోభానికి పరిహారాలను చర్చించండి

**III కార్య యోజనం**

మీకు సమీపంలోని చిన్న తరహా పరిశ్రమను సందర్శించి, దాని యజమాని / నిర్వాహకునితో సమస్యలను చర్చించండి

**IV కార్యాచరణం**

పాఠశాలలో యువ పార్లమెంటు జరిపి, అక్కడ వ్యవసాయ క్షేత్ర సమస్యలు మరియు వాటి పరిష్కారానికి సంబంధించి సమగ్ర చర్చ జరపండి.

©KTBS
Not to be republished

# అధ్యాయం-4
# ప్రభుత్వం మరియు ఆర్థిక వ్యవస్థ

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *అభివృద్ధిని సాధించడంలో ప్రణాళిక అర్థం.*
- *భారతదేశంలో ప్రణాళికల సాధనలు.*
- *ఉదారీకరణం, ప్రైవేటీకరణం మరియు ప్రపంచీకరణ పరికల్పనలు.*
- *భారతదేశంలో ప్రముఖ అభివృద్ధి కార్యక్రమాలు.*

దేశ ఆర్థికాభివృద్ధి మరియు ప్రజల యోగక్షేమాలు పెంచడంలో ప్రభుత్వం చాలా మహత్తర పాత్ర వహించింది. ఆర్థికాభివృద్ధి, స్థిరత్వం, సమానత్వం మరియు చట్ట సువ్యవస్తలను కాపాడు చాలా విధానాలు ప్రభుత్వం చేపడుతుంది. అంతేగాక ఆర్థిక అంటువ్యాధులైన పేదరికం, నిరుద్యోగం, డబ్బువృధా వ్యయం, ప్రాథమిక సౌకర్యాల కొరత మరియు అసమానతలను నిర్మూలించడానికి ప్రణాళికలు తయారు చేస్తుంది.

1947లో దేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు ఆర్థిక పరిస్థితి చాలా గంభీరంగా ఉండేది. ఆహారోత్పాదన అవసరానికంటే తక్కువగా ఉండేది. తలసరి ఆదాయం అల్పంగా ఉండేది. ఆహారోత్పాదన అవసరానికంటే తక్కువగా ఉండేది. పరిశ్రమలు చాలా తక్కువ మొత్తంలో ఉండేవి యంత్రోపకరణాలను మనం వేరే దేశాలనుండి దిగుమతి చేసుకునేవి రవాణా, శక్తి, సంపర్కసాధనాలు అసమర్థవంతంగా ఉండేవి విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలు కొద్దిమందికి మాత్రమే దక్కేవి. అన్నిచోట వెనుకబడిన వాతావరణమే ఉండేది. అందువలన అభివృద్ధికి గల అడ్డంకులను నివారించి వెనుకబాటు తనాన్ని నివారించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వవలసివచ్చింది. ఈ పరిస్థితిలో అప్పటి ప్రముఖులు సకారాత్మకంగా స్పందించి, మొత్తానికి దేశంలోని సామాజిక-ఆర్థికాభివృద్ధి కొరకు చాలా విధానాలు (చర్యలు) ప్రారంభించింది. ఈ దిశలో ప్రణాళికా విధానం ముఖ్యమైనది.

**భారతదేశంలో ప్రణాళిక**

ప్రభుత్వ హితాసక్తి వృద్ధికొరకు అందుబాటులోగల వనరుల పద్ధతి ప్రకారం వినియోగం మరియు ఇతర ఉద్దేశ పూర్వక విధానాలు అలవరచుకుని పూర్వ నిర్ధిష్ట లక్ష్యాల సాధనవైపుకు సాగడమే ప్రణాళిక అవసరాలను గుర్తించడం, లక్ష్యాలు నిర్ణయించడం, వనరులను సేకరించడం, వనరుల వినియోగానికి క్రియాయోజనలను తయారుచేసి పర్యవేక్షించడం, ఉద్దేశ్యాల నెరవేర్పుకు మూల్యాంకం చేయు కార్యాలతో కూడిన ప్రక్రియను ప్రణాళికా విధానం అని పిలుస్తారు.

ఈ కార్యాచరణాలను కార్యరూపం చేయడానికి భారత దేశంలో 1950లో ప్రణాళికా సంఘాన్ని నిర్మాణం చేయబడింది. 2015లో ప్రణాళిక సంఘం స్థానంలో నీతి ఆయోగ్ (National Institute for Transforming India (NITI) Ayod) స్థాపించబడింది. నీతి ఆయోగ్ మరియు ఆర్థిక వ్యవస్థ పరిధిలో

©KTBS Not to be republished

దేశాభివృద్ధికి నిర్దిష్ట దిశ నివ్వడానికి పంచవార్షిక ప్రణాళికలను తయారుచేసి అమలు చేయగా, నీతి ఆయోగ్ ఆర్థిక వ్యవస్థను అపేక్షించిన లక్ష్యాలు సాధించడానికి దీర్ఘకాల ముందుచూపు తంత్రాలను తయారు చేయడంలో ప్రాధాన్యతనిచ్చింది.

**భారతదేశంలో ప్రణాళికల ఉద్దేశ్యాలు :**

1. **ఆర్థికాభివృద్ధిని వృద్ధిచేయడం:** పేదరికాన్ని తక్కువ చేయడానికి జాతీయాదాయం పెరుగుదలను అత్యవసర లక్ష్యంగా పాటించడమైనది.

2. **ఆర్థిక వ్యవస్థ ఆధునీకరించడం :** పెద్ద మొత్తంలో సరుకులు మరియు సేవలను ఉత్పత్తి చేయు సామర్థ్యం పెంచడానికి ఆధునిక సాంకేతిక జ్ఞాన వినియోగం విస్తరించడం ప్రణాళికల మరొక ఉద్దేశ్యం.

3. **స్వావలంబన (స్వ ఆధీనం) సాధించడం :** మన చాలా అవసరాలను ముఖ్యంగా సాంకేతిక జ్ఞానం, ఆహారం మరియు ఇంధనాలను మనం ఇతర దేశాలనుండి దిగుమతుల ద్వారా సమకూర్చువాళ్ళం. మన ఆంతరిక విషయాలలో విదేశీ హస్తక్షేపాలను తక్కువ చేయడానికి ప్రణాళికా నిరూపకులు దిగుమతులు చేయునటువంటి దేశీయ ఉత్పాదనా సామర్థ్యం పెంచు చర్యలు చేపట్టారు.

4. **ఆదాయం మరియు సంపదల అసమానతలు తగ్గించడం :** దేశంలోని సంపద పునర్ పంపకాలకు కూడా ప్రణాళికా నిరూపకులు ప్రాధాన్యతనిచ్చారు, ఆర్థికాభివృద్ధి ఫలాలు పేదలకు చేరి అందరికీ ప్రాథమిక అవసరాలైన ఆహారం, వసతి, విద్య మరియు ఆరోగ్యం లభింపచేయు విధానాలకు ఎక్కువ మహత్వం ఇవ్వబడింది.

5. **ప్రాథమిక సౌకర్యాల వృద్ధి :** రవాణా, సంపర్కం, శక్తి నీటి పారుదల, పాఠశాలలు, ఆసుపత్రులు, పరిశోధన మరియు విస్తరణలులాంటి ప్రాథమిక సౌకర్యాలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి దేశం త్వరితగతిలో అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పించబడింది.

6. **ఆర్థిక సంస్థల అభివృద్ధి :** విశాల స్థాపనలో ఆర్థిక ప్రాథమిక సౌకర్యాలను అభివృద్ధి చేసి, వనరుల సేకరణ మరియు ఆ వనరులను ప్రాధాన్యతా రంగాలకు ఒదిగించు ఆర్థిక సంస్థలను స్థాపించి, తద్వారా ఆర్థికాభివృద్ధి పూరక వాతావరణం కల్పించబడింది.

7. **సమతోలన ప్రాదేశిక అభివృద్ధి :** చాలా కారణాల వలన కొన్ని ప్రదేశాలు అభివృద్ధి ప్రక్రియలో వెనుకబడియుంటాయి లేదా నిధానగతిలో అభివృద్ధి చెందుతుంటాయి. అలాంటి ప్రదేశాల అభివృద్ధిని వృద్ధిచేసి అభివృద్ధి చెందిన ప్రదేశాలతోపాటు సాగెడి దిశలో సమతోలన ప్రాంతీయ అభివృద్ధి ఉద్దేశాలను పొందడమైనది.

8. **ప్రైవేట్ రంగంలో ఉత్తేజనం :** భారతదేశ మిశ్రమ ఆర్థిక పరిధిలో ప్రణాళికా విధానంలో ప్రైవేట్ రంగాలకు కూడా సమర్థవంత అవకాశాలు కల్పించి, వాటి అభివృద్ధికి కూడా ఉత్తేజనం ఇవ్వబడింది.

©KTBS Not to be republished

ఇప్పటి వరకు భారతదేశంలో పదకొండు పంచవార్షిక ప్రణాళికలు అమలుచేశారు ప్రస్తుతం పన్నెండవ పంచ వార్షిక ప్రణాళిక ముగింపుదశలో ఉన్నాం. పూర్వ నిర్ధారిత ఉద్దేశ్యాల పరిధిలో ఈ ప్రణాళికలు కార్యానుగతం చెందినప్పటికీ, ప్రతి ప్రణాళిక కూడా ఒక మహత్తర లక్ష్యం కలిగియుండేది. కింది పట్టికలో భారతదేశ ప్రణాళికల గురించి స్థూల వివరాలు ఉన్నాయి.

**పట్టిక: భారతీయ పంచవార్షిక ప్రణాళికలు**

| పంచవార్షిక ప్రణాళిక | కాలం /అవధి | ప్రముఖ ఉద్దేశ్యం | పెట్టుబడి (కోట్ల రూపాయిలలో |
|---|---|---|---|
| ఒకటి | 1951-1956 | ఆహార ఉత్పాదన | 1960 |
| రెండు | 1956-1961 | పారిశ్రామిక ప్రగతి | 4,672 |
| మూడు | 1961-1966 | స్వావలంబనం | 8,577 |
| వార్షిక | 1966-1968 | ఆహార ఉత్పాదన | 6,251 |
| నాలుగు | 1969-1974 | అభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన | 6,160 |
| ఐదు | 1974-1979 | పేదరిక నిర్మూలన మరియు స్వావలంబనం | 42,300 |
| ఆరు | 1980-1985 | పేదరిక నిర్మూలన మరియు స్వావలంబనం | 1,09,953 |
| ఏడు | 1985-1989 | ఆహార ఉత్పాదన మరియు ఉద్యోగ నిర్మాణం | 2,22,169 |
| వార్షిక | 1990-1991 | --- | లభ్యంకాలేదు |
| ఎనిమిది | 1992-1997 | ఉద్యోగ నిర్మాణం (సృష్టి) | 4,34,100 |
| తొమ్మిది | 1997-2002 | అభివృద్ధి | 9,41,041 |
| పది | 2002-2007 | సమగ్ర మరియు వేగపు అభివృద్ధి | 15,25,639 |
| పదకొండు | 2007-2012 | లోబడు అభివృద్ధి | 36,44,718 |
| పన్నెండు | 2012-2017 | లోబడు అభివృద్ధి | 76,69,807 |

పెట్టుబడిలోని పెద్ద మొత్తంలో పెరుగుదల చూడవచ్చు.

**భారతదేశ ప్రణాళికల సాధనలు మరియు వైఫల్యాలు**

భారతీయ ప్రణాళికలు ఒక గమనించదగిన యశోగాథ ఉన్నప్పటికీ, అత్యంత గంభీర వైఫల్యాల పట్టిక కూడా ఉంది. భారతదేశం ప్రపంచంలోని చాలా పెద్ద ఆర్థికతలపైకి ఒకటిగా నిలిచింది. చాలా త్వరితగతిలో అభివృద్ధి చెందుతోందనే విషయాలు ప్రణాళికల ఫలితాలు సూచిస్తున్నాయి.

©KTBS Not to be republished

**సాధనలు**

1. జాతీయ మరియు తలసరి ఆదాయంలో పెరుగుదల : జాతీయ మరియు తలసరి ఆదాయ ప్రమాణం మరియు అభివృద్ధి రేట్లు రెండు కూడా పెరిగాయి. ప్రణాళికా అవధిలో జాతీయాదాయం చాలారెట్లు పెరుగుదల సాధించింది. 1950-51లో 7513 రూపాయలు ఉన్న తలసరి ఆదాయం 2014-15 నాటికి 74193 రూపాయలకు (స్థిర దరలలో) పెరిగింది.

2. **వ్యవసాయాభివృద్ధి** : 1950-51లో 51 లక్షల టన్నులున్న ఆహార ధాన్యాల ఉత్పాదన 1990-91 నాటికి 176.4 దశలక్షల టన్నులకు మరియు 2015-16 నాటికి 252 దశలక్షల డన్నులకు పెరిగింది. ప్రత్తి, చెరకు, నూనెగింజలు, కూరగాయలు పండ్లు పాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదన చాలా రెట్లు పెరిగింది. చాలా అవసరమైన దేశ ఆహార భద్రత సాకారం చెందింది.

3. **పారిశ్రామికాభివృద్ధి** : చెరకు మరియు ఉక్కు, యంత్రోపకరణాలు, రసాయనికి ఎరువులులతో కలిపి పెట్టుబడి సరుకులు ఉత్పత్తిచేయు పరమశ్రమల అభివృద్ధి గణనీయంగా పెరిగింది.

4. **ఆర్థిక ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి** : రవాణా శక్తి, ఉత్పాదన, సంపర్కం, నీటిపారుదలతో కలిపి అన్ని ఆర్థిక ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి కూడా గణనీయమైన అభివృద్ధి సాధించాయి.

5. **సామాజిక ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి** : విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వసతి, కార్మిక సంక్షేమం, బలహీనుల సంక్షేమం లాంటి సామాజి ప్రాథమిక సౌకర్యాల అభివృధ్ధికి కూడా ప్రణాళికలు కారణ భూతమయ్యాయి.

6. **స్వావలంబనం** : ప్రాథమికి వినియోగ సరుకులు మరియు ఆహార ధాన్యాల ఉత్పాదనలో భారతదేశం స్వావలంబనం సాధించడానికి ప్రణాళికల నుండే సాధ్యమయింది. ఉక్కు శక్తి మరియు రసాయనిక ఎరువులు లాంటి ప్రాథమిక పరిశ్రమలకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చి, దానిని సాకారం చేయడమైంది.

7. **ఉద్యోగ నిర్మాణం (సృష్టి)** : చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమల స్థాపన, సాంకేతిక విద్య విస్తరణ, స్వయం ఉద్యోగాల అధునీకరణ మొదలగు విధానాల ద్వారా తగిన ప్రమాణంలో ఉద్యోగావకాశాలు సృష్టించబడ్డాయి.

8. **పెట్టుబడి సంచయనం (సేకరణ)** : ఆర్థికాభివృద్ధిలో జతజతగా ఆదాయం వృద్ధిచెంది పెట్టుబడుల సేకరణ కూడా పెరిగింది.

9. **విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞానాల అభివృద్ధి** : భారతదేశం విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞాన క్షేత్రంలో గణనీయమైన ప్రగతి సాధించి. ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది.

©KTBS Not to be republished

భారతీయ ఇంజనీయర్లు మరియు విజ్ఞానులు స్వతంత్రంగా ఏదైనా సాంకేతిక కార్యం నిభాయించు సామర్థ్యం కల్గియున్నారు.

10. **సామాజిక న్యాయం :** భారతీయ ప్రణాళికల ప్రాథమిక ఉద్దేశ్యం అభివృద్ధితోపాటు సామాజిక న్యాయాన్ని సాధించింది. భూ సంస్కరణలు, జీతపద్ధతి నిర్మూలన, గ్రామీణ అప్పులు రద్దు, కనీస కూలి నిర్దిష్టపరచడం, కనీస అవసరాలు తీర్చడం, ఆర్థిక శక్తి కేంద్రీకరణ నిలుపుదల మరియు ఆర్థిక అంతరాలను నిర్మూలించు చాలా విధానాల ద్వారా సామాజిక న్యాయం ఒదిగించు కార్యం ప్రణాళికల ద్వారా చేయబడింది.

**వైఫల్యాలు :**

భారతీయ ప్రణాళికలలో కొన్ని వైపల్యం చెందాయి. వాటిలో ముఖ్యమైనవి

1. **ఉత్పాదన మరియు ఆదాయాలు నిదాన గతిలో అభివృద్ధి :** ప్రణాళికలలో ఉత్పాదన మరియు ఆదాయ అభివృద్ధి రేట్లు నిధానమేకాకుండా నిర్ణయించిన లక్ష్యాల కంటే తక్కువగా ఉన్నాయి.

2. **దరల పెరుగుదల :** ఉత్పాదనలో నిదానగతిలో అభివృద్ధి జరిగితే జనాభా తీవ్ర పెరుగుదల దిశవలన ప్రతి ప్రణాళికలో దరలు నిరంతరం పెరుగుతూ వెళ్ళాయి.

3. **నిరుద్యోగాలు పెరుగుదల :** ప్రణాళికా అవధి / కాలంలో నిరుద్యోగ ప్రమాణం అధికమవుతూ వెళ్ళింది. ఉద్యోగావకాశాలు సృష్టి జరిగినప్పటికీ, అవి యువత పెరిగిన ప్రమాణానికనుగుణంగా లేవు. దానివలన నిరుద్యోగం పెరుగుతూ వెళ్ళింది. వాస్తవంగా గత ఇరవై ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి ఉద్యోగ రహిత అభివృద్ధిగా వర్ణించబడింది.

4. **పేదరికం మరియు అసమానతల కొనసాగింపు :** ప్రణాళికలు పేదరికాన్ని తగ్గించడంలో కూడా వైఫల్యం చెందాయి. పేదరిక ప్రమాణ శాతం తగ్గినప్పటికీ, దేశంలోని మొత్తం పేదల సంఖ్య ప్రపంచంలోనే చాలా పెద్దదిగా చెప్పబడింది. అసమానతలు కూడా తక్కువ కాలేదు.

5. **ప్రాథమిక సౌకర్యాల అసమర్థక అభివృద్ధి :** తీవ్ర అభివృద్ధికి అవసరమైన ప్రమాణంలో లేదా వేరే దేశాలలో లభ్యమగు స్థాయిలో రవాణా సంపర్కం శక్తి, నీటి పారుదల, విద్య, ఆరోగ్యం, ఆర్థిక సౌకర్యాలు మొదలగునవి భారతదేశంలో అందుబాటులో లేవు.

6. **దుర్బల పాలన :** భారతీయ ప్రణాళికల ఒక ముఖ్య కొరత అనగా, వాటిని బలహీనంగా అమలు చేయడం, పరిపాలనా ఆధిపత్యం లోగల దుర్బల అవినీతి, పట్టభద్ర హితాసక్తులేగాక, ఎరుపు పట్టిక మనోభావాలు ప్రణాళికల సదుద్దేశ్యాలనే నాశనం చేశాయి.

7. **నిరీక్షించిన ప్రమాణంలో లేని ఎగుమతుల పెరుగుదల :** ఉత్పాదనలో నిదానాభివృద్ధి, పురాతన సాంకేతికత వినియోగం మరియు ఉత్పాదనలోని దుర్బలత వలన మన సరుకులు ఎగుమతి మార్కెట్ లలో పోటీ తత్వంగా లేవు. చాలా సంవత్సరాల మన పద్ధతులు దిగుమతి నియంత్రణ వైపుకు ఉండేది. ఈ కారణాలన్నింటి వలన ఎగుమతి మరియు దిగుమతి పొందడంలో నిరీక్షించిన ప్రమాణంలో కాలేదు.

©KTBS Not to be republished

ఆవిధంగా భారతీయ ప్రణాళికలకు సంబంధించి, చాలా రకాల కొరతలు మరియు అసమర్థతలు కనబడుతున్నాయి. ప్రణాళికలను బాగా తయారు చేశారు. అయితే, వాటి అమలు నిరీక్షించినట్లు కాలేదు.

## ఆర్థిక సంస్కరణలు (ఎల్ పి జి పద్ధతులు)

చాలామంది అర్థశాస్త్రజ్ఞులు భారతదేశ ఆర్థిక సాధన అందులోను సార్వజనిక (ప్రభుత్వరంగ) పరిశ్రమ సాధన గురించి అసంతృప్తి చెందారు. 1990-91 నాటికి భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంది. వ్యాపారం బాకీలు అగాధ కొరత, చాలా తక్కువ ప్రమాణంలో విదేశి వినిమయ సేకరణ డబ్బువృధా వ్యయం మరియు చాలా పెద్ద మొత్తంలో అడ్వాన్స్ పత్రాల కొరతలు ఆర్థికతను మరియు ప్రజల జీవనాన్ని సంకష్టానికి గురిచేశాయి.

ఈ సందర్భంలో ఆర్థిక నీతులు ఆధునీకరించాలి అనుభావన విస్తృతంగా బలపడి 1991లో నూతన ఆర్థిక పద్ధతి అమల్లోకి వచ్చింది. ఈ నూతన ఆర్థిక పద్ధతులను ఆర్థిక సంస్కరణలు అని పిలువబడుతున్నాయి. ఈ పద్ధతులు ఉదారీకరణం (సరళీకరణం) Liberalization) ప్రైవేటీకరణం (Privatization) మరియు ప్రపంచీకరణాల (Globalization) మీద ఎక్కువ ఒత్తిడిచేసినందువలన వాటిని సంక్షిప్తంగా ఎల్ పి జి (LPG) పద్ధతులు అనికూడా పిలుస్తారు.

**అర్థం :** మార్కెట్ అడ్డంకులను తొలగించు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంచు ఆర్థిక లోటును తక్కువ చేయు ఎగుమతుల ప్రమాణంలో పెరుగుదల సాధించి, దిగుమతుల ప్రమాణంలో తగ్గుముఖం సాధించడం ద్వారా ఆర్థికాభివృద్ధికి పూరకమైన పద్ధతుల మార్పులను ఆర్థిక సంస్కరణలు అని పిలుస్తారు.

ఈ పద్ధతుల కూర్పు కింది అంశాలతో కూడియుంటుంది.

1. విదేశీ పెట్టుబడులకు అనుకూలమగునట్టు లైసెన్సింగ్ పద్ధతిని నివారించెడి మరియు పరిశ్రమలను ప్రైవేటీ కరణం చేయు సరళ పారిశ్రామిక పద్ధతి.
2. చాలా పరిశ్రమలలో నేరుగా విదేశీపెట్టుబడులకు స్వతంత్ర ఆమోదం
3. భారతదేశ ఎగుమతులను సులభంగా పంపెడి మరియు అవసరమున్న ముడి పదార్థాలను సులభంగా దిగుమతి చేసుకొనెడి సరళ దిగుమతి - ఎగుమతి పద్ధతి.
4. అంతర్జాతీయ స్థాయిలో స్వీకరించబడిన ప్రణాళికకు అనుగుణంగా బ్యాంకులు మరియు ఆర్థిక రంగంలో మొత్తానికి పునర్నిర్మాణం
5. పన్నుల జాలాన్ని విస్తరించింది మరియు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చేటట్లు పన్నుల సంస్కరణలు
6. పెట్టు బడుల మీదగల ప్రభుత్వ నిర్బంధాలను వాపసుపొందడం మరియు ప్రభుత్వ (సార్వజనిక) పరిశ్రమలను ప్రైవేటీకరించడం.

©KTBS Not to be republished

ఆర్థిక సరళీకరణం భారతదేశ ఆర్థికతను తీవ్ర అభివృద్ధి స్థాయికి తీసుకెళ్ళడానికి కారణభూతమైంది. భారతదేశాన్ని ఇప్పుడు ఆసియాలోని ప్రముఖ ఆర్థికతలలో ఒకటిగా పరిగణించబడుతోంది. భారతదేశానికి ప్రవహించి వస్తున్న విదేశీ పెట్టుబడులలో తీవ్రంగా పెరిగింది. చాలా బహుళ జాతి కంపెనీలు భారతదేశంలో తమ కార్యాలయాలు తెరిచాయి. భారతదేశ తలసరి ఆదాయం పెరగడం ఒక సకారాత్మక చిహ్నం అయింది. భారతదేశం సేవలు ముఖ్యంగా సాఫ్టవేర్, అలాగే సమాచార సాంకేతిక జ్ఞాన సంబంధ ఎగుమతులు ముందుంజలో ఉన్నాయి. విప్రో, ఇన్ఫోసిస్, టిసియస్, హెచ్ పి ఎల్, టెక్ మహేంద్రా మరియు ఇంకా చాలా రకాల కంపెనీలు ప్రపంచ ప్రఖ్యాతి చెందాయి. ఈవిధంగా నూతన ఆర్థిక పద్ధతులు భారతదేశాన్ని సరళం లేదా మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థవైపు తీసుకెళ్ళాయి. 1990-91లో అనుభవించిన, చాలా కష్టాలనుండి భారత దేశాన్ని ఈ పద్ధతులు గట్టెక్కించాయి. వీటన్నింటికంటే ఎక్కువగా 2008-09లో మొత్తం ప్రపంచాన్నే తలక్రిందులు చేసిన ఆర్థిక సంక్షోభాన్ని భారతదేశం సదృఢంగా ఎదుర్కొని నిలబడింది.

**ఆర్థికాభివృద్ధికొరకు ఉన్న ప్రస్తుత ప్రభుత్వ కార్యాక్రమాలు**

ఆర్థికాభివృద్ధి సాధించడానికి ప్రభుత్వాలు చాలా కార్యక్రమాలు అమలు చేశారు. వాటిలో ప్రముఖ మైనవి కింది విధంగా ఉన్నాయి.

**మొత్తానికి అభివృద్ధి :**

1. **డిజిటల్ ఇండియా :** ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరిత గతిన విద్యున్మాన రూపంలో లభించునట్లు చేయడం మరియు ప్రజలు ఇటీవలి సమాచార మరియు సంపర్క సాంకేతిక జ్ఞాన ప్రయోజనం పొందేటట్లు చేయడం.

**వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి :**

1. **ప్రధాన మంత్రి పంటల భీమా పథకం :** పంటల నష్టం సంభవించినప్పుడు రైతులకు ఖరీఫ్ మరియు రభీ రెండు పంటలకు భీమా ఆర్థిక సౌకర్యం ఒదిగించడం.
2. **ప్రధానమంత్రి వ్యవసాయ సించాయి పథకం :** ప్రతినీటి చుక్కకూ గరిష్ట ఉత్పాదన, సాధించడానికి నీటి సదుపయోగం చేయునటువంటి నీటి పారుదల సౌకర్యం ఒదిగించడం.
3. **మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉద్యోగ ఖాత్రి పథకం :** ప్రతి సంవత్సరం ఏదైనా గ్రామీణ కుటుంబ యువత కార్మికులకు కనీస కూలి రేటులో నైపుణ్య రహిత స్వరూపంలో పనిచేయు ఉద్యోగ హక్కునివ్వడం
4. **ప్రధానమంత్రి గ్రామ సడక్ పథకం** రోడ్డు సంపర్కం లేని గ్రామాలకు సర్వఋతువుల్లో రోడ్లు నిర్మించి సంపర్కం కల్పించడం

©KTBS Not to be republished

**పారిశ్రామిక అభివృద్ధి**

1. **మేక్ ఇన్ ఇండియా:** భారతదేశంలో 25 క్షేత్రాలలో (రంగాలు) పరిశ్రమ స్థాపించి ఉత్పాదన ప్రారంభించి ఉద్యోగాలు సృష్టించడానికి దేశీయ మరియు విదేశీ కంపెనీలను ప్రోత్సాహించడం

2. **స్టార్ట్ ఆప్ ఇండియా మరియు స్ట్యాండప్ ఇండియా :** ప్రారంభ దశలో అన్ని పరిశ్రమలకు లావాదేవీలు జరపడానికి కావలసిన అన్ని రకాల మద్ధతులు ఇవ్వడం

3. **ప్రధానమంత్రి ముద్రా యోజన :** చిన్న తరహా పరిశ్రమలకు స్టార్ట్ ఆప్ లకు శిశు, కిశోర, యువత వర్గాలలో 50 వేల రూపాయులు నుండి 10 లక్షల రూపాయల వరకు పరిశ్రమలు అభివృద్ధి పరచడానికి సరళ నియమావళుల మీద ఋణాలు ఒదిగించడం.

**సామాజిక రంగం**

1. **స్వచ్ఛ భారత అభియాన :** మహాత్మాగాంధీగారి స్వప్నమైన స్వచ్ఛ మరియు స్వస్థ భారత దేశ నిర్మాణం.

2. **నైపుణ్య భారత దేశం (స్కిల్ ఇండియా) :** యువకులకు ఉద్యోగాలు పొందడానికి అవసరమున్న నైపుణ్యాలను తర్ఫీదు ద్వారా లేదా వాటిని పొందడానికి దనసహాయం చేయడం

3. **ప్రధానమంత్రి జనధన్ యోజన :** ఆర్థికంగా నిలదొక్కుకోడానికి జాతీయ అభియానమైయుండి . దాని పాదిలో ఆర్థిక సేవలైన పొదుపు మరియు జమలు, డబ్బు బదిలీ ఋణాలు భీమా, పెన్షన్ మొదలగువాటిని బ్యాంక్ ఖాతా ద్వారా పొందడానికి సహాయపడటం.

4. **ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన :** జీవిత భీమాను అందరికి తక్కువ దరలలో విస్తరింపజేయు యోజన, 18 నుండి 50 సంవత్సరాల వరకు గల వ్యక్తులందరికి చాలా తక్కువ ప్రీమియమ్ చెల్లించి, జీవిత భీమా ప్రయోజనం పొందడం.

5. **ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన :** ఇదొక ప్రమాద భీమా యోజన, 18 నుండి 70 సంవత్సరాల వరకు గల వ్యక్తులందరు తక్కువ ఖర్చుతో దాని ప్రయోజనం పొందవచ్చు.

6. **అటల్ పెన్షన్ యోజన :** ఈ యోజన అసంఘటిత రంగాలలోని 18 నుండి 40 సంవత్సరాలవరకు గల వ్యక్తులకు నెలకు 1000 రూపాయలనుండి 5000 రూపాయల వరకు పెన్షన్ డబ్బును వారి సేవ ఆధారంగా ఇచ్చెడి ఉద్దేశ్యం పొందింది.

©KTBS Not to be republished

## నగరాభివృద్ధి

1. **నగర పునరుత్థాన మరియు పరివర్తనా అటల్ అభియాన (Atal Mission on Rajuvention and urban transformation, AMRUT) :** ప్రజాకేంద్రిత నగర యోజన మరియు అభివృద్ధి ద్వారా నగరాలలో జీవన స్థితిని ఉత్తమ పరచడం.

2. **ప్రధాన మంత్రి ఆవాస్ యోజన :** నగర ప్రదేశాలలోని పేదలకు తక్కువ ఖర్చుతో ఇండ్లు పొందు యోజన.

3. **స్మార్ట్ సిటి అభియాన :** దేశమంతటా 100 నగరాలను పౌరస్నేహంగా మరియు సుస్థిరత నుండి అభివృద్ధి పరచడానికి గల యోజన

భారతదేశం చాలా అభివృద్ధి చెందిన దేశాలకంటే అధిక రేటులో అభివృద్ధి సాధించడమే కాకుండా, అది భవిష్యత్ ఆర్థిక సూపర్ పవర్ కావడంలో ముందంజలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజల యోగాక్షేమాలు పెంచెడి చాలా ప్రణాళికలు అమలు చేస్తున్నాయి.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1. ప్రణాళిక సంఘం ______________ సంవత్సరంలో స్థాపించబడింది.
2. పన్నెండవ పంచవర్ష ప్రణాళిక కాలావధి______________
3. మొత్తంజాతీయాదాయాన్నిపరిగణించినప్పుడుప్రపంచంలోనిమొదటి______________ దేశాలలో ఒకటి అయింది.
4. భారత దేశంలో ప్రస్తుతం పేదరిక ప్రమాణం ______________ ఉంది.
5. చాలా సంవత్సరాల వరకు భారతదేశ ఆర్థిక నీతి ______________ ఉండేది.

**II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

1. ప్రణాళికకు నిర్వచనం ఇవ్వండి
2. భారతీయ ప్రణాళికల ప్రముఖ ఉద్దేశ్యాలను పట్టీ చేయండి.

©KTBS Not to be republished

3. భారతీయ ప్రణాళికల ప్రముఖ వైఫల్యాలు ఏవి?

4. 1990-91లోని భారతదేశ ఆర్థిక స్థితిని వర్ణించండి.

5. ఆర్థిక సరళీకరణం విధానాలలోని ప్రముఖ అంశాలను పట్టీ చేయండి

## III కార్యాచరణం

1. ప్రస్తుతం ఉనికిలో గల అభివృద్ధి కార్యక్రమాల గురించిన ఒక చిత్రం తయారు చేసి, వాటిని గురించి మీ స్నేహితులతో చర్చించండి.

2. కర్నాటక ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరాలు సేకరించండి.

## IV కార్య యోజనం

ఆర్థిక సంస్కరణల తరువాత భారత దేశ ఆర్థికత అనుభవించిన ఆర్థికాభివృద్ధి గురించి 1000-1500 పదాలుగల ఒక నివేదిక తయారు చేయండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-2

# వ్యాపారం మరియు పరిశ్రమలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *వ్యాపార ఉద్దేశ్యాలు.*
- *వ్యాపార విభాగాలైన స్వదేశీ వర్తకం, విదేశీవర్తకం, మారువర్తకం, వివిధరకాలయిన వర్తకాల అర్థం, ప్రాముఖ్యత.*
- *పరిశ్రమలు-రకాలు.*
- *కుటీర, చిన్న తరహా పరిశ్రమలు.*
- *వ్యవహారం, వ్యాపారం మరియు పరిశ్రమలకు గల సమస్యలు*
- *వ్యాపారంలోని నీతి నియమాలను గుర్తించడం.*

వ్యాపారం ఒక ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపము ఇది ముఖ్యంగా వస్తువులఉత్పాదన మరియు సేవలను వినియోగదారులకు సరఫరాచేయడం. వ్యవహారం ఒక వ్యాపారం, పరిశ్రమ లేదా వృత్తపర కార్యాచరణాలతో కూడిన ఒక సంస్థ. వ్యాపారం. లాభాదాయకం లేదా లాభదాయకంకాని సంస్థ.

**స్టీఫన్ సన్** చెప్పినట్లుగా వ్యవహారం లాభం లేదా సంపదను సంపాదించండానికి నిరంతరంగా వస్తువులను ఉత్పత్తిచేయు లేదా అమ్మేడి లేదా కొనెడి ప్రక్రియతో కూడి, మానవుల కోరికలను నెరవేర్చు ఉద్దేశ్యం కల్గియుంది.

**వ్యాపార ఉద్దేశ్యాలు:**

వ్యాపారానికి రెండు ముఖ్యమైన ధ్యేయాలు కలవు. అవి ఏవనగా :-

(1) ఆర్థిక ధ్యేయాలు (2) సామాజిక ధ్యేయాలు

**1. ఆర్థిక ధ్యేయాలు** : లాభాన్ని సంపాదించటమే వ్యాపారపు ముఖ్యధ్యేయము అని అనుకుంటాము. కానీ అది సరికాదు. వ్యాపారం ముఖ్య ధ్యేయం ఏమిటనగా సాధారణ లాభాలు సంపాదిస్తూ, ఉత్పత్తి వ్యయాలను భరించటానికి, వ్యాపారి సంతోషకర్యమైన జీవితం సాగించటానికి అవసరమైన లాభాలను గడించటము. వ్యాపారం వస్తువులను, సేవలను వినియోగదారులకు సరఫరా చేస్తూ, వినియోగదారుల సృష్టికి తోడ్పడుతుంది. వ్యాపారం అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని వినియోగదారులకు అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. వస్తువులను ఉత్పత్తి చేసే సమయంలో, సమయానుకూలంగా వచ్చే మార్పులను గుర్తించి, వాటికి అనుగుణంగా అవసరమైన ఉత్పత్తులు ఉత్పత్తి చేయాలి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరిస్తూ, తక్కువ ధరలకు ఎక్కువ ఉత్పత్తి చేయటమే వ్యాపార ధ్యేయం కావాలి. వ్యాపార ప్రకటనల ద్వారా ఉత్పత్తులలో వచ్చిన మార్పులను వినియోగ దారులకు అర్థం అయ్యేలా వివరించాలి.

©KTBS Not to be republished

**2. సామాజిక ధ్యేయాలు :** వ్యాపారస్తులు దేశ అభివృద్ధికి అవసరమైన వస్తువులను ఉత్పత్తిచేయాలి. ఎంతోమందికి ఉపాధి సౌకర్యాలు కల్పించి, సరి అయిన వేతనాలు చెల్లించి వారి జీవన ప్రమాణాన్ని మెరుగు పరచాలి. వ్యాపార సంస్థలు సకాలంలో పన్నులను, సుంకాలను చెల్లిస్తూ ఆర్థికాభివృద్ధికి దోహదం చేయవలెను. వ్యాపార సంస్థలు సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో కూడా పాల్గొనాలి. పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు స్థాపించి, వాటి నిర్వహణా బాధ్యతలు చేపట్టాలి. ప్రజలకొరకు ఉద్యానవనాలు నిర్మించి వాటి నిర్వహణా బాధ్యతను చేపట్టవలెను.

**వ్యాపార, పరిశ్రమలు సేవలు :** వ్యాపారము వాణిజ్యములో ఒక భాగము. సరుకులను కొనుగోటచేయుట మరియు వినియోగదారులకు విక్రయించటం వ్యాపారము అని అంటారు.

వ్యాపారాన్ని మూడు రకాలుగా విభజించవచ్చును. అవి ఏవనగా :

(1) స్వదేశీ వర్తకం (Export)

(2) విదేశీ వర్తకం (Import)

(3) మారు వర్తకం (Entrepot trade)

**1. అంతర్గత లేక స్వదేశీ వర్తకం :** ఒక దేశంలోని వివిధ భాగాల్లో జరిగే వర్తకాన్ని స్వదేశీ వ్యాపారం అంటారు. ఇది టోకు వర్తకులు, చిల్లర వర్తకుల ద్వారా జరుగును.

**చిల్లర వ్యాపారులు :** చిల్లర వర్తకులు వ్యాపారాన్ని వినియోగదారులు నివశించే ప్రాంతానికి వ్యాపింప చేస్తారు. వీరు టోకు వర్తకుల దగ్గర ఎక్కువ ప్రమాణంలో సరకులను కొనుగోలు చేసి, తక్కువ ప్రమాణాలను వినియోగదారులకు విక్రయించెదరు. అంతేకాక వారు వినియోగ దారులకు అనేకసేవలను అందజేస్తారు. అవి ఏవనగా, చిల్లర వర్తకులు వస్తువుల పంపిణీలో ఆఖరి సమన్వయపు లింకుగాఉందురు. వినియోగదారులకు వీరు క్రొత్త క్రొత్త రకముల సరుకులను ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేసి అమ్ముతారు. అనేక మంది ఉత్పాదకుల దగ్గర ఉత్పత్తి అయ్యే వస్తువులను టోకు వ్యాపారుల నుండి కోనుగోలుచేసి, వినియోగదారులకు అందజేస్తారు. అంతే కాకుండా అనేక సార్లు వ్యాపారంలో వచ్చే నష్టాలను కూడా వారే భరిస్తారు. సరుకులను వాటి నాణ్యత కనుగుణంగా విభజించి వినియోగ దారుల అభిరుచులకు అనుగుణంగా సరఫరా చేస్తారు. చిల్లర వర్తకం వివిధరకాలుగా జరుగుతుంది. ముఖ్యమైన రకాలు ఏవనగా:

**స్థిరమైనలేక శాశ్వతమైనఅంగళ్ళు :** శాశ్వతంగా స్థిరంగా ఉండే అంగళ్ళు ఇవి ఒక ప్రదేశంలో తెరువబడి వ్యాపారం కొనసాగించును.



శాశ్వత (స్థిర) అంగళ్ళు

**సంచారపు వ్యాపారులు:** వీరు ఉరుఊరికి తిరుగుతూ ఒక స్థిరమైన స్థలంలో కాకుండా వ్యాపారం చేస్తారు. వీరిలో వీధుల్లో అమ్మేవారు, పుట్‌పాత్‌లమీద, వీధిచివర తాత్కాలికంగా అంగళ్లు నిర్మించుకుని వ్యాపారం చేసేవారు, త్రోపుడు బండిలో సరుకులు వేసుకుని వీధుల్లో అమ్మేవాళ్ళు, మార్కెట్లలో అమ్మేవాళ్లు ముఖ్యమైనవారు.

©KTBS Not to be republished



వీధుల్లో తిరుగుతూ అమ్మేవాళ్ళు

**వీధుల్లో తిరుగుతూ అమ్మేవాళ్ళు వీధుల్లో అమ్మేవాళ్లు:** వీరు సరుకులను గంపలలో పెట్టుకుని తలపైన మోస్తూ వీధి వీధి తిరుగుతూ అమ్ముతారు. వీరు సాధారణంగా ఒకటి లేక రెండు రకాల సరుకులను అమ్ముతారు ఉదా: కూరగాయలు, పండ్లు, పువ్వులు మొదలైనవి.



త్రోపుడు బండిలో అమ్మేవారు

**త్రోపుడు బండిలో అమ్మేవారు:** వీరు త్రోపుడు బండిలో అమ్మేవారు సాధారణంగా సరుకులను చక్రాల బండిలో పెట్టుకుని వీధి వీధి తిరుగుతూ వినియోగదారుల ఇళ్లవాకిళ్ల దగ్గరకు వెళ్ళి సరుకులు విక్ర యిస్తారు. సాధారణంగా వీరుకూడా ఒకటికంటే ఎక్కువ రకాలయిన సరుకులు అమ్ముతారు.



వీధివ్యాపారులు

**వీధి చివర పుట్‌పాత్‌ల పై అమ్మేవారు వీధివ్యాపారులు లేక విధివ్యాపారులు:** వీరు సరుకులను అందరికీ కన్పించేలా ప్రదర్శిస్తూ అమర్చుతారు. వీరు రద్దీగా ఉండే వీధి చివర్లలోను, ప్రజలు నడిచే పేవ్‌మెంట్ల మీద అంగళ్లు తెరుస్తారు.



సంతలో అమ్మే వ్యాపారులు

**సంతలో అమ్మే వ్యాపారులు:** పెద్ద పెద్ద పట్టణాలలోనూ, గ్రామాలలోనూ వారానికి ఒకసారి సంత జరుగును. వివిధరకాలయిన వ్యాపారులు ఈ సంతలకు వారివారి సరుకులను తీసుకుని పోయి వినియోగ దారులకు విక్రయించెదరు. మరొక ప్రత్యేకత ఏమనగా సంతలకు చుట్టు ప్రక్కల సంత వ్యాపారులు గ్రామాల్లోని ప్రజలు వారు పెంచిన, పండించిన,

©KTBS Not to be republished

తయారుచేసిన వస్తువులను తెచ్చి వినియోగదారులకు విక్రయిస్తారు. ఉదా: కూరగాయలు, కోడి గ్రుడ్లు, వెన్న, వ్యవసాయానికి అవసరమైన పని ముట్లు రగ్గులు మొదలైనవి. సంతలో వ్యాపారులు తాము తెచ్చినవి అమ్మి వచ్చిన డబ్బుతో వారికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. కొన్నిసార్లు కొన్ని పెద్ద ప్రదేశాలలో సంవత్సరానికి ఒక సారి జాతర జరుపుతారు, ఇలాంటి చోట్ల కూడా వ్యాపారస్థులు ఒకచోట చేరి వారి వారి సరుకులను వినియోగదారులకు విక్ర యిస్తారు.

**టోకు వర్తకం (Wholesale Trade) :** టోకు వర్తకులు ఉత్పత్తిదారులనుండి భారీ ఎత్తులో సరుకులు కొని వాటిని కొద్దికొద్దిగా చిల్లర వ్యాపారస్తులకు అమ్ముతారు సాధారణంగా వీరు- ఒకటి లేక రెండు రకాలయిన వస్తువులను విక్రయిస్తారు. వీరు చిల్లర వ్యాపారులకు అనేక విధాలుగా సహాయ పడుతూ ఉంటారు. అవి ఏవనగా : వారు చిల్లర వ్యాపారులకు అవసరమైనపుడు తక్కువ మొత్తాల్లో సరుకును సరఫరా చేస్తారు. మరియు వారికి కావలసిన పరపతిని కూడా సమకూరుస్తారు. అంతేకాక టోకు వర్తకులు సరుకుల గురించి వ్యాపార ప్రకటనలు చిల్లర వర్తకుల తరపున చేస్తారు. మార్కెట్లలోని మార్పులు చేర్పులకు సంబందించిన సమాచారాన్ని కూడా వీరు చిల్లర వర్తకులకు అందజేస్తారు. వీరు ఎక్కువ లాభాన్ని ఆశించరు. వీరు ఉత్పత్తిదారులకు కూడా సేవలను అందజేస్తారు. అవిఏవనగా వీరు ఉత్పత్తిదారులకు అవసరమైన, మార్కెట్ సమాచారాన్ని అందజేస్తారు. మార్కెట్లలో వచ్చే వివిధ మార్పుల గురించి తెలుపుతారు. ఉత్పత్తిదారుల తరపున వ్యాపార ప్రకటనలు కూడా ప్రకటిస్తారు. వీరు వస్తువులను నిలువ చేయటానికి కావలసిన గోడవుల్లను కూడా ఏర్పాటు చేస్తారు.

**విదేశీ వ్యాపారం :** రెండు దేశాల మద్య జరిగే వ్యాపారాన్ని విదేశీ వర్తకం లేక విదేశీ వ్యాపారం అని అంటారు. విదేశీ వ్యాపారాన్ని మూడు రకాలుగా వర్గీకరించవచ్చును అవి ఏవనగా:-

- **దిగుమతులు (Imports) :** అనగా ఒక దేశము తనకు కావలసిన సరుకులను వేరే దేశము నుండి కొనుగోలు చేయును.
- **ఎగుమతులు (Exports) :** ఒక దేశము తన దేశములో తయారయిన సరుకులను వేరేదేశాల అవసరులను తీర్చటానికై అమ్మటము.
- **మారు వర్తకం (Enterpot) :** అనగా వస్తువులను వేరే దేశాలలో విక్రయించుటకొరకే ఒక దేశంనుండి కొనుగోలు చేయుట. సింగపూరు, పడమర దేశాలు ఈరకమైన వ్యాపారానికి సరిఅయిన ఉదాహరణలు. ఈ మద్య కాలంలో చాలా దేశాలు ఈ విధమైన మారు వర్తకం చేపట్టాయి.

**విదేశీ వ్యాపార అవశ్యకత:** ప్రపంచంలోని ఏదేశం కూడా అన్ని సహజవనరుల విషయంలో స్వయం సమృద్ధిని కలిగిలేదు. కొన్ని దేశాలలో సహజవనరులు ఎక్కువగా ఉన్నాయి. లభిస్తున్న సహజవనరులను ఉపయోగించి కొన్ని దేశాలు వారికి అవసరమైన దానికన్నా ఎక్కువగా వస్తువులను

©KTBS Not to be republished

ఉత్పత్తి చేస్తున్నాయి. వారి అవసరాలకు తగినంత మినహాయించి, మిగిలిన వస్తువులను వేరే దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి.అదే విధంగా కొన్ని దేశాలలో సహజవనరులువారికి అవసరమైన వాటికన్నా తక్కువగా లభించును. ఈ సమయంలో ఆయాదేశాలు వారికి తక్కువ అయిన సహజవనరులను ఇతరదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాయి. దీనివలన వివిధ దేశాల మధ్య విదేశీ వ్యాపారపు ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అని చెప్పవచ్చును. అంతర్జాతీయ వ్యాపారపు ఆవశ్యకత రోజు రోజుకూ పెరుగుచున్నది. విదేశీ వ్యాపారంవలన దేశాల మధ్య స్నేహ భావం పెరిగే అవకాశం ఎంతైనా ఉన్నది.

**పరిశ్రమలు :** పరిశ్రమ అన్నది ఒక ఆర్థిక కార్యకలాపం. పరిశ్రమ అంటే- వస్తువుల ఉత్పాదన, ఖనిజాలను భూగర్భంనుండి వెలికి తీయటం, పరిశ్రమలను ముఖ్యంగా రెండు రకాలుగా విభజించ వచ్చును. అవి ఏవనగా :

**పరిశ్రమలు**

- ప్రాథమిక పరిశ్రమలు
  - జెనెటిక్ పరిశ్రమలు (Genetic)
  - ఖనిజాలు వెలికితీయు పరిశ్రమలు (Extractive)
- ద్వితీయ పరిశ్రమలు
  - ఉత్పాదక పరిశ్రమలు (Manufacturing)
  - నిర్మాణ పరిశ్రమలు (Constructive)

**ప్రాథమిక పరిశ్రమలు :** ఈ పరిశ్రమలలో సహజ వనరులను ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేయబడును. ఉదా : వ్యవసాయం, పాల ఉత్పత్తులు, గనులపరిశ్రమ మొదలైనవి. ఈ పరిశ్రమలు మరలా రెండు రకాలుగా విభజింపబడినవి. అవిఏవనగా 1. జెనెటిక్ పరిశ్రమలు 2. గనుల పరిశ్రమ.

**(అ) జెనెటిక్ పరిశ్రమలు :** ఈ పరిశ్రమలు వివిధ ధాన్యాలు, మొక్కలు, జంతువుల పునరుత్పాదనలో నిమగ్నమయి ఉండును. ఇవి దేశ సంపదను ఎక్కువ చేస్తాయి.

**(ఆ) గనుల పరిశ్రమలు :** ఈ పరిశ్రమలు గనులనుండి ముడి పదార్థాలు మొదలైనవి భూమి అంతర్భాగం నుండి వెలుపలికి తీయు కార్యకలాపాలలో నిమగ్నమయి ఉండును. పరిశ్రమను కరిగిపో ఏవనరుల పరిశ్రమ అని కూడా అంటారు. (Non-renewable industry) ఉదా : గనులను వెలుపలికి తీయటము పెట్రోలు లేక చమురుబావులు మొదలైనవి.

**ద్వితీయ పరిశ్రమలు :** శ్రామిక ప్రాధాన్యత కలిగిన పరిశ్రమలు ఈ పరిశ్రమలు, ఉత్పాదక పరిశ్రమలు మరియు నిర్మాణ పరిశ్రమలుగా విభజింపబడినవి.

**(అ) ఉత్పాదక పరిశ్రమలు:** ఈ పరిశ్రమలు ముడిపదార్థాలను లేక సగం తయారయిన వస్తువులను పూర్తి తయారయిన వస్తువులుగా మార్చటానికి సహాయపడతాయి. ఇవి ముఖ్యంగా శ్రమసాంద్రతను కల్గిఉండి పూర్తి తయారయిన వస్తువులను వినియోగదారులకు సరఫరా చేయునా. ఉదా : ఇనుప ఖనిజాన్ని ఉక్కుగా మార్చటం, చెరకును చక్కెరగా మార్చటం.

©KTBS
Not to be republished

(ఆ) **నిర్మాణ పరిశ్రమలు :** నిర్మాణ పరిశ్రమలు రోడ్లు, కాలువలు వంతెనల నిర్మాణము చేపట్టును. ఈ పరిశ్రమలు ఆర్థిక కార్య కలాపాలయిన రవాణా, సమాచార సంస్థలను త్వరగా అభివృద్ధి చెందటానికి సహాయపడును.

**కుటీర పరిశ్రమలు మరియు చిన్నతరహా పరిశ్రమలు :**

కుటీర పరిశ్రమలను, గృహ చిన్న తరహా పరిశ్రమాలు గృహ పరిశ్రమలు అని కూడా అందురు ఈ పరిశ్రమలు నిర్వహించు కార్మికులు తమ ఇళ్లలోనే కుటుంబ సభ్యులతో కానీ లేక పని నేర్చుకోవటానికి ఇష్టపడే వారితో కానీ నడుపుతారు. ఈ రకమైన పరిశ్రమలు ముఖ్యంగా గ్రామాలలో కేంద్రీకరింపబడి ఉండి, అయా గ్రామాలకు అవసరమైన వస్తువులను ఉత్పత్తి చెయును ఉదా : వడ్రంగి పని, కంసాలిపని, తివాచీలు నేయుట, కమ్మరి, కుమ్మరి, కంబళి నేయుట మొదలైనవి.



కుటీర పరిశ్రమలు

**చిన్నతరహా పరిశ్రమలు :** ఒక స్థిరమైన ముఖ్యమైన స్థలాలలో స్థాపించబడును. చిన్నతరహా పరిశ్రమలు విద్యుచ్ఛక్తిని, యంత్రాలను ఉపయోగించును. ఈ పరిశ్రమలలో కార్మికులను నియమించి ఆధునిక పద్ధతులలో ఉత్పత్తి చేస్తారు ఉదా: మందుల పరిశ్రమ, ఇంజనీరింగ్ వస్తువుల తయారీ, సైకిల్స్ ఉత్పత్తి, పాదరక్షలు తయారీ, రేడియోలు, ఫంకాలు, కుట్టు మెషీన్లు, సబ్బుల తయారి మొదలైనవి. ఈ పరిశ్రమలలో తయారు చేయబడిన వస్తువులు స్వదేశీ, విదేశీ మార్కెట్లలో అమ్మబడును.

**వ్యవహారం, వ్యాపారం మరియు పరిశ్రమలకు సమస్యలు :**

వ్యాపారం నిరాటకంగా జరగటానికి సహయంగా ఉండే సేవలు వాడుకలోకి వచ్చాయి. వీటిన వాణిజ్య సాధనాలు లేక వాణిజ్య సేవలు అని పిలుస్తారు. సరుకులను ఉత్పాదక సంస్థలనుండి వినియోగదారులకు చేరవేయటములో కొన్ని ఆటంకాలు ఉన్నవి. వాటిలో ముఖ్యమైనవి స్థలానికి సంబందించిన ఆటంకము అవసరమైన నష్టభయానికి సంబందించిన ఆటంకము, సమయానికి సంబందించిన ఆటంకము, పెట్టుబడికి సంబందించిన ఆటంకము, అవసరమైన వ్యాపారానికి తెలివితేటల కొరత, ప్రకటనలకు సంబందించిన ఆటంకము మొదలైనవి. ఈ ప్రతి బంధకాలను తొలగించి వ్యాపారం సాఫీగా, సులభంగా జరగాలంటే కొన్ని సాధనాలు, ఎంeకర్యాలు కావలెను. వీటినే 'వర్తక సదుపాయములు' లేక ఎంeకర్యాలు అంటారు. ఈ వర్తక సదుపాయములు ఏవనగా :

- **స్థలంకొరత – రవాణా :** స్థలం కొరతను నివారించి స్థలప్రయోజనాన్ని కల్గించటానికి రవాణా ఎంeకర్యాలు ఉపయోగపడును. రోడ్డు, రైలు, జల, వాయు మార్గాల ద్వారా రవాణా ఎంeకర్యాలు కల్పించబడి, వస్తువుల ఉత్పత్తి వినిమయ ప్రదేశాల మద్య ఉన్న దూరానికి

© KTBS Not to be republished

సంబంధించిన అడ్డంకులను తొలగిస్తున్నాయి. ఈ వర్తక సదుపాయములు సరుకులను ఉత్పత్తిదారులనుండి వ్యాపారులకు వారినుండి వినియోగ దారులకు చేరటానికి సహాయపడును.

- **పరపతి సౌకర్యాలు - బ్యాంకింగ్:** సరుకులను ఉత్పత్తి దారులనుండి వినియోగదారులకు పంపిణీచేసే సమయంలో ద్రవ్యపు కొరతకు సంబందించిన సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. పరపతిని అన్ని దశలలో నిరంతరంగా సరఫరా చెయవలెను. వస్తువులను ద్రవ్యానికి వినిమయం చేయాలంటే ద్రవ్య సదుపాయం ఉండాలి. ఇలాంటి సమస్యలను బ్యాంకులు పరిష్కరించును. బ్యాంకులు వ్యాపారులకు పరపతి అడ్వాన్స్‌లను అందించి వ్యాపార వ్యవహారాలు చక్కగా, త్వరగా జరగటానికి తోడ్పడుతున్నాయి.

- **నష్టభయం - భీమా కంపెనీలు:** వస్తువులు ఉత్పత్తిదారులనుండి వినియోగదారులకు రవాణా చేసే సమయంలోను, గిడ్డంగుల్లో భద్రపరచిన సమయాల్లోను ప్రమాదాలు సంభవించవచ్చును. అగ్నిప్రమాదం, దొంగతనం, వరదలు మరియు నాణ్యతక్షీణించడం మొదలైన, ప్రమాదాలు సంబవించినపుడు భీమా ఎంoeకర్యాలు రక్షణ కల్పించి వ్యాపారం చక్కగా సజావుగా జరగటానికి సహాయ పడును.

- **వ్యవధికి సమయానికి సంబందించిన ఆటంకం - గిడ్డంగులు:** వస్తువుల ఉత్పత్తి, వినియోగం మద్య కొంత వ్యవధి ఉంటుంది. కనుక ఉత్పత్తి చేసిన వస్తువులు అమ్మేంత వరకూ వాటిని జాగ్రత్తగా నిల్వచేయవలసి ఉంటుంది. గిడ్డంగులు ఈరకమైన నిలువచేసే ఎంoeకర్యాలను కల్పిస్తాయి. ఈ గిడ్డంగులు సాంకేతిక ప్రమాణాలను అనుసరించి నిర్మించబడతాయి. మరి యు ఎన్నో గిడ్డంగులలో శీతల నిలువ సదుపాయం కూడా లభించును (Cold storage facilities).

- **అవసరమైన తెలివి తేటల కొరత - వ్యాపార ప్రకటనలు:** ఉత్పత్తిదారులు వస్తువులను వినియోగ దారులకు విక్రయించు సమయాన సరుకుల గురించి వివరాలు, వాటి ఉపయోగాల గురించి వివరించవలసి ఉండును కొన్ని సార్లు క్రొత్త క్రొత్త వస్తువులను లేక ప్రత్యామ్నాయ వస్తువులను మార్కెట్‌లో ప్రవేశ పెట్టే సమయాన వాటి గురించి సంపూర్ణ వివరాలు ప్రకటనల ద్వారా వినియోగదారులకు తెలియ జేయవలెను. వస్తువుల ఉపయోగాలు, ధర, లక్షణాలు మొదలైన వివరాలు వినియోగ దారులకు అందించటంలో వ్యాపార ప్రకటనలు చేసే సేవలు చాలా ఉపయోగకరం.

**వ్యాపారంలో నీతినియమాలు:**(Business Ethics) సాధారణంగా లాభాన్ని సంపాదించటమే వ్యాపారపు ముఖ్య ఉద్దేశ్యం అని అనుకుంటాము. అయితే ఈ అభిప్రాయం సరిగ్గాలేదు.

©KTBS Not to be republished

వ్యాపారపు ముఖ్యలక్షణం- వ్యాపారం కొనసాగించటానికి సమంజసమైన మరియు న్యాయమైన లాభాన్ని ఆర్జించటం అయి ఉండాలి. వ్యాపారం, వాణిజ్యం ప్రాచీన కాలంనుండీ అనుసరిస్తున్న వృత్తులు, వ్యాపారస్తులు వినియోగదారులకు అవసరమైన వస్తువులు, సేవలు మరియు నిత్యావసర వస్తువులను అందజేస్తారు. వ్యాపారస్థులు తమ వ్యాపారాన్ని ముందుకు నడిపించటానికి కావలసిన లేక అవసరమైన లాభాన్ని మాత్రం లక్ష్యంగా పెట్టుకోవాలి. ఇలా చేయటం వలన వ్యాపారంలో వృత్తి ధర్మాన్ని పాటించినవారు అవుతారు. అయితే - దురదృష్ట వశాత్తూ - స్వార్థం, అధిక లాభార్జన వ్యాపారంలో ధ్యేయాలయినాయి. ఎక్కువ లాభాలను సంపాదించటానికై కొందరు వ్యాపారంలో సాంఘిక అనైతిక పద్ధతులు అనుసరిస్తున్నారు. ఈ అనైతిక పద్ధతుల్లో ముఖ్యమైనవి- వస్తువుల కల్తీ, అత్యంత ఎక్కువ ప్రమాణంలో ధరలను నిర్ణయించటం, తూనికలలో మోసం, అక్రమంగా వస్తువులను దాచి, కృత్రిమమైన కొరతను సృష్టించటం, బ్లాక్ మార్కెట్ (black marketing) లేక నల్ల బజారులో వస్తువులను విక్రయించుట, మొదలగునవి. ఈ విధమైన అనైతిక వ్యాపార పద్ధతుల వలన వినియోగదారులు చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తున్నది. వ్యాపారస్థులు ఇలాంటి మోసాలు చేయకుండా న్యాయమైన పద్ధతులు అనుసరించాలి. సమాజ శ్రేయస్సే తమ శ్రేయస్సు అని భావించాలి.

మన దేశంలో ఇలాంటి అన్యాయాలను అరికట్టటానికి ప్రభుత్వం ప్రజలకొ రకై ప్రభుత్వ పంపిణీ విధానాన్ని ప్రవేశ పెట్టనది (నిత్యావసర వస్తువులను ప్రభుత్వ పంపిణి దుకాణాల ద్వారా సరఫరా చేయుట ) వస్తువుల నాణ్యత మెరుగు పరచుటకై మరియు, నిత్యావసర వస్తువుల నాణ్యతను మెరుగు పరచుటకై ప్రభుత్వం, భారతీయ తూనికల సంస్థను స్థాపించినది. మరియు నిత్యావసర వస్తువుల పంపిణీ విషయంలో చట్టాలు, శాసనాలు చేసినది. పరిశ్రమల ఉత్పత్తి చట్టం ప్రకారం, ప్రతి ఉత్పాదక వస్తువుల పొట్లాలపై తయారు చేసిన తేది, ఉపయోగించ వలసిన ఆఖరి తేది (Date of Expiry) దాని బరువు మరియు దాని గరిష్ట, కనీసధరలను ముద్రించవలెను. ఈ సంస్థ పదార్థాల నాణ్యతను పరీక్షించి నాణ్యత సరిగ్గా ఉన్న వస్తువుల మీద I S I ముద్రను ముద్రిస్తారు. వ్యవసాయ ఉత్పత్తి వస్తువుల మీద నాణ్యతను తెలియ జేసే ఆగ్ మార్క్ (AGMARK) ముద్రను తప్పని సరిగా ముద్రిస్తారు. ప్రభుత్వం నిత్యావసర వస్తువులను అందజేయటానికై వినియోగదారుల సహకార సంఘాలను జనతా బజార్లను స్థాపించినది. ఎన్నిరకాల చర్యలను ప్రభుత్వం తీసుకున్నా, వ్యాపారస్థులలో సమాజ శ్రేయస్సు దృష్ట్యా, వృత్తి ధర్మాన్ని ఆచరించక పోతే, వ్యాపార ద్రోహం అవుతుంది. వ్యాపారం ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమ దృష్ట్యా జరగాలి.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1 మారు వర్తకానికి సరిఅయిన ఉదాహరణ ______________ .

2 గృహ పరిశ్రమలు ముఖ్యంగా ______________ లో కేంద్రీకరింప బడినవి.

3 రసాయన పదార్థాలు ______________ పరిశ్రమలలో తయారు చేయబడును.

4 ముఖ్యమైన వ్యాపార లక్షణం ______________ లాభాన్ని ఆర్జించటం.

5 వస్తువుల నాణ్యతను రక్షించుటకై సంస్థ ______________ ప్రారంభమయినది.

**II క్రింది ప్రశ్నలకు రెండు లేక మూడు వ్యాక్యముల సమాధానాలు వ్రాయండి.**

1 వ్యాపారం అనగానేమి?

2 సంచారపు అంగళ్ళు ఎన్ని రకాలు?

3 టోకు వర్తకులు అనగా ఎవరు?

4 మూడు రకాలయిన విదేశీ వ్యాపారాన్ని తెలుపండి.

5 గృహ పరిశ్రమలలోను, చిన్నతరహా పరిశ్రమలలోను తయారు చేయు ముఖ్యమైన వస్తువులు ఏవి?

6 ఏ సంస్థలు స్థలానికి సంబందించిన, ప్రమాదాలకు సంబందించిన ఆటంకాలను తొలగిస్తాయి?

7 వ్యాపారులు లాభాపేక్షతో అనుసరించే అనైతిక సాంఘిక పద్దతుల గురించి వివరించుము?

8 లాభాపేక్షతో వ్యాపారంలో అనైతిక పద్దతులను రూపుమాపుటకై ప్రభుత్వం తీస్కున్న చర్యలు ఏవి?

©KTBS Not to be republished

**III ఈ క్రింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.**

1 వ్యాపారపు ఆర్థిక ధ్యేయాలు ఏవి?

2 వ్యాపారపు సాంఘిక ధ్యేయాలు ఏవి?

3 చిల్లర వ్యాపారస్థులు అందజేస్తున్న సేవలు వివరించుము.

4 చిల్లర వ్యాపారస్థులు ఎన్ని రకాలుగా ఉందురు తెలిపి ఒక్కొక్కరి గురించి రెండు వాక్యాలు వ్రాయండి.

5 రెండు రకాలయిన పరిశ్రమల గురించి క్లుప్తంగా వివరించండి.

6 ఒక దేశానికి విదేశీ వ్యాపారపు ప్రాముఖ్యత ఏమిటి?

**IV కార్యాచరణం**

1 మీ సమీప ప్రాంతంలో ఏదైనా సంత లేదా జాతరనుగాని సందర్శించి, అక్కడ జరుగు వ్యాపరాల గురించి అర్థం చేసుకుని ఒక వ్యాసం రాయండి.

✦✦✦✦✦

©KTBS Not to be republished

# అధ్యాయం-3

# వివిధ వ్యాపార సంస్థలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *వ్యాపార సంస్థలలోని రకాలు.*
- *భాగస్వామ్య సంస్థల స్వరుపాలు, ప్రయోజనాలు, నిష్ప్రయోజనాలు*
- *ఏక వ్యక్తి యాజమాన్యం భాగ స్వామ్య సంస్థలన నమోదుచేయు పద్ధతి.*
- *భారత దేశంలో ఉమ్మడి వ్యాపార కుటుంబాలు.*

**వివిధ వ్యాపార సంస్థలు**

మనం ఈ రోజు వివిధ రకాల వ్యాపార సంస్థలను చూస్తున్నాం అవి ఏవనగా:

1. ఏక వ్యక్తి యాజమాన్య సంస్థలు
2. భాగస్వామ్య సంస్థలు
3. సమిష్టి హిందూ కుటుంబ సంస్థలు
4. సహకార సంస్థలు
5. ప్రభుత్వస్వామ్య వ్యాపార సంస్థలు

ఈ అధ్యాయం, తరువాత అధ్యాయంనందు ప్రైవేటు రంగ సంస్థలోని రెండు ప్రధాన రకాలైన చిన్న తరహా సంస్థలు, పెద్ద తరహా సంస్థల గురించి క్లుప్తంగా అధ్యయనం చేస్తాం.

**ఏక వ్యక్తి యాజమాన్య సంస్థలు (Sole Trading Concerns):**

ఈ సంస్థలు ఒకే ఒక వ్యక్తి చేతనడపబడతాయి అతడే యజమాని, వ్యవస్థాపకుడు, నిర్వాహకుడు. మూల ధనాన్ని సమకూర్చువాడు, నష్టాన్ని భరించే వ్యక్తి కూడా అతనే.

ఇలా ఒకే ఒక వ్యక్తి యాజమాన్యం, నియంత్రణ, కలిగి ఉండే వ్యాపార సంస్థను ఏకవ్యక్తి యాజమాన్య సంస్థలు అని అంటారు.

**లక్షణాలు**

ఈ సంస్థలు అతి ప్రాచీనమైనవి. సరళమైనవి. వీటిని సులువుగా స్థాపించవచ్చు. వీటి యాజమాన్యం ఒకే ఒక వ్యక్తి చేతిలో ఉంటుంది. ఈ సంస్థలు యజమాని లాభం కోసం నిర్వహించబడతాయి. ఈ సంస్థల నిర్వాహకులు తమ మూలధనాన్ని పెట్టుబడిగా పెట్టి, నైపుణ్యాన్ని

©KTBS Not to be republished

ఉపయోగించి వ్యవహారాన్ని నడిపిస్తారు. వీటిని స్థాపించడానికి, లేదా మూసివేయడానికి ఎలాంటి చట్టాలు, నిబంధనలు లేవు. ఈ సంస్థలో కల్గు నష్టాన్ని యజమాని భరించాలి. వీరు తమ కుటుంబ సభ్యుల సహకారాన్ని తీసుకుంటారు. కొన్ని సంధర్భాల్లో తమ సహాయానికి కార్మికులను నియమించుకుంటారు. సాధారణంగా ఈ సంస్థలు చిన్న ప్రమాణంలో ఉంటాయి. అయితే ఇటీవల కాలంలో పెద్దతరహా ప్రమాణంలో కూడా ఈ సంస్థలు స్థాపించ బడ్డాయి.

**ఏక వ్యక్తి యాజమాన్య సంస్థల ప్రయోజనాలు**

- ఈ సంస్థలను ప్రారంభించటానికి ఎలాంటి చట్టాలు నిబంధనలు లేవు.
- తన స్వంత మూలధనంచే స్థాపించవచ్చు. దైనందిన వ్యవహారాలను నిర్వహించటం ఎలాంటి కష్టంకాదు.
- ఈ సంస్థలో ఆర్జించే లాభాన్ని అతనొక్కడే అనుభవిస్తాడు.
- వ్యాపార సంస్థ నిర్వహణను స్వయంగా చూసుకుంటాడు. వినియోగదారునితో నేరుగా సంబంధాన్ని కలిగి ఉంటాడు. అనేక సామాజిక సేవలనందిస్తాడు.
- ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాడు. ఈ సంస్థలు సంపదను, ఆర్థిక కార్యకలాపాలను సమానంగా పంచటానికి దోహద పడతాయి.
- వినియోగ దారులకు కావలసిన దైనందిన ఇష్టాయిష్టాలకు అనుగుణంగా వస్తువులను సరఫరాచేస్తారు.
- ప్రభుత్వానికి తగిన సమయంలో పన్ను చెలిస్తారు.
- వ్యాపార నిర్ణయాలను ఏ మాత్రం జాప్యంలేకుండా త్వరగా తీసుకోవడం జరుగుతుంది.
- ఏక వ్యక్తివ్యాపారం కాబట్టి రహస్యాలు బయటి కిపోవు. ఈ సంస్థలో మారుతున్న వ్యాపార స్థితిగతులను గమనించి తన ఆలోచనతో నూతన పద్ధతులను అనుసరించటానికి ప్రయత్నిస్తారు.

**ఏకవ్యక్తి యాజమాన్య సంస్థల లోపాలు (Sole Trading Concerns):**

పైన పేర్కొన్న పలు ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఈ సంస్థల్లో కొన్ని లోపాలు ఉన్నాయి. అవి ఏవనగా:

- ఈ సంస్థకు మూలధనం పరిమితంగానే ఉంటుంది.
- ఇది విస్తృతంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారంలేదు.
- ఈ సంస్థలో పాలనా నిర్వహణా సామర్థ్యం పరిమితంగా ఉంటుంది.
- ఒకరికన్నా ఇద్దరు లేదా ఎక్కువ మంది కలిసి నిర్ణయాలను తీసుకోవడం ఎల్లప్పుడూ సరైన పద్ధతి.

©KTBS Not to be republished

- ఈ సంస్థల్లో నష్టాన్ని లేదా బాధ్యతను ఒకడే భరించాలి.
- యజమాని బ్రతికి ఉన్నంవరకు సొంత వ్యాపారం సాఫీగా నడుస్తుంది. అతడు మరణించినా దివాలా తీసినా అది మూతబడుతుంది.

**భాగస్వామ్య వ్యాపార సంస్థలు (Partnurship Firms):**

ఏక వ్యక్తి యాజమాన్య సంస్థలోని అనేక లోపాలు, పరిమితులు ఉండడం వల్ల వివిధరకాల సంస్థలు ఉద్భవించాయి. భాగస్వామ్య వ్యవహార సంస్థ అందులో ఒకటిగా పేర్కొనవచ్చు. ఈ సంస్థలో ఇద్దరు లేదా ఎక్కువ మంది కలిసి వ్యాపారం చేస్తారు.1932 భారత భాగస్వామ్య చట్టం ప్రకారం ఈ సంస్థ స్థాపన, నిర్వహణ జరుగుతాయి. ఈ చట్టం సెక్షన్ -4 ప్రకారం భాగస్వామ్యాన్ని ఈ విధంగా నిర్వచిస్తోంది. ''అందరూగాని, అందరి తరుపున కొందరుగాని వ్యాపారం చేస్తూ లాభాలు పంచుకోవడానికి అంగీకరించిన వ్యక్తుల మధ్య ఉన్న సంబంధమే భాగస్వామ్యం''. భాగస్వామ్యానికి కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండాలి. వ్యక్తులు ఒప్పందాలు చేసుకోగల అర్హత కలిగి ఉండాలి. ఈ సంస్థ వ్యాపారానికి గరిష్ట సభ్యులసంఖ్య బ్యాంకింగ్ వ్యవహారమైతే 10 మంది, ఇతర వ్యవహారలైతే 20 మందికి మించి ఉండరాదు. ఈ సంస్థలను భాగస్వామ్య సంస్థలని, నిర్వహించేవారిని భాగస్తులని అంటారు.

ఇలా కొంతమంది కలిసి ఉమ్మడిగా చేసే వ్యవహారాన్ని భాగస్వామ్య వ్యాపారం అని అంటారు.

**భాగస్తుల రకాలు**

భాగస్తులలో అనేక రకాలున్నాయి. సాధారణంగా ఈ కింది భాగస్తుల రకాలను మనం చూడవచ్చు.

- **సక్రియ భాగస్తులు:** దీనిలో భాగస్తులందరు మూలధనాన్ని సమకూరుస్తారు. లాభ, నష్టాలను భాగస్తులందరూ నిర్ధిష్ట నిష్పత్తి ప్రకారం పంచుకుంటారు. సంస్థ దైనందిన లావాదీవీలను సమర్థవంతంగా నిర్వహిస్తారు.
- **నిష్క్రియ భాగస్తులు:** వీరు మూలధనాన్ని సమకూర్చుతారు. అయితే దైనందిన కార్యకలాపాల్లో పాల్గొనరు. ఒప్పందం ప్రకారం లాభ, నష్టాలను వాటా ప్రకారం పంచుకుంటారు. అలాగే బాధ్యతలను కూడా కల్గి ఉంటారు.
- **నామ మాత్ర భాగస్తులు:** పేరుకు మాత్రమే భాగస్తులుగా ఉన్నవ్యక్తులు. నిజానికి వీరు భాగస్తులు కాదు. వీరు మూలధనాన్ని సమకూర్చరు. లాభాలను పంచుకోరు. అయితే సంస్థ చేసిన అప్పులకు వాటా ప్రకారం బాధ్యత వహిస్తారు.
- **మైనరు భాగస్తులు:** 18 సంవత్సరాలు వయస్సులోపలవున్నవారు భాగస్తులు కావటానికి వీలులేదు. కాని భాగస్తులందరి అంగీకారంతో ఒప్పదం ప్రకారం సంస్థ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మైనరులను భాగస్తులుగా చేర్చుకొనవచ్చు. వారు సంస్థ నష్టాలకు బాధ్యులుకారు.

©KTBS Not to be republished

కొత్తగా ప్రారంభించే సంస్థలో మైనరులను భాగస్తులుగా చేర్చుకోవడానికి ఆస్కారంలేదు.

ఈ పైన తెలిపిన రకాలే కాకుండా రహస్య భాగస్తులు, పరిమిత భాగస్తులు, ఉపభాగస్తులు మొదలగువారు లాభాల్లో మాత్రమే పాలు పంచుకుంటారు.

**భాగస్వామ్య ఒప్పందం (Partnership deed)**

వ్యాపార నిర్వహణ నిమిత్తం భాగస్తులందరూ ఒప్పందం కుదుర్చుకుంటారు. ఇది సాధారణంగా లిఖిత పూర్వకంగా ఉంటుంది. కాని కొన్ని సందర్భాల్లో నోటి మాటగాగాని ఉండవచ్చు. ఈ లిఖిత ఒప్పందం దస్తావేజు కాగితంపై రాయడం జరుగుతుంది. ఈ ఒప్పందం ఒక సంస్థకు, మరోసంస్థకు వ్యత్యాసం ఉంటుంది. సాధారణంగా ఈ ఒప్పందంలో ఉన్న అంశాలు ఏవనగా భాగస్వామ్య సంస్థపేరు, భాగస్తులపేర్లు, భాగస్తుల చిరునామాలు, వ్యవహారం చేసే స్థలం, వ్యవహార స్వరూపం, సంస్థకు బ్రాంచీలు ఉన్నచోవాటి వివరాలు, ప్రారంభ తేదీ, భాగస్తుల మూలధన వివరాలు, లాభనష్టాలను పంచుకొనే నిష్పత్తి, భాగస్తుల బాధ్యతలు, పనివిభజన, కొత్తభాగస్తులను ఒక వేళ చేర్చుకోవలసివచ్చితే అనుసరించాల్సిన నిబంధనలు, భాగస్తులు ఎవరైనా నిష్క్రమించితే లేదా చనిపోతే గుడ్ విల్‌ను నిర్ణయించే విధానం, భాగస్తుల మధ్య తగాదా వచ్చినపుడు వాటిని పరిష్కరించుకునే విధానం మొదలగునవి.

**భాగస్వామ్య సంస్థ ప్రయోజనాలు**

- **స్థాపన సులువు:** భాగస్వామ్య సంస్థను ప్రభుత్వం వద్ద నమోదు చేయటంరితప్పనిసరికాదు. వారి ఐచ్ఛికం. ఈ వ్యవహారానికి చట్టపరమైన ఎలాంటి నిబంధనలు ఉండవు. అందువలన ఈ సంస్థలను సులువుగా స్థాపించవచ్చు.
- **మూలధనం:** ఈ సంస్థలో ఇద్దరు లేదా ఎక్కువ మంది కలిసి వ్యాపారంచేస్తారు. భాగస్తులు ఎక్కువ మంది కాబట్టి మూలధనం ద్వారా అధిక నిధులు లభ్యమవుతాయి.
- **నైపుణ్యం:** ఈ సంస్థల్లో ఒకరికన్నా ఎక్కువ మంది భాగస్తులుంటారు. కావున పని విభజనకు చాలా అవకాశం ఉంది. కాబట్టి సమర్థత, నైపుణ్యంతో పని జరుగుతుంది.
- **విశ్వాసం :** ఈ సంస్థలో భాగస్తుల బాధ్యత అపరిమితం. ఇది సంస్థపై విశ్వసాన్ని ఎక్కువ చేస్తుంది.
- **నష్టం:** సంస్థలో లాభ, నష్టాలను భాగస్తులందరూ పంచుకుంటారు. కావున నష్టం ఏ ఒక్కరిపైనా పడదు.
- **వ్యవహార రహస్యం:** ఈ వ్యాపారంలో లాభ, నష్టాలను, ఆస్తి, అప్పుల వివరాలను బయటికి వెళ్ళడించవలసిన అవసరంలేదు. కావున వ్యాపార రహస్యాలు గోప్యంగా ఉంటాయి.

©KTBS Not to be republished

- **సులువురద్దు:** ఈ సంస్థను సులువుగా రద్దు చేయవచ్చు. భాగస్వామ్య ఒప్పందం ద్వారా లేదా 14 రోజుల వ్యవధితో భాగస్తులకు నోటిసు యివ్వడం ద్వారానైనా సంస్థను రద్దు చేయవచ్చు.

**భాగస్వామ్య సంస్థలోపాలు**

- కొన్ని సందర్భాలలో భాగస్తుల మధ్య అంగీకారం కుదరకవారి మధ్య అభిప్రాయభేదాలు ఏర్పడుతాయి.
- చట్టంప్రకారం భాగస్తుల సంఖ్యమీద గరిష్ట పరిమితి ఉంటుంది. అందువలన వారు తెచ్చే పెట్టు బడి తక్కువగా ఉంటుంది.
- ఈ సంస్థలో నష్టాల బాధ్యత అపరిమితం. ఎక్కువ మంది భాగస్తులుగా చేరడానికి ముందుకురారు.
- కొందరు భాగస్తులు అజాగ్రత్తతో లేదా తెలివితక్కువ ఆలోచనతో నింయాలను తీసుకుంటారు. అందువలన సంస్థలు అభివృద్ధి చెందవు.
- భాగస్తుని విరమణ, మరణం, దివాలా మొదలగు సందర్భాలలో భాగస్వామ్య సంస్థను రద్దు చేయాలి. అందువలన భాగస్వామ్యంలో అస్థిరత్వం చోటు చేసుకుంటుంది.
- ఇతర భాగస్తుల సమ్మతి లేనిదే ఒక భాగస్తుడు తన వాటాలను బదిలీ చేయడానికి వీలులేదు.
- భాగస్వామ్యసంస్థపై ప్రభుత్వ పర్యవేక్షణ తక్కువ. ఈ సంస్థలో లెక్కలు ప్రకటించరు. అందువలన ప్రజలకు దీనిపై విశ్వాసం తక్కువ.
- దీనిలో ఎక్కువ మంది భాగస్తులుండడంవల్ల వ్యాపార రహస్యాలు గోప్యంగా ఉండడానికి అవకాశం తక్కువ.

**భాగస్వామ్య సంస్థల నమోదు (Registration of Partnership Firms):**

ఏకవ్యక్తియాజమాన్య సంస్థలకు నమోదు అవసరం లేదు. కాని 1932 భారత భాగస్వామ్య చట్టం, భాగస్వామ్య సంస్థల నమోదుకు అవకాశం కల్పించింది. అయితే ఇది తప్పనిసరికాదు. ఈ సంస్థల నమోదు వ్యవహారం పూర్తిగా భాగస్తుల ఇష్టా యిష్టాల మీద ఆధార పడి ఉంటుంది. నమోదును ఏ సమయంలోనైనా చేసుకోవటానికి అవకాశం ఉంది. నమోదు చేయించాలను కుంటే నిర్ణీత దరఖాస్తు పత్రంలో భాగ స్వామ్య వివరాలు నింపి, నిర్ణీత రుసుం చెల్లించి ప్రభుత్వ రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాలి. ఈ పత్రంలో సంస్థ వివరాలన్నింటిని రాయాలి. రిజిస్ట్రార్ ఈ వివరాలను పరిశీలించి సంతృప్తి చెందితే సంస్థకు నమోదు పత్రం జారీ చేస్తాడు.

©KTBS Not to be republished

**భాగ స్వామ్య సంస్థ నమోదు చేయడం వల్ల ప్రయోజనాలు:**

- నమోదు అయిన సంస్థ నూరు రూపాయిల పైబడిన అప్పు వసూలు కోసం బయటి వ్యక్తి (మూడవవ్యక్తి) పై న్యాయాలయంలో దావా వేయవచ్చు.
- నమోదు అయిన సంస్థలు అప్పువసూలుకోసం ఇతర భాగస్తులపైనా దావా వేయవచ్చు.
- నమోదు కాని సంస్థ విరుద్ధంగా లేదా వాటి భాగస్తుల విరుద్ధంగా మూడవ వ్యక్తి దావా వేయవచ్చు.
- నమోదు కాని సంస్థలేదా భాగస్తుల విరుద్ధంగా భాగస్తుడు ఎవరైనా సంస్థ రద్దుకు లేదా లావాదేవీల తీర్మానంకోసం న్యాయాలయంలో దావా వేయవచ్చు.

**ఉమ్మడి హిందూ కుటుంబ సంస్థలు (Hindu Undivided family firms):**

ఈ రకాల వ్యవహార సంస్థలు భారతదేశంలో మాత్రమే ఉన్నాయి. హిందూ న్యాయ సూత్రాలు దీనికి వర్తిస్తాయి. ఈ సంస్థలు హిందూ కుటుంబంలోని అందరి పురుషులతో కూడి ఉంటాయి. ఇందులో సభ్యత్వం పుట్టుకతోనే వస్తుంది. మూడు తరాలనుంచి ఉమ్మడి కుటుంబంలో జన్మించిన కుమారులు, మనుమలు, మునిమనుమలు మొదలగు వారందరూ ఈ సంస్థలో సభ్యులు అవుతారు. ఉమ్మడి కుటుంబంలోని అందరకంటే పెద్దవాడైన పురుషుడు కర్తగా వ్యవహరిస్తాడు ఇతడు సభ్యత్వ పర్యవేక్షణను చూస్తాడు. ఇతనిని 'కర్త' అని అంటారు. ఈ సంస్థలో వ్యాపారాన్ని నిర్వహించే హక్కు కుటుంబ సభ్యులందరికి కాక 'కర్త'కు మాత్రమే ఉంటుంది. మిగిలిన వారందరు దాయాదులు. కర్త ఆధీనంలో ఉమ్మడి వ్యవహారం నిర్వహించబడుతుంది. కర్త బాధ్యత అపరిమితం. కర్త రుణ బాధ్యత మాత్రమే అపరిమితం. ఇతర సభ్యుల బాధ్యత వారి పెట్టుబడి పరిమితి పై ఆధారపడి ఉంటుంది.

## అభ్యాసాలు

**I ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1 ఒకే ఒక వ్యక్తిచే నడపబడు వ్యాపార సంస్థను ______________ అని అంటారు.

2 భాగ స్వామ్య సంస్థలను నడపటానికి ______________ సంవత్సరంలో భాగ స్వామ్యసంస్థ చట్టాన్ని ప్రవేశపెట్టారు.

3 ఆర్థిక వ్యవహారాలను నిర్వహించు భాగస్వామ్య సంస్థలో ______________ గరిష్ఠ సభ్యుల సంఖ్యకు పరిమితమై ఉంటుంది.

4 సమిష్టి హిందూ కుటుంబం వ్యవహార సంస్థలో పర్యవేక్షణను నిర్వహించేవారిని ______________ అని అంటారు.

5 భారతదేశంలో మాత్రం ఉండే చిన్నప్రమాణ వ్యవహార సంస్థ ______________

©KTBS Not to be republished

**II కింది ప్రశ్నలకు ఒకటి - రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1 చిన్నప్రమాణ వ్యవహార సంస్థల్లో ముఖ్యమైనవి ఏవి?

2 చిన్నప్రమాణ వ్యవహార సంస్థలు వినియోగ దారునికి ఎలా ఉపయోగపడతాయి?

3 భాగస్వామ్య సంస్థ అనగానేమి?

4 నిష్క్రియ (తటస్థ) భాగస్తులు అనగా ఎవరు?

5 భాగ స్వామ్య సంస్థను సులువుగా ఎలా రద్దు చేయవచ్చో రాయండి.

**III కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1 ఏక వ్యక్తి యాజమాన్య సంస్థ ఏవేని నాలుగు ప్రయోజనాలను తెల్పండి.

2 ఏక వ్యక్తి యాజమాన్య సంస్థ ఏవేని నాలుగు దోషాలను రాయండి.

3 భాగస్వామ్య సంస్థలు ఎలా ప్రారంభమౌతాయి? క్లుప్తంగా వివరించండి?

4 భాగ స్వామ్య సంస్థల వివిధ రకాల భాగస్తులను తెల్పండి.

5 భాగస్వామ్య సంస్థల ఏవేని నాలుగు ప్రయోజనాలను రాయండి.

6 భాగస్వామ్య సంస్థల ఏవేని నాలుగు దోషాలను తెల్పండి.

7 భాగస్వామ్య సంస్థలను నమోదు చేయటంవల్ల కలుగు ప్రయోజనాలు ఏవి?

8 ఉమ్మడి హిందూ కుటుంబ పద్ధతి వ్యాపారం గురించి రాయండి.

**IV కార్యాచరణం.**

1. ఏవైనా రెండు, మీపాఠానికి అన్వయించు వ్యాపార ప్రకటనలను సేకరించండి.

✦✦✦✦✦

©KTBS
Not to be republished